# ఈనాడు అమరావతి

బుధవారం 3 జనవరి 2018 | 20 పేజీలు




జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా చందర్లపాడు మండలం గుడిమెట్లలో ఎత్తిపోతల పథకం సర్వే పనులను పరిశీలిస్తున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే సౌమ్య తదితరులు



# పదే పదే.. అవే తప్పులు

## ఎన్ని ఆరోపణలు వచ్చినా దుర్గగుడి యంత్రాంగం తీరింతే...

**ఈనాడు, విజయవాడ**

రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన దేవాలయంగా గుర్తింపు పొందింది. ఆదాయంలో తితిదే తరువాత ద్వితీయ స్థానంలో ఉంది. ఆ దేవతను కొలిస్తే కష్టాలు తీరతాయని ప్రగాఢ విశ్వాసం భక్తుల్లో ఉంది. ప్రధానంగా మహిళలు ఆరాదించే దేవత.. ఆ ఇంద్రకీలాద్రిపై వెలిసిన కనకదుర్గమ్మ. ఆ దేవత ఆలయంలో పాలన వ్యవహారాలు చూసేందుకు పెద్ద యంత్రాంగం ఉంది. తొలిసారిగా ఓ ఐఏఎస్ అధికారిణిని కార్యనిర్వహణాధికారిగా నియమించారు. కనకదుర్గ దేవాలయంలో బంగారు ఆభరణాల చోరీ (కిరీటం, ఇతర నగలు) పెద్ద కళంకంగా మారింది. ఆ మచ్చ ఇంకా మాయలేదు. అయినా దేవస్థానం యంత్రాంగం గుణపాఠాలు నేర్చుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తప్పులు చేయడం.. తర్వాత నాలుక కరుచుకోవడం ఆనవాయితీగా మారింది. భక్తుల మనోభావాలకు విరుద్ధంగా, సంప్రదాయాలకు వ్యతిరేకంగా పలు కార్యక్రమాలు చేపట్టడం.. తర్వాత విమర్శలు రావడంతో వదిలివేయడం తరచూ జరుగుతున్నాయి. తాజాగా అంతరాలయం వివాదం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఎలాంటి సంప్రదాయ విరుద్ధ పూజలు జరగలేదని ఆలయ అధికారుల నుంచి దేవదాయ శాఖ మంత్రి వరకు చెబుతున్నా.. ఆ సమయంలో అంతరాలయంలో శుద్ధి పేరుతో మహిషాసురమర్ధిని అలంకరణ చేసి పూజలు



అంతరాలయంలో పూజలకు సంబంధించి నిందితుడు పార్థసారథిని విచారిస్తున్న విజయవాడ వన్‌టౌన్ సీఐ కాశీవిశ్వనాథ్

(మిగతా 19లో)

## 'అవాంతరాలను ఉపేక్షించొద్దు'

**మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే:** ప్రభుత్వం అమలు చేస్తున్న జన్మభూమి కార్యక్రమాలను నిరాటంకంగా ప్రజలకు చేరువ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి జిల్లాలోని పోలీస్ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం డివిజనల్ పోలీస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పరంగా చేపట్టే ఏకార్యక్రమం అయినా ప్రజలకు చేరువ చేసే సందర్భాల్లో ఎలాటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఈనెల 11వ తేదీ వరకూ నిర్వహిస్తోన్న జన్మభూమి కార్యక్రమాల పర్యవేక్షణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అన్ని గ్రామల్లో జన్మభూమి కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగేలా చూడాలన్నారు. జన్మభూమి కార్యక్రమ లక్ష్యం నెరవేరేలా చూడడంతో పాటు ప్రశాంత వాతావరణాన్ని ఎవరైనా భగ్నం చేయాలని ప్రయత్నిస్తే వారి చర్యలను అడ్డుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా ఎప్పటికప్పుడు జన్మభూమి కార్యక్రమాల సమాచారాన్ని సేకరించి విశ్లేషించుకోవాలని సూచించారు.

## జీవనోపాధి పెంపునకు ప్రణాళికలు

విస్సన్నపేట: జిల్లాలోని మెట్టప్రాంతాల్లో వ్యవసాయాభివృద్ధికి వెలుగు ఆధ్వర్యంలోని స్త్రీనిధి ద్వారా చేయూతనందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెలుగు జిల్లా ప్రాజెక్టు అధికారి డా. కె. నరసింహారావు తెలిపారు. విస్సన్నపేటలో వెలుగు గ్రామైక్య సంఘాల సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు మంగళవారం వచ్చిన ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. జిల్లాలోని మెట్టప్రాంత మండలాలైన విస్సన్నపేట, రెడ్డిగూడెం, ఎ.కొండూరు, గంపలగూడెం, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు, వత్సవాయి మండలాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నామన్నారు. ప్రతి కుటుంబానికి కనీసం రూ. 10వేల ఆదాయం లక్ష్యంగా ప్రభుత్వం ఈదిశగా ఆదేశాలిచ్చిందని పేర్కొన్నారు. తొలివిడతగా ఈ మండలాల్లో ప్రతి మండలానికి వందమంది మహిళలకు జీవనోపాధి పెంపు దిశగా రూ. 50వేల వడ్డీ లేని రుణంతో యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వ్యవసాయాభివృద్ధి, పశుపోషణ దిశగా ఈ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మనకోడి అనే పథకం ద్వారా 75శాతం రాయితీతో వెలుగు ద్వారా మహిళలకు 45కోళ్లు చొప్పున అందజేయనున్నామని తెలిపారు. ఈ పథకంలో లబ్ధి పొందే మహిళ రూ. 810 తనవంతు వాటాగా చెల్లించాల్సి ఉంటుందని, మరో రూ. 3,750 ప్రభుత్వం రాయితీగా భరించి కోళ్లను అందజేస్తుందన్నారు. త్వరలో మెట్టప్రాంత మండలాల్లోని పదివేల మంది ఎస్సీ మహిళలకు, మరో 30 మంది ఎస్టీ మహిళలకు 75శాతం రాయితీపై రూ. లక్ష విలువైన పాడిగేదెలను అందజేయనున్నామని వెల్లడించారు. పశుపోషణ ఇప్పటికే ఉన్న కుటుంబాల మహిళలకు చెందిన గేదెలకు రూ. 1500 విలువైన చూలు ఇంజెక్షన్లను 90శాతం రాయితీపై ఇస్తామన్నారు.





# ఆరోగ్యానికి చేటు చేయకురా

- కొని తెచ్చుకుంటున్న అనారోగ్యం
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కర్రీ పాయింట్లు
- నిల్వ అమ్మకాలతో వినియోగదారుల ఇబ్బందులు

**వి**జయవాడ పటమటకు చెందిన రవి కుమార్ అనే ప్రైవేటు ఉద్యోగి ఇంట్లో వాళ్లు ఊరు వెళ్లడంతో అదే ప్రాంతంలోని ఓ కర్రీ పాయింట్‌లో సాయంత్రం రూ. 15లకు బంగాళదుంప కూర కొనుక్కుని వెళ్లాడు. అన్నం వండుకుని తీరా తిందామని కంచం ముందు కూర్చుంటే తీసుకెళ్లిన కూర వాసన వస్తుంది. వెంటనే సంబంధింత దుకాణం వద్దకు వెళ్లి అడగ్గా.. అయ్యో చూడలేదు సార్.. ఆగండి ఇంకోటి ఇస్తానని నచ్చజెప్పే ప్రయత్నం చేశాడు.

**గుం**టూరు బ్రాడీపేటలోని ఓ కర్రీ పాయింట్‌లో కూరలు (మాంసాహారం) తీసుకెళ్లిన వెంకట్రావుకు నూనె ఎక్కువగా ఉండటంతో వెంట్రుకలు ఉండటాన్ని గమనించాడు. వాటిని తీసేసి తిన్నాడు. ఫలితంగా ఆ రోజు రాత్రి ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. ఇదేమిటని వైద్యుడ్ని అడగ్గా.. మీకు ఫుడ్‌పాయిజిన్ అయిందని, ఏం తిన్నారని ప్రశ్నించారు. చెప్పగా.. రాత్రి తిన్న కూరలో నూనె మంచిది కాదని తేల్చి చెప్పారు.

**ఈనాడు డిజిటల్, విజయవాడ**



నవ్యాంధ్ర రాజధాని ప్రాంతాలైన విజయవాడ, గుంటూరు నగరాలకు విద్యా, ఉద్యోగాల కోసం గ్రామీణ ప్రాంతాలతో పాటు ఇతర జిల్లాల నుంచి పెద్దఎత్తున ప్రజలు వచ్చి స్థిర నివాసాలు ఏర్పరచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కువ మంది బ్యాచ్‌లర్లుగా ఉంటున్నారు. దీంతో కర్రీ పాయింట్లకు గిరాకీ పెరిగింది. కొద్దిపాటి పెట్టుబడి కావడంతో ఎక్కువ మంది ఈ వ్యాపారంపైనే దృష్టిసారిస్తున్నారు. అయితే చాలా కర్రీ పాయింట్లలో రోజు రోజుకు శుచి శుభ్రత కనుమరుగవుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు బ్యాచిలర్లు సమయం లేక వంట చేసుకోలేని వారికి ఎంతో ఉపయుక్తంగా ఉన్న ఈ కేంద్రాలు.. ప్రస్తుతం ఇంట్లో ఇద్దరు ఉద్యోగాలు చేస్తుండటం, వారాంతాల్లో సైతం బయట నుంచి తెచ్చుకునేందుకే ఆసక్తి చూపిస్తుండటంతో ప్రతి వీధిలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ప్రస్తుతం లాభార్జనే ధ్యేయంగా మారిపోవడంతో అనారోగ్యాన్ని పంచుతున్నాయి. మిగిలిన ఆహారాన్ని రోజుల తరబడి ఫ్రిజ్‌లో పెట్టి మళ్లీ వాటిని వేడి చేసి విక్రయించేస్తున్నారు. రుచి కోసం నూనెలు, కారం, మసాలాలు దట్టించి వండేస్తున్నారు. చాలా కేంద్రాల్లో నాణ్యమైన కూరగాయలు వాడటం లేదనే విమర్శలు ఉన్నాయి. ఆహార పదార్థాలపై కూడా ఎలాంటి మూతలు పెట్టడం లేదు. ఈగలు, దోమలు ముసురుతున్నా సరే వాటినే విక్రయించేస్తున్నారు. ఇలాంటి కర్రీ పాయింట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు.

### రెండు నగరాల్లో కుప్పలు తెప్పలుగా..

విజయవాడ, గుంటూరు నగరాల్లో కర్రీ పాయింట్లకు కొదవ లేదు. విజయవాడ లబ్బీపేట, మొగల్రాజపురం, ఆటోనగర్, పటమట, కృష్ణలంక, చిట్టినగర్, మధురానగర్, ఇబ్రహీంపట్నం, గుంటూరులోని బ్రాడీపేట, అరండల్‌పేట, గుజ్జనగుండ్ల, మార్కెట్టు సెంటరు ఇలా అన్ని ప్రాంతాల్లో వేల సంఖ్యలో కర్రీ పాయింట్లు పుట్టుకొచ్చాయి. వీటిలో నిబంధనల ప్రకారం శుచి, శుభ్రత పాటిస్తూ వ్యాపారం నిర్వహిస్తున్న కేంద్రాలు కూడా ఉన్నాయి. అయితే చాలా కేంద్రాలు లాభార్జనే ధ్యేయంగా నిబంధనలు గాలికి వదిలేశాయి.

### తింటే ఆరోగ్యం హరీ...

- చాలా కర్రీ పాయింట్లలో రుచి కోసం అధిక మసాలాలు, నూనెలు, కారం వాడేస్తున్నారు. మాంసాహారంలో అయితే ఈ పరిమాణం ఎక్కువే ఉంటోంది. తరచూ ఇలాంటివి తినడం వల్ల జీర్ణకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. దీర్ఘకాలంలో ఉదర, పేగు క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందని అంకాలజిస్టుల హెచ్చరిస్తున్నారు. శరీరంలోకి అధిక కేలరీలు చేరతాయి. దీనికి తోడు శారీరక శ్రమ లేక పోవడం వల్ల అధిక బరువు సమస్యగా మారుతుంది.
- మధుమేహం, అధిక రక్తపోటు ఇతర దీర్ఘకాలిక సమస్యలు ఉన్నవారికి సమస్యలు తప్పవు.
- వండిన మాంసాహారం, ఇతర కూరలను రోజుల తరబడి నిల్వ చేయడం వల్ల అందులో సాల్మోనెల్లా అనే ప్రమాదకర బ్యాక్టీరియా వృద్ధి చెందుతోంది. ఇది డయేరియా ఇతర వ్యాధులకు కారణమవుతుంది.
- చాలాచోట్ల వంటకు వాడే నీళ్లు కూడా పరిశుభ్రంగా ఉండటం లేదు. బోరు నీళ్లలో భార లోహాలు ఉంటే ప్రమాదం.



### దృష్టి సారిస్తేగా..



చిరు వ్యాపారమనే దృష్టితో అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీనినే ఆసరాగా తీసుకొని కొందరు నిర్వాహకులు చిత్తానుసారం పనిచేస్తున్నారు. వంటలు చేసే ప్రాంతం నుంచి విక్రయించే స్థలం వరకు ఎలాంటి శుభ్రత పాటించడం లేదు. ఇందులో వంట చేసే వారు.. వాటిని కింద కట్టి ఇచ్చే వారి వ్యక్తిగత శుభ్రత దారుణంగా ఉంటోంది. నిర్వాహకులు పని చేసే వారి శుభ్రతపై దృష్టి పెట్టడంలేదు. దీంతో కొందరు మురికి దుస్తులు, చేతికి గోళ్లలో మట్టి ఉండటం, కారుతున్న చెమట తుడుచుకొని అవే చేతులతో పని చేయడం, మరుగుదొడ్లను వినియోగించిన తర్వాత ఎలాంటి శుభ్రత పాటించడం లేదు. వండిన ప్రాతలను కూడా సక్రమంగా శుభ్రం చేయడం లేదు. పైపై కడిగి వాటిలో రెండో రోజు వండుతున్నారు. మిగిలిపోయిన కూరలను ఫ్రిజ్‌ల్లో పెట్టి రెండో రోజు విక్రయిస్తున్నారు. మాంసాహారం అయితే కొన్నిసార్లు ఎక్కువ రోజుల పాటు నిల్వ ఉంచుతున్నారు. తర్వాత రోజు అందులో కాస్త కారం, నూనె, మసాలాలు వేయడంతో పాటు పైన కాస్త కొత్తిమీర చల్లి తాజాది అన్నట్లు భ్రమింపజేస్తున్నారు.

### ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే..

- కర్రీ పాయింట్లు శుభ్రమైన వాతావరణంలో నిర్వహించాలి. వంటశాల పారదర్శకంగా ఉండాలి. వంటలు చేసే వారు, వాటిని సరఫరా చేసే వారికి ఎలాంటి అంటు రోగాలు ఉండకూడదు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి.
- చేతికి గ్లౌజులు, తలకు టోపీ ధరించాలి. చేతి గోళ్లు పెరగకుండా, మట్టి లేకుండా చూసుకోవాలి. అవసరమైతే అవగాహన కల్పించాలి. వండిన వంటలపై మూతలు తప్పనిసరి. కిచెన్‌లో బొద్దింకలు ఇతర కీటకాలు లేకుండా చేసుకోవాలి.
- చాలాచోట్ల పొగలు కక్కే కూరలు తక్కువ మైక్రాన్‌లు ఉన్న ప్లాస్టిక్ సంచుల్లో మూటగట్టి ఇస్తున్నారు. దీనివల్ల ఆ వేడికి ప్లాస్టిక్ కూరల్లో కలిసిపోతుంది. ఇలాంటి కూరలు తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.
- వేడికి ఎలాంటి సంకోచ వ్యాకోచాలు చెందని బయోడిస్పోజబుల్ కప్పులు వినియోగించాలి. అయితే ఖరీదు ఎక్కువ కావడంతో దాదాపు అన్నిచోట్లా ప్లాస్టిక్ సంచులనే వినియోగిస్తున్నారు.
- ప్రభుత్వం అనుమతించిన 50 మైక్రాన్ల కంటే ఎక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ సంచులను వాడటం వల్ల కొంత వేడి వరకు కరిగే పరిస్థితి ఉండదు. అయితే చాలా కేంద్రాల్లో అంత కంటే తక్కువ మందం ఉన్నవాటినే వినియోగిస్తున్నారు.
- ప్లాస్టిక్ కవర్లలో తెచ్చుకునే కంటే.. ఇంటి నుంచే బాక్సులు తీసుకెళ్లడం ఉత్తమం.

### సక్రమమైన ఆహారంతోనే ఆరోగ్యం

**ఈ** రోజుల్లో ఆహారంపై ప్రత్యేక దృష్టి సారించాలి. నగరంలో దొరికే ప్రతి వస్తువు కొందరు కల్తీ చేస్తున్నారు. దీంతో ఏది కొనాలన్నా.. ఏది తినాలన్నా భయపడాల్సి వస్తుంది. కొంత కర్రీపాయింట్ల యజమానులు, రోడ్డుపై తినుబండారాలు తయారు చేసి అమ్మేవారు తక్కువ ధరకు వస్తున్నాయని నాణ్యత లేని పదార్థాలతోనే వాటిని తయారు చేస్తున్నారు. దీంతో ఎక్కువగా అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంది. వీలైనంత వరకు బయట ఆహార పదార్థాల జోలికి పోకపోవడమే మంచింది. ఎప్పుడైనా బయట ఆహారం తినాల్సి వస్తే.. కాస్త శుభ్రత పాటించే వాటిని చూసుకొని వెళ్లడం మంచిది.

– మాలకొండారెడ్డి, వైద్యులు

## ముగిసిన ఆర్ద్రోత్సవాలు

**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:** ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి ఉపాలయమైన నటరాజస్వామి వారి ఆలయంలో గత మూడు రోజుల నిర్వహించిన నటరాజస్వామి వార్ల ఆర్ద్రోత్సవాలు పూర్ణాహుతి కార్యక్రమంతో మంగళవారం ముగిశాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య నటరాజస్వామి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన యాగశాలలో పూర్ణాహుతిని రుత్వికులు నిర్వహించారు. హోమగుండం చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణలు చేసిన అనంతరం పూజా ద్రవ్యాలు ఉంచిన పట్టు చీరను హోమగుండంలో వేయడంతో పూర్ణాహుతి ప్రక్రియ ముగిసింది. సాయంత్రం ఉత్సవమూర్తులను అలంకరించిన పల్లకీలో ఉంచి అర్జునవీధిలో ఊరేగించారు. కార్యక్రమంలో మల్లేశ్వరాలయ ప్రధానార్చకుడు వై. మల్లయ్యశాస్త్రి, వైదిక కమిటీ సభ్యులు కె. రామకృష్ణశాస్త్రి సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.



శివకామసుందరీదేవి సమేత నటరాజస్వామి వార్ల ఉత్సవ మూర్తుల నగరోత్సవం

# పొలం బాట... ఐటీ ఉద్యోగుల మాట

వ్యవసాయం సంక్షోభంలో ఉండటంతో గ్రామీణ యువత ఉపాధి కోసం నగరాలకు వలస వెళ్తున్న విషయం తెలిసిందే.ఏళ్లుగా పంటలు సాగు చేస్తున్నా అప్పులే తప్ప, ఆదాయం లేని రైతు ఇబ్బంది పడటం కూడా చూశాం. ఏటికేడు పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు.. గిట్టుబాటు కాని ధరలు... కూలీల కొరత ఉండనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లోనూ నెలలో సంపాదించే లక్షలాది రూపాయల వేతనాన్ని వదులుకొని సాగుబాట పడుతున్నారు కొందరు ఐటీ నిపుణులు. ఎంచుకునే మార్గంలో కష్టనష్టాలు ఉంటాయని తెలిసినా..పండించే ఉత్పత్తుల విలువను వినియోగదారులకు తెలియజేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి ఆదర్శంగా నిలుస్తామని వారు ధీమాగా చెబుతున్నారు. ప్రకృతి సేద్యం పితామహుడు సుభాష్ పాలేకర్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వద్ద అందిస్తున్న శిక్షణకు వచ్చిన పలువురిని ఈనాడు పలకరించగా... వెల్లడించిన అభిప్రాయాలు వారి మాటల్లోనే..

– ఈనాడు–అమరావతి



**రసాయనాలు లేని ఉత్పత్తుల లక్ష్యంగా అడుగులు**

**సుభాష్ పాలేకరు శిక్షణకు హాజరైన యువత**

మహిళారైతులు ఆసక్తిగా పాలేకర్ శిక్షణలో పాల్గొన్న దృశ్యం

### సాగు చేస్తే సత్ఫలితాలే...



ఉద్యోగరీత్యా కుటుంబంతో కలిసి ఈస్ట్ తిమోర్ దేశంలో ఐదేళ్లు ఉన్నాం. అక్కడ అన్నీ ప్రకృతిసేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులే అందుబాటులో ఉంటాయి. కూరగాయలు చాలా రుచికరంగా ఉండేవి. కొన్ని రకాలు లభించకపోవడంతో ఇక్కడి నుంచి విత్తనాలు తీసుకెళ్లి సాగు చేశాను. బెండ, కరివేపాకు సొంతంగా పండించి ఇతరులకు అందించే వాళ్లం. అక్కడ ఒప్పందం పూర్తికావడంతో తిరిగొచ్చి హైదరాబాద్‌లో ఉంటున్నాం. ఇక్కడ ప్రకృతి సేద్యంతో పండించే కూరగాయలు లభించడం లేదు. ప్రారంభంలో కష్టాలు ఉన్నా భవిష్యత్తు ప్రకృతి సేద్యంతో పండించిన ఉత్పత్తులదేనన్న భరోసాతో ఇటువైపు వచ్చాం.

**- సాయిగీత, వెబ్ డిజైనర్, హైదరాబాద్**

### రూ.4 లక్షల వేతనం వదులుకొని



అమెరికాలో ఐటీ ఇంజినీరుగా నెలకు రూ.4 లక్షల వేతనం వచ్చేది. జీవించడానికి ఇంత గందరగోళం అవసరమా అని ఆలోచించేవాడిని. ప్రకృతిని విధ్వంసం చేయని మార్గాలను అన్వేషిస్తుంటే ప్రకృతి వ్యవసాయం మంచిదని అనిపించింది. రెండు నెలల కిందట ఉద్యోగం వదిలి ఇక్కడికి వచ్చి అనేక మంది రైతులను కలిశా. ఈ క్రమంలో ఇక్కడ శిక్షణ ఇస్తున్నారని తెలుసుకొని హాజరవుతున్నా. యూట్యూబ్‌లో ఆర్గానిక్, ప్రకృతి సేద్యంపై సమాచారం సేకరించాను. కష్టపడే మనస్తత్వం ఉంటే ఫలితాలు వస్తాయన్న నమ్మకంతో ముందుకెళ్తాన్నా.

**- నారాయణరాజు, బుద్ధాం గ్రామం, గుంటూరు జిల్లా**

### మార్కెటింగ్ సమస్య అధిగమిస్తే ఆదాయం



నెలకు రూ.40 వేల వేతనంతో హైదరాబాద్‌లో ఐటీ కంపెనీలో పని చేస్తున్నాను. ప్రకృతిసేద్యంపై ఆసక్తితో అంతర్జాలంలో చదివాను. నమ్మకం కలగలేదు. ఈ విధానంలో సాగు చేస్తున్న సిద్ధిపేటలోని ఎల్లారెడ్డి అనే రైతు పొలాన్ని పరిశీలించి వివరాలు సేకరించాను. తొలి ఏడాది దిగుబడులు తగ్గి మూడో ఏడాది నుంచి దిగుబడులు పెరుగుతున్నా మార్కెటింగ్ సౌకర్యాలు లేక లాభాలు రావడం లేదని తన అనుభవాన్ని చెప్పారు. మార్కెటింగ్ అవకాశాలు పెరిగితే మంచి లాభాలు వస్తాయన్న నమ్మకం కలిగింది. తొలుత ఎకరం భూమిలో అన్ని పంటలు సాగు చేసి గ్రామంలో పరిచయం చేయాలని నిర్ణయించుకున్నా.

**- పుట్టా నరేష్, ఐటీ ఉద్యోగి, మాచర్ల, గుంటూరు జిల్లా**

### నాణ్యమైన పాలకు డిమాండ్



మార్కెట్‌లో నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులు ఎంత సొమ్ము వెచ్చించినా దొరకడం లేదు. కల్తీ పాలతో వ్యాధుల బారిన పడుతున్న పరిస్థితి. మనమే నాణ్యమైన పాలు ఉత్పత్తి చేసి మార్కెట్ చేస్తే ఎలా ఉంటుందన్న ఆలోచణతో డెయిరీ ఫాం పెట్టాలని అనుకున్నా. మానవ వనరుల విభాగంలో చేస్తున్న ఉద్యోగాన్ని వదులుకున్నా. ఆధునిక పద్ధతులను ఉపయోగించి పాలు ఉత్పత్తి చేయడంతో పాటు మార్కెటింగ్‌లో మెలకువలు పాటిస్తే లాభసాటిగా మార్చవచ్చని భావిస్తున్నా.

**-కిరణ్‌కుమారి, విశాఖపట్నం, మానవవనరుల విభాగం ఉద్యోగి**

### రైతు సాధికారికతే లక్ష్యం..



అమెరికాలో ఉద్యోగాలు చేస్తూ ఇక్కడి రైతుల ఆత్మహత్యలు గురించి తెలుసుకుని రైతు కుటుంబాలకు సాయం చేయాలనే తలంపుతో 'మనలోని మనిషి' ఫౌండేషన్‌ను స్థాపించాం. రైతుల పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి సాయం అందించాలన్న క్రమంలో పాలేకర్ సాగు విధానం గురించి తెలుసుకున్నాం. ఈ విషయాన్ని పాలేకర్‌తో చర్చిస్తే డబ్బులు ఇస్తే ఆత్మహత్యలు ఇంకా పెరుగుతాయని, ప్రకృతిసేద్యంలో శిక్షణ ఇప్పించి ఉత్పాదకాలు అందిస్తే చాలని సూచించారు. ఆ దిశగా రైతులను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇప్పిస్తున్నాం. తొలి దశలో ఇందుకు అవసరమైన ఉత్పాదకాలు ఇస్తున్నాం.

**-శ్రీనివాసరాజు, ఐటీ ఉద్యోగి, 'మనలోని మనిషి' ఫౌండేషన్ వ్యవస్థాపకుడు**

# అంతర పంటలతో అధిక ఆదాయం

**ఏకకాలంలో బహుళ పంటలసాగు ★ రైతు శిక్షణ శిబిరంలో సుభాష్‌పాలేకర్**

**ఈనాడు-అమరావతి:** ప్రకృతిసేద్యంలో ఏకకాలంలో ప్రధానపంటతోపాటు అంతరపంటలు సాగుచేయడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని సుభాష్‌పాలేకర్ సూచించారు. అంతర పంటలు పూర్తయిన తర్వాత వచ్చే ఆచ్ఛాదనను భూమిలోకి కలిపేయడం వల్ల ప్రధానపంటకు ఎరువుగా ఉపయోగపడుతుందన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా రైతుల శిక్షణ శిబిరం మూడోరోజు పలు అంశాలపై రైతులకు శిక్షణ ఇచ్చారు. రెండు రోజుల శిక్షణలో రసాయన, సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే నష్టాలను వివరించిన పాలేకర్ మంగళవారం ప్రకృతిసేద్యం అనుసరించే క్రమంలో భూమిని సిద్ధం చేసుకోవాల్సిన అంశాలను రైతులకు వివరించారు. ఇప్పటివరకు యూరోపియన్ విధానాలు అనుసరిస్తే దేశీయ విధానాన్ని నాశనం చేసుకుంటున్నామని, పూర్వీకుల వల్లే మూలాల్లోకి వెళ్లి సాగుచేయాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తున్నారు.

**మూడురోజులుగా మార్చని మెనూ :** రైతు శిక్షణ శిబిరంలో మనరాష్ట్రంలో 13 జిల్లాల నుంచి వచ్చిన రైతులతోపాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు హాజరవుతున్నారు. విభిన్న ప్రాంతాల నుంచి వచ్చిన రైతులకు మూడురోజులుగా ఒకే రకమైన ఆహారపదార్థాలు వడ్డించడం, అల్పాహారంగా కిచిడి పెట్టడంతో కొందరు రైతులు అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం ఉదయం వడ్డించిన కిచిడి రుచికరంగా లేదని, తమ ప్రాంతంలో ఇలాంటి అల్పాహారం ఉండదని మరికొందరు వాదనకు దిగారు. దీంతో అప్రమత్తమైన జిల్లా జేసీ-2 ముంగా వెంకటేశ్వరరావు ఉదయం నుంచి పదార్థాలు తయారుచేసే ప్రాంతంలోనే తిరుగుతూ పలు సూచనలు చేశారు. జిల్లాల వారీగా వారు సూచించే ఆహారపదార్థాలు వడ్డించడానికి ప్రయత్నిస్తున్నాన్నారు. ఈవిషయమై వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి రాజశేఖర్ వద్ద ప్రస్తావించగా ఉదయం అల్పాహారం సరిపడక నలుగురు అస్వస్థతకు గురయ్యారని వారిని వెంటనే ఆసుపత్రికి తరలించామన్నారు. ఈరోజు నుంచి ఆహారపదార్థాల తయారీలో మరింత అప్రమత్తంగా ఉండాలని నిర్వాహకులకు సూచించామన్నారు.



భోజనాల కోసం వరుసలో నిల్చున్న మహిళారైతులు

**ఆద్యంతం ఆసక్తిగా శిక్షణ:** ఉదయం 9.30 గంటలకు మొదలైన శిక్షణ రాత్రి 7.30 గంటల వరకు కొనసాగుతోంది. ఇప్పటికే సాగు ప్రారంభించిన రైతులు వారికి వస్తున్న సమస్యలను తోటి రైతులకు వివరించి పరిష్కారాలు తెలుసుకుంటున్నారు. శిక్షణకు ఐటీ ఉద్యోగులు సుమారు 170 మంది హాజరుకావడాన్ని రైతులు ఆసక్తిగా గమనిస్తున్నారు. కొందరు రైతులు తాము ప్రకృతి సాగు విధానంలో పంటలు పండిస్తూ మార్కెట్‌లో విక్రయిస్తున్నామని చెబుతున్నారు. ఈవిధానంలో పండించిన ఉత్పత్తులకు మార్కెట్ వసతి కల్పిస్తే అధికధర లభిస్తుందని చెబుతున్నారు. రైతులు ఒక్కసారిగా భోజనానికి, అల్పాహారానికి వెళ్లినప్పుడు దుమ్ము రేగుతోందని, భోజనం చేసే సమయంలో ఇబ్బందిగా ఉంటోందని నిర్వాహకుల దృష్టికి తీసుకువచ్చారు. మంగళవారం మధ్యాహ్నం నుంచి నీళ్లు చల్లుతూ దుమ్ము రేగకుండా చూస్తున్నారు. మహిళారైతులకు నాగార్జున విశ్వవిద్యాలయం వసతిగృహంలో వసతి ఏర్పాటుచేశారు. సదస్సు ప్రాంగణానికి రావడానికి, తిరిగి వసతిగృహాలకు వెళ్లడానికి పది బస్సులు ఏర్పాటుచేసినట్లు గుంటూరు జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు విజయభారతి తెలిపారు. ప్రభుత్వ సలహాదారు విజయ్‌కుమార్, గుంటూరు జిల్లా వ్యవసాయశాఖ అధికారులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన సమన్వయకర్తలు, రైతులు పాల్గొన్నారు.

**ఈనాడు–ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 1 విజేతలు**

1. డి.శ్రీలత, కావలి; 2. పి.శ్రీవాణి, షాద్‌నగర్; 3. ఎస్.శ్రావణి, నెల్లూరు; 4. డి.లక్ష్మి సరస్వతి, నంద్యాల; 5. బి.పద్మావతి, తిరుపతి; 6. వై.జ్యోతిర్మయి, జగ్గయ్యపేట; 7. పి.సుధారాణి, గూడూరు; 8. ఎ.పద్మ, కావలి; 9. డి.అభినయ, ఒంగోలు; 10. కె.రజని కుమారి, ఒంగోలు. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చును.

## వినియోగదారులకు బిల్లులు ఇవ్వాల్సిందే


**పట్నంబజారు:** వినియోగదారులకు వ్యాపార వర్గాలు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాల్సిందేనని వాణిజ్య పన్నుల శాఖ గుంటూరు-1 జాయింట్ కమిషనర్ రాజాబాబు అన్నారు. ఆయన మంగళవారం ఇక్కడ న్యూస్‌టుడేతో మాట్లాడారు. కమిషనర్ ఆదేశానుసారం నిత్యం ఏసీలు, డీసీటీవో స్థాయి అధికారులు వ్యాపార సంస్థలను తనిఖీ చేసి, వ్యాపారులు బిల్లులు రాస్తున్నారా లేదా అని పరిశీలిస్తారని వెల్లడించారు. ఇన్‌వాయిస్‌లు రాయని వ్యాపార వర్గాల నుంచి రూ.20 వేలు అపరాధ రుసుం వసూలు చేస్తామని చెప్పారు. ప్రతి వ్యాపార సంస్థ నిర్వాహకులు విధిగా తమ దుకాణాల ఎదుట జీఎస్టీ లేదా కాంపోజిట్ అని తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. దుకాణాల ఎదుట బోర్డులు ఏర్పాటు చేయని వ్యాపార సంస్థలపై రూ.500 జరిమానా విధించి వసూలు చేస్తామన్నారు. జీఎస్టీ విధానం అమల్లో వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు బిల్లులు రాయని వివిధ వ్యాపార సంస్థల నిర్వాహకుల నుంచి రూ.25,30,400లు వసూలు చేసినట్లు ఆయన వివరించారు.

# నూతన ఏడాదిలో సవాళ్ల స్వాగతం

- రోడ్ల విస్తరణతో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం
- సైబర్ నేరాల చిక్కుముడి వీడేనా?
- రౌడీయిజాన్ని అణచివేస్తేనే శాంతి
- నగర పోలీసుల ముందున్న సవాళ్లు
- 2018లో అధిగమిస్తేనే సత్ఫలితాలు

**ఈనాడు - అమరావతి**

శాంతి, భద్రతల పరంగా విజయవాడ నగరం చాలా సున్నితమైంది. నవ్యాంధ్రకు బెజవాడ రాజధానిగా మారడంతో అందరి దృష్టి దీనిపైనే ఉంది. పెద్దగా సంచలనాలు లేకుండానే గత ఏడాది గడిచిపోయింది. నూతన సంవత్సరంలో పలు సవాళ్లు ఎదురుకానున్నాయి. పోలీసుల సామర్థ్యానికి ఇవి అగ్నిపరీక్షగా మారనున్నాయి. వీటిని అధిగమించడానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగితేనే రాజధానిలో శాంతి, భద్రతలు మెరుగ్గా ఉంటాయి. ప్రభుత్వ ప్రతిష్ఠ పెరుగుతుంది. అభివృద్ధి, పెట్టుబడుల సాధనలో శాంతి, భద్రతల పాత్ర చాలా కీలకమైంది. రౌడీయిజాన్ని కూకటి వేళ్లతో సహా పెకిలిస్తే పోలీసులపై గౌరవం పెరుగుతుంది. తాజాగా గంటూరు జిల్లా తెనాలికి చెందిన రౌడీషీటర్ సుబ్బు హత్యతో ఇది మళ్లీ తెరపైకి వచ్చింది. నాలుగు నెలల కిందట ఓ వ్యక్తిని రౌడీషీటర్ ఖల్‌నాయక్ హత్య చేయడం సంచలనం సృష్టించింది. మురికివాడల్లో బానిసలుగా మారి నేరప్రవృత్తికి అలవాటు పడుతున్న యువతను సంస్కరించాలి. లేనిపక్షంలో భవిష్యత్తులో ఈ సమస్య తీవ్రమవుతుంది. పలువురు విద్యార్థులు క్రికెట్ బెట్టింగ్ ఊబిలో కూరుకుపోతున్నారు. ఈ సంస్కృతి నానాటికీ విస్తరిస్తోంది. ఈ భూతం మూలాలను కదిలించేందుకు పోలీసులు ప్రారంభించిన ఆపరేషన్ చివరి వరకు కొనసాగాలి. అప్పుడే ప్రయోజనం ఉంటుంది. నానాటికీ పెరుగుతున్న సైబర్ నేరాలపై మరింత దృష్టి సారించాల్సి ఉంది.



**భయపెడుతున్న సైబర్ నేరాలు:** పెద్ద నోట్ల రద్దు తర్వాత నగదురహిత లావాదేవీలు బాగా పెరిగాయి. ఇంటర్నెట్ బ్యాంకింగ్, డెబిట్, క్రెడిట్ కార్డుల వినియోగం పెరిగింది. ఇదే కేటుగాళ్లకు వరంగా మారింది. పోలీసులకు ఈ కేసులు సవాలుగా మారాయి. ఇతర రాష్ట్రాలు నేరాలకు పాల్పడుతుండడంతో నిందితులను పట్టుకోవడం కష్టంగా మారుతోంది. 2015లో 49 కేసులు ఉండగా.. 2016లో 87కు పెరిగాయి. 2017లో అమాంతం 185కు చేరాయి. వీటలో మోసపోతున్న వారిలో దాదాపు 85 శాతం మంది విద్యావంతులే కావడం విశేషం. ఇది పోలీసులకు ఇబ్బందికరంగా మారింది. దీని వల్ల దాదాపు 307 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. బ్యాంకర్లతో సమన్వయంగా ముందుకు సాగితేనే ఫలితం వస్తుంది.

**రౌడీయిజం కోరలు పీకాలి:** విజయవాడ అంటే రౌడీయిజం అనే మచ్చను తుడిచేయాలనే సంకల్పంతో 'ఆపరేషన్ నైట్ సేఫ్టీ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనుమానితుల కనుపాపలు, వేలిముద్రలను పరిశీలించి అదుపులోకి తీసుకున్నారు. ఇది ఇటీవల అటకెక్కింది. నగరంలోని రెండో డివిజన్‌లో అసాంఘిక శక్తుల కార్యకలాపాలు అధికంగా జరుగుతున్నాయి. సింగ్‌నగర్, పాయకాపురం, నున్న, న్యూరాజరాజరాజేశ్వరిపేట, కృష్ణలంక, తదితర ప్రాంతాల్లో ఈ డివిజన్‌లోనివే. రెండో డివిజన్‌లోని వెస్ట్, సౌత్, నార్త్ జోన్ల పరిధిలో 294 మంది రౌడీషీటర్లు, ఒకటో డివిజన్‌లోని ఈస్ట్, సెంట్రల్ జోన్ల పరిధిలోని పది స్టేషన్లలో దాదాపు 39 మంది రౌడీషీటర్లు ఉన్నారు.

**సిబ్బంది కొరత:** రాజధానిగా మారిన తర్వాత విజయవాడ నగరం అపరిమితంగా విస్తరిస్తోంది. కమిషనరేట్ పరిధిలో జనాభా 18 లక్షలకు చేరింది. దీనికి తోడు ఇక్కడ రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు ఇక్కడే జరుగుతున్నాయి. ఫలితంగా ప్రొటోకాల్, బందోబస్తు విధులు పెరిగాయి. ఫలితంగా శాంతి, భద్రతలపై పర్యవేక్షణ కొరవడుతోంది. నగర పోలీస్ కమిషనరేట్‌లో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ట్రాఫిక్ విభాగానికి డీసీపీ లేరు. కమిషనరేట్‌లో మొత్తం 3,700 మంది సిబ్బంది అసరం ఉంది. వీరిలో ప్రస్తుతం కేవలం 2,400 మంది మాత్రమే పనిచేస్తున్నారు. దాదాపు 38 శాతం ఖాళీలు ఉన్నాయి. ఇంకా అదనంగా 1,400 మంది అవసరం ఉంది.

**ట్రాఫిక్ అవస్థలు:** బెజవాడ నగరంలో ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని తలపిస్తోంది. రద్దీ సమయాల్లో నరకాన్ని చూపిస్తోంది. సిబ్బంది కొరత కూడా పట్టిపీడిస్తోంది. ట్రాఫిక్ విభాగంలో పని భారం బాగా పెరిగింది. ఇప్పుడున్న నాలుగు ట్రాఫిక్ స్టేషన్లకు అదనంగా మాచవరం, గన్నవరంలోనూ మంజూరయ్యాయి. కానీ సాకారం కాలేదు. గత ఏడాది విడుదలైన జీవో ప్రకారం 143 పోస్టులు మంజూరయ్యాయి. అయినా భర్తీకి నోచుకోలేదు. రహదారులు విస్తరణ జరగలేదు. ప్రత్యామ్నాయ రహదారులను అభివృద్ధి చేయమని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నా.. సంబంధిత శాఖలు పట్టించుకోవడం లేదు.

**బ్లేడ్‌బ్యాచ్‌ల ఆగడాలు:** ఒకప్పుడు నగరంలోని కాలువ గట్లపై పేదలు, సంచార జాతులు నివసించే వారు. సుందరీకరణలో భాగంగా 12 ఏళ్ల కిందట న్యూ రాజరాజేశ్వరిపేట, వాంబేకాలనీ ప్రాంతాలకు వీరిని తరలించారు. వారితో పాటు నగరంలోని నేరస్తులంతా ఇక్కడకు వచ్చేశారు. దొంగలు, సస్పెక్ట్‌షీటర్లు, రౌడీషీటర్లు, దోపిడీ దొంగలే కాక, అతి చిన్న వయస్సులోనే నేర ప్రవృత్తితో ఉన్న యువకులు సంఖ్య పెరిగిపోయింది. శివారు ప్రాంతాల్లోని యువకులు గంజాయి మత్తులో పలు నేరాలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో వీరిపై దృష్టి సారించి కౌన్సెలింగ్ ఇచ్చి సన్మార్గంలో నడిచేలా చర్యలు తీసుకోవాలి. చిట్టినగర్, జక్కంపూడి, సింగ్‌నగర్, పాయకాపురం, ఆటోనగర్, రాణిగారితోట, మిల్క్‌ప్రాజెక్టు, తదితర ప్రాంతాల్లో బ్లేడ్‌బ్యాచ్‌ల ఉనికి కనిపిస్తోంది. నగరంలో దాదాపు 500 మంది వరకు ఈ తరహా నేరాలకు పాల్పడుతున్నారు. వీరిని జనజీవన స్రవంతిలోకి తీసుకురావడానికి యువజన క్లబ్‌లు ఏర్పాటు చేసి క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహిస్తామని పోలీసులు చెప్పినా ఇది కార్యరూపం దాల్చలేదు.

**కాటేస్తున్న బెట్టింగ్ భూతం:** విజయవాడ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ భారీగా సాగుతోంది. ఇది పోలీసులను సవాలు చేసే స్థాయికి చేరింది. 2017లో ఈ తరహా కేసులు బాగా పెరిగాయి. అడపాదడపా దాడులు చేసినా పూర్తి స్థాయిలో రంగంలోకి దిగింది మాత్రం ఇటీవలే. ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్యతో మరింత సునిశిత దృష్టి సారించారు. బుకీల మూలాలను తుదముట్టించేందుకు సీపీ సవాంగ్ ఆదేశాలిచ్చారు. ఈ మేరకు ప్రత్యేక బృందం ఏర్పాటైంది. ఇప్పటి వరకు ఏడుగురు ప్రధాన బుకీలు, 23 సబ్‌బుకీలను అరెస్టు చేయగలిగారు. ఇంకా బెట్టింగ్ ఆగలేదు. రూ. కోట్లలో సాగుతున్న పందేలను అరికడితేనే ప్రయోజనం.

# గొట్టిపాడులో కొనసాగుతున్న 144 సెక్షన్

## రెండు వర్గాలపై కేసులు నమోదు ★ పరిస్థితిని సమీక్షించిన అర్బన్ ఎస్పీ



గ్రామంలో పర్యటిస్తున్న అర్బన్ ఎస్పీ విజయరావు, అడిషినల్ ఎస్పీ రాయుడు, డీఎస్పీలు

**గొట్టిపాడు (ప్రత్తిపాడు), న్యూస్‌టుడే:** మండలంలోని గొట్టిపాడు గ్రామంలో ఇరు సామాజిక వర్గాల మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంలో పోలీసులు విధించిన 144 సెక్షన్ కొనసాగుతోంది. మంగళవారం మధ్యాహ్నం పరిస్థితిని తెలుసుకునేందుకు అర్బన్ ఎస్పీ విజయరావు గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీ కార్యాలయం వరకు కాలినడకన తిరిగారు. డీఎస్పీ, సీఐలతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. డ్రోన్ కెమెరాల పనితీరు పరిశీలించారు. గ్రామంలో ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా చూడాలని, శాంతిభద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు.

**ఎన్టీఆర్ విగ్రహం వద్ద మహిళల నిరసన :** నూతన సంవత్సరం నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి ఏం జరిగిందో తెలుసుకోకుండా, పోలీసులు, అధికారులు ఏకపక్షంగా మాపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారంటూ మంగళవారం ఉదయం ఓ సామాజిక వర్గానికి చెందిన మహిళలు ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూర్చొని నిరసన తెలిపారు. వెంటనే అక్కడే ఉన్న పోలీసులు వారికి నచ్చజెప్పి నిరసనను విరమింపజేశారు.

**అర్ధరాత్రి 12.30 గంటల సాగిన కలెక్టర్ చర్చలు:** ఇదిలా ఉండగా సోమవారం అర్ధరాత్రి 12.30 గంటల వరకు కలెక్టరు శశిధర్, అర్బన్ ఎస్పీ విజయరావు ఇరు సామాజిక వర్గాలతో వేర్వేరుగా చర్చలు జరిపారు. ఘటనపై డీఎస్పీ స్థాయి అధికారితో విచారణ జరిపిస్తామని ఇరు వర్గాలకు హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా రెండు రోజుల్లో కమిటీ ఏర్పాటు చేస్తామని, ఇరు వర్గాలకు సంబంధించి కొన్ని పేర్లు ఇవ్వాలని చెప్పడంతో, అయిదుగురు చొప్పున రెండు వర్గాలు పేర్లు ఇచ్చాయి.

**54 మందిపై కేసులు నమోదు :** సోమవారం జరిగిన ఘర్షణకు సంబంధించి ఇరు సామాజిక వర్గాలకు చెందిన 54మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఓ వర్గానికి సంబంధించి 19 మందిపై, మరో వర్గం 35 మందిపై ఫిర్యాదు చేయగా కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం గ్రామంలో భారీగా పోలీసులు మోహరించి ఉన్నారు. అదనపు ఎస్పీ రాయుడు, ఇద్దరు డీఎస్పీలు, నలుగురు సీఐలు, ఎనిమిది మంది ఎస్సైలు, నలుగురు హెడ్‌కానిస్టేబుళ్లు, 22మంది కానిస్టేబుల్స్‌తో పాటు ఏఆర్, ఇతర బలగాలు 60 మంది వరకు ఉన్నట్లు తెలుస్తోంది.



పోలీసును నిలదీస్తున్న మహిళలు

# లక్కీ డ్రా విజేతకు కారు బహుమతి

**గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే:** క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా సోనోవిజన్ కొనుగోలుదారుల కూపన్లకు లక్కీ డ్రా నిర్వహించారు. జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, యువ నేత దేవినేని అవినాష్, 20వ డివిజన్ కార్పొరేటర్ కోసూరి శైలజ తదితరులు పాల్గొన్నారు. లక్కీ డ్రాలో బంపర్ బహుమతిగా కారును అందించారు.



లక్కీ డ్రా తీసి కూపన్లు చూపుతున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, దేవినేని అవినాష్

### విజేతలు వీరే

★ హోండా అమేజ్ కారు విజేత.... వి.ఆర్.కె.ప్రసాద్, మురళీనగర్(కూపన్ నంబరు 26173) ★ ఎల్ఈడీ టీవీ విజేత.. .. సాయి విధూర్, సింగ్‌నగర్ (కూపన్ నంబరు 16381) ★ రిఫ్రిజిరేటర్ విజేత.... షేక్ రబ్బాని, చిట్టినగర్ (కూపన్ నంబరు 088789) ★ వాషింగ్‌మెషిన్ విజేత... టి.సుధీర్, మంగళగిరి(కూపన్ నంబరు 107616) షోరూం అధినేత భాస్కరమూర్తి మాట్లాడుతూ అన్ని మోడల్స్‌పై వడ్డీలేని వాయిదాల సౌకర్యం ఉందని బ్యాంకు కార్డులపై అదనపు ఛార్జీలు లేవన్నారు. ఆకర్షణీయమైన బహుమతులు అందిస్తామని తెలిపారు.

# పొలాలు పరిశీలించిన మారిషస్ హైకమిషనర్

**రేవేంద్రపాడు(దుగ్గిరాల), న్యూస్‌టుడే:** డాక్టర్ సుభాష్ పాలేకర్ ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ ఇస్తున్న మారిషస్ హైకమిషనర్ జగదీశ్వర్ గోబర్ధన్ మంగళవారం రేవేంద్రపాడులో సేంద్రియ పద్ధతిలో పూల సాగు చేస్తున్న తోటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. జిల్లా పీడీ రామ్మోహనరావు, ఏడీఏ ఆంజనేయులు, సదుపాయకర్తలు జయ, శ్రీదేవి, మండల ఏఈవోలు, ఎంపీఈవోలు ఉన్నారు.



సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న పొలాలను పరిశీలిస్తున్న గోబర్దన్, రామ్మోహనరావు తదితరులు

# ఎన్ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా వైద్యుల నిరసన



ప్రదర్శనగా వస్తున్న విద్యార్థులు

**విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే:** ఎంసీఐ స్థానంలో కేంద్ర ప్రభుత్వం ఎన్ఎంసీ (నేషనల్ మెడికల్ కమిషన్) ఏర్పాటుకు నిర్ణయించడాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం వైద్యులు నిరసన వ్యక్తం చేశారు. విజయవాడలో ఉదయం 8 గంటల ప్రాంతంలో ఏపీజేయూడీఏ, ఏపీజీడీఏ, ఐఎంఏ వైద్యవిద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సిద్ధార్థ వైద్యకళాశాల నుంచి కొత్తాసుపత్రి వరకు ప్లకార్డులు పట్టుకుని, ఎన్ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏపీజేయూడీఏ రాష్ట్ర కార్యదర్శి కె.స్వామి మాట్లాడుతూ ఈ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా చేస్తున్న వైద్యుల సమ్మెకు మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. ఎంబీబీఎస్ పూర్తి చేసి సమాజంలో ప్రాక్టీస్ చేసేందుకు అర్హులైన వైద్యులకు ఎగ్జిట్ పరీక్ష నిర్వహించే ఆలోచనను మానుకోవాలన్నారు. అల్లోపతిలో ఎటువంటి నైపుణ్యం లేని వారికి ఆయుష్ ఆసుపత్రుల్లో కొన్ని నెలలు బ్రిడ్జి కోర్సులో శిక్షణ ఇచ్చి ఎంబీబీఎస్ చదివిన వారితో సమానంగా ప్రాక్టీస్ చేసే అవకాశం ఇవ్వడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఎంబీబీఎస్ సీట్ల భర్తీ, కొత్త వైద్యకళాశాల ఏర్పాటు వంటి విషయాల్లో ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీజేయూడీఏ సంయుక్త కార్యదర్శి కె.మౌళికృష్ణ, వైద్యులు బి.వికాస్, కృష్ణాజిల్లా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ బోస్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ కార్తీక్, ఏపీజేయూడీఏ అధ్యక్షుడు డాక్టర్ భరత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### ఓపీ నిలిపివేయడంతో రోగుల అవస్థలు..

వైద్యుల సమ్మె నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొత్తాసుపత్రిలో ఉదయం ఓపీ తీసుకోలేదు. అలాగే నగరంలోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రిల్లో సైతం ఓపీ సేవలు నిలిపివేయడంతో వృద్ధులు, పిల్లలు ఇక్కట్లు పడ్డారు.



దిష్టి బొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

## ఆ బిల్లును వెనక్కి తీసుకోండి



ఐ.ఎం.ఎ. హాలు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు

**గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే:** వైద్య విద్యకు, వైద్యులకు తీరని నష్టం కలిగించే నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్.ఎం.సి.) బిల్లును తక్షణం వెనక్కి తీసుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నగర శాఖ డిమాండ్ చేసింది. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎన్.ఎం.సి. బిల్లును వ్యతిరేకిస్తూ అత్యవసర వైద్యసేవలు మినహా అన్ని రకాల వైద్య సేవలను బంద్ చేసినట్లు ఐ.ఎం.ఎ. విజయవాడ నగర శాఖ అధ్యక్షుడు డాక్టర్ బోస్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రసిక్ సంఘ్వి వెల్లడించారు. ఐ.ఎం.ఎ. హాలులో జరిగిన విలేకరుల సమావేశంలో ఎన్.ఎం.సి. బిల్లు వల్ల ఉత్పన్నమయ్యే నష్టాలను వివరించారు. డాక్టర్ బోస్ మాట్లాడుతూ ఈ బిల్లు వైద్యవృత్తికి ఇబ్బంది కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సీనియర్ వైద్యులు, ఐ.ఎం.ఎ. మాజీ అధ్యక్షుడు డాక్టర్ పి.వి.రమణమూర్తి మాట్లాడుతూ వైద్యవృత్తికి తీరని విఘాతం కలిగించే నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును తక్షణం వెనక్కి తీసుకుని గతంలో ఉన్న మెడికల్ కౌన్సెల్ ఆఫ్ ఇండియాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఐ.ఎం.ఎ. నగర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రసిక్ సంఘ్వి మాట్లాడుతూ ఎంసీఐని పునరుద్ధరించేంత వరకు ఉద్యమం చేస్తామని దీనిలో భాగంగా మంగళవారం దేశ వ్యాప్తంగా ఓపీని బంద్ చేశామని తెలిపారు. ఎన్.ఎం.సి. బిల్లుతో వచ్చే ఇబ్బందులను ఎంపీ కేశినేని నానికి వివరించామని తెలిపారు. అనంతరం ఐ.ఎం.ఎ. హాలు ఆవరణలో వైద్యులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ కార్తీక్, డాక్టర్ పి.ఎం.సి.నాయుడు, జూనియర్ వైద్యులు సంఘం అధ్యక్షుడు డాక్టర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకున్న కేసులో ప్రభుత్వ ఉద్యోగికి రెండేళ్ల జైలు

**విజయవాడ న్యాయ విభాగం, న్యూస్‌టుడే :** లంచం తీసుకున్న కేసులో ప్రభుత్వ ఉద్యోగికి రెండేళ్ల జైలు, రూ.20 వేల జరిమానాను విధిస్తూ విజయవాడ ఏసీబీ న్యాయ స్థానం న్యాయమూర్తి వెంగయ్య మంగళవారం తీర్పు చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా మల్కిపురం మండలం విశ్వేశ్వరపురానికి చెందిన బాధితుడు రామలింగేశ్వరరాజు స్థానికం సెవెన్ హిల్స్ మోడల్ స్కూల్‌ను నడుపుతూ పాఠశాల గుర్తింపునకు రూ.20 వేలకు చలానా తీసి దరఖాస్తును తూర్పుగోదావరి డీఈవో కార్యాలయానికి పంపించారు. ఈ క్రమంలో అమలాపురం డీవైఈవో ఆ పాఠశాలను తనిఖీ చేసి నివేదికను డీఈవో కార్యాలయానికి(కాకినాడ) పంపించారు. అనంతరం డీఈవో ఆ దస్త్రాన్ని కాకినాడలోని ఆర్‌జేడీ కార్యాలయానికి పంపించారు. బాధితుడు ఆర్‌జేడీ కార్యాలయానికి వెళ్లగా ఆ ఫైలు హైదరాబాద్ విద్యా శాఖకు పంపించడానికి అక్కడ జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించే ఆదిరెడ్డి వెంకటరమణ రూ.5 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవ్వని పక్షంలో దస్త్రం ఇక్కడే ఉంటుందని తేల్చి చెప్పడంతో, అందుకు ఇష్టపడని బాధితుడు రాజమండ్రి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. లంచం సొమ్మును బాధితుడు 2007 సెప్టెంబరు 17న జూనియర్ అసిస్టెంట్ రమణకు ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి అతనిని పట్టుకుని న్యాయస్థానంలో హాజరుపర్చారు. ఈ కేసులో 10 మంది సాక్షుల సాక్ష్యాన్ని ఆ న్యాయస్థాన ఏపీపీ సత్యనారాయణ న్యాయస్థానంలో నమోదు చేయించారు. అనంతరం కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి, నిందితునిపై నేరారోపణ రుజువు కావడంతో రెండేళ్ల జైలు, జరిమానాను విధించారు. ప్రస్తుతం నిందితుడు వెంకటరమణ కాకినాడ పి.ఆర్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

### బైక్ దొంగకు నాలుగు నెలలు..

**విజయవాడ న్యాయ విభాగం, న్యూస్‌టుడే :** బైక్ దొంగతనం కేసులో నిందితునకు నాలుగు నెలల జైలు శిక్ష విధిస్తూ నాలుగో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ న్యాయ స్థానం న్యాయమూర్తి ఇందిరా ప్రియదర్శిని మంగళవారం తీర్పు చెప్పారు. రామలింగేశ్వరనగర్‌కు చెందిన బాధితుడు రామకోటిరెడ్డి 2017 ఫిబ్రవరి 26న తన మోటారు బైక్‌కు రాత్రి ఇంటి వద్ద పార్కు చేశారు. ఉదయం లేచి చూసే సరికి బైక్ కనిపించకపోవడంతో పటమట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల విచారణలో పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం గొల్లవాని దిబ్బకు చెందిన కొయ్యలగడ్డ ఖాదర్ బాబ్జి వద్ద మోటారు సైకిల్ పట్టుబడటంతో దానిని స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదుచేసి న్యాయ స్థానంలో హాజరుపర్చారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి.. నిందితునకు నాలుగు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

**బ్రాయిలర్ ధరలు** (కిలో 1కి రూ.లలో)

**వెన్‌కాబ్:** బ్రాయిలర్ ఫారం ధర 91 రిటైల్ ధర - 113, చికెన్ విత్ స్కిన్ - 164, చికెన్ స్కిన్‌లెస్ - 186 **అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం ధర - 94, 102, 113 చికెన్ విత్ స్కిన్- 182, చికెన్ స్కిన్‌లెస్- 192

**నెక్ కోడిగ్రుడ్ల ధర**

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.75 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

# అనుబంధాల్ని ప్రశ్నించిన నాటికలు

**విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే:** పచ్చనోట్లకు ప్రాధాన్యం ఇస్తూ పచ్చని సంసారాన్ని బుగ్గిపాలు చేసుకుంటున్న కుటుంబాలు కొన్నయితే, పేగుబంధానికి లోబడి అన్నిటికీ వదులుకోవడానికి సిద్ధపడే జీవితాలు మరికొన్ని సమాజంలో తారసపడుతుంటాయి. అనుబంధాలు, ఆత్మీయతల మధ్య పెనుగులాడే సంబంధాలను ప్రశ్నిస్తూ, ఆప్యాయతలు అనురాగాలే శాశ్వతమని ప్రకటిస్తూ సాగిన నాటికలు ఆధునిక యుగంలో మృగ్యమైపోతున్న మానవ సంబంధాలను ప్రశ్నిస్తూ సాగాయి. మహతి క్రియేషన్స్ ఆధ్వర్యాన మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో జరుగుతున్న సాంఘిక నాటకోత్సవాలు రెండో రోజుకు చేరుకున్నాయి. మంగళవారం నాటి ప్రదర్శనల్లో తొలిగా నంద్యాలకు చెందిన కళారాధన గురురాజా కాన్సెప్ట్ పాఠశాల విద్యార్థులు భళా! డింగరీ నాటిక ప్రదర్శించారు. బాలల్ని వ్యసనాలకు, దురలవాట్లకు దూరంగా పెంచాలనే సందేశాన్ని ఇచ్చింది. బి.కమలాకర్ రచనకు, జి.రవికృష్ణ దర్శకత్వం వహించారు. ఎ.ఎన్.జగన్నాథశర్మ కథను ఎల్లాప్రగడ భాస్కరరావు నాటకీకరణ చేయగా, వై.ఎస్.కృష్ణేశ్వరరావు దర్శకత్వం వహించిన 'గుర్తు తెలియని శవం' నాటికను విజయవాడకు చెందిన 'జనశ్రేణి' బృందం ప్రదర్శించింది. ధనవ్యామోహం, ప్రపంచీకరణలో నేపథ్యంలో పరాయివిషయాలుగా మారుతున్న ఆప్యాయత, అనురాగాలను స్పృశిస్తూ, కుటుంబ నేపథ్యంలో ప్రేమకు, పేదరికానికి మధ్య జరిగే సంఘర్షణను ఈ నాటకం కళ్లకు కట్టినట్లు ప్రదర్శించింది. చివరగా, రైతు తన భూమిని నమ్ముకోవాలే కానీ అమ్ముకోకూడదు అనే సందేశంతో సాగిన 'పచ్చచందురుడు' నాటికను పెదకాకానికి చెందిన 'గంగోత్రి' బృందం ప్రదర్శించింది. బొక్కా శ్రీనివాస్ రచనకు నాయుడు గోపి దర్శకత్వం వహించారు.


భళా డింగరీ నాటికలోని సన్నివేశం

### తెలుగు నాటకం వెలుగులీనాలి

తొలుత జరిగిన సభలో అతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ తెలుగు నాటకం మరింతగా వెలుగులీనాలని ఆకాంక్షించారు. అకాడమీ పక్షాన నాటక కళాకారుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు వివరించారు. దిల్లీ తెలుగు అకాడమీ కార్యదర్శి ఎన్.వి.ఎల్.నాగరాజు మాట్లాడుతూ రంగస్థల కళాకారులను ప్రోత్సహించడానికి సుబ్బరాయశర్మ చేస్తున్న సేవను కొనియాడారు. సుమధుర కళానికేతన్ అధ్యక్షుడు ఎస్.నరసరాజు, డాక్టర్ ఎం.సి.దాస్, సుబ్బరాయశర్మ తదితరులు పాల్గొన్నారు. సుప్రసిద్ధ నటుడు అద్దంకి ప్రసాద్‌ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

# బర్ధన్ సేవలు స్ఫూర్తిదాయకం


బర్ధన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రామకృష్ణ తదితరులు

**అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ), న్యూస్‌టుడే:** దేశంలో లౌకిక వాదం, రాజ్యాంగ పరిరక్షణకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత నేత ఏబీ బర్ధన్ చేసిన కృషి స్ఫూర్తిదాయకమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. మంగళవారం విజయవాడ హనుమాన్‌పేట సీపీఐ భవన్‌లోలో బర్ధన్ ద్వితీయ వర్ధంతి జరిగింది. ఆయన చిత్రపటానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామకృష్ణ మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా దీర్ఘకాలంపాటు పని చేసిన బర్ధన్ ఎనలేని సేవలు అందించారన్నారు. నాగపూర్ శాసన సభ్యునిగా ఎన్నికై అసెంబ్లీలో కష్టజీవుల సమస్యల పరిష్కారానికి పాటుపడ్డారన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, రావుల వెంకయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, ఏపీ రైతు సంఘం నేతలు కేవీవీ ప్రసాద్, ఎం.యలమందరావు, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దుర్గాభవానీ, సీపీఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వనజ, నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### గన్నవరంలో సినిమాలు

శ్రీవెంకటేశ్వర - **ఎంసీఏ**
శాంతి - **హలో**

**జంక్షన్‌లో..**

కృష్ణా: **2 కంట్రీస్**
కె.యస్.టాకీస్ : **ఒక్క క్షణం**

### గ్యాస్ సమాచారం

గన్నవరం హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 2న నమోదు చేసుకున్న వారికి 3న సరఫరా చేస్తారు. ఆన్‌లైన్ విధానంలో నమోదు చేసుకునే వారు 96660 23456కు ఫోన్ చేయాలి.

# గన్నవరం

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## అందరికీ న్యాయం చేస్తాం • జడ్పీ ఛైర్‌పర్సన్ అనూరాధ



నాగవరపాడులో గర్భిణులకు సీమంతం చేస్తూ..

**ఇందుపల్లి(ఉంగుటూరు), న్యూస్‌టుడే :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెదేపా ప్రభుత్వం పనిచేస్తుందని జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ అన్నారు. మంగళవారం ఇందుపల్లి, వేమండ, నాగవరపాడు, ఆముదాలపల్లి గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఇందుపల్లి, నాగవరపాడులో ఆమె మాట్లాడుతూ.. ప్రజల వద్దకు పాలనతో ప్రభుత్వం ప్రజా సమస్యలు తెలుసుకుంటోందని చెప్పారు. 5వ విడత ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని వివరించారు. ప్రజలకు దగ్గరవుతున్నామని చెప్పారు. కృష్ణా జిల్లాలో ప్రాధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లు అభివృద్ధి చేసినట్లు వివరించారు. ఇందుపల్లి జడ్పీ పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని ప్రధానోపాధ్యాయురాలు వినతి పత్రం అందించారు. దీనిక స్పందించిన అనూరాధ.. ఉపాధ్యాయులు, విద్యార్థులపై ఆరా తీశారు. విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు. మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చదివించాలని సూచించారు. ఇందుపల్లి, నాగవరపాడులో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. చీరలు పింపిణీ చేశారు. ఆముదాలపల్లి సభకు మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు పాల్గొన్నారు. వేమండలో పలు సమస్యలపై ప్రజలు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఆయాగ్రామాల్లో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ గుదె ఇందిర, వైస్ ఎంపీపీ ఆర్నేపల్లి సంహాచలం, మండల ప్రత్యేక అధికారి యుగంధర్, ఎంపీడీవో శివప్రసాద్, తహసీల్దార్ ఎమ్.శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు, సర్పంచులు కోటేశ్వరమ్మ, విజయలక్ష్మి, ధనలక్ష్మి, జన్మభూమికమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల వద్దకే పాలన..!

**బుద్దవరం, దావాజిగూడెం, పురుషోత్తపట్నం (గన్నవరం), న్యూస్‌టుడే :** ప్రజల వద్దకే అధికారులు వెళ్లి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి మా ఊరు గ్రామ సభలు నిర్వహిస్తోందని మండల ప్రత్యేక అధికారి ఎ.సుధాకర్ తెలిపారు. మంగళవారం బుద్దవరం శివారు దావాజిగూడెం పంచాయతీ కార్యాలయంలో 5వ విడత జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. నివేశనా స్థలాలు, గృహనిర్మాణం వంటి వాటికోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని, సమస్యలు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఎంపీపీ పట్రా కవిత, వైస్ ఎంపీపీ గొంది పరంధామయ్య, ఎంపీడీవో వై.ఇందిరా ప్రియదర్శిని, తహసీల్దారు ములుగు మాధురి, ఈవోపీఆర్డీ వి.ఎస్.జాన్సన్, సర్పంచి తిరివీధి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు. పురుషోత్తపట్నం గ్రామసభలో పై ప్రజాప్రతినిధులు, అధికారులతోపాటు సర్పంచి కొడాలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. బుద్దవరం గ్రామంలో 327 అర్జీలు, పురుషోత్తపట్నంలో 37 అర్జీలు ప్రజల నుంచి దరఖాస్తులు అందాయి.



ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు, అధికారులు

# రహదారుల అభివృద్ధి ఘనత చంద్రబాబుదే

## ఎమ్మెల్యే వల్లభనేని వంశీ



మల్లవల్లిలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వంశీ, హాజరైన ప్రజలు

**మడిచర్ల, కొత్తపల్లి, రేమల్లె, మల్లవల్లి(హనుమాన్ జంక్షన్ (గ్రామీణం), న్యూస్‌టుడే :** గ్రామాల్లో మట్టి రహదారుల స్థానే సిమెంట్ రహదారులు అందుబాటులోకి వచ్చాయంటే దానికి చంద్రబాబు కృషే కారణమని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం నిధుల్ని భాగస్వామ్యం చేసి పెద్ద ఎత్తున రహదారుల్ని నిర్మించడంతో రాకపోకలు సౌకర్యవంతంగా మారాయన్నారు. రాజకీయాలకతీతంగా సామాజిక పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కా గృహాలు మంజూరు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. జన్మభూమి-మాఊరు గ్రామ సభల్లో భాగంగా మంగళవారం మడిచర్ల, కొత్తపల్లి, రేమల్లె, మల్లవల్లి గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. మల్లవల్లిలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం ప్రధాన అంశాలుగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. విద్యుత్తు లైన్‌మెన్ రెండున్నరేళ్లకు పైగా లేకపోవడంతో పడుతున్న ఇబ్బందులు, మురుగు కాల్వల నిర్మాణంలో అడ్డంకులు, వట్టిగుడిపాడు రహదారి ఇరువైపులా పొదలు పెరిగిపోయి ప్రమాదాలు జరగడం, బస్సు సౌకర్యం, ఏపీఐఐసీకి అప్పగించిన భూములకు సంబంధించి ఇంకా పరిహారం అందాల్సిన వారి గురించి నాయకులు ప్రస్తావించారు. వీటి గురించి సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే తక్షణం పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. నాలుగు గ్రామాల్లోనూ సభలు ప్రశాంతంగా సాగాయి. ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించారు. అన్ని చోట్ల కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. అర్జీల స్వీకరణకు ప్రత్యేకంగా శిబిరాలు ఏర్పాటు చేశారు. రేమల్లె సభకు పంచాయతీరాజ్ సహాయ కమిషనర్ బాలసుబ్రమణ్యం హాజరయ్యారు. ఎంపీపీ తుమ్మల కోమలి, సర్పంచులు చాకిరి కొండలరావు, తొమ్మండ్రు శేఖర్, బొకినాల కాంత కుమారి, మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో కేశవరెడ్డి, రాష్ట్ర జలవనరుల శాఖ అపెక్స్ కమిటీ సభ్యుడు ఆళ్ల గోపాలకృష్ణ, తెదేపా నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### నేడు జన్మభూమి గ్రామసభలు

***హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే :*** నాలుగు గ్రామాల్లో బుధవారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కేశవరెడ్డి తెలిపారు. తన ఆధ్వర్యంలోని అధికారుల బృందం ఉదయం కాకులపాడులో, మధ్యాహ్నం దంటగుంట్లలో, తహసీల్దార్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలోని మరో బృందం తిప్పనగుంట, చిరివాడలో గ్రామ సభలు నిర్వహిస్తారని చెప్పారు. ప్రజల సమస్యలపై అర్జీల స్వీకరణ, కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

#### ఉంగుటూరులో..

***ఉంగుటూరు, న్యూస్‌టుడే :*** మండలంలో బుధవారం మూడు గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శివప్రసాద్ తెలిపారు. చాగంటిపాడు, చికినాల, తేలప్రోలులో ఉంటాయని చెప్పారు.

### విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

**నిడమానూరు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే :** జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిడమానూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు సురేష్ తెలిపారు. ఉపాధ్యాయుడు కొనకళ్ళ రమేష్ జన్మభూమి కార్యక్రమంపై పాటపాడారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ సభ్యులు బోసు, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, వీఆర్వో చక్రధరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పోరాటాలు.. కమ్యూనిస్టుల సొంతం



ప్రసంగిస్తున్న సీపీఎం తూర్పు కృష్ణా కార్యదర్శి ఆర్.రఘు

**కేసరపల్లి (గన్నవరం), న్యూస్‌టుడే:** పేదల అభ్యున్నతి కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా అర్పించిన జాస్తి బసవరావు స్ఫూర్తిదాయకులు అని సీపీఎం తూర్పు కృష్ణా కార్యదర్శి ఆర్.రఘు అన్నారు. గన్నవరం మండలం కేసరపల్లిలో జాస్తి బసవరావు వర్ధంతి సభ మంగళవారం నిర్వహించారు. రఘు ప్రసంగిస్తూ.. పోరాటల చరిత్ర కమ్యూనిస్టుల సొంతమని అన్నారు. రెండు దశాబ్దాల క్రితం గన్నవరం ప్రాంతంలో భూపోరాటాలు జరిగాయని చెప్పారు. అప్పటి పోరాటాల్లో పోలీసుల తుపాకి గుండుకు బసవరావు బలి అయ్యారని తెలిపారు. అమరుల స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని హితవు పలికారు. గన్నవరం ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు మాట్లాడుతూ.. కేసరపల్లి పోరాటాలకు వేదికగా ఉండేదని, భూపోరాటాలు కొనసాగాయని చెప్పారు. పోరాట యోధుడు జాస్తి బసవరావు తన మేనమామ కావటం గర్వంగా ఉందని పేర్కొన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నరసింహారావు మాట్లాడుతూ.. విమానాశ్రయం విస్తరణలో ఇళ్లు, పొలాలు కోల్పోయిన వారికి నష్టపరిహారం విషయమై, ఏలూరు కాలువ మళ్లింపు విషయమై పోరాటాలు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, పిల్లి మహేశ్వరరావు, దారుణ సత్యప్రసాద్, మల్లంపల్లి జయమ్మ, సుధాబత్తుల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**దంటగుంట్ల(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే :** దంటగుంట్ల గ్రామంలో మంగళవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. పెరికీడు శ్రీచింతా సీతయ్య జూనియర్ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) విద్యార్థులు, జన్మభూమి కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. మొదటిరోజు బహిరంగ స్థలాలు, రహదారులు, కార్యాలయాలను శుభ్రం చేశారు. స్వచ్ఛభారత్ ఆవశ్యకతను వివరిస్తూ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి కురిమిని శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ మహేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

### బాధితులకు చేయూత

**మడిచర్ల(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం) :** మడిచర్లలో గత నెల 23న జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన పామర్తి సునీత కుటుంబానికి మండల మహిళా సమాఖ్య సభ్యులు చేయూతనిచ్చారు. వంట సామగ్రి, దుస్తులు, దుప్పట్లు అందజేశారు. తహసీల్దార్ గోపాలకృష్ణ, వెలుగు ఏపీఎం గురవయ్య, మహిళా సమాఖ్య అధ్యక్ష, ఉపాధ్యక్షులు తోట రామలక్ష్మీ, బాణావతుల జ్యోతి, సహకార సంఘం అధ్యక్షుడు పుట్టా మదన్‌మోహనరావు, తెలుగు యువత నాయకుడు మోటూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**గన్నవరం, న్యూస్‌టుడే :** మండల పరిధి అల్లాపురం గ్రామానికి చెందిన మన్నెం చలపతిరావు కుమార్తె స్వప్న మృతిచెందింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగాలేకపోవడంతో ఎమ్మెల్యే వంశీ.. వల్లభనేని అరుణ మెమోరియల్ ట్రస్టు నుంచి రూ.5వేలు మంజూరు చేశారు. సదరు నగదును నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు పడమట సురేష్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. సీడీసీ మాజీ ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వరరావు, అల్లాపురం గ్రామపార్టీ అధ్యక్షులు డొక్కు సాంబశివ వెంకన్నబాబు, తెలుగు యువత మండల అధ్యక్షుడు బండ్లమూడి ఆంజనేయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం

## రైతు రథం ట్రాక్టరు పంపిణీ

**మల్లవల్లి(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం):** ప్రభుత్వం రైతు రథం పథకం ద్వారా రైతులకు రాయితీపై చేపట్టిన ట్రాక్టర్ల పంపిణీలో భాగంగా మల్లవల్లి గ్రామానికి చెందిన నల్లూరి పద్మకు ట్రాక్టరు మంజూరైంది. మంగళవారం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చేతుల మీదుగా ట్రాక్టర్ అందజేశారు. తెదేపా నాయకులు యనమదల వెంకయ్యారావు, ఆలూరి లక్ష్మీనారాయణ, వణుకూరి జోజి, అక్కినేని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## ఉత్సాహంగా మండల స్థాయి క్రీడా పోటీలు


పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీ



**వీరవల్లి(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే :** మండల స్థాయి బాలుర క్రీడా పోటీలు వీరవల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండల వ్యాప్తంగా 14 పాఠశాలల నుంచి వందల సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ సహా మొత్తం ఎనిమిది అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. ఎనిమిది కోర్టులను సిద్ధం చేశారు. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. క్రీడల ఆవశ్యకత, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం గురించి ఆయన వివరించారు. తొలిరోజు జూనియర్స్ విభాగంలో పోటీలు నిర్వహించగా, వివిధ క్రీడల్లో విద్యార్థులు హోరాహోరీగా తలపడ్డారు. కార్యక్రమంలో సర్పంచి నందమూరి కృష్ణప్రసాద్, ఎంపీపీ తుమ్మల కోమలి, జడ్పీటీసీ కైలే జ్ఞానమణి, ప్రధానోపాధ్యాయులు ఎంవీఎల్. నరసింహారావు, సహకార సంఘం అధ్యక్షుడు లంక సురేంద్ర, విద్యా కమిటీ ఛైర్మన్ గోళ్ల విష్ణు, తెదేపా మండల అధ్యక్షుడు వీరమాచనేని సత్యప్రసాద్, తెదేపా నాయకులు గుండపనేని ఉమాప్రసాద్, అమృతపల్లి సూర్యనారాయణ, పిల్లా రామారావు, ఎంఈవో జాన్సన్, తదితరులు పాల్గొన్నారు. విశ్రాంత వ్యాయామోపాధ్యాయుడు అక్కినేని రాఘవేంద్రరావు, స్థానిక వ్యాయామోపాధ్యాయుడు అశోక్, రామచంద్రుడు నేతృత్వంలో పలువురు పీఈటీలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. బుధవారం సాయంత్రం పోటీలు ముగియనున్నాయి.


ఖోఖోలో తలపడుతున్న వేలేరు, వీరవల్లి జట్లు

## ముక్తేశ్వరుడికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకారంలో ముక్తేశ్వరుడు

**పెరికీడు(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే :** పెరికీడు శ్రీముక్తికాంత ముక్తేశ్వరస్వామి ఆలయంలో శివుని జన్మనక్షత్రమైన ఆరుద్ర పర్వదినం సందర్భంగా మంగళవారం ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామి దర్శనానికి బారులు దీరారు. ఈ సందర్భంగా స్వామివారికి వివిధ రకాల పళ్ల రసాలతో అభిషేకం, ప్రత్యేకాలంకారం చేశారు. అర్చకులు కుందుర్తి సీతారామయ్య, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## మంచినీటి ట్యాంకు ఏర్పాటుకు సన్నాహాలు

**నున్న(విజయవాడ గ్రామీణ), న్యూస్‌టుడే :** పోలవరం కాలువ వద్ద మంచినీటి ట్యాంకు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి సురేష్‌బాబు, సర్పంచి విజయకుమార్ తెలిపారు. ఏడాదిలో నాలుగుసార్లు నిర్వహించే పంచాయతీ సమావేశం మంగళవారం ఉదయం ఏర్పాటుచేశారు. సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు. నున్నలో కల్వర్టులు కింద ఉన్న పూడికతీత పనులకు ప్రత్యేకంగా సిబ్బందితో తీయించాలని నిర్ణయించారు. స్వచ్ఛకృష్ణా కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచి శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## 5న జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ రాక

**తేలప్రోలు(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే :** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, కాకినాడ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.యస్సెస్ కుమార్ శుక్రవారం ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలను సందర్శించనున్నారు. 100 అడుగుల ఎత్తు స్తంభానికి ఏర్పాటు చేసిన జాతీయపతాకాన్ని ఆయన ఆవిష్కరిస్తారు. జాతీయస్థాయిలో నిర్వహించే వార్షిక యువజనోత్సవం 'యువర్‌ఫెస్ట్ 2018'ను ప్రారంభిస్తారు. రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చీఫ్ అడ్వయిజర్ డా.పి.త్రిమూర్తి పాల్గొంటారని ప్రిన్సిపాల్ డా.ప్రసాద్ తెలిపారు.

## 'ఎన్నిసార్లు అర్జీలు స్వీకరిస్తారు'

**కేసరపల్లి (గన్నవరం), న్యూస్‌టుడే :** రాష్ట్ర ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలకే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తోందని వైకాపా జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి నీలం స్వరూపారాణి విమర్శించారు. గత జన్మభూమిలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను ఇప్పటి వరకు పరిష్కరించలేదని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నివేశ స్థలాలు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తుల సంగతి ఏమిటో తెలియని పరిస్థితి నెలకొందని చెప్పారు. ఇప్పుడు మళ్లీ సభలు పెట్టి ప్రజలను మోసగిస్తున్నట్లు ఆరోపించారు. సభల కోసం ప్రజలు పనులను మానుకుంటున్నారని, ఆర్థికంగా నష్టపోతున్నట్లు చెప్పారు. తీసుకునే అర్జీలను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఆలయ ధర్మకర్త మృతికి సంతాపం

**కేసరపల్లి (గన్నవరం), న్యూస్‌టుడే :** మండల పరిధి కేసరపల్లి శివారు శ్రీ సోమలింగేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త ద్రోణవల్లి వేణుగోపాలరావు (80) సోమవారం రాత్రి మృతి చెందారు. గుండెపోటుతో స్వగృహంలోనే మరణించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ప్రస్తుతం సోమలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర కిసాన్ సెల్ కన్వీనర్ కొమ్మినేని మల్లికార్జునరావు తదితరులు ఆయన మృతదేహాన్ని సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

## విద్యార్థుల ప్రయోగాలకు ప్రోత్సాహం



విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందజేస్తున్న దృశ్యం

**గన్నవరం, న్యూస్‌టుడే :** బహుళ ప్రయోజన సైకిల్ ఆవిష్కరణకు కృషి చేస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహం అందించటానికి ముందుకు వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీ అభినందనీయులని తెలుగుయువత మండల అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయప్రసాద్ అన్నారు. అమెరికన్ సొసైటీ ఫర్ మెకానికల్ విభాగం ఇంజినీర్స్ (ఏఎస్ఎంఈ) సంస్థ నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే క్రమంలో హ్యూమన్ పవర్డ్ వెహికల్ ఛాలెంజ్ (హెచ్‌పివిసీ) అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయంలో మెకానికల్ విభాగం ఇంజనీరింగ్ చదువుతున్న కాటూరి సాయి కుమార్, శ్రీనివాస్, అనూప్, వర్మ, జతిన్ తదితరులు తక్కువ శక్తిని వినియోగించి రెట్టింపు వేగంతో వెళ్లే సైకిల్‌ను తయారుచేశారు. రూ.1.50 ఖర్చు చేశారు. ప్రదర్శనలో ఉంచగా 10వ స్థానం దక్కింది. మరింత శక్తివంతంగా తయారు చేయటానికి రూ.2 లక్షలు అవుతుంది. ఆర్థిక సాయం కోసం ఎమ్మెల్యేని కలవగా ఆయన వల్లభనేని అరుణ మెమోరియల్ ట్రస్టు నుంచి రూ.25 వేలు అందజేశారు. తెలుగుయువత మండల అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయప్రసాద్ చేతుల మీదుగా మంగళవారం విద్యార్థులకు నగదు అందజేశారు. విద్యార్థుల ప్రయోగాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. గొల్లనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చెన్ను వెంకటేశ్వరరావు, కార్యాలయ ప్రతినిధి చింతల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను గౌరవించాలి


సన్మానం పొందిన ఉపాధ్యాయులతో లయన్స్ క్లబ్ నాయకులు

**హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే :** ఉపాధ్యాయులను గౌరవించడం సమాజ కర్తవ్యమని లయన్స్‌క్లబ్ పూర్వ ఇంటర్నేషనల్ గవర్నర్, పూర్వ శాసనమండలి సభ్యుడు చిగురుపాటి వరప్రసాద్ అన్నారు. లయన్స్‌క్లబ్ శతాబ్ది ఉత్సవాలు, సంస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా ఈ నెల 2వ తేదీ నుంచి 13 వరకు నిర్వహించే సేవా కార్యక్రమాలను మంగళవారం హనుమాన్‌జంక్షన్‌లో ప్రారంభించారు. చిగురుపాటి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, విద్యార్థులకు మధ్య ఉన్న సంబంధం, ప్రాధాన్యత వివరించారు. జిల్లా లయన్స్ గవర్నర్ వి.వి.సాయి వరప్రసాద్ బాపులపాడు జడ్పీహైస్కూలులో 1500 మందికి అన్నసంతర్పణ చేశారు. 70మంది విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్లు పంపిణీ చేశారు. 70మంది ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమాలకు ప్రధానదాతగా జిల్లా లయన్స్ సమన్వయకర్త పుట్టగుంట సతీష్‌కుమార్ వ్యవహరించారు. ఆయన సేవలను పలువురు అభినందించారు. సుంకర సుభాష్ చంద్రబోస్, డా.కడియాల రామారావు, వీరమాచనేని సత్యప్రసాద్, మారుబోయిన కోటేశ్వరరావు, వడ్డి త్రివేణి కుమార్ తదితరులను సత్కరించారు. లయన్స్‌క్లబ్ జంక్షన్ అధ్యక్షుడు తాడి రంగారావు, మూల్పూరి ఉపేంద్ర, జోనల్ ఛైర్మన్లు గూడపాటి రత్నశేఖర్, మేడికొండ రామకృష్ణ, జిల్లా వైస్ గవర్నర్లు ఎ.కోటిరెడ్డి, వైసీసీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# గోవిందా.. గోవిందా..!

## కనులపండువగా నిత్యోత్సవాలు

## బంగారు పుష్పాలతో శ్రీవారికి పూజలు



గరుడవాహనంపై శ్రీనివాసుని ఊరేగింపు



స్వామిని దర్శించుకుంటున్న భక్తులు



శ్రీవారికి బంగారు పుష్పాలతో అర్చన

**పటమట (విజయవాడ), న్యూస్‌టుడే:** పటమట రైతుబజార్ వద్ద శ్రీ లక్ష్మీ శ్రీనివాస వాసవిసేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవారి నిత్యోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆ ప్రాంతమంతా గోవింద నామస్మరణతో మార్మోగుతోంది. మంగళవారం శ్రీవారి నమూనా ఆలయంలో మూలవిరాట్టుకు 108 బంగారు అష్టదళ పద్మాలతో ప్రత్యేక అర్చన నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీవారికి కల్యాణంలో 500 మంది దంపతులు పాల్గొన్నారు. సాయంత్రం మలయప్పస్వామికి కొలువు మంటపంలో సహస్రదీపకాంతుల మధ్య ఊంజల సేవ జరిగింది. నివేదన, వేదపారాయణ పఠనం, అన్నమాచార్య, పురందరదాసుల కీర్తనల ఆలాపన, నాదస్వర సంగీతం, నర్తకీమణుల నృత్యాలతో స్వామివారికి నాద, వేద, నాట్యార్చనలు నిర్వహించారు. అనంతరం నక్షత్రహారతి, కర్పూర నీరాజనాలు సమర్పించారు. రాత్రి వెంకటేశ్వరస్వామి గరుడవాహనంపై ఊరేగి భక్తులను దర్శనమిచ్చి అనుగ్రహించారు. సాయంత్రం జాయింట్ పోలీస్ కమిషనర్ రమణకుమార్ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలు చదివి, హారతులు ఇచ్చారు. కమిటీ సభ్యులు.. పట్టు వస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో గరిమెళ్ల నాని, దూపుగుంట్ల శ్రీనివాస్, కృష్ణారావు, ఉదయగిరి శ్రీనివాసరావు, మానేపల్లి లక్ష్మీకుమారి పాల్గొన్నారు.



ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

### ఆకట్టుకుంటున్న స్వామివారి అవతారాలు..

శ్రీవారి నమూనా ఆలయం చుట్టూ ఏర్పాటు చేసిన దశావతారాలు అందరినీ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఓ వైపు అష్టలక్ష్ముల విగ్రహాలు, మరోవైపు వెంటేశ్వరస్వామి రూపాలను ఏర్పాటు చేశారు. మండపంలో శ్రీనివాసుడు ఉయ్యాల ఊగుతున్నట్లు ఏర్పాటు చేసిన సెట్టింగ్, ఆలయం ఎదురుగా అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.



ఆయుర్హోమం చేస్తున్న అర్చకులు



శ్రీవారి దశావతారాల రూపాలు

# 7న అమరావతి మారథాన్



టీ-షర్టులను విడుదల చేస్తున్న డీసీపీ కాంతి రాణా టాటా, కమిషనర్ గౌతమ్ సవాంగ్, మారథాన్ డైరెక్టర్ డాక్టర్ మురళీ

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** ఈ నెల 7న విజయవాడలో ప్రతిష్ఠాత్మకంగా అమరావతి మారథాన్ నిర్వహిస్తున్నామని నగర పోలీసు కమిషనర్ గౌతమ్ సవాంగ్ తెలిపారు. మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీప్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవాడ, గుంటూరు, అమరావతి పోలీసుల సహకారంతో హాఫ్ మారథాన్, 10కే, 5కే ఫన్ రన్‌లు నిర్వహిస్తున్నామన్నారు. 2016 జనవరిలో ప్రారంభించిన ఈ మారథాన్ ను వరుసగా మూడో ఏడాది కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటైన అమరావతి రాజధాని అభివృద్ధి ప్రాంతంలోని ప్రజలు ఆనందంగా, ఆహ్లాదంగా, ఉత్సాహంగా ఉండేందుకు ఇటువంటి పరుగులు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. మారథాన్ డైరెక్టర్ డాక్టర్ మురళి మాట్లాడుతూ మారథాన్‌లో దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు ఇతర దేశాలకు చెందిన అథ్లెట్లు కూడా పాల్గొంటున్నారన్నారు. 21కే, 10కే పరుగులను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహిస్తుండగా, 5కే పరుగును ప్రతి ఒక్కరూ పాల్గొనేలా ఫన్ రన్‌గా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. 21కే, 10కే పరుగులో పాల్గొనదలచిన వారు www.amaravati-marathon.run వెబ్ సైట్ ద్వారా పేర్లు నమోదు చేసుకుని, 6వ తేదీ సాయంత్రం తమ బిబ్ నంబర్లు, కిట్ తీసుకోవాలని సూచించారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన టీ-షర్టును విడుదల చేశారు. కార్యక్రమంలో డీసీపీ కాంతి రాణా టాటా పాల్గొన్నారు.

# అంతర్ వర్సిటీ క్రికెట్ పోటీలకు డాక్టర్ ఎన్టీఆర్ వర్సిటీ జట్టు



జట్టు సభ్యులతో వర్సిటీ ఉపకులపతి డాక్టర్ సీవీరావు, రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు, తదితరులు

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** విశాఖపట్నంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల క్రికెట్ పోటీల్లో పాల్గొనే డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం జట్టును వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఇ.త్రిమూర్తి మంగళవారం వెల్లడించారు. ఎంపికైన జట్టు సభ్యులను వర్సిటీ ఉపకులపతి డాక్టర్ సీవీరావు, రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు, ఏఎంసీ ఛైర్మన్ డాక్టర్ రాజారావు అభినందించారన్నారు.

**జట్టు సభ్యులు:** కె.వెంకట సాయిరామ్, కె.ఆకాష్ (సిద్ధార్థ వైద్య కళాశాల), ఆర్.గౌతమ్, ఎస్వీఎస్ సందీప్, జి.హర్షసాయికృష్ణ (ఎన్ఆర్ఐ వైద్య కళాశాల, చిన్నకాకాని), ఎం.మహేష్, సీహెచ్‌పాండురంగారెడ్డి (ఆశ్రం వైద్య కళాశాల, ఏలూరు), పీఆర్‌రోహిత్ (రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ), జేఎఫ్ ఫ్రీజెన్ రోజ్ (కస్తూరి ఫార్మసీ కళాశాల, అనంతపురం), ఎల్.గోకుల్ సాయి బాలాజీ, కె.అశ్విత్ (జీఎస్ఎల్ వైద్య కళాశాల, రాజమండ్రి), జి.సంతోష్ రావు (కోనసీమ వైద్య కళాశాల, అమలాపురం), ఆర్.హరిచరణ్, కె.సాయి గోపీనాథ్ (కాటూరి వైద్య కళాశాల, చిన్నకోండ్రుపాడు), ఎస్వీఎస్‌షణ్ముఖ (ఆంధ్రా వైద్య కళాశాల, విశాఖపట్నం), జీఎస్‌వీఎస్‌సౌమిత్‌చౌదరి (మహారాజ వైద్య కళాశాల, విజయనగరం). ఈ జట్టుకు గుంటూరు జిల్లా తక్కెళ్లపాడులోని సిబార్ దంత కళాశాలకు చెందిన వ్యాయామ విద్యా సంచాలకుడు ఎస్ఎం ఇర్ఫాన్ కోచ్‌గా నియమితులయ్యారు.

# భువికి దిగివచ్చిన వైభవమే దివిసీమ శతకం



దివిసీమ శతకం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న చాగంటి, మండలి బుద్ధప్రసాద్ తదితరులు

ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు

**అవనిగడ్డ న్యూస్‌టుడే:** ఆకాశం నుంచి భువికి దిగివచ్చిన దివిసీమ వైభవమే దివిసీమ శతకమని ప్రవచన సార్వభౌమ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు రచించిన దివిసీమ శతకాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం సాయంత్రం ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. కోనసీమ, రాయలసీమలలో వినాయకుడిని ఆరాదిస్తారని, దివిసీమలో సుబ్రహ్మణ్యేశ్వరుని కొలుస్తారని చెప్పారు. ప్రేమ అనేది అందరి మీద సమానంగా ఉండాలన్నారు. స్వార్థంతో కాకుండా ప్రతి ఒక్కరూ సమాజహితం కోసం పనిచేయాలని సూచించారు. కూచిపూడి నాట్యం దివిసీమకు మణిహారం అని చెప్పారు. దివిసీమలోని ప్రసిద్ధి చెందిన గ్రామాలు, మహిమలు గల పుణ్యక్షేత్రాలను, వివిధ రంగాల్లో దివిసీమకు వన్నె తెచ్చిన మహనీయుల గురించి ఈ గ్రంథంలో స్పష్టంగా వివరించారని చెప్పారు. సీమలన్నింటిలో దివిసీమ మేలు అని చాటిచెప్పడానికి ఈ శతకం ఉపకరిస్తుందన్నారు. దివిసీమ చారిత్రకంగా అన్ని తెలుగు రాజవంశాలూ అడుగుపెట్టిన సీమ అని, సముద్రయానానికి, వ్యాపారానికి అనువైన ఈసీమపై ఆదిపత్యం కోసం జరిగిన యుద్ధాల గురించి సవివరంగా వివరించి ఆకట్టుకున్నారని పేర్కొన్నారు. సర్వకళలకు నిలయం దివిసీమ అని, స్వాతంత్ర్యోద్యమ సీమ గురించి రచయిత వివరించిన తీరు అద్భుతంగా ఉందన్నారు. రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ దివిసీమపై శతకం రాయాలని తెలుగు బంధువు ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ కోరగా ఈ గ్రంథాన్ని రచించానని చెప్పారు. దివిసీమతో తనకు ఉన్న అనుబంధం గురించి వివరించారు. అష్టావధాని పాలపర్తి శ్యామలానందప్రసాద్ మాట్లాడుతూ దివిసమ చారిత్రక విషయాలను పూర్తిగా వివరించారన్నారు. ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ దివిసీమ చరిత్రను దశదిశలా చాటేందుకు ఈ శతకం దోహదపడుతుందన్నారు. తొలుత దివిసీమ శతకంలోని 108 పద్యాలను 108 బెలూన్లలో ముద్రించి ఆ కాశానికి అంకితం చేశారు. ఆకాశంలో రంగురంగుల బెలూన్లు ఎగురుతూ తెలుగు సాహిత్య చరిత్రలో సరికొత్త ఆవిష్కరణకు నాందిగా నిలిచాయి. రాష్ట్ర ప్రభుత్వ క్రీడా యువజన వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం, కూచిపూడి నాట్యారామం అధ్యక్షుడు కూచిబొట్ల ఆనంద్, అమెరికా తెలుగు సంఘానికి చెందిన తోటకూర ప్రసాద్, ఎక్కా వెంకట్, వామరాజు సత్యమూర్తి (సింగపూర్) తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన సాహిత్య ప్రేమికులు, విద్యార్థులు

# నడక.. ఆపక..



5, 6 ఏళ్ల నుంచే ఆటల వైపు పిల్లల్ని నడిపించాలి. దీంతో శారీరక దృఢత్వం వస్తుంది. క్రీడలతో మానసిక వికాసం కలిగి ఏది తప్పో.. ఏది ఒప్పో పిల్లలు తెలుసుకోగలుగుతారు. ఆటలతోనే ఆరోగ్య భారతం సాకారమవుతుంది.

**- సచిన్ టెండూల్కర్, క్రికెట్ దిగ్గజం, భారతరత్న**



**తెల్లవారుజామున మైదానాలు... కాలిబాటలు నడిచే వారితో కళకళలాడిపోతున్నాయి... ఆయాసం అవస్థ పెడుతున్నా ఎంతో ఓర్పుతో నడుస్తున్న వృద్ధులను చూసి ఉంటారు.. ఇక తప్పదు నడవాల్సిందేననే నిట్టూర్పుతో కాలిబాటలో కనిపించే మధ్య వయస్కులు పరిచయం అవుతుంటారు.. నడక ఆరోగ్య చిహ్నమైనప్పుడు కేవలం వీరిలో మాత్రమే ఎందుకు ఆరోగ్యంపై శ్రద్ధ కనిపిస్తోంది.. చిన్నారులు ఎందుకు ఉదయం వేళ నడక దారిలో కనిపించడం లేదు..**

న్యూస్‌టుడే, అమరావతి ఫీచర్స్

అనారోగ్యానికి బాల్యం నుంచే బాటలు వేసుకుంటున్నాం.. చిన్నారులు నడక మానేస్తున్నారు.. మీరు ఔనన్నా కాదన్నా ఇది వాస్తవం.. ఉదయం బడికి వెళ్లాలంటే ఇదివరకు అమ్మానాన్నలు వచ్చి దిగబెట్టేవారు కాదు.. కానీ ఇప్పుడు వారికి నడిచే ఓపిక ఉన్నా జాగ్రత్తగా చూసుకోవాలన్న తపనతో దాన్ని దూరం చేస్తున్నారు.. ప్రైవేటు బడులకు వస్తున్న పిల్లల్లో 90 శాతం మంది చిన్నారులు వ్యాన్, ఆటో ద్వారానో లేదా తల్లిదండ్రులు ద్విచక్ర వాహనంపై దిగ్గబెట్టడం ద్వారానో చేరుకుంటున్నారు. . నడిచే అలవాటు.. సైకిల్ వినియోగం ఉన్న రోజుల్లో అనారోగ్యాలు 60 ఏళ్లకు పలకరించేవి.. ఇప్పుడవి 20 ఏళ్లు ముందుగానే వచ్చి పడుతున్నాయి.. నలభైల్లోనే అరవై ఛాయలు, జీవితం ఏదో అయిపోయినట్లుగా మాట్లాడే ధోరణి కనిపిస్తోంది.. ఇక నేటి తరంలో ముప్పైల్లోనే అనారోగ్యాలు చుట్టుముడుతున్నాయి.. ఈ పరిస్థితి నుంచి గట్టెక్కాలంటే బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు ఆయా దశల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కథనం.



### ఆలోచించండి.. శారీరక శ్రమ మన జీవితాల్లో ఉందా..?

నవ్యనగరి ప్రాంత పరిధిలోని గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని మొత్తం జనాభాలో నగరాలు, పట్టణాల్లో నివసించే జనాభా శాతం 40 పైగా ఉంది. రోజులో అందరికీ ఉండేది 24 గంటలే. అందులో శారీరక శ్రమకు వెచ్చిస్తున్న సమయం చూస్తే చాలా మందిలో సున్నాగా ఉంటోంది.

### 200 మీటర్ల దూరానికి దిగబెట్టాల్సిందేనా...

**పిల్లల్ని జాగ్రత్తగా పెంచుతున్నామనే భావనతో వారిని ఇంటి నుంచి స్కూల్‌కు బడిబస్సులో లేదా సొంత ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తున్నాం. బడి మన ఇంటికి 100, 200 మీటర్ల దూరంలో ఉన్నా చెయ్యి పట్టుకుని వారిని నడిపిస్తూ తీసుకెళ్లట్లేదు. ప్రభుత్వ బడుల్లో చదివే పిల్లలు ఇప్పటికీ 95 శాతం మంది నడిచి బడికి వెళ్తూ చలాకీగా ఉంటున్నారు. బస్సులు అందుబాటులో లేని వారు రెండు నుంచి మూడు కి.మీ నడుచుకుంటూ వచ్చి తిరిగి వెళ్తున్న దృశ్యాలు పల్లెల్లో ఇప్పటికీ కనిపిస్తాయి.**



**పట్టణాలు, నగరాల్లో పరిస్థితి...**

| వయసు | నడక శాతం |
|---|---|
| 6 - 14 | 10 |
| 15- 25 | 30 |
| 26 - 40 | 20లోపు |

- ❖ చిన్నారులూ నడక మానేస్తున్నారు
- ❖ పట్టణాలు, నగరాల్లో 90 శాతం ఇదే తీరు
- ❖ 500 మీటర్ల దూరానికి 92శాతం ఉద్యోగులు బండిపైనే...
- ❖ అనారోగ్యం చుట్టుముట్టాక మైదానాలకు పరుగు





### మూలం పట్టుకోవాల్సిందే..

శరీరానికి శారీరక శ్రమ ఎంతో అవసరం.. ఇది అందరూ గుర్తెరగాల్సిన కీలకమైన విషయం. పూర్వం ప్రతి పని శారీరక శ్రమ ద్వారానే జరిగేది. ఇప్పుడు యంత్రాలు ఆ పనిచేస్తున్నాయి. ఇక్కడే మూలం మరచిపోయాం. సంపూర్ణ ఆరోగ్యం.. మానసిక వికాసం కోసం మళ్లీ మూలం పట్టాల్సిందే. అది నడక కావచ్చు.. శరీరానికి ఉపయోగపడే శ్రమ కావచ్చు.. వ్యాయామం, క్రీడలు ఉండవచ్చు. శరీరం వ్యాధులతో శల్యమవ్వకుండా అవి అసలు మన దరికే చేరకుండా ఉండేందుకు రోజులో కనీసం 40 నిమిషాలు నడక సాగించాల్సిందే.

### నడక దారుల్లో వయోజనులే ఎక్కువమంది..

విజయవాడ, గుంటూరు నగరాలతో పాటు సత్తెనపల్లి, తెనాలి, మంగళగిరి, నూజివీడు, గుడివాడ, పొన్నూరు, నందిగామలోని నడకదారులను పరిశీలిస్తే ఆపసోపాలు పడుతూ నడుస్తున్న వయోజనులు ఎక్కువ మంది కనిపిస్తున్నారు. వారిని కదిలిస్తే మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు, రక్తపోటు, జీర్ణకోశ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు అధిక సంఖ్యలో ఉన్నారు. వ్యాధి ముదరకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం నడుస్తున్నారు.

### ఇలా మనం చేయలేమా..?

సింగపూర్ దేశంలో బడికి కనీసం 200 మీటర్ల దూరం నుంచి ఏడేళ్లపైన వయస్సు ఉన్న పిల్లలు నడిచి రావాలి. బడి ప్రాంగణం బయటే వాహనాలు నిలుపుదల చేయాలి. రోజులో 120 నిమిషాలు ఆటలాడాలి. వ్యాయామానికి విధిగా చిన్నారులు సమయం కేటాయించాలి.



ఉద్యానబాటలో మహిళల నడక...

**(వయస్సు 15- 17)**

గుంటూరు నగరంలో 100 మంది ఇంటర్ విద్యార్థులపై పరిశీలన...

| | |
|---|---|
| పాఠశాల బస్సులో వచ్చినవారు | 62 |
| ద్విచక్ర వాహనంపై వచ్చినవారు | 34 |
| నడిచి వచ్చినవారు | 4 |

**(వయస్సు: 10 - 14)**

సత్తెనపల్లి పట్టణం ఓ ప్రైవేటు బడిలో 100 మందిని పరిశీలిస్తే...

| | |
|---|---|
| తల్లిదండ్రులు ద్విచక్ర వాహనంపై దిగబెడుతున్నవారు | 84 |
| బస్సులో వచ్చినవారు | 7 |
| నడిచి వచ్చినవారు | 9 |
| బడి 200 నుంచి 500 మీటర్ల దూరంలో ఉన్న వారూ బండిపై వచ్చిన వారు | 36 |

**సత్తెనపల్లి, ముప్పాళ్ల మండలాల్లో...**

ఎవరిపై : స్థానికంగా నివాసం ఉంటూ ఆయా కార్యాలయాల్లో పనిచేసే 100 మంది ఉద్యోగులపై పరిశీలన.

| | |
|---|---|
| ద్విచక్ర వాహనంపై వచ్చేవారు | 92 |
| నడక, ఆటోలో వచ్చేవారు | 8 |

500 మీటర్ల నుంచి ఒక కిలోమీటరు దూరంలో ఉన్న కార్యాలయానికి చేరుకునేందుకు నడకకు ఉద్యోగులు.. ఉపాధ్యాయులు ఇష్టత చూపించట్లేదు. బడి గుమ్మం వరకు దిగబెట్టే ఆటోను మాట్లాడుకుని వెళ్తున్నారు.




శీనివాసుని నమూనా ఆలయం

## శ్రీవారి సన్నిధిలో నృత్యోత్సవాలు...



విజయవాడ పటమట రైతుబజార్ వద్ద శ్రీ లక్ష్మీ శ్రీనివాస వాసవిసేవా సమితి ఆధ్వర్యంలో శ్రీవారి నిత్యోత్సవాలు వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. శ్రీవారి నమూనా ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికపై కళాకారిణుల నృత్యాలు ఆకట్టుకుంటున్నాయి.

– ఈనాడు, విజయవాడ





కళాకారిణుల నృత్యాలు

# కళ్లార్పుతుండవోయ్..!



➠ నిమిషానికి 15 సార్లు చేస్తే మేలు ➠ అరగంటకోసారి కళ్లకు వ్యాయామం తప్పనిసరి

➠ పెరుగుతున్న దృష్టి లోపాలు ➠ యుక్త వయస్సులోనే కళ్లద్దాలు ➠ ఆధునిక గాడ్జెట్‌ల వల్లే అంటున్న నిపుణులు



❖ 'మా అబ్బాయి ఎంత చెప్పినా వినట్లేదు. స్కూల్ నుంచి వచ్చినప్పటి నుంచి అదే పనిగా స్మార్ట్‌ఫోన్‌ని వదలడం లేదు. కాసేపు పక్కన పెట్రా అంటే ససేమేరా అంటున్నాడండీ..'

**- ఓ తండ్రి వైద్యుడికి చేసిన ఫిర్యాదు.**

❖ 'మీ అబ్బాయి అద్దాలు వాడుతున్నారు కదూ..!' అని తనకు తెలిసినట్టుగా అన్నాడు డాక్టర్.

**- 'మీకెలా తెలుసండీ' అని నోరెళ్లబెట్టాడు తండ్రి.**

ఈనాడు డిజిటల్, అమరావతి


'ఈ గాడ్జెట్లను ఎంతవరకూ వాడాలో అంతవరకే వాడాలి. మితిమీరితే మీవాడు ఇలానే కళ్లద్దాలు పెట్టుకోవాల్సిందే మరి. అని డాక్టర్ చెప్పడంతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డారు. చాలా మంది తండ్రుల పరిస్థితి ఇది.

అద్దాలు రానివారు అదృష్టవంతులంటారు. అద్దాలు లేకుండా ప్రపంచాన్ని చూడటం అనేది వరమే. ఇప్పుడా అదృష్టవంతుల సంఖ్య బాగా తగ్గుతోంది. చుట్టూ ఉన్న సమాజాన్ని అద్దాలతోనే చుడాల్సి వస్తోంది. దేవుడిచ్చిన కళ్లు రెండయితే, స్వయం కృతాపరాధంగా సంపాదించేవి మరో రెండు.. అవేనండీ అద్దాలు. కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవడానికి వాటితోనూ వ్యాయామం చేయించాలి. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి దోహదపడుతుందనటంలో సందేహం లేదు. కానీ ఏదీ పరిమితికి మించికూడదు.

### ప్రతి పది మందిలో నలుగురు అద్దాలతోనే...


కళ్లకు ఇబ్బంది కలిగించే ఏ పరిజ్ఞానమైనా అవసరమైనంత మాత్రమే వాడాలని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇప్పుడొచ్చే అత్యాధునిక గాడ్జెట్‌లైన స్మార్ట్‌ఫోన్, ట్యాబ్, ల్యాప్‌టాప్, ఎల్ఈడీ టీవీ లాంటివి ఎక్కువసేపు చూస్తే కళ్లకు ఇబ్బందే. ఇలా ఎక్కువ గాడ్జెట్‌లకు అలవాటై ఎక్కువ సమయం వెచ్చించి కళ్లకు ఇబ్బందులు తెచ్చుకుంటున్నారు. దీంతో దృష్టి లోపాలు తలెత్తుతున్నాయి. చివరకు కళ్లద్దాలు వాడాల్సి వస్తోంది. నిపుణుల అంచనా ప్రకారం ఇప్పుడు ప్రతి 10 మందిలో కనీసం నలుగురు నుంచి ఐదుగురు అద్దాలతోనే కనిపిస్తున్నారు. ఇవి జన్యుపరంగా వచ్చిన లోపమా అంటే లేదు.. స్వయం కృతాపరాధమేనని అంటున్నారు వైద్యులు.

### కళ్ల మంట, తెలియని అలసట...



గాడ్జెట్స్ వాడేవారిలో కళ్లార్పడం తగ్గిపోవడంతో నల్లగుడ్డుపై పొర పొడిగా మారుతోంది. దీనివల్లే కళ్లు మండుతున్నట్లు, తెలియని అలసట ఉన్నట్లనిపిస్తుందని చెబుతున్నారు. ఎక్కువగా ఏసీలో కూర్చున్నవారిలోనూ ఈ సమస్య కనిపిస్తోంది. ఈ యంత్రాల ద్వారా గదిలోని తేమతో పాటు కంటిలోని తేమనూ లాగేస్తున్నాయి. తద్వారా గదిలోని తేమతో పాటుగా కంటిలోని తేమనూ లాగేస్తున్నాయి. తద్వారా కంటిలోని తేమ మాయమవుతోంది. ఇప్పటికైనా జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఈ సమస్య ఉంటే ఆర్టిఫీషియల్ డ్రాప్స్ ద్వారా ఉపశమనం పొందవచ్చని వారు సూచిస్తున్నారు. ఏసీకి ఎదురుగా ఎప్పుడూ కూర్చోవద్దని అంటున్నారు.

### కళ్లార్పడమూ తగ్గింది..



సహజంగా ప్రతి వ్యక్తి ఒక నిమిషానికి 15 సార్లు కళ్లార్పుతారు. ఇది జరిగితేనే కళ్లకు రక్షణ ఉంటుంది. నగరవాసుల్లో కళ్లార్చే రేటు బాగా పడిపోయిందంటున్నారు వైద్య నిపుణులు. ఇలా చేయడం వల్ల నల్లగుడ్డుపై ఉన్న పొర పగిలిపోతోంది. స్మార్ట్‌ఫోన్, ట్యాప్, ల్యాప్‌ట్యాప్ లాంటి గాడ్జెట్ల మోజులో పడి అందులో లీనమైపోయి కళ్లార్పడం బాగా తగ్గించేశారు. నిపుణుల పరిశీలన ప్రకారం వీటిని వాడే వ్యక్తి నిమిషానికి ఐదుసార్లు కూడా కళ్లార్పడం లేదంటున్నారు. కళ్లు ఆర్పడం వల్ల గుడ్డుపై ఉన్న పొర తడుస్తూ కంటికి కావాల్సిన ఆక్సిజన్‌ను అందిస్తుంటుంది. దానివల్ల కళ్లకు రక్షణ ఏర్పడుతుంది.

### ఇబ్బంది అయితేనే.. వస్తున్నారు..

కళ్లకు తరచూ వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వారి సంఖ్య తక్కువే. కళ్లు బాగా నొప్పి పెడితే ఆస్పత్రులకు వస్తున్నారు. కొందరు దృష్టి లోపం ఉన్నా.. అద్దాలు పెట్టుకోవడం లేదు. ఇలాంటి వారిలో సమస్య రెట్టింపు అవుతోందని చెబుతున్నారు.



### ఏం చేస్తే బాగుంటుంది..

❖ గాడ్జెట్‌లను అవసరం మేరకే చూసుకుని పక్కనపెడితే మంచిది.

❖ పనిలో ఉన్నా ప్రతి అరగంటకో, గంటకో కనీసం 2 నిముషాల పాటు కళ్లను పైకి, కిందకు కుడి ఎడమలకు చూడటం, కనుగుడ్డును తిప్పాలి.

### ఇదీ నిజం..

❖ కళ్ల పరీక్షల కోసం ఆస్పత్రికి వచ్చేవారిలో 60-70 శాతం మందికి అద్దాల్ని సూచిస్తున్నారు.

❖ అద్దాలు కలిగిన వారిలో 30 శాతం మంది యువతే.

❖ గత ఐదేళ్ల కాలంలో అద్దాలు తగిలించుకునే వారి సంఖ్య రెట్టింపయ్యిందని నిపుణుల అంచనా.

**కళ్లద్దాలు పొందేవారిలో..**

| | |
|---|---|
| దృష్టి లోపం ఉన్నవారు.. | 50 శాతం |
| కళ్లు అలసటగా ఉన్నవారు.. | 30శాతం |
| తలనొప్పి ఉన్న వారు.. | 20 శాతం |

**సెల్‌ఫోన్/ట్యాబ్..**

కళ్లకు ఉండాల్సిన దూరం- కనీసం 1 నుంచి 1.5 అడుగులు

పెడుతున్నది- 1.5 అడుగులు

**ల్యాప్‌టాప్/ కంప్యూటర్**

కళ్లకు ఉండాల్సిన దూరం- కనీసం 2 - 2.5 అడుగులు

పెడుతున్నది- 1.5 అడుగులు



### ఈ ఆహారమే మేలు.. ›››

విటమిన్ ఏ, డీ ఉన్న ఆహార పదార్థాల్ని ఎంత బాగా తీసుకుంటే కళ్లకు అంత మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. చేప, గుడ్డు, పాలు, క్యారెట్ లాంటి వాటితో పాటు పండ్లను తీసుకోవాలి. దృష్టిలోపమున్నా, లేకపోయినా విటమిన్ ఏ డ్రాప్స్‌ని పిల్లలకు కచ్చితంగా వేయించాలి.



### లోపం ఎలా వస్తోంది..? ›››

ఆస్పత్రులు, క్లినిక్‌లకు వచ్చే వారిని పరీక్షించినప్పుడు కళ్ల పరంగా చాలా లోపాలు బయటపడుతున్నాయి. వీరిలో ఎక్కువ మంది స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్, ట్యాబ్‌లాంటి వాటితో గడుపుతున్నారు. అదీ రోజుకు మూడు గంటలు, దానికి మించి వాడుతున్నారు. ఇలాంటి వారిలో కళ్లకు బాగా అలసట రావడం, నిద్రపోవాలని అనిపించడం, కళ్లు నొప్పిగా ఉండటం, తలనొప్పి పెరగడం, నుదురులో తిరుగుతున్నట్లు అనిపించడం, తెర, అక్షరాలు చూసినప్పుడు నొప్పి పెట్టడం లాంటి లక్షణాలు ఉన్నట్లు వారు గుర్తించారు. వీటికి చాలా దగ్గరగా కూర్చోవడమూ ప్రమాదంగా పరిణమించింది.



### కంటికి విశ్రాంతి తప్పనిసరి ›››

ప్రస్తుతం కంటికి తగినంత విశ్రాంతి ఇవ్వడం లేదు. ఎప్పుడూ సెల్‌ఫోన్, కంప్యూటర్లపై గడుపుతున్నారు. అలాగే మారుతున్న ఆహారపు అలవాట్ల వల్ల తగినంత పోషకాలు అందకపోవడం కూడా చిన్న వయస్సులోనే దృష్టి లోపాలు తలెత్తడానికి కారణం. అందుకే పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలి. ఎక్కువ మంది కంటి సంబంధిత ఇబ్బందులు వచ్చినప్పుడే ఆస్పత్రికి వస్తున్నారు. అలాకాకుండా ఏడాదికి ఒకసారి తప్పనిసరిగా పరీక్షలు చేయించుకుంటే మంచిది. కంప్యూటర్ ముందు ఎక్కువగా గడిపేవారు ప్రతి 20 నిముషాలకు 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువులని 20 సెకండ్ల పాటు చూస్తే మంచిది. కాంతి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంట్లో, కార్యాలయాల్లో సరిపడా వెలుగు వచ్చేలా చూసుకోవాలి. ఒకవేళ సైటు వచ్చినా ఇబ్బంది లేదు. ఆహారంలో మార్పు, మందుల వాడకం వల్ల అదుపులో ఉండటంతో పాటు, తగ్గే అవకాశం ఎక్కువగా ఉంది.

– కృష్ణారెడ్డి, కంటి వైద్య నిపుణులు






## పత్తి... దుమ్మెత్తి...

పచ్చగా కళకళలాడుతూ కాయలు కాయాల్సిన పత్తిపైరు ఇది. గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం పేరేచర్ల వద్ద క్వారీ నుంచి వెలువడుతున్న దుమ్మూధూళితో నిండిపోయింది.





## చెట్టుకొమ్మలు... చుట్టేసి..

గుంటూరు నగరం మిర్చియార్డు దగ్గరలో ఉన్న ఓ జిన్నింగు మిల్లు నుంచి దూది పోగులు చుట్టుకుని ఎండిపోయిన చెట్టు

– ఈనాడు, గుంటూరు

# EENADU CLASSIFIEDS

## BIRTHDAY GREETINGS




## AUTOMOTIVE

### VEHICLES WANTED

**TEN TYRES** Rockbody 2014-17 Tippers-6 Leaseకి కావలెను. 6 Units 2016-17 Model 5 Tippers Earth workకి కావలెను. 200 మెషిన్ కావలెను. ✆ 96427 71999.

## BUSINESS SERVICES

**ఉత్పత్తి, బిజినెస్,** ఫైనాన్స్, కన్‌స్ట్రక్షన్, అన్ని సర్వీస్ సంస్థలు, సమాజముతో పరిచయాలు పెంచుకోవాలనుకొంటున్నాము. A to Z సర్వీసెస్. ✆ 88855 22150.

### BUSINESS OFFER

**Mobikwik** "e" Kyc Process, Collecting Thumb Impression of Customers, Areawise Venders Wanted '11' Months Contract- Hyd. ✆ 8099089989/ 8008686993

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

**శ్రీ గాయిత్రి కుటీరపరిశ్రమ.** ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మెషిన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణా థియేటర్ వద్ద, రాజమండ్రి, ✆ 98498 22423. (నో ఛార్జెస్).

**శ్రీ అన్వయ్** క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేస్తూ రోజూ మంచి ఆదాయం. అచ్చు, మైనము మేమే ఇస్తాము. No Charges. 09791195576, 097908 52975.

### WANTED DEALERS / AGENTS

**WANTED DISTRIBUTORS**
Alphabets
Re-defining Technology....
(A NASSCOM Registered Co.)
Introducing
3D TECHNOLOGY TEXTBOOKS & NOTE BOOKS WITH AUGMENTED REALITY FOR SCHOOLS
A REVOLUTIONARY CHANGE IN TEACHING METHODOLOGY
99489 33369
87904 39969

**Wanted Dealers** & Distributors (For Mileage) Neo Platron India Pvt. Ltd. Ph: 7337441146

## EDUCATION

*Core & Adv.Java by Mr. Surya 10+ Yrs. Real Time Faculty 4 Weeks (Sat & Sun- 50 Hrs.) Batch Starts: 05-01-2018. ✆ 83412 62728.*

### HOME TUITIONS

**ప్రత్యూష హోం** ట్యూషన్స్ LKG To P.G, B.Tech, Eamcet, NEET, JEE, IIT, CA, CPT, GRE, E & H కంప్యూటర్స్ ఆల్ హోంట్యూటర్స్‌కు. ✆ 0866-6535749, 92900 05677.

### DISTANCE EDUCATION

**ప్రభాస్ కాలేజి** VJA: Distanceలో B.A., B.Com, B.Sc, BBA, BHM, MA, M.Com, M.Sc, MHRM, MBA, MCA, BLIS, MLIS. యూనివర్శిటి ఫీజు Exams : May-2018, Ph: 2532525, 94418 02525.

## HEALTH CARE

### WEIGHT LOSS CENTER

**5 వారాలలో** డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

## PEOPLE CARE

### OLD AGE HOME

**అమరావతి ఓల్డేజ్** హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

## REAL ESTATE

**A.P.Govt అమరావతి** రాజధాని నిర్మాణములకు రైతులనుంచి తీసుకొన్న భూములకు ప్రతిగా సచివాలయం/VIT ప్రాంతంలో రైతులకిచ్చిన స్థలము అమ్మకము. J.P.చౌదరి. ✆ 84640 37777.

**రాజధాని అమరావతి** రాయపూడి మందడం, ఉద్దండరాయునిపాలెం వెలగపూడికి అతి దగ్గరలో గ॥ 7500/- అపార్ట్‌మెంట్ ప్లాట్ 15 లక్షలు. బ్యాంక్‌లోన్ కలదు. 92464 70909.

### FLAT FOR SALE

*ప్రసాదంపాడు వికాస్ స్కూల్ ప్రక్కన CRDA అప్రువల్ 2BHK అపార్టుమెంట్ 1035 S.Ft గృహప్రవేశానికి సిద్ధంగా కార్‌పార్కింగ్, జనరేటర్ బ్యాక్‌అప్‌తో 36 L. ✆ 98661 21609, 96403 42295.*

**Enikepadu 0.2KM** to NH5, 2&3 BHK Deluxe Flats For Sale, Opp. Delhi Public School, 80 Ft Road Face. ✆ 90300 45445.

**Splendido**
Super Luxury Flats
(Lavish & Spacious)
- 3 BHK, Children Park.
- Club Amenities.
- All Round & Terrace Gardening.
- Modular Kitchen & 5 A.Cs.
- # Gayathri Nagar,VJA.

94 94 40 30 40

**పెనమలూరి సెంటర్‌కి** దగ్గర పద్మావతి గార్డెన్స్ సమీపములో గ్రూప్‌హౌస్ గార్డెన్స్ నందు 2 BHK ఫ్లాట్స్ లిఫ్ట్ కార్‌పార్కింగ్‌తో గృహప్రవేశమునకు కలవు. ✆ 97006 57888.

**బందరురోడ్డు కంకిపాడు** - గన్నవరం రోడ్డు ఈడ్పుగల్లు దగ్గర రాఘవ ఎస్టేట్స్‌లో 2 B/R అపార్టుమెంట్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 99496 43105.

### HOUSE FOR SALE

*42 లక్షలకే Benz Circle కు 12 KM పరిధిలో 183 చ॥గ॥లో నిర్మిస్తున్న ఇండివిడ్యువల్ & Duplex హౌస్‌లు 80% Loan సౌక॥తో అమ్మకం. ✆ 80961 23123.*

**99 హౌసెస్** గల హౌసింగ్ కాలనీలో 200/ 254 చ॥గ॥లలో మీ ప్లాన్ ప్రకారం హౌసెస్ నిర్మించబడును. ఎయిర్‌పోర్టు, HCL, L&T, IT పార్క్‌లకు సమీపమున కేసరపల్లిలో బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. ✆ 92489 31111.

### PLOT FOR SALE

**Kankipadu, Vijayawada:** CRDA Aprvd. Plots: 143, 183, 200, 220, 234, 250 & 327 Sq.Yds @ Rs: 11,999/- Per Sq.Yd. Ph: 9959834503 & 9030262246.

**కానూరు కెనడి** వెనుక 530 గ॥ N/E LO/ J.ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ 400 గ॥ స్థలం స్పాట్ రిజిస్ట్రేషన్ నో బ్రోకర్ ✆ 85238 99999, 62814 41039.

**మధ్యతరగతి వారు** కోటీశ్వరులయ్యే మంచి అవకాశం. తక్కువ పెట్టుబడి ఎక్కువ భూమి 22 సెంట్లు 100 ఎర్రచందనం చెట్లు (పట్టాదారు పాస్‌బుక్‌తో) స్పాట్ రిజి॥ 8వ సం నుండి ఆదాయం 15 గ్రా॥ గోల్డ్‌ఫ్రీ. ✆ 88018 03689.

**రాజధానికి అత్యంత** దగ్గరలో ఉత్తరవాహినిగా ప్రవహిస్తున్న కృష్ణా నదికి, వైకుంఠపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి అత్యంత సమీపంలో అమరావతి నుండి విజయవాడ వెళ్ళు మెయిన్ రోడ్‌ను ఆనుకొని పెద మద్దూరులో అత్యంత విలువైన ఓపెన్ ప్లాట్స్ చ.గ కేవలం రూ 4500/- మాత్రమే. సంప్ర: 99599 53069.

**రాజధానిలో 200** అ॥ సీడ్ యాక్సెస్ రోడ్‌ను ఆనుకొని పెద మద్దూరు నందు CRDA అప్రూవల్‌తో అతి తక్కువ ధరలో సులభ వాయిదాలలో ప్లాట్లు. మార్కెటింగ్ సిబ్బంది కావలెను. ✆ 93976 00348.

**మంగళగిరి నుండి** రాజధాని వైపు గేటెడ్ కమ్యూనిటి వెంచర్‌లో ప్లాట్లు, విల్లాలు, LEPL వారి సౌజన్యంతో శ్రీసిటీ ఫేజ్ -1,2,3, లోన్ సౌకర్యం. శ్రీసాయిప్రగతి ఇన్‌ఫ్రా & డెవలపర్స్. రఫీ. ✆ 99661 49858.

**విజయవాడ కీసర** టోల్‌గేట్ దగ్గర గ॥ 1900/- ★ ఇబ్రహీంపట్నం - ఫెర్రీ దగ్గర CRDA గ॥ 9000/- ఇన్‌స్టాల్‌మెంట్‌లో ★ మంగళగిరి టెక్నోటవర్స్ వెనుక CRDA గ॥ 10,000/- రూ॥ ✆ 95333 45555.

**ఫ్లాష్.. ఫ్లాష్..** కంకిపాడుకి అతిదగ్గరలో ఇళ్ళకు దగ్గరగా 120, 130, 140, 155, 165 చ.గ. CRDA ప్లాట్స్ 75% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ✆ 80997 07055.

### LEASE

**1700 Sq.Ft** Office Space/ 3 Bed Room House For Rent, 2nd Floor, Opp Siddhartha Academy, Mogalrajapuram, Vijayawada-10 Contact: 0866-2470789.

## TO-LET

### COMMERCIAL

**కమర్షియల్ స్పేస్ అద్దెకు**
విజయవాడ ఆటోనగర్ 100' రోడ్డు ఫేస్ లారీ కాటా ప్రక్కన 3వైపులా రోడ్లు, 72HP కరెంట్‌తో 1750 చ॥గ॥ స్థలము లోపల షెడ్డుతో అద్దెకు కలదు.
✆ 77993 46777
93482 95999

## SECONDS SALE

**శ్రీ బాలాజీ ట్రేడర్స్** పాత డబుల్ కాట్, ఫర్నీచర్, బీరువాలు, A/C లు, ఫ్రిజ్‌లు, కంప్యూటర్స్, బ్యాటరీలు, పాత కలప దర్వాజాలు, మోటర్లు, ఐరన్ గ్రిల్స్ కొనబడును, అమ్మబడును. ✆ 98488 37259.

## JOBS

*Gold & Diamond Jewellery Experienced Sales Executives Wanted. Walk-in Interview with Biodata & Photo. Bomaby Jewels Paradise, Next to Sweetmagic, M.G. Road, Vijayawada. ✆ 2473412/ 2483412.*

*Wanted Marketing Persons with 2-3 Y. Exp. in Plastic Products (P.P. Ropes, Tarpalines etc) Qul: Any Degree, A: 30-35 ✆ 99128 07966. sales.vedavja@gmail.com*

*Ignis Careers Pvt Ltd., An English Training Frim is Recruiting Sales/ Marketing: 3 Years Exp. in School Related Business, Banking, Insurance Etc., Salary: 20K to 30K. Locations: Krishna, Guntur. Apply with CV/ Resume to hr@igniscareers.com, ✆ 9100778563/ 9989027755. (Call Between Mon-Sat 9.30 AM- 6 PM)*

*ఇండివిడ్యువల్ హౌసెస్, ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, లేడీ DTP ఆపరేటర్, రిటైర్డ్ ఎంప్లాయిస్ శాలరీ 20 వేలు + కమీషన్ పద్ధతిపై కావలెను. ✆ 80965 56789.*

*బీసెంట్‌రోడ్‌లోని గార్మెంట్స్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ మెన్స్, సేల్స్ గర్ల్స్, హెల్పర్స్ కావలెను. ✆ 0866-6666365, 96428 09909.*

*Domestic కాల్ సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ/పు 120 మంది కావలెను. Qly: 10 to PG. ✆ 98856 62957, 98856 63761. ఏలూరు రోడ్, VJA.*

*లక్ష్మీప్రసన్న న్యూమ్యాటిక్ సర్వీసెస్ నందు పనిచేయుటకు టెక్నీషియన్స్ (ITI) Age: 35 Yrs. ఆఫీసు బాయ్స్ Qul: 10th కావలెను. మాచవరం డౌన్, VJA. ✆ 76750 21188.*

**Wanted Experienced** Female Telecallers. Qly: Inter/ Degree. Freshers also can apply. Sal: 10,000/-+ Inc.+ Bonus. ✆ 90322 81555.

**Wanted a** Faculty to teach C, Java, Oracle, dotnet, Android, Ph.P Tally and to deal Student Projects in Reputed Computer Training Institute. B.Tech/M.Tech (CSE, IT), MCA preferred. Contact: 80081 69169, 0866 - 2487655.

**Wanted Computer** Hardware Engineers (Fresh/ Exp) Female Front office/ Accounts & Male field executive - VLMS IT Solution company/ www.vlms.in, VJA Bhavanipuram. ✆ 9701227778/ 9032908558.

**Mark. Executives** & Telecallers to workin Loans & Insurance, Real Estate Field. Q: Inter, 8000+ Incen. ✆ 90303 06306, 95333 80595.

**Wanted Experienced** Beautician (F) for Newly established Beautiparlor in Vijayawada, Gurunanak Colony. ✆ 86396 26360.

**Accountant (Sr/** Jr) HR Exe/ Store Manager/ Civil Engineers/ Hardware/ Net Working/ Telecallers/ Sal: 7K to 35K. ✆ 0866-6641333.

**Home Based** Offline from Filling Projects Available Monthly Payments Q: Any Degree Only Females. ✆ 81064 28630, 95538 91525.

**కంప్యూటర్ ఉన్న** వారికి Online Home Based డేటాఎంట్రీ (టైపింగ్) వర్క్స్ కలవు. డైలీపేమెంట్స్ కలవు. No Targets. Cell: ✆ 90591 00048.

**Real Estate** నందు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన Telecallers కావలెను. ఫిక్స్‌డ్ జీతం + ఇన్సెంటివ్స్ కలవు. ✆ 90147 51555.

**Wanted Lady** Teachers 6th - 10th Telugu & NS. ఐడియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, రామనాథం వీధి, కస్తూరిబాయిపేట, VJA. ✆ 6615151.

**వంటమనిషి కావలెను.** కానూరులో 100 మందికి వంట చేయగల వంటమనిషి కావలెను. ✆ 90006 48068.

**ఉచిత శిక్షణ** & ఉపాధి కేంద్రం, MEPMA ఆధ్వర్యంలో ట్యాలీ, MS ఆఫీస్, టైపింగ్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కోర్సులలో. Opp. KBN కాలేజి, VJA. ✆ 91829 34370, 73311 23828.

**విజయవాడలోని లోన్స్** & భీమా కంపెనీలో స్త్రీ/పురుష అభ్యర్థులు కావలెను. Q: డిగ్రీ to PG, Age: 23 to 30, Sal: 11,000/- to 15,000/- ✆ 80745 99880.

**హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో** 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

**Jr. అకౌంటెంట్స్–** 02, Tally నందు 2- 5 సం. అనుభవం & Sr. సివిల్ ఇంజినీర్ B.Tech/ M.Tech కలిగి అపార్ట్‌మెంట్స్ కన్‌స్ట్రక్షన్స్ రంగంలో 10 - 15 సం. అనుభవం. ✆ 94942 53749.

**సబ్ కాంట్రాక్టర్స్** కావలెను:- ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపనీకి రోడ్ అప్రోచెస్‌కు మొరం సప్లయి చేయుటకు స్వంత లారీలు కల్గిన సబ్ కాంట్రాక్టర్స్ కావలెను. ✆ 94401 41586/ 93922 77175.

**అమెరికా వీసా** కలిగి, వంట చేయ కలిగి చిన్న పిల్లలిని చూసుకొనుటకు లేడీ ఆయా కావలెను. Cont: 9849021188, 9885260890.

**C & FA Firm** లో లోడింగ్ మరియు అన్‌లోడింగ్ చేయించుట యందు అనుభవం కలిగిన Dispatch Clerks మరియు MS Office నందు అనుభవం కలిగిన Computer Operators కావలెను. Walk in On 04.01.2018 @ No.202, New Friends Residency. Model Dairy MilkParlor Road, KVR Colony, Enikepadu, Vijayawada-521104, M:9440173457, 7997194777.

**విజయవాడలో ప్రముఖ** యాడ్ ఏజన్సీలో కొరల్‌డ్రా, అడోబ్‌ఇల్లుస్ట్రేటర్, ఫొటోషాపిలలో 2 సం.ల అనుభవం కలిగిన గ్రాఫిక్ డిజైనర్ కావలెను. సం॥ ✆ 94914 14477.

**ప్రముఖ MNC** కన్‌స్ట్రక్షన్ కం॥కై VJA, GNT, Hyd కొరకు సివిల్/ టెక్నికల్ స్టాఫ్ కా॥. Q: ITI, Dip., B.Tech. Exp/ ఫ్రెషర్స్. జీ: 14-18 వేలు. ✆ 9700487797.

**లేడీ కంప్యూటర్** ఆపరేటర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (పతంజలి ప్రొడక్ట్స్) కావలెను. శ్రీనివాస ఎంటర్‌ప్రైజస్, కరెంటు ఆఫీస్ రోడ్డు, జోజినగర్, భవానీపురం, విజయవాడ-12. ✆ 70326 81369 (జీతం: 10 వేలు).

**ప్యారడైజ్ హోం** గెస్ట్‌హౌస్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (F/M) & సర్వీస్‌బాయ్స్ కావలెను. (భోజనం+వసతి) పటమట. ✆ 94925 67856, 96412 34234.

**వాటర్‌క్లబ్ నందు** పనిచేయుటకు హౌస్‌కీపింగ్ (F), ఆఫీస్‌బాయ్, మార్కెటింగ్ (M) కావలెను. ఆటోనగర్ 100 అడుగులరోడ్, హిందూఆఫీస్ ప్రక్కన. ✆ 0866-2551955.

**ఆటోనగర్‌లో పనిచేయుటకు** సెక్యూరిటీ గార్డ్స్ మరియు CCTV అబ్జర్వేషన్ రిపోర్ట్ చేయగల సెక్యూరిటీ స్టాఫ్ కావలెను. ✆ 62812 07134.

**ఇంగ్లీష్, కామర్స్,** మాథ్స్, స్టాటిస్టిక్స్ బోధించుటకు పార్ట్ టైం అధ్యాపకులు కావలెను. ఆదిత్య కాలేజి, గోసాల, కంకిపాడు. ✆ 99852 66766.

**విజయవాడలోని ప్రైవేటు** బ్యాంకులలో ఉద్యోగాలకు M/F కావలెను. ఖాళీలు: 18, జీతం: 18K - 22K, Q: ఇంటర్ - PG. ✆ 90590 23542, 90529 40550.

**పటమట పంటకాలువ** రోడ్డులో టెలికాం ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ మరియు పికప్‌బాయ్స్ కావలెను. Q: ఇంటర్. ★ జీతం + ఇన్సెంటివ్స్. ✆ 92980 56789.

**Track on** కొరియర్స్, జింఖానా గ్రౌండ్ దగ్గర, గాంధీనగర్, VJAలో పనిచేయుటకు పార్ట్ టైం, (4:30 - 11 PM) పికప్‌బాయ్స్ కావలెను. ✆ 93462 54572.

**ప్రముఖ సివిల్** కన్‌స్ట్రక్షన్ సంస్థలో పనిచేయుటకు ఆడిటింగ్‌లో, GST Tally లో అనుభవం గల అకౌంటెంట్ & సెక్యూరిటీ గార్డ్ కావలెను. ✆ 88856 18999, 91602 87777.

**Helpers (హెల్పర్స్)** అర్జంటుగా విజయవాడలో గల ప్రముఖ వాటర్‌ప్లాంట్‌లో పనిచేయుటకు కావలెను. ✆ 78934 34965, 99081 88188.

**Govt. అనుబంధ** సంస్థనందు పనిచేయుటకు లేడీస్టాఫ్ కావలెను. ఖాళీలు- 27. వ: 25+ Q: 10 to డిగ్రీ జీతం: 10-20 వేలు. టైమ్: 10 AM- 4 PM. ✆ 79894 92700, 94949 47700.

**ప్రముఖ ఈ–కామర్స్** రియల్‌ఎస్టేట్స్ సంస్థ నందు పనిచేయుటకు ★ రిలేషన్‌షిప్ మేనేజర్స్ ★ రిసెప్షనిస్ట్ ★ టెలికాలర్స్ మరియు అటెండర్ కావలెను. Q : 10th- డిగ్రీ. ✆ 91008 33340.

**ప్రముఖ ఫర్నిచర్** షాపుకు సేల్స్ స్టాఫ్ కావలెను. పురుషులకు ప్రాధాన్యత. ఫర్నిచర్ రంగంలో అనుభవం తప్పనిసరి. ఆకర్షణీయమైన జీతం. ఈరోజు, రేపు ఉ.11 గం. - రాత్రి 8 గం. లోపు ఇంటర్యూకు హాజరు కాగలరు. గాడ్‌వే ఫర్నిక్రాఫ్ట్స్ ఏలూరు రోడ్డు, VJA-2 ✆ 92462 85900.

**ప్రముఖ కన్‌స్ట్రక్షన్** కంపెనీలో పనిచేయుటకు మంచి వాక్‌చాతుర్యం గల ఆఫీస్ అసిస్టెంట్స్/ ట్రైనీ సేల్స్‌పర్సన్స్ కావలెను. శాలరీ + ఇన్సెంటివ్స్. 2 వీలర్ గలవారికి ప్రాధాన్యత. ఫ్రెషర్స్ కూడా సంప్రదించగలరు- ✆ 79970 65599.

### DRIVERS

**TATA ACE** నడుపుటకు అనుభవం గల డ్రైవర్లు ప్లాస్టిక్ ఛైర్స్ షాపుకు కావలెను. టై: 10 AM - 9 PM. భానుట్రేడర్స్, హనుమాన్‌పేట. ✆ 92903 59359.

## TOURS & TRAVELS

**గోవా, కర్ణాటక** 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.

**రామేశ్వరం, కన్యాకుమారి,** మధురై, పళణి, 9 రో॥ వ॥భో॥ 6300/- 3-1& 22 -1 ★ కాశి, గయ, ప్రయాగ, నైమిశారణ్యం, అయోధ్య వ॥భో॥ 6600/- 9 రో॥ 5-3 (నేపాల్ అదనం) సత్యసాయి టూరిజం 7674806567.





# కళాంజలిలో పట్టువస్త్రాల శ్రేణి





**లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే:** సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా ఆధునిక డిజైన్లు, మగువుల మనస్సు దోచే పట్టువస్త్రాల శ్రేణిని ఎంజీరోడ్డులోని కళాంజలిలో ఏర్పాటు చేశారు. పెళ్లి వేడుకల్లో నవ వధువు కోరుకునే రీతిలో అందంగా ఆకర్షణీయంగా ఉండే పట్టువస్త్రాలు కొలువుదీరి ఉన్నాయి. వివిధ డిజైన్లతో, నాణ్యతలో ఎక్కడా రాజీ లేకుండా అందరికీ అందుబాటు ధరల్లో తయారు చేయించి వినియోగదారులకు అందజేస్తున్నారు. కంచి, ఆరణి, ధర్మవరం, బనారస్, సాముద్రిక ఇక్కత్, గద్వాల్, ఉప్పాడ, ప్యూర్‌జరీ చీరలు ఆకర్షణీయంగా ఉన్నాయి. బ్రొకేడ్, టిష్యూ, రేషమ్, బ్రొకెడ్ జరీచెక్స్, సంప్రదాయ శారీస్‌తో పాటు ప్లెయిన్ శారీస్ ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాంజలి సీనియర్ మేనేజర్ వెంకటేష్ పేర్కొన్నారు.

# అంతర్ వర్సిటీ క్రికెట్ పోటీలకు కృష్ణా వర్సిటీ జట్టు

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** విశాఖపట్నంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 3 నుంచి నిర్వహించే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల క్రికెట్ పోటీల్లో పాల్గొనే కృష్ణా వర్సిటీ జట్టును ఎంపిక చేసినట్లు కమిటీ ఛైర్మన్ కె.చంద్రశేఖర్, కార్యనిర్వాహక కార్యదర్శి ఎల్.వినయ్‌శేఖర్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జట్టుకు కేబీఎన్ కళాశాల వ్యాయామ విద్యా సంచాలకుడు ఎం.సాంబశివరావు కోచ్, మేనేజరుగా నియమితులయ్యారు.

**జట్టు సభ్యులు:** సీహెచ్‌కౌశిక్, వై.ప్రమోద్, పి.సాయి పరశురామ్, కె.ఆకాష్ (పీబీసిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల), టి.శివకుమార్, ఎంఎస్ నిఖిల్‌నాయుడు, ఎం.శ్రీనివాస్, ఎ.సుసంకీర్త్, డి.ఉత్తమ్ సాయి (నలంద డిగ్రీ కళాశాల), జి.అవినాష్ బాబు (కేవీఎస్ఆర్ ఫార్మసీ సిద్ధార్థ కళాశాల), ఎస్.సాయిపవన్ (ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల), పి.రవితేజ, కె.లోవ రాజు (కేబీఎన్ కళాశాల), డి.విక్టర్ ప్రభాకర్ (కేవీఎస్ఆర్ ఫార్మసీ సిద్ధార్థ కళాశాల), ఎం.సోమశేఖర్ (ఏఎన్నార్ కళాశాల, గుడివాడ), బీఎన్‌రంగా (నోబుల్ కళాశాల, మచిలీపట్నం).



కృష్ణా వర్సిటీ జట్టు సభ్యులతో ఎంపిక కమిటీ సభ్యులు

# అమరావతి సమాచారం




**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:** ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువజామున 4 గంటల నుంచి 5 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ నిర్వహిస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

★ మల్లికార్జున మహా మండపం ఆరో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు లక్ష కుంకుమార్చన, అష్టోత్తరం, సహస్ర నామార్చన చేస్తారు. ఒకటో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వరస్వామి వార్లకు శాంతి కళ్యాణం నిర్వహిస్తారు.

★ దుర్గగుడి అంతరాలయంలో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 4.30 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు 102 బంగారు పుష్పాలతో రుత్వికులు స్వర్ణ పుష్పపూజ చేస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.2,500 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.




**రూ.300 దర్శనం టిక్కెట్లు :** జనవరి 8 నుంచి ఫిబ్రవరి 28 వరకు అందుబాటులో ఉన్న మేరకు జారీ చేస్తారు.

**కాటేజీలు :** ఫిబ్రవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 వరకు అందుబాటులో ఉన్న మేరకు జారీ చేస్తారు.

**అర్జిత సేవలు :** మార్చి 3, 4వ తేదీకి బుధవారం జారీ చేస్తారు.

**ఈ దర్శనం కేంద్రాల్లో లభ్యమయ్యే సేవలు:** కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్ర దీపాలంకరణ, విశేష పూజలు

**గమనిక :** దర్శనం, సేవా టిక్కెట్లు పొందాలనుకునే భక్తులు ఆధార్, పాస్‌పోర్టు, పాన్ కార్డులలో ఏదో ఒకటి తమ వెంట తీసుకురావాలి.

★ రూ.300 టిక్కెట్లు పొందాలనుకునే భక్తులు ఎంత మందైనా వారికి సంబంధించిన ఆధార్ పత్రాలు తీసుకుని ఒక వ్యక్తి వచ్చి తీసుకోవచ్చు.

★ సేవా టిక్కెట్లు కావాల్సిన భక్తులు ప్రతి ఇద్దరికి ఒకరు కచ్చితంగా కేంద్రానికి రావాలి. ★ వాట్సాప్, చరవాణిలో ఉన్న గుర్తింపు పత్రాలు అంగీకరించరు.

★ **కేంద్రం తెరిచి ఉండే వేళలు :** సోమవారం నుంచి శనివారం వరకు, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 2 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు. ప్రతి మంగళవారం సెలవు.

**- న్యూస్‌టుడే, లబ్బీపేట (విజయవాడ సిటీ)**

# అంతా రామమయం

**విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే:** ప్రతి అక్షరంలోని రామభక్తిని నింపి, ఉచ్ఛ్వాస నిశ్వాసాల్లోనూ రామనామాన్నే జపించిన త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. సంగీత సన్మండలి ఆధ్వర్యాన ఘంటసాల వేంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో మంగళవారం సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు పాటిబండ్ల జానకి, కె.లక్ష్మీనరసమ్మ, మోదుమూడి అంజన శ్రుతిశుభగమైన గాత్రంతో ఉత్సవాలను రాగమయం చేశారు. మాకేల విచారము(రవిచంద్రిక), శోభిల్లు సప్తస్వర(జగన్మోహిని), లలితే(భైరవి), రామరామ రామసీత (హుస్సేని), నారద గానలోల (అఠాణ) తదితర కృతులను గానం చేశారు. అంతకుముందు జరిగిన గాత్ర కచేరీల్లో చివుకుల ఉష, కె.గీతాలక్ష్మి, పి.లావణ్య బృందం, కె.ఆర్.సుధారాణి, పప్పు సదాశివశాస్త్రి, బి.సాయి తరుణ్, రాగంపూడి అమూల్య, వడ్లమాని రామ్మోహన్, ఎ.ఐశ్వర్య, టి.చిదంబరి కూడా త్యాగరాజ స్వామి రచించిన కృతులు గానం చేశారు. తొలుత అండవిల్లి శారద వీణావాదనంతో మంగళవారం నాటి కచేరీలు ప్రారంభించగా హైదరాబాద్‌కు చెందిన రఘురామ్ హరి మాండొలిన్ కచేరీతో సంగీత ప్రియులను ఆకట్టుకున్నారు. ఆయా కళాకారులకు గండూరి శ్రీనివాసమూర్తి, చావలి శ్రీనివాస్, వి.ఎస్.పి.శివాని, సి.బి.మధు, కె.మురళీమోహన్, కె.సుబ్రహ్మణ్యరాజు, హేమాద్రి చంద్రకాంత్ వాయులీనంతో; బి.సురేష్‌బాబు, పారుపల్లి సుబ్బరాయఫల్గుణ్, కె.శాంతి కళాధర్, మల్లాది శివానంద్, స్టీవెన్‌రాజు, కె.ఎస్.కల్యాణరామన్ మృదంగంతో సహకరించారు.




పాటిబండ్ల జానకి గాత్ర కచేరీ

# ప్రజా పాలన తెచ్చిన ఘనత బాబుదే: వర్ల

**కృష్ణలంక, న్యూస్‌టుడే:** పాలనాయంత్రాంగం మొత్తాన్ని ప్రజల ఇళ్ల ముంగిళ్లకు తెచ్చి ఒక పవిత్ర యజ్ఞంలా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఘనత తెదేపాకు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దక్కుతుందని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి, హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ వర్ల రామయ్య పేర్కొన్నారు. తెదేపా జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జన్మభూమిలో వచ్చిన ప్రతి అర్జీ పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వైకాపా అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతూ ప్రజలను పక్కదోవ పట్టించేందుకు యత్నిస్తుండడం శోచనీయమన్నారు. ఆ పార్టీ నాయకులు ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి మాట్లాడాలని హితవు పలికారు. బహిరంగ చర్చలో పాల్గొనకుండా తాను పారిపోయానని వైకాపా నాయకులు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ సవాల్‌కు ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని, అవగాహనా రాహిత్యంతో వ్యవహరిస్తున్న నేతలతో తాను చర్చించనని, జగన్ లేదా విజయసాయిరెడ్డి చర్చకు రావాలని పేర్కొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు: వైకాపా

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయవద్దంటూ ప్రభుత్వం జీవో ఇచ్చినా... తితిదే, కనకదుర్గమ్మ ఆలయం నుంచి అర్చకులు వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులకు ఆశీర్వచనాలు ఇవ్వడం సబబేనా అని వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు ప్రశ్నించారు. ప్రజలకు ఒక న్యాయం.. ముఖ్యమంత్రికి ఒక న్యాయమా అని పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలో ఎంజీరోడ్డులోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అర్ధరాత్రి వరకు బార్లను తెరిపించి సుమారు రూ.230 కోట్లు మద్యాన్ని ప్రజలతో తాగించి ప్రభుత్వం వారి ఆరోగ్యాలతో చెలగాటమాడిందని విమర్శించారు. సీఎం చేసిన దోపిడీ పాలనకు రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. కనకదుర్గమ్మ ఆలయంలో తాంత్రిక పూజలు జరిగాయని ఆరోపణలు వచ్చాయని, ఇదంతా ప్రభుత్వంలోని ప్రముఖుల కోసమే చేశారని విమర్శించారు.

## మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు

కృష్ణలంక, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం రోజున ముఖ్యమంత్రికి వేదపండితులు ఆశీర్వచనం ఇవ్వడం అనాదిగా వస్తున్న సంప్రదాయం కాగా.. దాన్ని కూడా హేళన చేస్తూ వైకాపా నేతలు విజ్ఞత లేకుండా వ్యవహరిస్తున్నారని మండలి విప్, ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న విమర్శించారు. ప్రభుత్వంలోని ముఖ్యుల కోసం కనకదుర్గ ఆలయంలో క్షుద్రపూజలు చేశారంటూ మతిస్థిమితం కోల్పోయి వ్యాఖ్యానిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రాజకీయాల కోసం దేవాలయాలను, దేవుళ్లను లాగుతుండటం శోచనీయమన్నారు. జగన్ చేపట్టిన పాదయాత్రకు ప్రజాదరణ కరవైనందునే ప్రజల దృష్టిని మరల్చేందుకు ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.



## దుగ్గిరాల యార్డులో పసుపు ధరలు

కొమ్ములు 5400 6850
కాయ 5400 6850
(132 క్వింటాళ్ల అమ్మకం జరిగింది)

## గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



| ప్రాంతం | సమయం | ఏ రోజుల్లో |
|---|---|---|
| హైదరాబాద్ | 8:05గం. | ప్రతి రోజు |
| హైదరాబాద్ | 13:20 | బుధవారం మినహా |
| హైదరాబాద్ | 17:20 | ప్రతి రోజు |
| హైదరాబాద్ | 17:35 | ప్రతి రోజు |
| హైదరాబాద్ | 21:55 | ప్రతి రోజు |
| విశాఖపట్నం | 12:30 | బుధవారం మినహా |
| విశాఖపట్నం | 18:40 | బుధవారం మాత్రమే |
| తిరుపతి | 15:30 | బుధవారం మినహా |
| చెన్నై | 7:55 | ప్రతిరోజు |
| చెన్నై | 17:20 | ప్రతి రోజు |
| బెంగళూరు | 7:45 | ప్రతి రోజు |
| బెంగళూరు | 8:25 | గురు, శుక్ర, శని, ఆది |
| బెంగళూరు | 14:00 | మంగళవారం మినహా |
| బెంగళూరు | 20:00 | ప్రతి రోజు |
| దిల్లీ | 9:05 | ప్రతి రోజు |
| దిల్లీ(హైదరాబాద్ మీదుగా) | 17:20 | ప్రతి రోజు |
| దిల్లీ | 20:40 | ప్రతి రోజు |

**- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)**

## స్వరాజ్యమైదాన్ రైతుబజారులో నిన్నటి ధరలు

**విజయవాడ సబ్ కలెక్టరేట్:** వంకాయలు రూ.14/18, టమోటా రూ.10, బెండ రూ.20, పచ్చిమిర్చి రూ.19, కాకర రూ.20, బీర రూ.26, క్యాలీఫ్లవర్ 8/10/12, క్యాబేజి రూ.14, క్యారెట్ రూ.42, దొండ రూ.16, బంగాళదుంప రూ.12, ఉల్లిపాయలు రూ.39, గోరుచిక్కుళ్లు రూ.20, దోస రూ.18, సొర రూ.7/8, పొట్ల రూ.10/8, అరటికాయ రూ.4/5, చామదుంప రూ.33, ములక్కాయ రూ.7/8, ఆకు కూరలు 3 కట్టలు రూ.5, కంద రూ.24, బీట్‌రూట్ రూ.22, కీర దోస రూ.12, బీన్స్ రూ.26, క్యాప్సికమ్ రూ.40, చింతకాయలు రూ.24, నిమ్మ (డజను) రూ.10/12, కొత్తిమీర కట్ట రూ.3/5, పుదీనా రూ.3/5, ముల్లంగి రూ.5, పచ్చిమామిడి రూ.22/20, అల్లం రూ.32. **గమనిక:** పటమట, కేదారేశ్వరపేట రైతుబజార్లలో కూడా ఇవే ధరలు వర్తిస్తాయి.




**2 కంట్రీస్..** స్వర్ణ ప్యాలెస్, అలంకార్, నీలిమ, వెంకటేశ్వర డీలక్స్ (పాయకాపురం), దుర్గామహల్, రామచంద్ర (కంకిపాడు), **జ్యూమాంజి (తెలుగు)..** శైలజ, నవరంగ్, శకుంతల, **ప్రాజెక్ట్ Z..** జయరాం, వెంకటేశ్వర ప్యాలెస్, **ఒక్క క్షణం..** వెంకట స్వర్ణ ప్యాలెస్, కపర్థి, శ్రీనివాస మహల్, రాఘవేంద్ర, స్వర్ణలక్ష్మి (పాయకాపురం), రాంగోపాల్, విజయలక్ష్మి (కానూరు), శ్రీనివాస (పోరంకి), శ్రీచంద్ర (కంకిపాడు), శివకృష్ణ (కొండపల్లి), **హలో..** అన్నపూర్ణ, రాజకుమారి, బాలాజీ సినివిల్లా (పోరంకి), స్వర్ణ (ఇబ్రహీంపట్నం), **ఎం.సి.ఎ. (మిడిల్ క్లాస్ అబ్బాయి)..** అప్సర, సౌమ్య, స్వాతి, వినాయక్, వెంకట కృష్ణ (పోరంకి), విజయలక్ష్మి (కంకిపాడు), బాలాజీ (ఇబ్రహీంపట్నం), **టార్జాన్..** కళ్యాణచక్రవర్తి, **ఖాకీ..** రామకృష్ణ,

**రవీంద్రసినిమాస్ (పాయకాపురం): 2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో. ఎం.సి.ఎ. (మిడిల్ క్లాస్ అబ్బాయి)..**

**జి3 - రాజ్, యువరాజ్: 2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో, ఎం.సి.ఎ. (మిడిల్ క్లాస్ అబ్బాయి).. మీరజ్ సినిమాస్ (గాంధీనగర్): జ్యూమాంజి (తెలుగు), 2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో, ఎం.సి.ఎ. (మిడిల్ క్లాస్ అబ్బాయి),**

**క్యాపిటల్ సినిమాస్ (బెంజిసర్కిల్): 2 కంట్రీస్, COCO (3D ఇంగ్లీషు), ఒక్క క్షణం, మళ్లీ రావా.. హలో, జ్యూమాంజి (3D ఇంగ్లీషు, తెలుగు), ఎం.సి.ఎ. (మిడిల్ క్లాస్ అబ్బాయి), ది గ్రేటెస్ట్ షోమాన్ (ఇం.), ప్రాజెక్ట్ Z, టైగర్ జిందాహై (హిందీ).. Y. Screens: (బస్టాండ్): 2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో, ఎం.సి.ఎ. (మిడిల్ క్లాస్ అబ్బాయి)**

## నగరంలో నేడు

**ఘంటసాల వేంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో సంగీత సన్మండలి ఆధ్వర్యంలో జరుగుతున్న త్యాగరాజ ఆరాధనోత్సవాల్లో..**

- ఉదయం 9గంటల నుంచి బి.సాయికీర్తన బృందం, పి.సాత్విక, ముడుంబై లక్ష్మి గాత్ర కచేరీ
- ఉదయం 10గంటలకు ఎస్.దుర్గేశనందిని వీణ కచేరీ
- ఉదయం 10.30 నుంచి పి.రమాభగవాన్, శక్తి రవితరుణ్ (ఆస్ట్రేలియా), కల్లూరి శ్రీనివాస్ గాత్ర కచేరీ
- ఉదయం 11గంటలకు ఎస్.సుజాత వీణ కచేరీ
- సాయంత్రం 5గంటల నంచి సంగీత కళాశాల విద్యార్థులు, మల్లాది హరిత, ఎన్.లోహితదత్త, బి.నీలకంఠశాస్త్రి, పి.చారుమతీపల్లవి, దర్భా మృదురవళి, మోదుమూడి సుధాకర్ గాత్ర కచేరీలు
- రాత్రి 7.30 గంటలకు కె.శశిధర్ వీణ కచేరీ
- రాత్రి 8.30 గంటలకు అన్నవరపు రామస్వామి వయోలిన్ కచేరీ

### స్వరాజ్య మైదానంలో జరుగుతున్న పుస్తక మహోత్సవంలో

సి.వి.సాహిత్య వేదికపై..

- సాయంత్రం 3 నుంచి 'సాహితీ సృజనలో స్త్రీలు' అంశంపై ప్రసంగాలు. కీలకోపన్యాసం ఓల్గా.
- సాయంత్రం 6 గంటలకు తెలుగుభాషా చరిత్ర, శతవసంతాల తెలుగు కథ, మహాభారత చరిత్ర, విశ్వకథాశతకం పుస్తకాల ఆవిష్కరణ. ముఖ్యఅతిథి: 'ఆచార్య' యార్లగడ్డ లక్ష్మీప్రసాద్
- రాత్రి 7గంటలకు 'పిల్లల పెంపకం ఒక కళ' పుస్తకావిష్కరణ
- రాత్రి 8కి 'మోఖామి' సైకాబాబా పుస్తకావిష్కరణ


అబ్దుల్ కలామ్ ప్రతిభ వేదికపై..

- సాయంత్రం 6గంటల నుంచి విద్యార్థులకు 'చిత్రాల ఆధారంగా కథా రచన' పోటీలు ■ సాయంత్రం 6గంటలకు మహతి క్రియేషన్స్ ఆధ్వర్యాన మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో జరుగుతున్న సాంఘిక నాటకోత్సవాల ముగింపు. యండమూరి వీరేంద్రనాథ్‌కు సత్కారం. సాయంత్రం గం.6లకు తెలుగు కళాసమితి (విశాఖపట్నం) వారి 'కుక్కపిల్ల' నాటిక; రాత్రి గం.8లకు గీతాంజలి థియేటర్ ఆర్ట్స్ (విజయవాడ) వారి 'అనగనగా ఒక ఆఫీస్' నాటిక. **- విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే**

## ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

**మోపిదేవి,న్యూస్‌టుడే:** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)లో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కోరినట్లు సెర్ప్ ఉద్యోగుల ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మండల ఏపీఎం బెజ్జం రమేష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సెర్ప్‌లో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న దాదాపు 5వేల మంది ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరినట్లు చెప్పారు. 10శాతం ఇంక్రిమెంట్‌ను వేతనంతో కలిపి ఇవ్వాలని తదితర సమస్యలను సీఎంకు వినతి పత్రం ద్వారా అందించినట్లు చెప్పారు. అశోక్‌కుమార్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు. సమస్యలపై సీఎం సానుకూలంగా స్పందించినట్లు రమేష్ తెలిపారు.

# నిర్ధారిత సమయంలోనే పోలవరం పూర్తి: మంత్రి ఉమా



పునాదిపాడు సభలో ఇళ్లపట్టాలు అందిస్తున్న మంత్రి దేవినేని, పక్కన ఎంపీ కొనకళ్ల, ఎమ్మెల్యే బోడే తదితరులు

**పునాదిపాడు (కంకిపాడు గ్రామీణం), న్యూస్‌టుడే:** రాష్ట్ర అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం కంకిపాడు మండలం పునాదిపాడులో జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. పట్టిసీమ, పోలవరం ప్రాజెక్టులను ప్రభుత్వం రెండు కళ్లుగా భావిస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్ధారిత సమయంలో పూర్తి చేస్తామన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు కల్పించినా పోలవరం ఆగదన్నారు. మచిలీపట్నం ఎంపీ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ రాజధాని నిర్మాణం ఇప్పటికే 50 శాతం పూర్తయిందని మిగిలిన పనులను కూడా త్వరలోనే పూర్తవుతాయన్నారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఆరేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న నివాస స్థలాల పంపిణీ సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. సేకరించిన 5 ఎకరాల భూమిని గ్రామానికి చెందిన 253 మందికి పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించారు. కొందరికి పట్టాలను అందచేశారు. డ్వాక్రా మహిళలకు రూ.7 కోట్ల రుణాలను పంపిణీ చేశారు. చంద్రన్న బీమా ద్వారా ఇద్దరు లబ్ధిదారులకు పరిహారం అందజేశారు. రైతురథం పథకంలో భాగంగా 17 మందికి ట్రాక్టర్లను అందజేశారు. రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారాలోకేష్ పునాదిపాడులో జరిగిన జన్మభూమి గ్రామ సభకు హాజరవుతున్నారని విస్తృత ప్రచారం చేయడంతో పాటు భారీగా ఏర్పాట్లు చేశారు. అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున తరలివచ్చారు. తీరా లోకేష్ పర్యటన రద్దయిందనే సమాచారం రావడంతో వచ్చినవారంతా నిరుత్సాహానికి లోనయ్యారు.

### రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: హరిజవహర్‌లాల్

**పసుమర్రు(గ్రామీణ పామర్రు), న్యూస్‌టుడే :** రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి హరిజవహర్‌లాల్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పసుమర్రులో నిర్వహించిన 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రాథమిక రంగానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషిచేస్తోందన్నారు. సేద్యంలో సాంకేతికత అనివార్యమని ఈ దిశగా విశాఖలో అగ్రిటెక్ సదస్సు నిర్వహించారన్నారు. రాష్ట్రాన్ని ఉద్యాన కేంద్రంగా మార్చే ప్రణాళికలను అమలు చేస్తున్నారన్నారు. ఎంపీపీ దగ్గుపాటి ఉష, జడ్పీటీసీ సభ్యులు పొట్లూరి శశిలు మాట్లాడుతూ అత్యంత శోభాయమానమైన రాజధాని నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపక్రమించారన్నారు. రాష్ట్రాన్ని దేశానికే ఉత్తమ నమూనాగా నిలిపారంటూ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ ప్రభుత్వాన్ని ప్రశంశించడం ముదావహమన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పసుమర్రులో 73 మంది విద్యార్థులకు ఉపకార వేతనంగా ₹ 87,600, పెరిశేపల్లిలో 20 మందికి ₹ 24 వేలు, జుఝువరంలో 86 మందికి ₹ 1.32 లక్షలు ఉపకార వేతనాలు వెలుగు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఎం.శ్రీనివాసరావు బృందం రాష్ట్ర ప్రభుత్వం పథకాలపై కళాజాత నిర్వహించారు. సర్పంచులు బొప్పన కుసుమకుమారి, తదితరులు పాల్గొన్నారు.




ప్రసంగిస్తున్న వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి హరిజవహర్‌లాల్

## ఈటీవీలో ఈనాడు

**ఉదయం**

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

**మధ్యాహ్నం**

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్‌ఆమ్లెట్', చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

**సాయంత్రం**

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

**రాత్రి**

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

## ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

| | |
|---|---|
| 12:00 | జబర్దస్త్ రిమిక్స్ |
| 01:00 | మహాతల్లి రిపీట్ |
| 01:15 | ఫ్రూట్స్ రిపీట్ |
| 01:30 | పటాస్ రిపీట్ |
| 02:00 | అల్లరే అల్లరి రిపీట్ |
| 02:30 | సరదాగా కాసేపు రిపీట్ |
| 03:00 | తారక్ మామా అయ్యోరామ రిపీట్ |
| 03:30 | క్రాక్ కిడ్స్ రిపీట్ |

సాయంత్రం

| | |
|---|---|
| 04:30 | నా షో నా ఇష్టం రిపీట్ |
| 05:00 | జిల్ జిల్ జిగా |
| 06:00 | అమృతం రిపీట్ |
| 06:30 | ఎక్స్‌ప్రెస్ రాజా |
| రాత్రి 07:30 | తారక్ మామా అయ్యోరామ |
| 08:00 | అల్లరే అల్లరి |
| 08:30 | సరదాగా కాసేపు |
| 09:00 | పటాస్ |
| 10:00 | అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు |
| 10:15 | పిట్టగోడ |
| 10:30 | సినిమా చూపిస్త మావ రిపీట్ |
| 11:30 | ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్ |

## ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ.9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ.2:00, రా.7:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ.10:00)
- ★ సుఖజీవనం (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్లో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవి: మధుమేహం (ఉ.11:00)
- ★ డా. ఈటీవి: ENT (ఉ.11:15)
- ★ డా. ఈటీవి: క్యాన్సర్ కేర్ (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవి: దంత సంరక్షణ (మ.3:45, రా.7:45)

## ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా) రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

## ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ ఛాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటి, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చి కందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకో చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్.

## ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ. **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

## ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

## ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

**SVBC:** **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

**భక్తి TV:** **ఉదయం:** 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

**ZEE తెలుగు:** **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

**maa:** **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కోడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: అతడు, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

**GEMINI:** **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

**HBO:** **ఉదయం:** 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, **మధ్యాహ్నం:** 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.

# మాతృభాషలోనే ప్రాథమిక విద్య

**సూర్యారావుపేట(విజయవాడ), న్యూస్‌టుడే:** ప్రతి ఒక్కరూ ప్రాథమిక విద్యను మాతృ భాషలోనే చదువుకోవాలని శాసన మండలి సభ్యుడు డొక్కా మాణిక్యవర ప్రసాద్ పేర్కొన్నారు. హిందీ, ఆంగ్లం ఉద్యోగాల నిమిత్తం అవసరమే కానీ మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు. మంగళవారం సాయంత్రం స్వరాజ్య మైదానంలోని విజయవాడ పుస్తక మహోత్సవం సి.వి.సాహిత్య వేదికపై 'తెలుగు భాష-వికాసం' అనే అంశంపై సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డొక్కా మాట్లాడుతూ తెలుగు భాష వికాసంపై కీలకోపన్యాసం చేశారు. తెలుగు భాష అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ప్రధానంగా తెలుగును ప్రభుత్వ కార్యక్రమాల్లో విరివిగా ఉపయోగించాలని సూచించారు. ఉపాధి కోసం ఆంగ్లం, హిందీ నేర్చుకోవాలి కానీ అదే ప్రధానం కాకూడదని సూచించారు. తెలుగుభాషా వికాసానికి మీడియా/జర్నలిజం చేయూత అనే అంశంపై చోరగుడి జాన్సన్, సాహిత్యం పాత్రపై వాసిరెడ్డి నవీన్, గ్రంథాలయాల పునరుద్ధరణ ఆవశ్యకతపై రావి శారద, తెలుగుభాష శాసన సాహిత్యంపై ఈమని శివనాగిరెడ్డి తదితరులు ప్రసంగించారు.



పుస్తకాలు పరిశీలిస్తు న్న విద్యార్థులు, యువతీ యువకులు

### సీవీ సాహిత్యం అజరామరం


స్వరాజ్య మైదానంలోని సి.వి.సాహిత్య వేదికపై చిత్తజల్లు వరహాలరావు సాహిత్యంపై సమీక్ష నిర్వహించారు. రచయితగా చిత్తజల్లు వరహాలరావు అనేక సందేశాత్మక రచనలు చేశారని ఆయన సి.వి.గా సాహిత్య ప్రియులకు చిరపరిచితులని అన్నారు. సి.వి. సాహిత్యంపై కొత్తపల్లి రవిబాబు మాట్లాడుతూ సి.వి.రచనలు అందరికీ ఆదర్శమని ఆయన సాహిత్యం అజరామరమని అన్నారు. ఉషారాణి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షలో అంజయ్య, సి.వి. కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

### 'ఆలోచించే గుండె' పుస్తకావిష్కరణ

పుస్తక మహోత్సవం ప్రాంగణంలోని అబ్దుల్ కలాం ప్రతిభా వేదికపై ఉడిగ శ్రీనివాస్ రచించిన 'ఎ థింకింగ్ హార్ట్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. హిమబిందు ఆధ్వర్యంలో ఉపాధి అవకాశాలపై జరిగిన సదస్సులో గుమ్మా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. దీనికి ముందుకు ప్రతిభావేదికపై ఎల్‌కేజీ నుంచి 6వ తరగతి వరకు చిన్నారులకు కవితా పఠన పోటీలను నిర్వహించారు.

### పుస్తక ప్రియుల సందడి ప్రారంభం

విజయవాడ పుస్తక మహోత్సవం రెండో రోజున స్వరాజ్య మైదానంలో పుస్తకప్రియుల సందడి ప్రారంభమైంది. మధ్యాహ్నం 2 గంటల నుంచే వేలాది మంది పుస్తకప్రియులు స్వరాజ్యమైదానం ప్రాంగణానికి తరలివచ్చారు.



సి.వి.సాహిత్యంపై వివరిస్తున్న కొత్తపల్లి రవిబాబు




'ఎ థింకింగ్ హార్ట్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గుమ్మా సాంబశివరావు, హిమబిందు తదితరులు

## నాలుగు మండలాలుగా బెజవాడ

### జీవో విడుదల చేసిన ప్రభుత్వం

**ఈనాడు డిజిటల్, విజయవాడ:** విజయవాడను నాలుగు మండలాలుగా విభజిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం జీవో విడుదల చేసింది. జీవో నెం.8 ప్రకారం విజయవాడ తూర్పు మండలంగా పటమట, మధ్య మండలంగా గాంధీనగర్, ఉత్తర మండలంగా అజిత్‌సింగ్‌నగర్, పశ్చిమ మండలంగా భవానీపురాలను నూతన రెవెన్యూ మండలాలుగా ఎంపిక చేశారు. పటమటలో మొగల్రాజపురం, గుణదల, పటమట, గాంధీనగర్‌లో విజయవాడ నగరం పరిధి, అజిత్‌సింగ్ నగర్‌లో ముత్యాలంపాడు, పాయకాపురం, మాచవరం, విజయవాడ గ్రామీణ పరిధి, భవానీపురంలో భవానీపురం, విద్యాధరపురం, విజయవాడ అర్బన్ పరిధిలో కొంతభాగం ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీనిపై ఎవరైనా అభ్యంతరాలు, సూచనలు ఇవ్వాలనుకుంటే జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలను అందజేయవచ్చని ప్రస్తావించారు.

## వేర్వేరు ఘటనల్లో ఇద్దరు అదృశ్యం

**కృష్ణలంక, న్యూస్‌టుడే:** వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు అదృశ్యంపై కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రకాశంజిల్లా వేటపాలెం మండలం కొత్తపేటకు చెందిన యర్రగోపు రాములు(72) భార్యతో కలిసి డిసెంబరు 31న కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ఉంటున్న కుమార్తె వద్దకు వెళ్లారు. అక్కడకు వెళ్లిన అనంతరం అనారోగ్యంగా ఉండడంతో విజయవాడలో చికిత్స చేయించుకునే నిమిత్తం 1వతేదీ ఉదయం భార్యతో విజయవాడ బస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. మంచినీళ్లు తాగివస్తానని భార్యకు చెప్పి వెళ్లారు. ఎంతసేపటికీ భర్త రాకపోవడంతో ఆమె అంతా వెతికింది. ఆచూకీ లభించకపోవడంతో కుమారుడు హనుమంతరావుకు ఫోన్ ద్వారా ఆమె సమాచారం అందించింది. పలుచోట్ల గాలింపు చేపట్టినా ఫలితం లేకపోవడంతో కుమారుడు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

### వేరొక ఘటనలో..

కృష్ణాజిల్లా తోట్లవల్లూరు మండలం దేవరపల్లికి చెందిన జొన్నల రేవంత్‌రెడ్డి మైలవరంలో ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. క్రిస్మస్ సెలవులకు ఇటీవల ఇంటికి వచ్చాడు. తిరిగి కళాశాలకు వెళ్లే క్రమంలో తల్లి జ్యోత్స్నాదేవి, తండ్రి వెంకటరెడ్డితో కలిసి మంగళవారం ఉదయం బస్‌స్టేషన్‌కు చేరుకున్నాడు. తల్లిదండ్రులకు బాత్‌రూంకు వెళ్లి వస్తానని చెప్పి.. ఎంతసేపటికీ అతడు తిరిగిరాలేదు. బస్‌స్టేషన్ పరిసరాల్లో గాలించినా ఆచూకీ లభించలేదు. అతడి చరవాణికి ఫోన్‌చేయగా స్విచాఫ్ అని వస్తుండడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కృష్ణలంక, న్యూస్‌టుడే:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం సాయంత్రం వారధిపై జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గుంటూరుజిల్లా తుళ్లూరు మండలం బోరుపాలెంకు చెందిన దొప్పలపూడి సతీష్‌కుమార్(35) రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నిర్వహిస్తూ ఉంటారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ద్విచక్రవాహనంపై మోపిదేవి సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి దర్శనం నిమిత్తం వెళ్లారు. సాయంత్రం 6 గంటల సమయంలో వాహనంపై తిరిగి వెళుతుండగా కనకదుర్గమ్మ వారధి 18ఖానా వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. కిందటపడిన సతీష్‌కుమార్ తీవ్రంగా గాయపడటంతో ఘటనాస్థలంలోనే మృతిచెందాడు. ప్రమాదానికి కారణమైన లారీని హరియాణాకు చెందినదిగా పోలీసులు గుర్తించారు. మృతుడి వద్ద లభించిన వివరాల ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించి.. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



ఘటనాస్థలంలో సతీష్‌కుమార్ మృతదేహం

## నగరంలో నేటి జన్మభూమి వివరాలు

**విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు ఐదో విడత కార్యక్రమాలు నగరంలోని పలు డివిజన్లలో బుధవారం జరగనున్నాయి.

**పశ్చిమ నియోజకవర్గం:** పరిధిలోని 25వ డివిజన్ పరిధిలోని మల్లికార్జునపేట కమ్యూనిటీహాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు

☛ 38వ డివిజన్లోని చేపల మార్కెట్ వెనుక శిల్పా ఆశ్రమం రోడ్డు వద్ద మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు

**మధ్యనియోజకవర్గం:** 45వ డివిజన్ మధురానగర్ రిజర్వాయరు కాంపౌండ్ వద్ద ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు

☛ 46వ డివిజన్లోని ముత్యాలంపాడు జీఎస్ఆర్ మున్సిపల్‌స్కూలు ప్రాంగణంలో ఉదయం 11.15 గంటల నుంచి మధ్యాహ్నం 1.15 గంటల వరకు

☛ 1వ డివిజన్ పరిధిలోని సంగం రోడ్డు మర్రిచెట్టు సెంటర్ వద్ద సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు

**తూర్పు నియోజకవర్గం:** 10వ డివిజన్‌లోని పప్పులమిల్లు సెంటర్ శ్రీనివాస కల్యాణమండం వద్ద ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు,

☛ 24వ డివిజన్ శివశంకరపురం ఎస్‌వీఆర్ఎంసీహెచ్ పాఠశాల ప్రాంగణంలో ఉదయం11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు

## పాలకపక్షంలో పెరిగిన అవినీతి: సీపీఎం

**విజయవాడ నగరపాలక సంస్థ,న్యూస్‌టుడే:** నగర పాలకసంస్థ పాలకపక్షంలో అవినీతి, అవినీతి తీవ్రస్థాయిలో పెరిగిందని సీపీఎం పశ్చిమ కృష్ణా కార్యదర్శి వర్గ సభ్యుడు దోనేపూడి కాశీనాథ్ ఆరోపించారు. నగరపాలక సంస్థలోని సీపీఎం కార్యాలయంలో ఆపార్టీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మితో కలిసి ఆయన బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ స్థాయీ సంఘం అన్నా, కౌన్సిల్ అన్నా మేయర్‌కు గౌరవం లేదని, ఆయా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను బుట్టదాఖలు చేస్తున్నారని ఆరోపించారు. ఇక పలు తీర్మానాలు, నిర్ణయాలపై తాను సంతకాలు చేయలేదని మేయర్ స్వయంగా చెప్పుకోవడం శోచనీయమని చెప్పారు. ఇప్పటికైనా అధికార పక్షం తమ పద్ధతి మార్చుకోకపోతే, ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మాజీ కార్పొరేటర్ బోయ సత్యబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లాల ఈతపోటీల్లో ప్రతిభ



క్రీడాకారులను అభినందిస్తున్న వీఎంసీ స్పోర్ట్స్ డైరెక్టర్ ఎ.శ్రీధర్

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** ఇటీవల కడపలో జరిగిన రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన జిల్లా స్విమ్మర్లకు మంగళవారం గాంధీనగర్‌లోని సర్ విజ్జి నగరపాలక సంస్థ ఈత కొలనులో అభినందన సభ ఏర్పాటు చేశారు. జిల్లా అమెచ్యూర్ ఆక్వాటిక్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నగరపాలక సంస్థ స్పోర్ట్స్ డైరెక్టర్ ఎ. శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలను అభినందించారు. జిల్లా అమెచ్యూర్ ఆక్వాటిక్ సంఘం కార్యదర్శి ఐ.రమేష్ మాట్లాడుతూ వరుసగా నాలుగో ఏడాది జిల్లా స్విమ్మర్లు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుందని తెలిపారు. దీంతో పాటు గ్రూపు-1 కేటగిరీలో ఎం.వాసూరామ్, ఎం.లోహిత్, గ్రూపు-4 కేటగిరీలో ఎన్.పావని సరయు, ఎం.తీర్థ సాందేవ్‌లు వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌లను కైవసం చేసుకున్నారన్నారు. కార్యనిర్వాహక కార్యదర్శి పువ్వాడ బాలమురళీకృష్ణ, జిల్లా అమెచ్యూర్ ఆక్వాటిక్ సంఘం ఛైర్మన్ రమేష్ జైన్, కోశాధికారి డాక్టర్ ఎం. ఓబుల్‌రెడ్డి, శిక్షకులు పాల్గొన్నారు.



స్వచ్ఛాగ్రాహిలతో మాట్లాడుతున్న కమిషనర్

## బహిరంగ మలమూత్ర విసర్జన నివారణకు చర్యలు

**విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** నగరంలో ఎక్కడా బహిరంగ మలమూత్ర విసర్జన జరగకుండా, అన్ని ప్రాంతాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా స్వచ్ఛాగ్రాహిలను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు. నగరంలోని పాతబస్తీ, వినాయకుడి గుడి, రథం సెంటర్, సితార జంక్షన్, గొల్లపూడి బైపాస్, కబేళా సెంటర్, నైనవరం పై వంతెన, మిల్క్‌ప్రాజెక్టు, తూర్పు, మధ్య నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్వచ్ఛాగ్రాహిలతో మాట్లాడి తగిన సూచనలు చేశారు. పలు ప్రాంతాల్లోని మట్టికుప్పలను సైతం చదును చేయాలని, డ్రెయిన్లలో మురుగునీటి ప్రవాహం సక్రమంగా సాగేలా చూడాలని ఆదేశించారు. బాబూశ్రీనివాస్, రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ప్రతిభ

# Present CEO of NCDEX is ...?

BANK EXAMS

## GENERAL AWARENESS



Writer:
Veeraswamy. A
Subject Expert

**1.** PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ........
1) Prompt Corrective Action
2) Punitive Corrective Action
3) Punish Corrective Action
4) Punctual Corrective Action
5) Preference Coercive Action

**2.** Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for .......
1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets

**3.** On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
1) Rajanish Kumar
2) Usha Ananthasubramanian
3) Aditya Puri 4) M.K.Sharma
5) Dinabandhu Mohapatra

**4.** The Non-Executive Chairman of Bank of India is .......
1) Ravi Venkatesan 2) Ashwani Kumar
3) T.C. Venkat Subramanian
4) T C A Ranganathan 5) G. Padmanabhan

**5.** Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
1) IDBI 2) UCO bank
3) State Bank of India 4) Dena Bank
5) Central Bank of India

**6.** On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
1) Chairman , SEBI
2) Chairman,Economic Advisory Council to the Prime Minister
3) Finance Secretary
4) Deputy Governor, RBI
5) Union Minister of State for Finance

**7.** By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed .......
1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
5) Rs 10.50 lakh crore

**8.** HDFC Bank's Artificial Intelligence (AI) - based chatbot is .......
1) Inka 2) Laxmi100 3) Eva
4) Trail 5) GoogBot

**9.** Shashi Arora stepped down as the CEO and Managing Director of ....... after controversy over Aadhaar e-KYC
1) India Post Payment Bank
2) Vodafone M-Pesa 3) FINO PayTech
4) Airtel Payments Bank
5) Paytm Payment Bank

**10.** CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in .......
1) Leather Sector
2) Information Technology
3) Textile Sector 4) Jute Industry
5) Coal Sector

**11.** Cabinet Committee of Economic Affairs (CCEA) headed by .......
1) Finance Minister 2) Governor, RBI
3) Prime minister of India
4) Minister of State for Finance
5) Minister of Corporate Affairs

**12.** SEBI raised the investment limit for FPIs in Central Government securities. The term FPI stands for .......
1) First Portfolio Investors
2) Front Portfolio Investors
3) Foreign Position Investors
4) Foreign Portfolio Investors
5) Folio Portfolio Investors

**13.** World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for .......
1) Skills Suggestion for Industrial Value Enhancement
2) Skills Strengthening for Industrial Vote Enhancement
3) Skills Strengthening for Industrial Value Enhancement
4) Skills Strengthening for Initiation Value Enhancement
5) Skills Store for Industrial Value Enhancement

**14.** Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
1) Karnataka Bank
2) Kotak Mahindra Bank
3) AU Small Finance Bank
4) Bank of Baroda
5) Equitas Small Finance Bank

**15.** RBI imposed a penalty of Rs. 5 crore on ....... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
1) SBI 2) Union Bank of India
3) Syndicate Bank 4) Bank of India
5) Kotak Mahindra Bank

**16.** HDFC Realty and HDFC Developers acquired by ....... for Rs.357 crore
1) UBER 2) Paytm 3) Quikr
4) OLA 5) Amazon

**17.** Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for .......
1) Financial Resolution and Deposit Insurance Bill
2) Financial Revolution and Deposit Insurance Bill
3) Financial Resolution and Deposit Investigation Bill
4) Fund Resolution and Deposit Insurance Bill
5) Financial Reduction and Deposit Insurance Bill

**18.** Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Bihar 4) Arunachal Pradesh 5) Goa

**19.** In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh Government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for .......
1) Minimum Slow Price
2) Model Support Price
3) Minimum Standard Price
4) Minimum Support Price
5) Maximum Support Price

**20.** National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth ....... with Abu Dhabi Investment Authority
1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
4) $1 billion 5) $1 million

**21.** NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
1) Rajiv Dhar 2) Srinivas Jain
3) Subramanayam Amara 4) Sujoy Bose
5) Saurabh Jain

**22.** USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
1) Janet Yellen 2) Jim-Yong-Kim
3) Christine Lagarde 4) Suma Chakrabarti
5) Werner Hoyer

**23.** The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till .......
1) March 1, 2018 2) January 31, 2018
3) December 31, 2018 4) April 30, 2018
5) March 31, 2018

**24.** Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
1) HDFC Securities
2) Kotak Mahindra Securities
3) Axis Securities 4) ICICI Securities
5) SBI Securities

**25.** National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in .......
1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012

**26.** Where is the headquarters of NCDEX?
1) Delhi 2) Pune 3) Mumbai
4) Kolkata 5) Hyderabad

**27.** Present CEO of NCDEX is .......
1) Samir Shah 2) Sujay Bose
3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
5) Arun Jaitley

**28.** Punch line of NCDEX is .......
1) Pragati Ka Solid Exchange
2) Experience The New
3) The edge is Efficiency
4) Stock of the Nation
5) Reap The Opportunity

**29.** Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
1) HDFC bank 2) ICICI bank
3) United bank of India 4) Yes bank
5) Bank of Baroda

**30.** World Bank and ....... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
1) AIIB 2) ADB 3) IMF
4) NDB 5) US Federal Bank

**31.** Union government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by .......
1) Arun Jaitley 2) Urjith Patel
3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
5) Rajiv Shukla

**32.** Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
1) Y.V.Reddy 2) Raja Challiah
3) M. Narasimham 4) Bimal Jalan
5) Manmohan Singh

**33.** In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
1) Chidambaram 2) Rangarajan
3) Usha Thorat 4) P.J.Nayak
5) Syamala Gopinath

**34.** Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
1) ICICI Bank 2) Axis Bank
3) ING Vysya 4) Indus Ind Bank
5) Karnataka Bank Limited

**35.** In 2010, which Associate of SBI merged with SBI?
1) State Bank of Hyderabad
2) State Bank of Mysore
3) State Bank of Patiala
4) State Bank of Indore
5) State Bank of Bikaner and Jaipur

**36.** State Bank of Saurashtra merged with which bank in 2008?
1) Bank of Baroda 2) Bank of Saurashtra
3) ICICI Bank 4) SBI
5) Union Bank of India

**37.** RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of ....... of the Banking Regulation Act, 1949.
1) Section 32A 2) Section 14A
3) Section 44A 4) Section 34A
5) Section 4A

★ Bank of Maduhra Limited merged with ....... **A: 2**
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which Bank merged with Oriental Bank of Commerce in 2004? **A: 3**
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

## Answers

| | | | |
|---|---|---|---|
| 1-1 | 11-3 | 21-4 | 31-1 |
| 2-1 | 12-4 | 22-1 | 32-3 |
| 3-5 | 13-3 | 23-5 | 33-4 |
| 4-5 | 14-3 | 24-3 | 34-3 |
| 5-3 | 15-3 | 25-4 | 35-4 |
| 6-5 | 16-3 | 26-3 | 36-4 |
| 7-2 | 17-1 | 27-1 | 37-3 |
| 8-3 | 18-2 | 28-1 | |
| 9-4 | 19-4 | 29-2 | |
| 10-3 | 20-4 | 30-3 | |

# అవనిగడ్డ

**చల్లపల్లి: కోమలా:** హాలో
**కమల్:** ఎంసీఏ
**లక్ష్మీ:** గృహం
**అవనిగడ్డ: శ్రీవెంకటేశ్వర:** హాలో
**శ్రీరామకృష్ణ:** ఎంసీఏ
**నాగాయలంక:** శాంతి-ఎంసీఏ, హాలో

సినిమాలు

## శిబిరాలతో సేవాభావానికి తోడ్పాటు

**అవనిగడ్డ, న్యూస్‌టుడే:** జాతీయ సేవా పథకం కింద గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరాలు విద్యార్థుల్లో సేవాభావం ఏర్పడటానికి తోడ్పడతాయని ఎంపీపీ బండే కనకదుర్గ చెప్పారు. తిప్పపాలెంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన వారం రోజుల ప్రత్యేక సేవా శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు సేవా దృక్పథం పెంపొందించుకోవాలని చెప్పారు. ప్రిన్సిపల్ సనకా నాగమునీశ్వరరావు మాట్లాడారు. అనంతరం రహదారి అంచుల్లోని పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి నాగరాజు పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్పంచి పృథ్వీరాజ్, ఎంపీటీసీ సభ్యురాలు ఎం. ఇందిర, అధ్యాపకులు, 60 మంది వలంటీర్లు పాల్గొన్నారు.

## రామకోటిపురంలో తాగునీటి సరఫరా పునరుద్ధరణ

స్పందనకు వందనం

**రామకోటిపురం(అవనిగడ్డ గ్రామీణం),న్యూస్‌టుడే:** రామకోటిపురంలో తాగునీటి సమస్య పరిష్కారమైంది. పంచాయతీ ఈవో పాలేశ్వరరావు ఎట్టకేలకు మంగళవారం పైపులైన్ మరమ్మతులకు చర్యలు తీసుకున్నారు. ప్రధాన పైపు లైను విరిగిపోవడంతో గ్రామంలో రెండు రోజులుగా తాగునీటిని నిలిపివేశారు. గ్రామస్తులు తాగునీటి కోసం పలు ఇబ్బందులు పడ్డారు. ప్రధాన పైపునకు మరమ్మతులు చేయడం ద్వారా తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు.

## పులిగడ్డలో మెగా ఉచిత పశు వైద్య శిబిరం

**పులిగడ్డ(అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే:** పశుసంవర్ధక శాఖ, గోపాల మిత్ర సంయుక్తాధ్వర్యంలో స్థానిక పశువైద్యశాల ఆవరణలో మంగళవారం మెగా ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. ఉచిత పశువైద్యశిబిరాన్ని ఎంపీపీ బండే కనకదుర్గ ప్రారంభించారు. మండల పశువైద్యుడు డాక్టర్ పి. మురళీకృష్ణారెడ్డి, మోదుమూడి పశువైద్యుడు డాక్టర్ షఫీ 142 పశువులకు గర్భకోశ పరీక్షలు, చూడి పరీక్షలు నిర్వహించారు. అధిక పాలదిగుబడికి ఖనిజ లవరణ పొట్లాల దాణాను పశు పోషకులకు అందజేశారు.

## సర్పంచులకు ఘన సన్మానం



మాట్లాడుతున్న ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్

**బొబ్బర్లంక(మోపిదేవి), న్యూస్‌టుడే:** ఈఏడాదిలో సర్పంచుల పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో సర్పంచులకు మంగళవారం సన్మానం చేశారు. బొబ్బర్లంక సర్పంచి కోనేరు వెంకట బసవ సుబ్బారావు నిర్వహణలో మండల పరిధిలోని సర్పంచులకు, అధికారులకు ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచి సుబ్బారావు మాట్లాడుతూ ఐదేళ్ల పదవీ కాలంలో ప్రజలకు అవసరమైన పనులు చేసినట్లు చెప్పారు. తన హయాంలో సంపూర్ణ పారిశుద్ధ్య గ్రామంగా తీర్చిదిద్దడం, అందుకు అధికారులు, అన్నిస్థాయిల ప్రజాప్రతినిధులు సహకారం అందించడం తీపిగురుతుగా మిగిలిపోతుందన్నారు. సర్పంచులు వేములపల్లి రవిచంద్ర, కంచర్ల సరస్వతి, యండ్రపాటి పోతురాజు, చందన సుబ్బారావు, కర్లపూడి పూర్ణ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి తెదేపా సాయం

**కొక్కిలిగడ్డ(మోపిదేవి),న్యూస్‌టుడే:** కొక్కిలిగడ్డలో అగ్నిప్రమాద బాధిత కుటుంబం బాలెం పాపారావుకు ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ నిత్యావసర సరకులు, దుప్పట్లు, రూ.5వేలు నగదు మంగళవారం అందించారు. జడ్పీటీసీ సభ్యుల సంఘం అధ్యక్షుడు మెడబలిమి మల్లికార్జునరావు రూ.3వేల నగదుసాయాన్ని పాపారావుకు అందించారు. తెదేపా మండల అధ్యక్షుడు నడకుదిటి జనార్దనరావు, మండలి వెంకట్రామ్, మాజీ సర్పంచి కేసాని శివుడు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివముక్కోటి

### భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**మోపిదేవి, న్యూస్‌టుడే:** శివముక్కోటిని పురస్కరించుకుని మోపిదేవిలోని శ్రీవల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి మంగళవారం ఆరుద్రోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి జలాభిషేకం, పంచామృతాభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకం, చందనోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామిని పల్లకిలో ఉంచి మూడు సార్లు ఆలయ ప్రదక్షిణలు చేశారు. మయూర వాహనంపై ముగ్ధమనోహరుడైన కార్తికేయుడ్ని గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ పర్యవేక్షకుడు మధుసూదనరావు ప్రారంభించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ సహాయ కమిషనర్ ఎం. శారదాకుమారి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

### ఉత్తర ద్వార దర్శనం.. సర్వపాపహరణం

**అవనిగడ్డ, న్యూస్‌టుడే:** పుష్యమాసం, ఆరుద్ర నక్షత్రం పరమశివుని జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని పురాతన శివాలయంలో మంగళవారం ఉదయం 5 గంటల నుంచే భక్తులు స్వామిని దర్శించుకోడానికి బారులు దీరారు. తొలుత స్వామికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ఉభయ ముక్తేశ్వరుడికి..

**వేకనూరు(అవనిగడ్డ గ్రామీణం),న్యూస్‌టుడే:** వేకనూరులోని గంగా పార్వతీ సమేత ఉభయముక్తేశ్వర స్వామి ఆలయంలో ఉభయముక్తేశ్వరుడికి ఆరుద్రోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మహన్యాస పూర్వక అభిషేకాలు చేసిన అనంతరం స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కల్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

### కనుల పండువగా ఆంజనేయస్వామి శాంతి కల్యాణం

**అవనిగడ్డ, న్యూస్‌టుడే:** లక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలోని సువర్చలా సమేత ఆంజనేయస్వామి శాంతి కల్యాణం సోమవారం రాత్రి కనుల పండువుగా నిర్వహించారు. పుష్య మాసం, చతుర్ధశి నక్షత్రం సందర్భంగా వైకానస ఆగమ ప్రకారం శాంతి కల్యాణం నిర్వహించారు.


అయ్యప్పస్వామి భజనలో భక్తులు

### హనుమాన్ చాలీసా పారాయణం

**కొడాలి(ఘంటసాల), న్యూస్‌టుడే:** శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో కొత్త సంవత్సరం తొలి మంగళవారం సందర్భంగా హనుమాన్‌చాలీసాను 40పర్యాయాలు పారాయణ చేశారు. ఖరీఫ్ వరి పంట సానుకూలంగా పండటం, పట్టిసీమ జలసిరులతో రైతులు శ్రమకు తగిన విధంగా పంటచేతికి రావటం వంటి అంశాలతోపాటు కొత్త సంవత్సరం అందరికీ శుభాలను చేకూర్చాలని కోరుతూ హనుమాన్‌చాలీసా పారాయణ నిర్వహించినట్లు పారాయణ భక్తబృందం తెలిపారు. ఆలయ నిర్వాహకులు గోగినేని సూర్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

### పెదకళ్లేపల్లిలో..

**పెదకళ్లేపల్లి(మోపిదేవి),న్యూస్‌టుడే:** త్రినేత్రుడి జన్మనక్షత్రమైన ఆరుద్రోత్సవాన్ని పెదకళ్లేపల్లి దేవాలయంలో వైభవంగా నిర్వహించారు. శివముక్కోటిగా భావించే ఆరుద్రోత్సవం సందర్భంగా స్వామికి ఉదయం అభిషేకాలు చేశారు. అనంతరం వివిధ రకాల ఫలపుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఆలయ కల్యాణ మండపంలో స్వామివార్ల శాంతి కళ్యాణ మహోత్సవాన్ని వేడుకగా జరిపారు. అనంతరం నందివాహనంపై స్వామి గ్రామోత్సవం చేశారు. ఆలయ పర్యవేక్షకుడు తోట కేశవ, భక్తులు పాల్గొన్నారు.

### చతుర్వింశతి పడిపూజ

**పెదకళ్లేపల్లి(మోపిదేవి),న్యూస్‌టుడే:** పెదకళ్లేపల్లిలో అయ్యప్ప భక్త బృందం నిర్వహణలో చతుర్వింశతి(24వ) పడిపూజా మహోత్సవాన్ని సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. నాగేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో సుందరంగా అలంకరించిన 18 మెట్లు, ఆపైన అయ్యప్పస్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. తొలుత పంచలోహామూర్తి విగ్రహంతో గ్రామోత్సవం చేశారు. కృష్ణానదిలో 108 కలశాలతో జలం తీసుకొచ్చి స్వామిని అభిషేకించారు. దాతల సహాయ సహకారాలు, అయ్యప్ప భక్తులు చేయూతతో ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున జరిపారు. అయ్యప్పలు అగ్నిగుండ మహోత్సవంలో పాల్గొని నిప్పులపై నడిచి భక్తిని చాటారు. వందలాది మంది అయ్యప్పలు, గ్రామస్థులు పాల్గొన్నారు.


పల్లకిపై ఆలయ ప్రదక్షిణలు చేస్తున్న స్వామి


ఉభయదేవేరులతో కొలువైన నాగేశ్వరస్వామి

# ముగియనున్న సహకార అధ్యక్షుల పదవీ కాలం

### ఎన్నికలపై రైతు నాయకుల్లో చర్చ

**మోపిదేవి, న్యూస్‌టుడే:** గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు సేవలందిస్తున్న వ్యవసాయ సహకార పరపతి సంఘాల పాలకవర్గాల కాలపరిమితి త్వరలో ముగియనుంది. ఈ నేపథ్యంలో వాటికి ఎన్నికలు నిర్వహిస్తారా లేక గడువు పొడిగిస్తారా అని స్థానిక రాజకీయ నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది. రాష్ట్ర విభజనకు ముందు 2013 జనవరిలో ఎన్నికలు నిర్వహించారు. ఈ పాలకవర్గం అయిదేళ్లు పదవిలో కొనసాగుతుంది. ప్రస్తుతం సంఘ అధ్యక్షులుగా ఉన్న వారితోపాటు పాలకవర్గ పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. ఎన్నికలు ప్రకటించడానికి 45రోజులు ముందుగానే నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. నోటిఫికేషన్ ఇస్తే కొత్త ఓటర్ల చేర్పులు, మృతి చెందినవారి ఓట్లతొలగింపు, తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించని అనర్హత (రైతుల) ఓటర్ల జాబితాలను తయారుచేయాల్సి ఉంటుంది. 2018 జనవరి 31తో ముగిసే పదవీకాలంతో పోలిస్తే ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం, ఆ శాఖ మంత్రి ఇంతవరకూ ఎలాంటి ప్రకటన చేయకపోవటంతో ఇప్పట్లో ఎన్నికల నిర్వహణ కష్టమని రాజకీయ నాయకులు భావిస్తున్నారు. జిల్లాలో 423 సహకార పరపతి సంఘాలున్నాయి. 2013 ఎన్నికల్లో అత్యధిక సంఘాలను తెదేపా గెలుచుకుంది. అదే బలం, బలగంతో పంచాయతీల్లో, మండల పరిషత్తు సెగ్మెంటు(నియోజకవర్గం),జడ్పీటీసీ ఎన్నికల్లో హవా చాటింది. ప్రస్తుత పరిస్థితులను బట్టి ఎన్నికలు నిర్వహిస్తే గ్రామాల్లో ఇప్పటికే వర్గాలుగా మారిన తెదేపా మరింత వర్గపోరు పెరిగేందుకు దారితీస్తుందని ఆ పార్టీ నాయకులే వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తం మీద నియోజకవర్గంలో ప్రస్తుతం వ్యవసాయ పరపతి సహకార సంఘాల ఎన్నికల పైనే రైతు నాయకులు చర్చించుకుంటున్నారు.


పెదప్రోలు సహకార పరపతి సంఘం

## 'జాతీయ వైద్య కమిషన్ ప్రతిపాదనను విరమించుకోవాలి'

**గుడివాడ:** కేంద్ర ప్రభుత్వం 1934 నుంచి అమల్లో ఉన్న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దుచేసి నేషనల్ మెడికల్ కమిషన్‌ను చట్టంగా తీసుకొచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను విరిమించుకోవాలని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ పొట్లూరి గంగాధరరావు డిమాండ్ చేశారు. ఐఎంఏ హాలులో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

# అవనిగడ్డ



# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు చేరాలి

– ఉపసభాపతి బుద్ధప్రసాద్



పులిగడ్డలో అధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ ఆశయ్య



మాచవరం గ్రామసభలో ప్రసంగిస్తున్న ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్

**మాచవరం(కోడూరు), న్యూస్‌టుడే:** అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. 'జన్మభూమి-మాఊరు' గ్రామ సభలు మాచవరంలో మంగళవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించేందుకు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. సర్పంచి జరుగు కరుణామణి, ఎంపీపీ మాచర్ల భీమయ, జడ్పీటీసీ సభ్యుడు బండే శ్రీనివాసరావు, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు, మండల ప్రత్యేకాధికారి, డీఎల్‌పీవో జె.సత్యనారాయణ, తహసీల్దార్ కేఏ.నారాయణరెడ్డి, ఎంపీడీవో బి.వెంకటేశ్వరరెడ్డి, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం వి.కొత్తపాలెంలో గ్రామ సభ నిర్వహించి సమస్యలను తెలుకున్నారు. వివిధ అంశాలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

### సమస్యల పరిష్కార వేదిక

**అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే:** గ్రామాల్లోని సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి ప్రభుత్వం జన్మభూమి- మా ఊరు నిర్వహిస్తోందని శాసన సభ ఉపసభాపతి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. పులిగడ్డ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి మండలిలక్ష్మి అధ్యక్షతన మంగళవారం అయిదో విడతగా నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. గ్రామాల్లో సీసీ రహదారులు, ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం కింద ఇళ్ల మంజూరు, చంద్రన్న బీమాసౌకర్యం, ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి, సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ వంటి కార్యక్రమాలను తెదేపా ప్రభుత్వం అందిస్తోందని ఆయన చెప్పారు.

### సామూహిక సీమంతాలు

అవనిగడ్డ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ముగ్గురు గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ వారిని ఆశీర్వదించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను ఉససభాపతి మండలి బుద్ధప్రసాద్ లబ్ధిదారులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించగా ఐసీడీఎస్, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున గ్రామస్థులు పాల్గొని సంక్షేమ పథకాల లబ్ధి కోసం అర్జీలు సమర్పించారు. మండల ప్రత్యేకాధికారి తాళ్లూరి మోహనరావు, ఎంపీడీవో సునీతాశర్మ, తహసీల్దార్ భూక్యా ఆశయ్యానాయక్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి డి.ఉమామహేశ్వరరావు, ఎంపీపీ బండే కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు చెన్ను వెంకటేశ్వరమ్మ, ఈవో శేష గిరిరావు, అధికారులు పాల్గొన్నారు.



శ్రీకాకుళంలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ప్రజాప్రతినిధులు అధికారులు

### ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**శ్రీకాకుళం(ఘంటసాల) న్యూస్‌టుడే:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఏఎంసీ ఛైర్మన్ తుమ్మల చౌదరి బాబు అన్నారు. శ్రీకాకుళం, అచ్చంపాలెం, ఘంటసాలపాలెం, దేవరకోట గ్రామ సభల్లో ఆయన పాల్గొని ప్రజలనుంచి దరఖాస్తులను స్వీకరించారు. కొత్త రేషన్‌కార్డులు, ఉపాధిహామీ పనుల కోసం పలుగులను లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీపీ అందే సూర్యభవాని, జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ రావు, తహశీల్దారు శివరామకృష్ణారావు, ఎంపీడీఓ రామ్‌కుమార్, సర్పంచులు భవాని, వెంకట సాయి రమణ, రాంబాబు, సుమతి తదితరులు పాల్గొన్నారు.

### అందరూ భాగస్వాములుకావాలి : ఎంపీపీ

**కొత్తమాజేరు(చల్లపల్లి), న్యూస్‌టుడే:** గ్రామాల అభివృద్ధికి ప్రజలు పూర్తి సహకారం అందించేలా భాగస్వాములు కావాలని ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖరప్రసాద్ పేర్కొన్నారు. కొత్తమాజేరు గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఫలాలు సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా పలుశాఖల పనితీరును సమీక్షించారు. మండల ప్రత్యేక అధికారి పి.సురేష్, జడ్పీటీసీ సభ్యురాలు పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీడీఓ వెంకటేశ్వర రావు, సర్పంచి మాచవరపు సునీత, ఎంపీటీసీ సభ్యురాలు రూపాశిరీష, తహసీల్దార్ భిక్షారావు, పలుశాఖల అధికారులు, కార్యదర్శి సుబ్బారావు, వీఆర్‌వో రమ్య పాల్గొన్నారు. కొత్తగా రేషన్‌కార్డులు మంజూరైన లబ్ధిదారులకు కార్డులను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపరవైజర్ మాలతీ దేవి, విజయలక్ష్మి పర్యవేక్షణలో గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు.

**తోట్లవల్లూరు:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, డీఎస్ఓ నాగేశ్వర రావు పేర్కొన్నారు. మండలంలోని యాకమూరు, గరికపర్రు గ్రామాల్లో 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభలు మంగళవారం అధికారులు నిర్వహించారు. రాష్ట్ర డైరక్టర్ వీరంకి గురుమూర్తి ఎంపీపీ కళ్లం వెంకటేశ్వరరెడ్డి, తహశీల్దార్ భద్రు, సర్పంచులు గాదె కనకదుర్గ, ఎన్.రాజేంద్ర, ఎంపీడీవో పద్మసుధ, ఎంఈఓ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు కోటిరెడ్డి, శ్రీనివాసరావు, అధికారులు, పాల్గొన్నారు.

### సర్పంచికి అభినందనలు

**బొబ్బర్లంక,కొక్కిలిగడ్డ(మోపిదేవి),న్యూస్‌టుడే:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా బొబ్బర్లంక పంచాయతీని సంపూర్ణ పారిశుద్ధ్య గ్రామంగా తీర్చిదిద్ది, ఆయన ద్వారా పురస్కారం అందుకున్న సర్పంచి కోనేరు వెంకట బసవ సుబ్బారావు పనితీరు అభినందనీయమని ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. బొబ్బర్లంకలో సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండలి మాట్లాడుతూ ఎస్సీవాడలో ప్రజల కోరిన మేరకు సామాజిక భవనం నిర్మిస్తామన్నారు. 12 మంది చేసిన దరఖాస్తుదారులకు ఎన్‌టీఆర్ గృహాల మంజూరుకు చర్యలు తీసుకుంటామనిచెప్పారు. పశు వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు వైద్యసేవలు అందించారు. పత్యేకాధికారి సలీం, జడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జునరావు, ఎంపీడీవో స్వర్ణభారతి, తహసీల్దార్ విమలకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు సుజాన్సీరాణి, మండల జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### సమస్యలతో స్వాగతం పలికిన దీవుల వాసులు

**నాగాయలంక, న్యూస్‌టుడే:** నాగాయలంక మండలం ఎదురుమొండి దీవుల్లోని మూడు పంచాయతీల్లో మంగళవారం నిర్వహించిన గ్రామసభల్లో స్థానికులు అధికారులకు సమస్యలతో స్వాగతం పలికారు. నాచుగుంట గ్రామస్థులు తాము ఎదుర్కొంటున్న రహదారి సమస్యను సమావేశం దృష్టికి తీసుకురాగా ఎదురుమొండి వాసులు అటవీ భూముల సమస్యను ప్రస్తావించారు. గ్రామ సభల్లో ఎదురుమొండిలో గృహ నిర్మాణానికి 31 దరఖాస్తులు, వ్యక్తిగత పింఛన్ల కోసం 3, ఇతర దరఖాస్తులు 5 రాగా నాచుగుంటలో గృహ నిర్మాణానికి 4, పింఛన్ల కోసం 21 దరఖాస్తులు వచ్చాయి. ఈలచెట్లదిబ్బలో గృహ నిర్మాణానికి 6, పింఛన్ల కోసం 24, ఇతర దరఖాస్తులు 2 రాగా ఈ సందర్భంగా సంక్షేమ పథకాలు, ఆరోగ్య ప్రణాళిక, బహిరంగ మలవిసర్జన నిర్మూలన, విద్యా ప్రణాళిక, గ్రామ నిర్మాణం, సహజ వనరులు, నీటి ప్రణాళికలపై, ప్రాథమిక రంగాలైన వ్యవసాయం, పూలతోటలు, చేపల పెంపకంపై, విజన్ 2022, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలపై గ్రామసభల్లో చర్చించారు. ప్రత్యేక అధికారి పి.విజయ్ కుమార్ పరిశీలకునిగా హాజరుకాగా జడ్పీటీసీ సభ్యుడు కన్నా నాగరాజు, ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ, తహశీల్దార్ ఎస్.నరసింహారావు, ఎంపీడీవో ఎఎల్ఆర్‌కే ప్రసాద్, సర్పంచి నాయుడు బాబూరావు, తదితరులు హాజరయ్యారు.




ఎదురుమొండి గ్రామసభలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు కన్నా నాగరాజు

## రూ.7.76 కోట్లతో రహదారుల అభివృద్ధి

**అవనిగడ్డ, న్యూస్‌టుడే:** స్థానిక ఉపసభాపతి కార్యాలయం నుంచి లింగారెడ్డిపాలెం వెళ్లే ఆర్ అండ్ బీ రహదారి అభివృద్ధికి రూ.1.76 కోట్లు, పులిగడ్డ నుంచి టి.కొత్తపాలెం ఆర్ అండ్ బీ రహదారికి రూ.2 కోట్లు మంజూరైనట్లు ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రామానగరం నుంచి నడకుదురు, కొడాలి నుంచి నడకుదురు వరకు రెండు రీచ్‌లుగా ఆ రహదారులను రూ.4 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభానికి ఆర్ అండ్ బీ అధికారులు చర్యలు తీసుకుంటారని ప్రకటనలో పేర్కొన్నారు.

## చర్చి నిర్మాణానికి రూ. 2.5 లక్షల విరాళం

**నాగాయలంక, న్యూస్‌టుడే:** నాగాయలంక మండలం పెదపాలెంలో హోలి ఫైర్ చర్చి నిర్మాణం కోసం ఆ గ్రామానికి చెందిన కర్రా వేణు, లలిత దంపతులు రూ. 2.5లక్షల విరాళం అందించారు. పాస్టర్ మరియ కుమార్, డేవిడ్ చుక్కయ్య, తెదేపా నాయకులు మేడికొండ ప్రకాశరావు, మేడికొండ విజయ్ వేణు దంపతులను సత్కరించారు.

## ఆత్మగౌరవం కాపాడుకోండి

**పులిగడ్డ(అవనిగడ్డ గ్రామీణం),న్యూస్‌టుడే:** పచ్చదనం - పరిశుభ్రత పాటించాలని, వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకొని ఆత్మగౌరవం కాపాడుకోవాలని సూచిస్తూ గురుకులంలోని ఎన్‌సీసీ క్యాడెట్లు మంగళవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనను ప్రధానాచార్యుడు బండే వెంకటేశ్వరరావు ప్రారంభించారు. పరిశుభ్రతే ధ్యేయంగా గ్రామస్థులు ఉండాలని వారు నినాదాలు చేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభలో ప్రజలకు తాగు నీరు అందించి సేవలు చేశారు.



ప్రదర్శనలో పాల్గొన్న గురుకులం ఎన్‌సీసీ క్యాడెట్లు

## సాఫ్ట్‌బాల్ విజేత సాలెంపాలెం బాలికల జట్టు



జట్టు సభ్యులతో ఉపాధ్యాయులు

**సాలెంపాలెం(కోడూరు), న్యూస్‌టుడే:** అవనిగడ్డలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో గత నెల 29 నుంచి 31 వరకు నిర్వహించిన 81వ గ్రిగ్‌మెమోరియల్ బాలికల సెంట్రల్ జోన్ ఆటల పోటీల్లో సాలెంపాలెంలోని జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాల బాలికలు సాఫ్ట్‌బాల్‌లో ప్రథమస్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని రావి చంద్రావతి మంగళవారం తెలిపారు. వారికి తర్ఫీదునిచ్చిన వ్యాయామోపాధ్యాయుడు గాజుల లక్ష్మీప్రసాద్, ప్రతిభ కనబర్చిన విద్యార్థినులు కె.నళిని, ఆర్.నాగలక్ష్మి, కె.కనకదుర్గ, నవీన, సీహెచ్ తనూజ, ఎస్.లిఖిత, కె.నవీన, కె.దీవెన, సీహెచ్.ప్రవల్లికను ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

**సినిమాలు**

**భాస్కర్ 70ఎంఎం:** ఒక్కక్షణం, **భాస్కర్ 35ఎంఎం:** ఎంసీఏ, **శ్రీబ్రహ్మ:** 2 కంట్రీస్, **శ్రీరామ్:** తొలిపరిచయం, **శ్రీలక్ష్మి:** 10, **బాలాజీ:** ఆక్సిజన్, **జి3 సింధూర:** ఎంసీఏ, **బొమ్మరిల్లు:** హలో, **బొమ్మరిల్లు మినీ:** జూలియట్‌లవ్ ఫర్ ఇడియట్

# గుడివాడ




**గుడివాడ:** టమాట 10, వంకాయ 18, బెండ 14, పచ్చిమిర్చి 20, బీర 26, క్యాబేజి 14, క్యారెటు 42, దొండ 16, కాకర 20, బంగాళ దుంప 12, ఉల్లిపాయ 38, గోరుచిక్కుడు 20, చిక్కుడు 28, దోస 18, చేమదుంప 30, కంద 20, బీటురూటు 22, కీరదోస 12, బీన్స్ 32, క్యాప్సికం 42. ఏమైనా సమస్యలుంటే రైతుబజారు ఎస్టేటు అధికారి సెల్‌నంబరు 99482 05654, 73311 82249కు ఫోన్‌చేసి సంప్రదించవచ్చు.

# సమస్యల పరిష్కారానికే జన్మభూమి



ప్రతిజ్ఞ చేయిస్తున్న యలవర్తి, చక్రపాణి

**గుడివాడ, న్యూస్‌టుడే :** ప్రజల ముంగిటకు పాలనను తీసుకు వచ్చి ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు జన్మభూమి చక్కని వేదికని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులు పేర్కొన్నారు. మంగళవారం 1, 2, 19, 20వార్డుల్లో నిర్వహించిన జన్మభూమి వార్డుసభల్లో వారు పాల్గొని ప్రసంగించారు. పట్టణంలో జరుగుతున్న అబివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా నాయకులు అడుగడుగునా అడ్డుతగులుతున్నారన్నారు. ప్రజలు వాళ్ల మాటలు విశ్వసించకుండా అభివృద్ధివైపు నడిచారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న చంద్రబాబునాయుడికి మద్దతు తెలపాలని కోరారు. ఆర్డీవో ఎం.చక్రపాణి మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమ ప్రధాన ఉద్దేశం ఆయా వార్డుల పరిధిలో పుట్టి దేశ విదేశాల్లో ప్రముఖ పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా, ఆర్థికంగా అభివృద్ధిచెందిన వారిని ఆహ్వానించి వారిలో జన్మభూమి స్ఫూర్తిని రగిలించాలని కోరారు. జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణులకు సీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా వార్డులకు వార్డు కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, పొట్లూరి వెంకటకృష్ణారావు, నందూరి వెంకటప్రసాద్, ఫ్లోరు లీడరు లింగంప్రసాద్‌లు అధ్యక్షత వహించారు. కమిషనరు ఎం.గోపాలరావు, టీపీవో శేషగిరిరావు, డీఈ పాత్రుడు, ఐడీసీఎస్ అధికారిణి సముద్రవేణి, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన జన్మభూమి గ్రామసభలు

**చంద్రాల(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని చంద్రాల పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం 5వ విడత జన్మభూమి-మా ఊరు గ్రామసభను నిర్వహించారు. సీఎం చంద్రబాబు సందేశాన్ని వినిపించి, జన్మభూమి ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్నసంక్రాంతి కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా నవనిర్మాణదీక్షలో మండల, జిల్లా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని చేబ్రోలు సింధూర తాను వెల్లడించిన అంశాలను తిరిగి వివరించింది. ఆమెకు ఎంపీపీ కొసరాజు విజయభారతి బహుమతి అందజేశారు. కార్యక్రమంలో జడ్పీఉపాధ్యక్షురాలు శాయన పుష్పావతి, సర్పంచి దేవకరుణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వక్తలు జన్మభూమి ఆవశ్యకతను వివరించారు. మండలంలోని మూడు గ్రామాల్లో బుధవారం జన్మభూమి- మా ఊరు గ్రామసభలను నిర్వహించనున్నారు. కుచికాయలపూడి, పోలిమెట్ల, మధ్యాహ్నం నుంచి శేరికల్వపూడి గ్రామాల్లో సభలు జరుగుతాయి.

## ఎస్టీలకే ఇళ్ల పట్టాలివ్వకపోతే ఎలా?

**పుట్టగుంట(నందివాడ), న్యూస్‌టుడే:** ఎస్టీ కాలనీ అని పేరుపెట్టి అందులో నివసించే ఎస్టీలు పక్కా ఇల్లు నిర్మించుకునేందుకు పట్టాలివ్వకపోతే ఎలాగని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు అధికారులను ప్రశ్నించారు. పుట్టగుంటలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో రావి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్టీ కాలనీలో 10ఏళ్లుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న తాము పక్కా ఇళ్లు నిర్మించుకునేందుకు అధికారులు తమ స్థలాలకు పట్టాలు ఇవ్వడంలేదని పేర్కొనగా రావి పై విధంగా స్పందించారు. కాలనీలో ఎస్టీలందరికీ పట్టాలు ఇచ్చి, ఎన్టీఆర్ పక్కా గృహాలను మంజూరు చేయించాలని సూచించారు. అధికారులు సత్యనారాయణ, నాగిరెడ్డి, సర్పంచి అబ్బూరి భాస్కరరావు, పలుశాఖల అధికారులు, సిబ్బంది, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

✪ పెదలింగాల, చినలింగాలలో తహశీల్దార్ శ్రీనివాస నాయక్ అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలను నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారితో పాటు, ఏఎంసీ ఛైర్మన్ ఆరెకపూడి రామశాస్త్రులు, ఆయా గ్రామాల సర్పంచులు, పాలక సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



గుడ్లవల్లేరు: సంక్రాంతి కానుకలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**అరిపిరాల(నందివాడ), న్యూస్‌టుడే:** సంక్షేమ ఫలాలను నేరుగా ప్రజలకు అందజేసేందుకే ప్రభుత్వం జన్మభూమి-మా ఊరు గ్రామసభలను ప్రభుత్వం ఏటా నిర్వహిస్తుందని గుడివాడ మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని అరిపిరాలలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో నాగిరెడ్డి అధ్యక్షతన మంగళవారం జన్మభూమి గ్రామ సభను నిర్వహించారు. నూతన రేషన్ కార్డులు మంజూరైన వారికి కార్డులు, పింఛన్లను అందజేశారు. డీఎల్‌పీవో విక్టర్, యార్లగడ్డ రవి, మండల విద్యాశాఖాధికారి జీఎస్ బోస్, సర్పంచి సాల్మన్‌రాజు, పాల్గొన్నారు.

**దొండపాడు (గుడివాడరూరల్) , న్యూస్‌టుడే:** కొంత మంది స్వార్థ రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి కులం ముసుగు వేసుకొని ప్రజలను మోసం చేస్తున్నారని ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పేర్కొన్నారు. దొండపాడులో ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి మంగళవారం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సైదేపూడి, బిళ్లపాడులలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. సర్పంచి గద్దే రామాంజనేయులు, ఎంపీపీ బోయిన కనకదుర్గా, ఎంపీటీసీ లింగమనేని స్రవంతి, తూర్పు కృష్ణా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ, అర్బన్ బ్యాంకు ఛైర్మన్ పిన్నమనేని పూర్ణ వీరయ్య చౌదరి, ఎంపీడీవో కె.జ్యోతి, తహశీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తాన్, గ్రామస్థులు పాల్గొన్నారు.




దొండపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వెంకన్న



ఇళ్లస్థలాలకు పట్టాలు ఇప్పించాలని రావిని కోరుతున్న పుట్టగుంట ఎస్టీలు

# జాతీయ వైద్య కమిషన్ ప్రతిపాదనను విరమించుకోవాలి



మాట్లాడుతున్న ఐఎంఏ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు డాక్టర్ పొట్లూరి గంగాధరరావు

**గుడివాడ, న్యూస్‌టుడే :** కేంద్ర ప్రభుత్వం 1934 నుంచి అమల్లో ఉన్న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దుచేసి నేషనల్ మెడికల్ కమిషన్‌ను చట్టంగా తీసుకొచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ పొట్లూరి గంగాధరరావు డిమాండ్ చేశారు. ఐఎంఏ హాలులో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ అంశం పార్లమెంటులో చర్చకుపెట్టి చట్టంగా చేసే ప్రయత్నాలను విరమింప చేయాలని బందరు, విజయవాడ ఎంపీలు కొనకళ్ల నారాయణరావు, కేశినేని నానిలకు వినతిపత్రాలను ఇప్పటికే అందచేసినట్లు తెలిపారు. ఆయుష్‌లోని వివిధ విభాగాల్లోని వైద్యులకు బ్రిడ్జి తరహా కోర్సులో ఆరు నెలలుపాటు శిక్షణ ఇచ్చి వారిని ఆల్లోపతి వైద్యులుగా ప్రజలపై వదిలే ప్రయత్నాలు చేసేందుకే ఈ చట్టాన్ని తెస్తున్నట్టు వివరించారు. ఇందునిమిత్తం రాష్ట్రవ్యాప్తంగా ఐఎంఏ వైద్యులు వోపీని నిలుపుదల చేసి బ్లాక్‌డే నిర్వహించినట్లు తెలిపారు. ఐఎంఏ రాష్ట్ర పూర్వ సంయుక్త కార్యదర్శి డాక్టర్ సోమూరి వెంకట్రావ్, సీనియర్‌సభ్యులు డాక్టర్ డీఆర్‌కే ప్రసాద్, డాక్టర్ మన్నెం భవానీ శంకర్, డాక్టర్‌వల్లూరుపల్లి సుబ్రమణ్యేశ్వరరావు, డాక్టర్ మాగంటి శ్రీనివాస్, డాక్టర్ శారద తదితరులు పాల్గొన్నారు.

# 11 రోజులపాటు లయన్స్ అన్నసంతర్పణ

**గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే:** గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ద్వారా 11 రోజుల పాటు వరుసగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముప్పిరిశెట్టి ఉమాశంకర్ వెల్లడించారు. అంతర్జాతీయ లయన్స్ క్లబ్ ఏర్పడి 100 వసంతాలు పూర్తయిన సందర్భంగా అంతర్జాతీయ సంఘం పిలుపు మేరకు ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎమ్మార్సీలోని విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కలిపి స్టార్ స్టూడియో అధినేత పుల్లేటి పాపారావు వితరణతో బిర్యానీ వడ్డించారు. ఎంఈఓ శంకర్‌నాథ్, సర్పంచి సుబ్బారావు, ఉమాశంకర్, దాత పాపారావు విద్యార్థులకు వడ్డన చేశారు. కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు ఈఎస్‌ఆర్‌కే.ప్రసాద్, వల్లభనేని నాని, సూరపనేని పరంధామయ్య, పోలవరపు వెంకట్రావ్, పెదబాబు తదితరులు పాల్గొన్నారు.



వడ్డన చేస్తున్న ఎంఈఓ శంకర్‌నాథ్, తదితరులు

# మోటార్ అందజేత

**కూరాడ(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కూరాడ బాలాజీనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రానికి తాగునీటి సరఫరాకు విఘాతం లేకుండా చర్యలు చేపట్టారు. బాలాజీనగర్‌లో నీటి ఎద్దడి ఎక్కువగా ఉంది. స్థానికులతో పాటు అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. స్పందించిన స్థానిక తెదేపా గ్రామకార్యదర్శి కల్యాణపు నవాబు ₹ 6 వేల విలువైన మోటార్‌ను, ఇతర విడిబాగాలను కార్యకర్త అనూరాధకు మంగళవారం అందజేశారు. వీటి బిగింపు చేసి నీటి సరఫరా అయ్యేలా చేసి చిన్నారులకు నీటి ఇబ్బదులు లేకుండా చూస్తామని దాత నవాబు వెల్లడించారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయినిగా పుట్టి నాగలక్ష్మి

**గుడివాడ, న్యూస్‌టుడే :** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సర్వశిక్షాభియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మహిళా ఉపాధ్యాయినిగా ఏకేటీపీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని పుట్టి నాగలక్ష్మి ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్, పట్టణాధ్యక్షుడు పరసా శ్రీనులు మాట్లాడుతూ నాగలక్ష్మి రచయిత్రిగా, ఫిలాటలిస్టుగా, తెలుగుభాషావికాస సమితి ఉపాధ్యక్షురాలుగా ఎనలేని సేవలు అందించారని ప్రశంసించారు. ఆమె ఈ నెల 3న విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా అవార్డు అందుకోబోవటం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. అనంతరం ఆమెను సత్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ కార్యదర్శి పీవీఎన్‌డీప్రసాద్, ఎం.శ్రీలక్ష్మి, కె.శివనాగేశ్వరి, పి.లక్ష్మి, జానీ సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



పుట్టి నాగలక్ష్మిని సత్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

# విద్యార్థిని ఆత్మహత్యపై విచారణ

**అంగలూరు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** మండలంలోని అంగలూరు జిల్లా విద్యాశిక్షణ సంస్థ(డైట్)లో మంగళవారం ఎస్‌ఐ శివప్రసాద్ విచారణ నిర్వహించారు. గతేడాది సెప్టెంబరు 2న కళాశాల ఆవరణలోని ప్రభుత్వ వసతి గృహంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎం.శోభారాణి(20) ఆత్మహత్య చేసుకున్నారు. తర్వాత సెప్టెంబరు16తో విద్యాసంవత్సరం ముగియడంతో విద్యార్థినులంతా వారివారి స్వగ్రామాలకు వెళ్లిపోయారు. డిసెంబరు 27 నుంచి ఈ నెల 2వ తేదీ వరకు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. చివరి పరీక్ష మంగళవారం ముగియడంతో ఎస్‌ఐ శివప్రసాద్ కళాశాలకు చేరుకొని విచారణ చేపట్టారు. నాడు శోభారాణితో కలిసి ఉన్న సహచర రూమ్మేట్‌లను, ఇతర విద్యార్థినులను విడివిడిగా పిలిచి వివరాలు నమోదు చేసుకున్నారు. వారి వాంగ్మూలాలను సెల్‌ఫోన్ రికార్డు చేశారు.

# గుడివాడ

## అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు

### ఎమ్మెల్సీ వెంకన్న

**గుడివాడ, న్యూస్‌టుడే :** రాష్ట్ర ప్రజల కలల సౌధం పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే దానిని నిలుపుదల చేసేందుకు వైకాపా, కాంగ్రెస్‌లు అభూతకల్పనలతో ఫిర్యాదు చూస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఎమ్మెల్సీ, జన్మభూమి గుడివాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుద్ధా వెంకన్న విమర్శించారు. జిల్లా పరిషత్ అతిథి గృహంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం నిర్మాణానికి శరవేగంగా పూర్తిచేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జీ),నాయకులు పాలడుగు ధర్మపాల్, మహ్మద్ కాశిం, జోగా బాలకృష్ణ, కొయిలాపు రాము, పైడిముక్కల వంశీ క్రరా గాబ్రియేలు తదితరులు పాల్గొన్నారు.

## ఒకేసారి 6 అంగన్‌వాడీ కేంద్రాలు

### ₹ 42 లక్షలతో నిర్మాణం

**గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే:** మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో అంగన్‌వాడీ కేంద్రాల వెతలు తీరనున్నాయి. ఇరుకు గదుల్లో, అద్దె ఇళ్లలో అవస్థలు పడుతున్న చిన్నారులకు, కార్యకర్తలకు ఉపశమనం లభించనుంది. గుడ్లవల్లేరులో ఒకేసారి ఆరు అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. దీంతో ఒకేసారి ₹ 42 లక్షల వ్యయంతో పనులు నిర్వహిస్తున్నారు. తొలివిడతగా మూడు భవన నిర్మాణాలు చేపట్టి పూర్తి చేస్తుండగా, మరో మూడు భవనాల నిర్మించాల్సి ఉంది. వీటన్నింటినీ ఒక్కోదానికి ₹ 5 లక్షలు ఉపాధి నిధులు, మరో ₹ 2 లక్షలను ఎంపీ, ఐసీడీఎస్, వెలుగుశాఖల నిధులను అనుసంధానిస్తున్నారు.




స్త్రీశక్తి భవనం వద్ద నిర్మాణం పూర్తయిన అంగన్‌వాడీ భవనం, ఎమ్మార్సీ పక్కన నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ భవనం

✦ స్థానిక స్త్రీ శక్తి భవనం పక్కనే ₹ 7 లక్షల ఉపాధి, ఐసీడీఎస్ నిధులతో నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. ప్లాస్టింగ్, ఫ్లోరింగ్ పూర్తయ్యి, దర్వాజాలు, కిటికీలు అమర్చారు. ఇంకా విద్యుత్తు, రంగులు వేయాల్సి ఉంది.

✦ స్థానిక ఎమ్మార్సీ పక్కన ₹ 7 లక్షల ఉపాధి, ఐసీడీఎస్ నిధులతో నిర్మాణం చేపట్టగా ప్రస్తుతం లెంటల్ దశకు చేరింది.

✦ జేమ్స్‌పేటలో ₹ 7 లక్షల ఉపాధి, వెలుగు నిధులతో నిర్మాణం చేపట్టారు. తుదిదశ పనులు చేయాల్సి ఉంది.

✦ వార్పు రోడ్డులో నిర్మాణానికి ఎంపీ నిధులు ₹ 2 లక్షలతో కలపి ₹ 7 లక్షలతో నిర్మించాల్సి ఉన్నా స్థలం లేదు.

✦ యార్లగడ్డవారి వీధి, నీలంకంఠేశ్వపురంలో నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది.



## వైభవంగా శివముక్కోటి




అలంకరణలో భీమేశ్వరస్వామి, పార్వతి దేవి అమ్మవారు

**గుడివాడ, న్యూస్‌టుడే :** శివ ముక్కోటిని పురస్కరించుకొని శ్రీ భీమేశ్వరాలయంలో మంగళవారం స్వామి వారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దసంఖ్యలో స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించాలి

**గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే:** మండలంలో జరిగే జన్మభూమి కార్యక్రమాలలో ప్రతి పంచాయతీ నుంచి తప్పనిసరిగా ఇద్దరు ఉపాధ్యాయులు పాల్గొనాలని ఎంఈఓ శంకర్‌నాథ్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మార్సీ భవనంలో పాఠశాలల హెచ్‌ఎంలకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైస్కూల్స్ నుంచి హెచ్‌ఎం, పీఈటీ, ప్రాథమిక పాఠశాలుంటే ఇద్దరు ఉపాధ్యాయులు పాల్గొంటూ పాఠశాలల్లో జన్మభూమికి సంబంధించి వ్యాసరచన, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

## అంగలూరులో గ్రామసభ వాయిదా

**అంగలూరు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని అంగలూరు గ్రామపంచాయతీ వద్ద మంగళవారం నిర్వహించాల్సిన జన్మభూమి-మా ఊరు గ్రామసభను రద్దు చేశారు. తొలి రోజు కార్యక్రమంగా మధ్యాహ్నం నుంచి ఇక్కడ సభను నిర్వహించాల్సి ఉండగా గ్రామప్రముఖుడు దుగ్గిరాల వెంకటరత్నం మృతి చెందడంతో ప్రజాప్రతినిధులు సభను నిర్వహించడం సరికాదని అధికారులకు చెప్పడంతో సభను ఆదివారానికి వాయిదా వేశారు.

## ఎన్‌బీకే, ఎన్టీఆర్ అభిమానుల క్యాలెండర్ ఆవిష్కరణ



కాలమానిని ఆవిష్కరిస్తున్న రవి, మహేష్ తదితరులు

**బస్టాండ్‌సెంటర్(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద మంగళవారం సాయంత్రం ఎన్‌బీకే, ఎన్టీఆర్ అభిమానులు, హరి యూత్ ఆధ్వర్యంలో నూతన కాలమానిని ఆవిష్కరించారు. తెదేపా నాయకులు, సొసైటీ అధ్యక్షుడు పొట్లూరి రవికుమార్ వీటిని ఆవిష్కరించి యువకులకు పంపిణీ చేశారు. చెరుకు మహేష్, కాజా రవితేజ, చాపరాల క్రాంతి, అలీ, నాదెళ్ల మున్నా, సనకా నాని, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి



దొండపాడు రోడ్డును శుభ్రం చేస్తున్న సర్పంచి సాబేరుల్లాబేగ్, సిబ్బంది

**మల్లాయపాలెం (గుడివాడరూరల్) , న్యూస్‌టుడే:** ప్రజలు తమ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే రోగాలు అరికట్టవచ్చని సర్పంచి సాబేరుల్లా బేగ్ పేర్కొన్నారు. మంగళవారం ఆత్మ గౌరవ దీక్షలో భాగంగా రోడ్లు ఊడ్చి చెత్తాచెదారం ఎత్తి డప్పింగ్ యార్డులో పారబోశారు. దొండపాడు రోడ్డు చెత్తతో నిండిపోవడంతో శుభ్రం చేశారు. కార్యదర్శి జగన్మోహనరావు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదానికి గురైన ధనుర్మాస పందిరి



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

**గుడివాడ, న్యూస్‌టుడే :** మున్సిపల్ కార్యాలయం ఎదుట శ్రీ కోదండరామాలయానికి చెందిన ధనుర్మాస పందిరి మంగళవారం అగ్నిప్రమాదానికి గురైంది. పందిరి కింద ఉన్న దాదాపు 15 మున్సిపల్ దుకాణాల నిర్వాహకులు ఆందోళనకు గురై అగ్నిమాపకశాఖకు ఫిర్యాదుచేశారు. అగ్నిమాపకాధికారి క్రాంతికుమార్ నేతృత్వంలో అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. విద్యుదాఘాతం వల్ల గానీ, మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన ప్రజలు కాల్చిపారవేసిన సిగరెట్టు వల్ల గానీ ఈప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు.

## దాతల సహకారంతో షెడ్డు నిర్మాణం

**ఉండ్రపూడి- పోలవరం(గ్రామీణ పామర్రు), న్యూస్‌టుడే :** మండలంలోని ఉండ్రపూడి- పోలవరం అడ్డరోడ్డు వద్ద వేంచేసిన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో షెడ్డు నిర్మించామని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ వెన్నా కేశవరావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొవ్వ మండలం పెదపూడి గ్రామానికి చెందిన పులి కోటేశ్వరరావు, సత్యవతి దంపతుల కుమారులు శివరామకృష్ణ, డాక్టర్ చంద్రశేఖర్‌లు భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో ₹ 90 వేలతో షెడ్డు ఏర్పాటు చేశారన్నారు. ఈ సందర్భంగా దాతలు ప్రత్యేక పూజలు నిర్వహించి షెడ్డు ప్రారంభించారు.

## ఘనంగా సీఎస్ఐ జెండాల పండుగ

**గుడివాడ, న్యూస్‌టుడే :** సీఎస్ఐ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఘనంగా జెండా పండుగ నిర్వహించారు. 1880లో చర్చి ఆఫ్ సౌత్ ఇండియా సంఘానికి మిషనరీగా వచ్చిన లండన్‌కు చెందిన గుడ్‌మెన్ దొర గుడివాడ రైల్వేస్టేషన్ వద్ద సీఎస్ఐ చర్చిని నిర్మించారు. అప్పట్లో ప్రజలు చర్మకారులగా పనిచేసుకుంటూ జీవనం సాగించేవారు. వారి అభ్యున్నతికి గుడ్‌మన్‌దొర కృషి చేశారు. గుడ్‌మన్‌పేటలో స్థలం కొనుగోలు చేసి చర్మకారులకు ఇళ్లు కట్టించి ఇచ్చారు. ఇందుకు గంధం దేవదానం తండ్రి అయిన గంధం సైమన్ తోడ్పాటునందించారు. ఈ నేపథ్యంలో ప్రతి ఏడాది జనవరి 1 సీఎస్ఐ చర్చిలో అన్నసమారాధన నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గుడ్‌మన్‌పేటవాసులు జెండాలు చేతబూని ర్యాలీగా రైల్వేస్టేషన్ రోడ్డులోని సీఎస్ఐచర్చికి చేరి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు.



అన్నదానంలో విశ్వాసులు

## ఆస్తి కోసం అన్నపై తమ్ముళ్ల దాడి

**వడ్లమన్నాడు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** ఆస్తి వివాదాల నేపథ్యంలో అన్నపై తమ్ముళ్లు దాడి చేసి గాయపర్చిన సంఘటన మండలంలోని వడ్లమన్నాడులో జరిగింది. ఎస్ఐ శివప్రసాద్ వివరాల ప్రకారం దిమ్మెట నాంచారయ్యను ఆస్తి వివాదాల నేపథ్యంలో ఆదివారం ఆయన తమ్ముళ్లయిన మాజీ సర్పంచి దిమ్మెట నాగేశ్వరరావు, సోమరాజులు కలసి కర్రతో దాడి చేశారు. గాయపడిన ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని ఎస్ఐ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## తెదేపా నేత మృతికి నివాళి

**అంగలూరు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** మండలంలోని అంగలూరు గ్రామ ప్రముఖుడు, తెదేపా సీనియర్ నేత దుగ్గిరాల వెంకటరత్నం(మేడరత్నం-83) సోమవారం రాత్రి స్వగృహంలో మృతి చెందారు. కొద్ది రోజులుగా అస్వస్థతులుగా ఉన్న ఆయన మరణించారు. గ్రామాభివృద్ధిలో ఆయన విశేష సేవలందించారు.



మేడరత్నం(పాతచిత్రం)

హైస్కూల్స్, శివాలయం, రామాలయం నిర్మాణాల్లో, డైట్ అభివృద్ధి కమిటీ సభ్యులుగా వ్యవహరించారు. ఆయనకు భార్య, కుమారుడు ప్రసాద్, కుమార్తె అంజలి ఉన్నారు. మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన మృతదేహానికి గ్రామప్రముఖులు, తెదేపా నేతలు, డైట్ ప్రిన్సిపల్ రాజు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు శ్రద్ధాంజలి ఘటించారు. మధ్యాహ్నం నుంచి డైట్, హైస్కూల్స్ తరగతులు రద్దు చేశారు.

# జగ్గయ్యపేట

## కనుల పండువగా సహస్రదీపార్చన

**జగ్గయ్యపేట, న్యూస్‌టుడే:** ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ధనశైల సీతారామాంజనేయస్వామికి సహస్రదీపార్చన, ఊంజల్ సేవలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## యార్డులో 2841 టిక్కీల మిర్చి కొనుగోలు

**నందిగామ:** స్థానిక మార్కెట్ యార్డులో మంగళవారం 2841 టిక్కీల మిర్చిని వ్యాపారులు కొనుగోలు చేశారు. క్వింటా రూ.4వేల నుంచి రూ.8800 వరకు కొనుగోలు చేశారు. 37 మంది రైతులు విక్రయించారు. యార్డు ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు కొనుగోళ్లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో యార్డు కార్యదర్శి గోవిందు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఆటల పోటీలు



గౌరవరం పాఠశాలలో చిన్నారుల కుర్చీలాట

**గౌరవరం, జయంతిపురం (జగ్గయ్యపేటగ్రామీణం):** జన్మభూమి సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న పలు కార్యక్రమాలు ప్రజలను అలరించాయి. గౌరవరం,షేర్‌మహ్మద్‌పేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల్లో చిన్నారులకు ఆటలపోటీలు నిర్వహించారు. జయంతిపురం గ్రామంలో వీఆర్వో రాటకొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చిన్నారులకు కుర్చీలాట, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## మల్కాపురంలో కాలువలు పూడికతీత



మల్కాపురంలో కాలువలు శుభ్రం చేస్తున్న సిబ్బంది

**మల్కాపురం (జగ్గయ్యపేటగ్రామీణం):** ఆత్మగౌరవ దీక్షలో భాగంగా మండలంలోని మల్కాపురం గ్రామంలో కాలువలను శుభ్రం చేయిస్తున్నారు. సర్పంచి భాస్కరప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సిబ్బందితో గ్రామంలోని కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించారు.

## రామ్‌కో ఆధ్వర్యంలో వైద్యశిబిరం



రావిరాల్లో గ్రామస్థులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్యుడు

**రావిరాల (జగ్గయ్యపేటగ్రామీణం):** మండలంలోని రావిరాల గ్రామంలో రామ్‌కో కర్మాగారం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన శిబిరంలో సుమారు 50 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## తెదేపాకు పలువురి రాజీనామా

**భీమవరం(వత్సవాయి):** తెదేపాకు రాజీనామా చేస్తున్నట్లు భీమవరం గ్రామానికి చెందిన పలువురు మంగళవారం సాయంత్రం విలేకరులకు తెలిపారు. పార్టీలో కార్యకర్తలకు సరైన న్యాయం జరగకపోవడం వల్లే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పార్టీకి, పదవులకు రాజీనామా చేసిన వారిలో గ్రామ తెదేపా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ మసీదు, నీటి సంఘం అధ్యక్షుడు ఇంజం రామారావు, పాల సొసైటీ అధ్యక్షుడు ఖాసీం అలీ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ సలీం, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు చిక్కు లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యం



వినతిపత్రం ఇస్తున్న సీపీఎస్ ఉద్యోగుల సంఘం



చిల్లకల్లులో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే తాతయ్య తదితరులు

**చిల్లకల్లు, ధర్మవరపాడు (జగ్గయ్యపేటగ్రామీణం), న్యూస్‌టుడే:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారించడమే జన్మభూమి లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పేర్కొన్నారు. మండలంలోని చిల్లకల్లు, ధర్మవరపాడు గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు అన్నప్రసన్నలు, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. బూచవరం ప్రాథమిక ఆర్యోకేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో ఎమ్మెల్యే మధుమేహ నిర్ధరణ పరీక్షలు చేయించుకున్నారు.

కార్యక్రమాల్లో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆచంట సునీత, ఎంపీపీ తాళ్లూరి పార్వతీ, జడ్పీటీసీ సభ్యురాలు రాణి, సర్పంచులు సంపతి విజిత, కట్టా ప్రసన్నలత, ఎంపీటీసీ సభ్యులు చాట్లా సుధాకర్, బాణావతు రవీంద్రనాయక్, మండల జన్మభూమి కమిటీ సభ్యులు కట్టా వెంకటనరసింహరావు, రావూరి విశ్వనాథం, నీటిసంఘం అధ్యక్షుడు రావూరి శ్రీను, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఐఎఫ్ఎస్ అధికారి చంద్రమోహనరెడ్డి, మండలప్రత్యేక అధికారి దేవాదయశాఖ ఏసీ సత్యనారాయణ, తహసీల్దార్ నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు:

### ప్రతిపక్షానికి చిత్తశుద్ధిలేకే సమస్యలు : తాతయ్య

**జగ్గయ్యపేట, న్యూస్‌టుడే:** ప్రభుత్వం అంకితభావంతో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ..అభివృద్ధి కార్యక్రమాలు



సభలో సర్పంచి, జడ్పీటీసీ మధ్య వాగ్వాదం

చేపడుతున్నా..ప్రతిపక్షానికి చిత్తశుద్ధిలేని కారణంగా సమస్యలు జటిలంగా మారుతున్నాయని ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య ఆక్షేపించారు. పట్టణంలోని 1వ వార్డు జన్మభూమి సభలో పాల్గొన్న ఆయన ప్రతిపక్ష వైకాపా నుంచి వ్యక్తమైన విమర్శలపై మాట్లాడుతూ పట్టణంలో పక్కా ఇళ్ల కోసం కేటాయించిన స్థలం విషయంలో ఆ పార్టీ నాయకులే అడ్డుకుంటున్నారని, చిత్తశుద్ధి ఉంటే పేదల కోసం ఆ ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. గతంలో వైఎస్ ప్రభుత్వం లక్షల ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసిన కారణంగానే ప్రస్తుతం పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి కల్పనలో ఆలస్యం జరుగుతోందన్నారు. చంద్రబాబు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి హామీతో పట్టణానికి కృష్ణాజలాలు త్వరలోనే రానున్నాయని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రుణమాఫీలు అమలవుతున్నాయని తెలిపారు. 1వ వార్డు సభలో మున్సిపల్ ఛైర్మన్ చిన్నా మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ భృతి విషయంలో మాటలకే పరిమితం అయిందని, రుణమాఫీ కూడా మొక్కుబడిగా సాగుతోందన్నారు.

సంక్షేమ పథకాలను అమలు చేయడంలోనూ ప్రభుత్వం విఫలం అవుతోందని విమర్శించారు. అనంతరం 1వ వార్డు కౌన్సిలర్ వేల్పుల పద్మావతి, వైకాపా నాయకులతో కలిసి ప్రత్యేకాధికారిగా వచ్చిన వై.సత్తిబాబు (ఏడీఈ మైన్స్)కు ఈ అంశాలపై వినతిపత్రం అందించారు. సభలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం కార్యక్రమాలు, సామూహిక సీమంతాలు, డ్వాక్రా రుణమాఫీ చెక్కుల పంపిణీ తదితర కార్యక్రమాలు జరిగాయి. కమిషనర్ పి.రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ యలమంచిలి రాఘవ, కౌన్సిలర్లు వేల్పుల పద్మావతి, మైనేని సౌభాగ్యలక్ష్మీ, జె.అనంతలక్ష్మీ, మారేపల్లి శౌరి, చారుగుండ్ల కొండ, కటికల అనిల్, మార్కెట్‌యార్డ్ వైస్‌ఛైర్మన్ గఫూర్, నాయకులు మైనేని రాధ, ఇజాజ్, అక్బర్ పాల్గొన్నారు. కొత్త పెన్షన్లు, రేషన్‌కార్డుల పంపిణీతో పాటు ప్రజల నుంచి అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది.

★ **జగ్గయ్యపేట:** కంట్రిబ్యూటరీ పెన్షనరీ స్కీం రద్దును కోరుతూ స్థానిక సీపీఎస్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మంగళవారం పట్టణంలోని జన్మభూమి సభలో ప్రత్యేకాధికారి సత్తిబాబుకు వినతిపత్రం అందించారు.

**కాకరవాయి(,వత్సవాయి):** మండలంలో మంగళవారం కాకరవాయి, తాళ్లూరు, మాచినేనిపాలెం గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు జరిగాయి. కాకరవాయి గ్రామస్థులు పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. ఎంపీడీవో జయచందర్ మాట్లాడుతూ త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. తాళ్లూరు,మాచినేనిపాలెం గ్రామాల్లో మంచినీరు,గృహనిర్మాణ సమస్యలపై అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో ఎంపీపీ జొన్నలగడ్డ సుచరిత, జడ్పీటీసీ సభ్యురాలు లావుడియా కమల, మండల సర్పంచుల సంఘ అధ్యక్షుడు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, కాకరవాయి,తాళ్లూరు,మాచినేనిపాలెం సర్పంచులు ఏపూరి కృష్ణయ్య, వెంకటమ్మ, ముత్తయ్య, ప్రత్యేకాధికారి వెంకటేశ్వరావు, తహసీల్దార్ భోజరాజు, ఏవో కిరణ్, వైద్యాధికారి నరసింహనాయక్ పాల్గొన్నారు.

### సర్పంచి ఆందోళన

**చిల్లకల్లు (జగ్గయ్యపేటగ్రామీణం):** గడిచిన మూడున్నరేళ్ల నుంచి తెదేపా ప్రభుత్వం చేసింది ఏమిలేదని చిల్లకల్లు సర్పంచి సంపతి విజిత ఆందోళన వ్యక్తం చేశారు. చిల్లకల్లు పంచాయతీ కార్యాలయంలో జరిగిన జన్మభూమి మన ఊరు కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ప్రభుత్వ పథకాలు, పింఛన్లు వంటివి కేవలం జన్మభూమి కమిటీలు సూచించన తెదేపా వారికే వస్తున్నట్లు విమర్శించారు. సభలో జడ్పీటీసీ సభ్యురాలు రాణి మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే తెదేపా ప్రభుత్వమే ప్రజలకు సంక్షేమ పథకాలు ఎక్కువ శాతం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు అసత్యాలు మాట్లాడవద్దని అన్నారు. ఈ సందర్భంలో సర్పంచి జడ్పీటీసీ నుంచి మైక్‌లాక్కోవడంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పలువురు పింఛన్లు, రేషన్‌కార్డులు రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే తాతయ్య ప్రభుత్వం అర్హులైన వారికి తప్పకుండా పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించడంతో ఆందోళన విరమించారు.

### గ్రామ సభల వద్ద నిరసన

**జగ్గయ్యపేట:** నాలుగు విడుతల జన్మభూమి కార్యక్రమాల్లో వచ్చిన అర్జీలను పరిష్కరిచకుండా మళ్లీ సభలు నిర్వహించడం కేవలం ప్రచారం కోసమే అని వైకాపా నేత సామినేని ఉదయభాను విమర్శించారు. జగ్గయ్యపేట పట్టణంలోని 1వ వార్డులో జరుగుతున్న జన్మభూమి సభ వద్ద మున్సిపల్ ఛైర్మన్ ఇంటూరి చిన్నా, మాజీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరారవు తదితరులతో కలిసి ప్లకార్డులతో నిరసన తెలిపిన అనంతరం ఆయన మాట్లాడారు. లక్షలాది అర్జీలు అపరిష్కృతంగా ఉన్నాయని, దీనిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో 15,900 ఎకరాల ఇనాం భూములను సందిగ్ధంలో ఉంచారని, ప్రైవేటు భూములను ప్రభుత్వమే కాజేద్దామని చూడటం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం నిషిద్ధ జాబితాలో పెట్టిన కారణంగా 50, 60 ఏళ్ల క్రితం స్థలాలను కొనుక్కున్న పేద , మధ్యతరగతి వారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ముత్యాలచలం, తుమ్మలప్రభాకర్, మారిశెట్టి కోటేశ్వరావు, నీలంనరసింహారావు, వైకాపా మండలాధ్యక్షుడు చిలుకూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ఉదయభాను, చిన్నా తదితరులు

### గుమ్మడిదుర్రు సర్పంచి ఆగ్రహం

**గుమ్మడిదుర్రు, శివాపురం (పెనుగంచిప్రోలు):** మండలంలోని గుమ్మడిదుర్రు, శివాపురం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మాఊరు గ్రామసభలు జరిగాయి. మండల ప్రత్యేకాధికారి ఈశ్వరరావు పర్యవేక్షణలో సర్పంచులు పొన్నం రంగారావు, తేళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన సభలు నిర్వహించారు. ఎంపీపీ వెల్ది జ్యోతి, జడ్పీటీసీ గింజుపల్లి శ్రీదేవి, తహసీల్దారు కె. నాగేశ్వరరావు, ఎంపీడీవో వై. శ్రీనివాసరెడ్డి ఇతర శాఖల అధికారులు సభల్లో పాల్గొన్నారు. సర్పంచి రంగారావు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ ఏఈ రామాంజనేయులు గ్రామంలో చేసిన పనులకు బిల్లులు చెల్లించే విషయంలో అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రామాంజనేయులు స్పందిస్తూ పని ఒప్పందం మేరకే పనులు చేయాలని కోరానని చెప్పటంతో ఇద్దరి మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. అధికారులు కల్పించుకొని సర్దిచెప్పి సభను నడిపించారు. గ్రామంలో విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలని సర్పంచిగా అనేకమార్లు విద్యుత్తు ఏఈ యలమందను కోరినా కనీసం స్పందించం లేదని రంగారావు అన్నారు. అధికారుల తీరును నిరసిస్తు సర్పంచి పొన్నం రంగారావు సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. అధికారులు బతిమాలడటంతో మళ్లీ వచ్చి పథకాలను అందించారు. సభలో జన్మభూమి కమిటీ సభ్యులు ఏలూరి రమేష్, ఏలూరి శివాజీ పాల్గొన్నారు. గుమ్మడిదుర్రుకు ఎంపీపీ పాఠశాలకు చెందిన విద్యార్థులు రెండు గ్రామాల్లో జరిగిన సభల్లో కోలాటం, ఇతర పలురకాల నృత్యాలతో అలరించారు.

# జగ్గయ్యపేట



క్రీడా ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణ పనులు

## మూడు దశాబ్దాల జాడ్యానికి విముక్తి..

### రూపుదిద్దుకుంటున్న క్రీడా ప్రాంగణం

**జగ్గయ్యపేట, న్యూస్‌టుడే:** వందేళ్లుగా విద్యాసేవలో తరిస్తున్న జగ్గయ్యపేట జడ్పీ బాలికోన్నత పాఠశాలకు కలగా మిగిలిన క్రీడాప్రాంగణం సమకూరబోతోంది. స్థలం ఉండి కూడా మూడు దశాబ్దాలుగా గడ్డి పెంపకానికి తప్ప క్రీడలకు ఉపయోగపడని దీర్ఘకాలపు జాడ్యానికి ఎట్టకేలకు విముక్తి లభించనుంది. చాలాకాలం గడ్డిపొలంగా ఉండి జిల్లా పరిషత్‌కు గడ్డి వేలంపాట రూపంలో ఆదాయ వనరుగా మాత్రమే ఉపయోగపడిన ఈ స్థలం కోసం ఉపాధ్యాయులు చేసిన కృషి, ఎంఎల్‌ఏ శ్రీరాం తాతయ్య చూపిన చొరవతో క్రీడా మైదానంగా తీర్చిదిద్దేందుకు మార్గం సుగమం అయింది. మొత్తం 4 ఎకరాల ప్రాంగణంలో వందేళ్లక్రితం కట్టిన పాత నిర్మాణాలకు తోడు దశల వారీగా పాఠశాల భవనాలను విస్తరించారు. భవనాల కోసం కేటాయించిన స్థలం పోను మిగిలిన 2.8 ఎకరాల్లో కొంతమేర గతంలో ప్రాథమిక పాఠశాలకు కేటాయించారు. ఇటీవల స్థలం సర్వే జరిపించి వంకరలను సవరించి రూ.10లక్షలతో ప్రహరీ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. దశాబ్దాలపాటు పొలంగా ఉన్న కారణంగా బురదమయంగా ఉంది. ప్రాంగణాన్ని గ్రావెల్, మట్టితో నింపేందుకు వాహనాలు రావడానికి వీలుగా పక్కనే ఉన్న డ్రైన్‌పై కల్వర్ట్ కట్టి మరీ మెరక పనిని పూర్తి చేశారు. పొక్లైనర్లు , డోజర్లతో స్థలం మొత్తాన్ని చదునుగా మార్చి కంపచెట్లను తొలగించేశారు. క్రీడాప్రాంగణంగా రూపుదిద్దుకుంటున్న స్థలం చుట్టూ రహదారి వచ్చేలా ఏర్పాటు చేస్తున్నారు. ప్రహరీ పునాదులు మున్సిపల్ డ్రైన్‌పక్కనే ఉన్న కారణంగా అవి నీటితో నిండిపోగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పనులను వేగంగా జరిపిస్తున్నారు. పట్టణానికి పడమర దిశలో రూపుదిద్దుకుంటున్న ఈ క్రీడాప్రాంగణాన్ని విద్యార్థినులతో పాటు పౌరులు ఉపయోగించుకునేలా మార్చేందుకు అవసరమైన కృషి జరుగుతోంది. బాలికలతో పాటు స్థానిక మహిళలకు కూడా ఉపయోగపడే క్రీడావసతులు, వాకింగ్‌ట్రాక్, ఇతర హంగులను సమకూరుస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య తెలిపారు.



పొక్లెయిన్‌తో స్థలాన్ని చదును చేస్తున్న దృశ్యం





విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయిని

## వర్షం నుంచి పంట ఉత్పత్తులకు రక్ష

### విజ్ఞానిక నమూనాకు ప్రథమ స్థానం

**జగ్గయ్యపేట, న్యూస్‌టుడే:** జగ్గయ్యపేట బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక నమూనా జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతిని గెలుచుకుంది. గన్నవరం జిల్లాపరిషత్ పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో వ్యవసాయ ఉత్పత్తులను వర్షం నుంచి కాపాడుకునే ఈ యంత్రం నమూనా తొలిస్థానంలో నిలిచి జనవరి 3న నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. వానకు తడిచే వ్యవసాయ ఉత్పత్తుల వల్ల రైతులను జరిగే నష్టాలను తప్పించాలని 9వ తరగతి విద్యార్థులు డి.మోహన్‌స్వరాజ్, పి.మోహనకృష్ణలు ఉపాధ్యాయుడు జి.చంద్రశేఖర్ మార్గదర్శకత్వంలో రూపొందించిన నమూనాకు ప్రశంసలు లభించాయి. ఈ నమూనా ప్రభుత్వం దృష్టికి వెళ్లడం ద్వారా భవిష్యత్తులో ఇది కార్యరూపంలోకి రావాలన్నది వీరి ఆకాంక్ష. ప్రథమ బహుమతి గెలుచుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయిని జ్యోతి, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు శెట్టిదుర్గాప్రసాద్, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు. రెయిన్ డిటెక్టర్ సర్క్యూట్‌ద్వారా కొద్దిపాటి జల్లు పడగానే మోటార్లు ఆటోమెటిక్‌గా పనిచేసి వ్యవసాయ ఉత్పత్తులపై వాటర్‌ప్రూఫ్ పట్టాలు వచ్చేలా ఈ ఏర్పాటు చేసినట్లు విద్యార్థులు తెలిపారు.




విద్యార్థులు రూపొందించిన క్రాప్ ప్రొటెక్టర్

## ఎమ్మెల్యే చొరవతో వితరణ



వేముల వీరమ్మకు సరకులు అందిస్తున్న జగ్గయ్యపేటకు చెందిన గణేష్‌ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు

**నవాబుపేట(పెనుగంచిప్రోలు):** మండలంలోని నవాబుపేటలో కదల్లేని స్థితిలో ఉన్న వేముల వీరమ్మకు జగ్గయ్యపేటకు చెందిన గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు మంగళవారం జీవనానికి అవసరమైన సరకులు అందించారు. గత వారం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే తాతయ్యకు వీరమ్మ కుమార్తె రమ్య తమ కుటుంబ పరిస్థితిని వివరించింది. అనారోగ్యంతో తండ్రి మృతిచెందటం, కూలి పనులు చేసి కుటుంబాన్ని పోషిస్తున్న తల్లి కుడికాలుకు శస్త్రచికిత్స జరుగటంతో మంచానికే పరిమితమైన విషయాన్ని తెలిపింది. కుటుంబ పోషణకు పదకొండేళ్ల రమ్య బడిమానేసి కూలిపనులకు వెళ్తున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే రూ.2 వేలు ఆర్థికసాయం చేశారు. ఎమ్మెల్యే సూచన మేరకు గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ప్రతినిధులు 50 కిలోల బియ్యం, మూడు నెలలకు సరిపడా ఇరత సరకులు, రూ. 2 వేల నగదు మంగళవారం అందించారు. కార్యక్రమంలో గ్రామ తెదేపా నాయకుడు గింజుపల్లి అనంతరాములు ఉన్నారు.



కాశీవిశ్వేశ్వర పంచాయతనానికి ప్రత్యేకాలంకరణ



మఠం శివాలయంలో రుద్రహోమం

## భక్తిశ్రద్ధలతో శివ ముక్కోటి

**జగ్గయ్యపేట, న్యూస్‌టుడే:** మార్గశిర బహుళ పౌర్ణమిని పురస్కరించుకొని జరిపే శివ ముక్కోటిని జగ్గయ్యపేటలోని శైవాలయాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పురాతన చంద్రమౌళీశ్వరాలయం(పెద్దశివాలయం)లో స్థానాచార్యులు పిల్లలమర్రి నాగకృష్ణశర్మ, ప్రధానార్చకులు పల్లికూన కేశవప్రసాద్‌ల ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచి అభిషేకాలు, ప్రత్యేకాలంకరణతో పాటు ఉత్తరద్వార దర్శనం ఏర్పాటు చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాలేటి ఒడ్డున ఉన్న అన్నాపూర్ణా సమేత కాశీవిశ్వేర పంచాయతన మూర్తులకు ప్రత్యేక పూజలు, అలంకరణలు జరిగాయి. మఠంశివాలయంలో జరిగిన రుద్రహోమంలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సరిగా అందటం లేదని రైతుల నిరసన

**అనిగండ్లపాడు(పెనుగంచిప్రోలు), న్యూస్‌టుడే:** మండలంలోని అనిగండ్లపాడు గ్రామానికి వ్యవసాయ విద్యుత్తు సరిగా సరఫరా కావటం లేదని పలువురు రైతులు మంగళవారం నిరసన తెలిపారు. ఇచ్చే ఏడుగంటల విద్యుత్తులో కూడా కోతలు పెడుతున్నారని వాపోయారు. అది కూడా నాణ్యమైంది కాదన్నారు. దీనివల్ల మోటార్లు పనిచేయకుండా పోతున్నాయని ఆరోపించారు. రబీ సాగులో భాగంగా నాట్లు వేసేందుకు నీరులేక ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. అందోళనలో సొసైటీ మాజీ అధ్యక్షుడు నెల్లూరి గోపాలరావు, ఉండెమొదలు శేషు, యానాల సైదేశ్వరరావు పలువురు రైతులు పాల్గొన్నారు. విద్యుత్తు సమస్యపై మండల ఏఈ యలమందను న్యూస్‌టుడే వివరణ కోరగా ఒకేసారి వందలాది మోటార్లు నడపటం వల్ల లోడ్ ఎక్కువై ఫీడర్లు పడిపోతున్నాయని తెలిపారు. సాధ్యమైనంత వరకు విద్యుత్తు సరఫరా చేస్తున్నామని తెలిపారు.



మోటార్ల వద్ద ఆందోళన చేస్తున్న అనిగండ్లపాడు రైతులు

## పథకాలపై విస్తృతంగా ప్రచారం చేస్తాం

**గండ్రాయి (జగ్గయ్యపేట గ్రామీణం):** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తామని తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కనపర్తి వంశీ సూచించారు. మండలంలోని గండ్రాయి గ్రామంలో ఏర్పాటు చేసిన తెదేపా కార్యాలయాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. నూతన సంవత్సరం సందర్భంగా యువకులతో కలసి కేక్ కట్ చేశారు. నాయకులు కనపర్తి పిచ్చయ్య, రమేష్, ఎంపీటీసీ సభ్యుడు శ్రీను పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న వంశీ

# మైలవరం

## మరుగుదొడ్డి నిర్మాణానికి శంకుస్థాపన

**మైలవరం, న్యూస్‌టుడే:** మైలవరం పంచాయతీ సిద్ధిపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో మరుగుదొడ్డి నిర్మాణానికి మంగళవారం సర్పంచి నందేటి కృష్ణవేణి శంకుస్థాపన చేశారు. టాటా ట్రస్ట్, సీపీఎఫ్ ఆధ్వర్యంలో నిర్మాణం చేయనున్నట్లు సర్పంచి తెలిపారు. ఉప సర్పంచి షహనబేగం, సుధాకర్, రాధాకృష్ణ, బాలకృష్ణ, సుభాని, వెంకట్రావు, ట్రస్ట్ కోఆర్డినేటర్ కిరణ్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో ప్రజల్లో సంతృప్తి

**మైలవరం, న్యూస్‌టుడే:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజల్లో సంతృప్తి నెలకొంటుందని సర్పంచి కృష్ణవేణి, ఉప సర్పంచి షహనబేగం పేర్కొన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా తొలి రోజు అంశమైన సంక్షేమం, సంతృప్తిపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీల, ఎంపీటీసీ సభ్యురాలు రుక్మిణి, కార్యదర్శి రఫీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారానికి సాంకేతికత



### వినియోగంలో మైలవరం పోలీసుల ముందంజ ● కీలకంగా మారిన సీసీ కెమెరాలు



సామగ్రి అపహరణ కేసులో సీసీ కెమెరా ద్వారా గుర్తించిన ఆటో

**మైలవరం, న్యూస్‌టుడే**

మైలవరం మండలానికి చెందిన ఒక బాలికను ప్రేమ పేరుతో నమ్మించిన ఒక యువకుడు పెళ్లి చేసుకోడానికి పెద్దలకు తెలియకుండా తీసుకెళ్లిపోయాడు. కళాశాలకు వెళ్లిన బాలిక ఇంటికి రాకపోయే సరికి తీవ్ర ఆందోళనకు గురైన తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. వెంటనే దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు వారెక్కడి వెళ్లారన్న దానిపై ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదు. ఒక రోజు గడిచి పోయింది. బాలిక తల్లిదండ్రుల్లో ఆందోళన తీవ్రమైంది. వారి జాడ కనిపెట్టడానికి వారి సెల్‌ఫోన్‌పై నిఘా పెట్టిన పోలీసులు, యువకుడు స్నేహితుల చరవాణిల నుంచి మెసెజ్‌లు చేయించారు. యువకుడు ఉపయోగించే ఫోన్ నెంబరు ఆధారంగా సీడీఆర్ నిఘా పెట్టారు. అనుహ్యంగా రెండో రోజు సెల్‌ఫోన్‌ను ఆన్ చేయగా, యువకుడి స్నేహితుల చరవాణిల్లో మెసేజ్ చూసిన వివరాలు తెలిశాయి. వెంటనే అప్రమత్తమైన పోలీసులు సీడీఆర్ ఆధారంగా సదరు జంట ముంబాయిలో ఉన్న గుర్తించి, బంధువుల సాయంతో పట్టుకోగలిగారు. ఈ కేసులో యువకుడు చరవాణి ఆన్ చేసే వరకు ఎదురుచూసిన పోలీసులకు సాంకేతిక పరిజ్ఞానమే అండగా నిలిచింది. ఇదొక్కటే కాదు.. ఇటీవల మైలవరం ప్రాంతంలో చాలా కేసులను సాంకేతిక పరిజ్ఞానం సాయంతోనే పోలీసులు ఛేధిస్తున్నారు.

### అదనపు బలం

సాంకేతిక విప్లవం పోలీస్ శాఖకు అదనపు ఆభరణంగా మారింది. గతంలో వేలిముద్రలు, డాగ్ స్క్వాడ్‌లు, నిఘా కానిస్టేబుళ్ల ద్వారానే దర్యాప్తులు సాగేవి. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకోడానికి పోలీస్ శాఖ చేస్తున్న ప్రయత్నాలు విజయాలను చేకూర్చుతున్నాయి. గడిచిన రెండేళ్లలో ఎక్కడికక్కడే సీసీ కెమెరాల ఏర్పాటుపై పోలీస్‌శాఖ దృష్టి సారించింది. రూ.లక్షల వ్యయమయ్యే కెమెరాలను దాతల భాగస్వామ్యంతో అమర్చుకుంటున్నారు. వాటి ఆధారంగా చాలా కేసులను ఛేదించగలుగుతున్నారు. మరోవైపు సెల్‌ఫోన్ సిగ్నళ్ల ఆధారంగా నిందితుల జాడ కనిపెట్టే విధానానికి పోలీస్ శాఖ అమిత ప్రాధాన్యం ఇస్తోంది.

### ఉదాహరణలు కొన్ని..

కేసుల దర్యాప్తులో ప్రధానంగా సీసీ కెమెరాలు కీలకంగా మారాయి. వాహనాల దొంగతనాల దగ్గర్నుంచి, వస్తువులను చోరీ వరకు ఆధారాలు వీటి ద్వారానే లభిస్తున్నాయి. ఇటీవల మైలవరం స్టేషన్ పరిధిలో ఛేదించిన కేసుల్లో మచ్చుకు కొన్ని..

- మైలవరం మండలానికి చెందిన ఒక వ్యక్తి ఇంటి సామాగ్రిని ఆటోలో వేసుకుని ఇంటికి వెళ్లాక కొన్ని ఆటోలోనే మర్చిపోయాడు. ఆటో డ్రైవర్ కూడా వాటిని అప్పగించకుండా వెళ్లిపోయాడు. సామగ్రి పోయిందని నిర్ధారించుకున్న బాధితుడు మైలవరం పోలీసులను ఆశ్రయించారు. అతను ఎక్కిన ఆటోను సీసీ కెమెరాల సాయంతో గుర్తించారు. గంటల వ్యవధిలోను సామగ్రిని తిరిగి ఇప్పించగలిగారు.
- ఇటీవల మైలవరంలో బాలిక అపహరణ కేసులో నిందితులను కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని టవర్ లొకేషన్ ఆధారంగా పట్టుకోగలిగారు.
- ఎనిమిదేళ్ల క్రితం జరిగిన చోరీ కేసులో నిందితులను సైతం గతంలో సేకరించిన వేలిముద్రల ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి చాకచక్యంగా పట్టుకోగలిగారు
- మైలవరం ప్రాంతంలో ఆలయాలతో పాటు బయట కూడా పెద్ద ఎత్తున జరిగిన దొంగతనాల్లో నిందితులను పట్టుకోడానికి సీసీ కెమెరాలు సహాయపడ్డాయి.

### కీలక కేసులు పరిష్కరించాం

మైలవరం స్టేషన్ పరిధిలో గడిచిన ఏడాదిలో దాదాపు 15 వరకు కీలక కేసులను సాంకేతిక పరిజ్ఞానంతోనే పరిష్కరించగలిగాం. కేసుల దర్యాప్తునకు సీసీ కెమెరాలు చాలా కీలకంగా మారాయి. పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు చాలా ఆదరువుగా మారాయి. సాధ్యమైనంత వరకు స్థానికులు, వ్యాపారస్థులు కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోగలిగితే చాలా మంచిది.

**- రామకృష్ణ, మైలవరం ఎస్సై**

## బహిరంగ సభ విజయవంతానికి పిలుపు



మాట్లాడుతున్న సీహెచ్.కోటేశ్వరరావు

**రెడ్డిగూడెం, న్యూస్‌టుడే:** విజయవాడ జింఖానా మైదానంలో ఈనెల 10వ తేదీన నిర్వహించనున్న సీపీఐ బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం రాఘవాపురం గ్రామంలో చిట్టేటి శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 8, 9, 10 తేదీల్లో సీపీఐ జాతీయ సమితి సమావేశాలు విజయవాడలో జరుగుతున్నాయన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన పార్టీ నాయకులు, మేధావులు పాల్గొంటారని తెలియజేశారు. 10న జరిగే బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. నాయకులు బుడ్డి రమేష్, కట్టా సుబ్బారావు, టి.శ్రీను, వీరబాబు,ఎన్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కేంద్రంగా ముగ్గురమ్మల గుడి



ఆలయంలో మంత్రి ఉమా

**కాచవరం(ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే :** కాచవరం గ్రామంలోని ముగ్గురమ్మల దేవాలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం, సామాజిక భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటానని, నిర్మాణ బాధ్యతలను మండల తెదేపా నాయకులు తీసుకోవాలని మంత్రి ఉమామహేశ్వరరావు సూచించారు. ముగ్గురమ్మల జాతర బుధవారం నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా మంగళవారం ఆయన దేవాలయాన్ని సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయానికి సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. ఆలయ పాలక వర్గం విజ్ఞప్తి మేరకు ఆయా నిర్మాణాలకు నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. సర్పంచి కనమ్మ, నాయకులు సీతారామయ్య, రాజశేఖర్, క్వారీ క్రషరు గుతేదార్లు, స్థానికులు పాల్గొన్నారు.

## పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే:** ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కార్యకర్తలు కృషి చేయాలని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండల తెదేపా ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్‌ను మంత్రి విజయవాడలోని తన కార్యాలయంలో మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని విస్తృత పరిచేందుకు గ్రామ నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకోవాలన్నారు. క్యాలెండర్‌లో ప్రభుత్వ పథకాలను ప్రచురించడం అభినందనీయమని అన్నారు. మండల పార్టీ నాయకులు రామినేని రాజా, చనుమోలు నారాయణ, దినేష్, రమేష్, జగన్ తదితరులు ఉన్నారు.

## సంస్థ పురోగతికి కృషి చేయండి



క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఐఆర్ మేనేజర్ లక్ష్మీనారాయణ

**ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే:** ఉద్యోగులంతా కలసి కట్టుగా సంస్థ పురోగతికి కృషి చేయాలని ఎన్టీటీపీఎస్ ఐఆర్ మేనేజర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రూపొందించిన క్యాలెండర్‌ను ఎన్టీటీపీఎస్ సమావేశ మందిరంలో మంగళవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల సాధనకే యూనియన్లు, అసోసియేషన్లు పాటుపడాలని, సంస్థ అభివృద్ధికి మాత్రం ప్రతి ఉద్యోగి, కార్మికుడు కలసి కట్టుగా పని చేయాలని అన్నారు. అప్పుడే సంస్థకు సరైన గుర్తింపు లభిస్తుందనిన పేర్కొన్నారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో అసోసియేషన్ సుదీర్ఘ పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో శేషగిరి రావు, రామకృష్ణారెడ్డి, శివప్రసాద్, జగదీష్, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




**మైలవరం**
**నారాయణ థియేటర్ :** ఎంసీఏ

## ఎమ్మార్పీఎస్ నాయకుల రిలే నిరాహార దీక్షలు

**రెడ్డిగూడెం, న్యూస్‌టుడే:** ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ మంద కృష్ణమాదిగ ఇచ్చిన పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం రెడ్డిగూడెం కూడలిలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లాది వీరయ్య మాదిగ, మల్లాది రామారావు మాదిగ, ఎం.నాగేశ్వరరావు మాదిగ, మట్టకొయ్య సాయిబాబా మాదిగలు రిలే దీక్షలో పాల్గొన్నారు. ఎంపీటీసీ సభ్యుడు చాట్ల రాబర్ట్స్, ఆటో యూనియన్ నాయకుడు పి.బాబు, పి.ప్రభాకరరావు, సీహెచ్.వెంకటరత్నం పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపారు.

**ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే:** ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు స్పష్టం చేశారు. వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని కోరుతూ నాయకులు ఇబ్రహీంపట్నంలో రిలే నిరాహార దీక్షలను మంగళవారం ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్ నేత ఎం. విజయ్ మాట్లాడుతూ వర్గీకరణ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన తెదేపా ప్రభుత్వం, హామీని నెరవేర్చకుండా వెనుకడుగు వేస్తోందన్నారు. కార్యక్రమంలో అథోని, రాయప్ప, పవన్‌కళ్యాన్, ఎన్.శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



రెడ్డిగూడెం: దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు




రాయనపాడులో...

### ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

**రాయనపాడు(గొల్లపూడి), న్యూస్‌టుడే:** ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మందా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ నేతలు రాయనపాడు గ్రామంలోని గేటు సెంటర్ వద్ద రిలేనిరాహార దీక్షలను మంగళవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకుని వెళ్లాలని కోరారు. ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి కూడా ప్రశ్నించకపోవటం దారుణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నేతలు దేవరపల్లి విక్టర్‌బాబు, కె.రమేష్‌బాబు, పి.బాలు, పాల్గొన్నారు.

# మైలవరం

## నేడు రాయనపాడు, పైడూరుపాడుల్లో జన్మభూమి

**పైడూరుపాడు(గొల్లపూడి), న్యూస్‌టుడే:** విజయవాడ గ్రామీణ మండలం పరిధిలోని రాయనపాడు, పైడూరుపాడు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు రెండు గ్రామాల కార్యదర్శి వి.ప్రసాదరావు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యలను తెలియజేయాలని కోరారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



గొల్లపూడి: బోగి పళ్లు పోస్తున్న మంత్రి ఉమా

**గొల్లపూడి, న్యూస్‌టుడే:** పథకాలకు సాంకేతికతను జోడించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు మంత్రి దేవినేని ఉమా పేర్కొన్నారు. గొల్లపూడిలో మంగళవారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రేషన్ సరకుల ద్వారా ఏడాదికి రూ.500 కోట్లు మింగేశారని, ప్రస్తుతం ఈపోస్ విధానం చేపట్టి దోపిడీకి గురైన సొమ్మును ప్రజలకు అందించే అవకాశం కలిగిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఫైబర్ నెట్ ద్వారా తక్కువ ధరకే అంతర్జాలం, కేబుల్‌టీవీ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాలు, రైతు రథం ట్రాక్టర్లు, చంద్రన్న బీమా బాండ్లు అందజేశారు. గర్భిణులకు సీమంతం చేశారు. ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు, సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, ఉప సర్పంచ్ నాగరాజు, ప్రత్యేక అధికారి మనోహర్, ఎంపీడీవో కె.అనురాధ, తహసీల్దారు రవీంద్ర పాల్గొన్నారు.

**చెవుటూరు(జి.కొండూరు), న్యూస్‌టుడే:** మండలంలోని చెవుటూరులో నిర్వహించిన సభకు ప్రజలు అధికంగా హాజరైయ్యారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. జన్మభూమిని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి కె.శివకుమార్ విజ్ఞప్తి చేశారు. అర్హులకు రేషన్ కార్డులు అందజేస్తామని తహసీల్దార్ కె.సుధారాణి స్పష్టం చేశారు. ఎంపీపీ తిరుపతిరావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేవిధంగా చూడాలన్నారు. జడ్పీటీసీ సభ్యుడు బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రాథమికోన్నత పాఠశాల అప్‌గ్రేడ్ అవుతున్నందున స్థలం కేటాయించాలని తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంపీపీ ఉయ్యూరు నరసింహారావు, సర్పంచి సూరానేని సౌజన్య, వైస్ ఎంపీపీ పుప్పాల సుబ్బారావు, ఉప సర్పంచి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో బి.ఎం.లక్ష్మీకుమారి, ఎస్సై డి.రాజేష్, తదితరులు పాల్గొన్నారు. వెంకటాపురంలోనూ గ్రామ సభ నిర్వహించారు.



చెవుటూరులో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

### జన్మభూమి-మా ఊరులో మంత్రి దేవినేని

**దాములూరు (ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే :** అభివృద్ధిని వివరించి, ఇంకా ఉన్న సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి మా ఊరు కార్యక్రమమని జడ్పీటీసీ సభ్యురాలు రాధ, మండల ఉపాధ్యక్షుడు వెంకటకృష్ణ పేర్కొన్నారు. దాములూరు, చిలుకూరు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల లభివృద్ధి అధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. సర్పంచి వెంకటేశ్వరమ్మ, నాయకులు సీతారామయ్య, రాజశేఖరు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



దాములూరు: చంద్రన్న బీమా పత్రాన్ని లబ్ధిదారునికి అందజేస్తున్న ప్రత్యేకాధికారి

**నాగులూరు(రెడ్డిగూడెం),న్యూస్‌టుడే:** అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయయని ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. మంగళవారం నాగులూరు, పాతనాగులూరు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి- మాఊరు నిర్వహించారు. ఎంపీపీ తోటకూర నారాయణరావు, సర్పంచులు ఎం.చంద్రకళ, బి.అలివేలు మంగమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు ఎం.కాంతమ్మ, మండల ప్రత్యేకాధికారి డి.ఆంజనేయరెడ్డి, తహసీల్దార్ జి.శివకుమార్, ఎంపీడీవో బి.వి.రామకృష్ణనాయక్, ఏఈవో పి.రఘురాంపాల్గొన్నారు.



నాగులూరులో డ్వాక్రా మహిళలకు రుణాల చెక్కును అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

### అధికార, విపక్ష నాయకుల మధ్య వివాదం

అర్హులకు పింఛన్లు మంజూరు చేయడం లేదనే విషయంపై ప్రతిపక్ష, అధికార పార్టీ నాయకుల మధ్య వివాదం జరిగింది. గ్రామ వైకాపా నాయకులు కె.రామారావు, ప్రసాద్ తదితరులు వచ్చి అర్హులు పలుమార్లు దరఖాస్తు చేసినా పింఛన్లు ఎందుకు ఇవ్వడం లేదని అధికారులను ప్రశ్నించారు. ఎంపీడీవో బి.వి.రామకృష్ణనాయక్, మండల ప్రత్యేకాధికారి డి.ఆంజనేయరెడ్డి స్పందిస్తూ.. అర్జీలు ఇవ్వండి... గ్రామసభ చివరలో సమాధానం చెబుతామని చెప్పారు. ఆ సమయంలో వేదికపై ఉన్న తెదేపా నాయకుడు కె.విజయబాబు, వైకాపా నాయుకులు కె.రామారావు, ప్రసాద్‌ల మధ్య వాదులాట జరిగింది. ఎస్సై అనిల్ ఇరువర్గాలకు సర్ది చెప్పి పంపించారు.

**చంద్రాల(మైలవరం):** గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ బి.లక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు డి.రాము పేర్కొన్నారు. చంద్రాలలో నిర్వహించిన సభలో వారు మాట్లాడారు. దరఖాస్తు చేసిన గంటలోనే రేషన్ కార్డు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ కేవీ శివయ్య తెలిపారు. ప్రత్యేకాధికారి ప్రభాకరరావు, సర్పంచి కె.రమేష్, ఎంపీటీసీ సభ్యులు ఉమామహేశ్వరరావు, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.



మైలవరం మండలం చంద్రాలలో ...

## భక్తిశ్రద్ధలతో లక్ష దళార్చన

**మైలవరం, న్యూస్‌టుడే:** మైలవరం షిర్డీ సాయి బాబా మందిరంలో మంగళవారం లక్ష తులసీ దళార్చనను అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయి సేవా దళ్ సభ్యులు తులసీ దళాలను సేకరించారు. ప్రజల సుఖసంతోషాల కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు భక్త సమాజం కార్యదర్శి బాలాజీ ప్రసాద్ తెలిపారు. ఆలయంలో ప్రత్యేక అలంకరణలు చేశారు.



పూజలు చేస్తున్న భక్తులు

## అభివృద్ధి పనులకు శ్రీకారం

**గొల్లపూడి, న్యూస్‌టుడే:** గొల్లపూడి గ్రామంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి దేవినేని ఉమా పేర్కొన్నారు. బుధవారం ఆయన గొల్లపూడి-జక్కంపూడి రహదారికి శంకుస్థాపన చేశారు. జైన్‌కాలనీ రహదారిని ప్రారంభించారు. సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ, నేతలు చిగురుపాటి నాగరాజు, బొమ్మసాని సుబ్బారావు, జాలిపర్తి గోపాలకృష్ణ, నర్రావాసు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆత్మరక్షణకు కరాటే దోహదం

**మైలవరం, న్యూస్‌టుడే:** బాలికల ఆత్మరక్షణ కోసం కరాటే ఉపయోగపడుతుందని మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్స్‌పల్ కె.అప్పారావు పేర్కొన్నారు. కళాశాల సహేళి బాలికా క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం కరాటేపై శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్లబ్ కన్వీనర్ ఉమావాణి మాట్లాడుతూ బాలికల క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఆరోగ్య, వ్యాయామ పరమైన సదస్సులు నిర్వహించాలమని తెలిపారు. కార్యక్రమంలో శిక్షకులు సాయిలేఖ, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.✦ కళాశాలలో మెకానికల్, ఏరోస్పేస్ ఆధ్వర్యంలో ఐదురోజుల పాటు జరిగే స్టూడెంట్ సర్టిఫికేషన్ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు.

## బీసీ కాలనీలో చేతిపంపు

**గణపవరం(మైలవరం):** మండలంలోని గణపవరం బీసీ కాలనీలో చేతిపంపు ఏర్పాటు పనులను మంగళవారం ప్రారంభించారు. ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో భాగంగా ఇటీవల గ్రామానికి వచ్చిన మంత్రి ఉమాకు బోరు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. మంత్రి హామీ మేరకు మంగళవారం సొసైటీ డైరెక్టర్ కట్టా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బోరు ఏర్పాటు పనులు చేపట్టారు.

## డిజిటల్ తరగతులను వినియోగించుకోండి



మాట్లాడుతున్న కోమటి సుధాకరరావు

**కవులూరు(జి.కొండూరు), న్యూస్‌టుడే:** డిజిటల్ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కోమటి సుధాకరరావు అన్నారు. కవులూరులోని భోగినేని రాజగోపాలరావు, పుష్పావతి ఉన్నత పాఠశాలకు సుధాకరరావు సోదరుడు, ప్రవాస భారతీయుడు కోమటి జయరాం సమకూర్చిన డిజిటల్ తరగతి గదిని మంగళవారం సుధాకర్ ప్రారంభించి ప్రసంగించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం విచారకరమని అన్నారు. పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ భోగినేని రవీంద్రరావు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఇంటింటికీ తిరిగి తల్లిదండ్రులను చైతన్యం చేసి పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు, జడ్పీటీసీ సభ్యుడు కాజ బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలంటే చులకన భావన విడనాడాలన్నారు. గతేడాది పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వేపూరి కోటేశ్వరరావు నగదు బహుమతులు అందజేశారు. ఇటీవలే పదవీ విరమణ చేసిన ఆయన సతీమణి గుత్తా శారద తన తండ్రి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం రూ.పది వేలు నగదు అందజేశారు. దానిపై వచ్చే వడ్డీతో పదిలో ప్రతిభ చాటిన వారికి బహుమతులు ఇవ్వాలని కోరారు. సుధాకరరావును సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచి చిన్ని వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు భవానీ, వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కె.సుధారాణి, దొప్పల బుజ్జి, జానకిరామయ్య, ప్రధానోపాధ్యాయిని ఎ.స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బెంచీల వితరణ

**పొందుగల(మైలవరం), న్యూస్‌టుడే:** మండలంలోని పొందుగల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఆ గ్రామానికి చెందిన ఉప్పు రాజగోపాల్ వితరణతో బెంచీలు తయారు చేయించారు. వాటిని మంగళవారం పాఠశాలకు అందజేశారు. బెంచీలను సుమారు రూ.20 వేల వ్యయంతో తయారు చేయించినట్లు ప్రధానోపాధ్యాయుడు బాలాజీ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, రమణ, స్థానికులు రామాంజనేయులు, జి.వెంకటేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



బెంచీలు బహూకరించిన దాతతో ఉపాధ్యాయులు

## చదరంగం పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**గొల్లపూడి, న్యూస్‌టుడే:** కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ అకాడమీ నిర్వహించిన చదరంగం పోటీల్లో మాస్టర్ కె.పార్థివ్ ఆనంద్, టి.ధృవ వెంకటసాయితేజ, అర్జున్ భరద్వాజ్ ప్రోత్సాహక, అబాకస్ పోటీల్లో జి.సునందిని మొదటి బహుమతి సాధించినట్లు గొల్లపూడిలోని ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు. గత నెల 31వ తేదీన తమ పాఠశాలలో పోటీలు నిర్వహించినట్లు వెల్లడించారు.

# నందిగామ

## చంద్రన్న బీమా పరిహారం పంపిణీ

**మాగల్లు (నందిగామ):** మండలంలోని మాగల్లులో మంగళవారం చంద్రన్న బీమా పథకంలో లబ్ధిదారుడికి పరిహారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కనకమ్మకు ఆమె భర్త మృతి చెందటంతో ముందుగా రూ.5వేలు అందజేశారు. మిగిలిన రూ.2 లక్షలు ప్రభుత్వం నుంచి రాగానే చెక్కు రూపంలో అందజేస్తామని జన్మభూమి కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ సభ్యులు సీహెచ్ శేషగిరిరావు, షేక్ కరీ ముల్లా, మేరీ, లక్ష్మీ, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు చదలవాడ శ్రీరాములు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణపనులు ప్రారంభం

**రామిరెడ్డిపల్లి (నందిగామ గ్రామీణం):** మండలంలోని రామిరెడ్డిపల్లి ఎంపీయూపీ పాఠశాలలో మంగళవారం టాటాట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించే మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రధానోపాధ్యాయుడు వి.శ్రీనివాసరావు, గ్రామ తెదేపా నాయకుడు అబ్బూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ ఇళ్ల పట్టాలు: మంత్రి ఉమా



ఉమాకాలనీలో మాట్లాడుతున్న మంత్రి దేవినేని, పక్కన ఎమ్మెల్యే సౌమ్య

**నందిగామ, న్యూస్‌టుడే:** ఎన్నో ఏళ్లుగా నందిగామ ఉమా కాలనీలో నివాసముంటున్న వారందరికి ఇళ్ల పట్టాలు ఇస్తామని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం ఆయనతో పాటు, స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు కాలనీకి చెందిన మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని మంత్రిని మహిళలు కోరారు. దీనిపై ఆయన మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీలోపు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ లక్ష్మీకాంతంకు ఫోన్ చేసి ఆదేశించారు. దరఖాస్తు చేసిన వారందరికీ పింఛన్లు, కార్డులు ఇస్తామని, చేయనివారు పది లోపు చేస్తే 11న ఇస్తామన్నారు. కాలనీలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. దేవినేని వెంకటరమణ ఆర్చి నిర్మాణానికి అడ్డంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని ఏఈని ఆదేశించారు. కార్యక్రమంలో యార్డు ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, ఛైర్‌పర్సన్ పద్మావతి, వైస్ ఛైర్‌పర్సన్ వడ్డెల్లి అశోకకుమారి, తెదేపా పట్టణ అధ్యక్షుడు కొండూరు వెంకటరమణ, తెలుగు యువత జిల్లా నాయకుడు వడ్డెల్లి శ్రీనివాసరావు, గ్రంథాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ రాటకొండ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### సమాజ వికాసమే లక్ష్యం: కలెక్టర్

**తక్కెళ్లపాడు, చెర్వుకొమ్ముపాలెం (నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే:** సమాజ వికాసం, కుటుంబ వికాసం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ లక్ష్మీకాంతం పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో జన్మభూమి గ్రామసభకు హాజరయ్యారు. ఎంపీడీవో సుమమాలిని అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 20వేల మందికి రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నామని, ఈ కార్డులకు సంక్రాంతికానుకలు అందజేస్తామన్నారు. కొత్తగా 40వేల మందికి పింఛన్లు మంజూరైనట్లు చెప్పారు. ప్రజాసాధికార సర్వేలో ఐకేవైసీలో పేర్లునమోదుకాని 34 వేల మందికి చంద్రన్నబీమా కార్డులు అందజేయాల్సి ఉందన్నారు. అర్హులైన వారికి తహసీల్దార్ మొబైల్ యాప్‌లోనూ అప్‌లోడ్‌చేసినా రేషన్‌కార్డులు మంజూరవుతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రగతిలో జిల్లాను ప్రథమంగా నిలిపిన కలెక్టర్ ఆదర్శమన్నారు. కలెక్టర్, ప్రజాప్రతినిధులు జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. ఫొటోప్రదర్శన, వైద్యశిబిరాలు పరిశీలించారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. ఆర్డీవో హరీష్, ఏఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

✦ మండలంలోని చెర్వుకొమ్ముపాలెంలో జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీవో సుమమాలిని అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎంపీపీ వల్లంకొండ భద్రకాళి, ఏఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నియోజకవర్గ నోడల్ అధికారి రామారావు పాల్గొన్నారు.

✦ జన్మభూమి గ్రామ సభల్లో రాజమహేంద్రవరానికి చెందిన ఇమ్మని రాజ్‌కుమార్ భామాకలాపం కూచిపూడి నృత్యం, ఉంగుటూరుకు చెందిన డప్పు కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. జన్మభూమి గ్రామసభలను అరటిచెట్లు, మామిడితోరణాలు, ముగ్గులతో అలంకరణచేశారు.



తక్కెళ్లపాడులో పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

### అధికారులు వేళకు రావాలి

**అనాసాగరం (నందిగామ), న్యూస్‌టుడే:** జన్మభూమి- మా ఊరు గ్రామ సభలో అన్ని శాఖల అధికారులు సమయానికి హాజరుకావాలని, ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా సహించమని స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హెచ్చరించారు. నందిగామ నగర పంచాయతీ పరిధిలో మంగళవారం పట్టణ శివారు అనాసాగరం ఒకటో వార్డులో జన్మభూమి- మా ఊరు గ్రామసభను నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే హాజరయ్యారు. జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జన్మభూమి ఏయే శాఖల అధికారులు వచ్చారో లేదో ప్రత్యక్షంగా పరిశీలించారు. రాని అధికారులు, ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ మల్లేశ్వరరావును ఆదేశించారు. ఆర్సీఎం పాఠశాల విద్యార్థినులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ పద్మావతి, వైస్ ఛైర్‌పర్సన్ వడ్డెల్లి అశోకకుమారి, తెదేపా పట్టణ అధ్యక్షుడు కొండూరు వెంకటరమణ, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రాటకొండ కోటేశ్వరరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వడ్డెల్లి సాంబశివరావు, కౌన్సిలర్లు చాకిరి శ్రీనివాసరావు, ఏచూరి రాము, రవీంద్రరాజు, కో ఆప్షన్ సభ్యులు ప్రవీణ, గోపు పూర్ణచంద్రరావు, ఏపీడీసీఎల్ ఏఈ రామారావు, పశుసంవర్థకశాఖ ఏడీ శ్రీనివాసరావు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సౌమ్య

### ప్రభుత్వ పథకాలు అందటంలేదని ఆందోళన

**గూడెంమాధవరం,జయంతి(వీరులపాడు)న్యూస్‌టుడే:** ప్రభుత్వ పథకాల పంపిణీలో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని పలువురు గూడెంమాధవరం గ్రామసభలో ఆందోళన చేశారు. మంగళవారం మండలంలోని గూడెంమాధవరం,జయంతి గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరులపాడు ఎంపీపీ పాటిబండ్ల జయపాల్ మాట్లాడుతూ ఐదో విడత జన్మభూమిలో లబ్ధిదారులకు మంజూరైన పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. పార్టీలతో సంబంధం లేకుండా, జన్మభూమి కమిటీల సిఫార్సులు లేకుండా పింఛన్లు, రేషన్‌కార్డులు అందచేయాలని వైకాపా,కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న వారు అర్హులు అయితే మంజూరుకు కృషి చేస్తామని చెప్పారు. జయంతి గ్రామంలో సర్పంచి గువ్వల సత్యనారాయణ, గూడెంమాధవరంలో సర్పంచి బండి మురళీ, తహసీల్దార్ వి.రాజకుమారి, ఎంపీడీవో కె.రామకృష్ణ పాల్గొన్నారు.

# జన్మభూమి షెడ్యూల్‌కు అధికారుల డుమ్మా

✦ తొలి రోజు రెండు వార్డులకే పరిమితం

✦ టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఆగ్రహం!

**నందిగామ, న్యూస్‌టుడే:** నందిగామ నగర పంచాయతీ పరిధిలో ప్రభుత్వం ప్రకటించిన జన్మభూమి షెడ్యూల్‌ను తొలి రోజు పాటించలేదు. కేవలం రెండు వార్డుల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. మిగిలిన వార్డుల్లో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు చేయలేదు. దీనిపై కలెక్టర్ లక్ష్మీకాంతం నగర పంచాయతీ కమిషనర్‌పై టెలీకాన్ఫరెన్స్‌లో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీనిపై ఆయన డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ప్రతి రోజూ నగర పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లోనూ ప్రకటించిన కార్యక్రమాలను నిర్వహించారు. వార్డు లెవల్ హెబిటేషన్ కమిటీ ద్వారా వీటిని చేపట్టాలి. దీనికి విరుద్ధంగా మంగళవారం కేవలం ఒకటి, రెండు వార్డుల్లోనే సభలు నిర్వహించారు. మిగిలిన వార్డులను విస్మరించారు. దీనిపై నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ పద్మావతిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా బుధవారం నుంచి అన్ని వార్డుల్లో కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. షెడ్యూల్ మార్పు వల్ల ఇలా జరిగిందని చెప్పారు.

### సమన్వయంతో పనిచేయాలి...

**గొట్టుముక్కల, బత్తినపాడు (కంచికచర్ల గ్రామీణం), న్యూస్‌టుడే:** జన్మభూమి సభల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని నియోజకవర్గ జన్మభూమి నోడల్ అధికారి బి.రామారావు అన్నారు. మండలంలోని గొట్టుముక్కల, బత్తినపాడు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు అన్ని రకాలుగా సహాయాన్ని అందిస్తుందన్నారు. తొలుత ఆయా గ్రామాల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దారు డి.పద్మజ, మండల ప్రత్యేకాధికారి సుజాత, ఎంపీడీవో వై.పిచ్చిరెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, సర్పంచులు గుదే రంగారావు, జంగా తిరుమల బేబి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహారుద్రహోమం



పుష్పాలంకృతమైన దుర్గామల్లేశ్వరస్వామి

**పల్లగిరికొండ (నందిగామ గ్రామీణం):** మునేటితీరాన పల్లగిరికొండపై మంగళవారం పౌర్ణమిని పురస్కరించుకుని పంచకుండాత్మక చండీ సహిత మహారుద్ర హోమం ఘనంగా నిర్వహించారు. దంపతులు పీటలపై కూర్చుని హోమాన్ని చేయించారు. కనకమహాలక్ష్మి, మహాసరస్వతి, కనకదుర్గమ్మకు పంచామృతాభిషేకం, దుర్గామల్లేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు పుష్పాలంకరణ చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. సాయిఅయ్యప్ప దేవాలయంలో విశేష పూజలు చేశారు. అంబారుపేట బోధానంద ఆశ్రమంలో హోమాలు, అన్నదానం చేశారు. రామనామ సంకీర్తనలు ఆలపించారు. స్థానిక ముక్కోటి మండపంలో డాక్టర్ నోరి నారాయణమూర్తి సుందరాకాండ కథాగానం, డాక్టర్ దీవి హయగ్రీవా చార్యులు, పురాణ ప్రవచనం, ధర్మారావు భాగవతార్ శ్రీనివాసకల్యాణం హరికథా గానం భక్తులను ఆకట్టుకున్నాయి.

## మండల ఆర్యవైశ్య సంఘాల ఎన్నిక ఏకగ్రీవం

**నందిగామ, న్యూస్‌టుడే:** మండల ఆర్యవైశ్య సంఘం, మహిళా ఆర్యవైశ్య సంఘం కార్యవర్గాలను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కొత్తా వేణు మాధవ్, అడ్డగిరి కృష్ణమూర్తి, కోశాధికారిగా నల్లమల్లి మురళీలు ఎన్నికయ్యారు. అదే విధంగా మండల మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సముద్రాల జయశ్రీ, గోపు రాజ్యలక్ష్మీ, కోశాధికారిగా రత్నకుమారిలు ఎన్నికయ్యారు. ఇటీవల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడ్ని మాత్రమే నియమించారు. ఇప్పుడు పూర్తి స్థాయిలో కమిటీలను నియమించారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్తగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో నియామకాలు జరిగాయి. ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు చల్లా వెంకటనర్సయ్య, నకిరికంటి విశ్వేశ్వరరావు తదితరులు నూతన కమిటీ ప్రతినిధులను అభినందించారు.



మండల ఆర్యవైశ్య, మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు

## 'దళిత ఎంపీపీని కాబట్టే అవమానపర్చారు'

**చందర్లపాడు, న్యూస్‌టుడే:** తాను దళిత ఎంపీపీని కాబట్టే తనను గ్రామసభలో మాట్లాడనిచ్చే అవకాశం ఇవ్వకుండా అవమానపర్చారని ఎంపీపీ కస్తాల రవిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుడిమెట్లలో జరిగిన జన్మభూమి, మా ఊరు గ్రామ సభలో ప్రోటోకాల్ ప్రకారం తనను మాట్లాడించకుండా అవమానించారన్నారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడటం పూర్తయిన తర్వాత తాను మాట్లాడటానికి మైక్ తీసుకొని తన ఆవేదన చెబుతుంటే మంత్రి వేరే పనుందని రైతులు అక్కడ ఎదురు చూస్తున్నారని చెప్పి వెళ్లటం బాధాకరమన్నారు. ఎంపీపీకే తగిన ప్రాధాన్యం ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నించారు. సమావేశంలో వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి కోట బుచ్చయ్య, వైఎస్ఎన్.ప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ముక్కపాటి నరసింహారావు, మండల కన్వీనర్ వెలగపూడి వెంకటేశ్వరరావు, రైతు విభాగం జిల్లా కార్యదర్శి రాయల జానకిరామయ్య, కందుల బుచ్చిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ

## వాసవీ క్లబ్ యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక

**నందిగామ(గ్రామీణం, న్యూస్‌టుడే:** 2018 సంవత్సరానికి వాసవి క్లబ్ యూత్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా ప్రవీణ్‌కుమార్, కార్యదర్శిగా సీతారామ్, కోశాధికారిగా అజయ్‌లను ఎన్నుకున్నారు.




## యార్డులో 2841 టిక్కీల మిర్చి కొనుగోలు

**నందిగామ:** స్థానిక మార్కెట్ యార్డులో మంగళవారం 2841 టిక్కీల మిర్చిని వ్యాపారులు కొనుగోలు చేశారు. క్వింటా రూ.4వేల నుంచి రూ.8800 వరకు కొనుగోలు చేశారు. 37 మంది రైతులు విక్రయించారు. యార్డు ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు కొనుగోళ్లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో యార్డు కార్యదర్శి గోవింద పాల్గొన్నారు.

## మళ్లీ అదే పరిస్థితి

### హైవేపై మురుగు నీటితో అవస్థలు

**నందిగామ, న్యూస్‌టుడే**

పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై మురుగునీరు ప్రవహిస్తుండటం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో డ్రెయిన్ పూడుకుపోవటంతో మురుగునీరు దిగువకు వెళ్లట్లేదు. దీంతో రోడ్డు పైకి వస్తుంది. ఈ నీరు ఈ ప్రాంతంలో ఇళ్ల ముందే నిల్వ ఉంటుండటంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇంటిలోకి రావాలన్నా, బయటికి రావాలన్నా మురుగునీటిలో నుంచి వెళ్లాల్సి వస్తుందని మహిళలు వాపోతున్నారు. ఇటీవల ఇదే పరిస్థితి ఉండటంతో నగర పంచాయతీ, హైవే టోల్‌ప్లాజా నిర్వహణ సంస్థ డ్రెయిన్‌లో పూడిక తీశారు. రామాచారి అడితి ప్రాంతంలో డ్రెయిన్‌లో మట్టి అడ్డుపడటం దీన్ని తొలగించటం కుదరకపోవటంతో అలా వదిలేశారు. దీంతో ఈ సమస్య తీరలేదు. దీనివల్ల హైవేపై వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. స్థానిక మార్కెట్ యార్డు వద్ద నుంచి పాత బస్టాండ్ వరకు రోడ్డుకి ఇరుపక్కలా ఉన్న డ్రెయిన్ పూర్తిగా దెబ్బతిన్నది. స్వరూపం కోల్పోయి, నీరు ప్రవాహానికి అనువుగా లేదు. దీనివల్ల ఏ కొద్దిగా నీరు వచ్చినా హైవేపైకి వస్తుంది. వర్షాకాలంలో అయితే పరిస్థితి మరింత అధ్వానంగా ఉంటుంది. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


జాతీయ రహదారిపై ఇళ్ల ముందు మురుగు నీరు


బ్యాంకును ప్రారంభిస్తున్న సాంబశివరావు

## ఇండియన్ బ్యాంక్ శాఖ ప్రారంభం

**కంచికచర్ల, న్యూస్‌టుడే:** ఖాతాదారులకు త్వరితగతిన వ్యవసాయ రుణాలు, ఇతర రుణాలను అందజేస్తుందని ఇండియన్ బ్యాంకు డీజీఎం జి.సాంబశివరావు పేర్కొన్నారు. స్థానిక జుజ్జూరు రోడ్డులో ఇండియన్ బ్యాంక్ నూతన శాఖను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు సేవలు అందించటంలో జిల్లాలోనే ఇండియన్ బ్యాంకు ముందు వరుసలో ఉన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు నన్నపనేని నరసింహారావు, వైకాపా నాయకులు కాలవ వాసుదేవరావు, ఉన్నేల నరసింహారావు, బ్యాంకు మేనేజర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గ్రామాల్లో రిలే దీక్షలు


దీక్షను ప్రారంభిస్తున్న జాతీయ అధికార ప్రతినిధి

**చందర్లపాడు, న్యూస్‌టుడే:** ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అఖిలపక్షాన్ని దిల్లీ తీసుకువెళ్లాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో రిలే దీక్షలను మంగళవారం ప్రారంభించారు. మండలంలోని చందర్లపాడు, పొక్కునూరు, తోటరావులపాడు గ్రామాల్లో దీక్షను చేపట్టారు. చందర్లపాడులోని రెవెన్యూ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి దొండపాటి సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ హైదరాబాద్‌లో చేపట్టిన ఉపవాస దీక్షకు మద్దతుగా గ్రామాల్లో దీక్షను చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అఖిల పక్షాన్ని దిల్లీ తీసుకెళ్లాలని, వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి మౌనం వీడాలని డిమాండ్ చేశారు. చందర్లపాడు దీక్షలో మండల అధ్యక్షుడు కొండ్రు రాజారావు, మండల ఇన్‌ఛార్జి కోట విజయ్‌కుమార్, గ్రామ ఇన్‌ఛార్జి కస్తాల శరత్, సంగం రమేష్, కస్తాల వెంకట్రావు, కొమ్ముూరి నగేష్‌లు దీక్షలో కూర్చున్నారు. తోటరావులపాడు, పొక్కునూరు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు దీక్ష చేపట్టారు.

## అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం


మహిళలతో ముచ్చటిస్తున్న జగన్మోహనరావు

**ఏటూరు(చందర్లపాడు):** అన్ని రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త మొండితోక జగన్మోహనరావు విమర్శించారు. మండలంలోని ఏటూరులో రచ్చబండ, పల్లె నిద్ర కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబాబుల్ రైతులకు గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. సంక్షేమ పథకాల మంజూరులో పక్షపాతం ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. జన్మభూమి కమిటీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాల పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో వైకాపాకు మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి కోట బుచ్చయ్య, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ముక్కపాటి నరసింహారావు, వైఎస్ఎన్ ప్రసాద్, మండల కన్వీనర్ వెలగపూడి వెంకటేశ్వరరావు, రైతు విభాగం జిల్లా కార్యదర్శి రాయల జానకీరామయ్య, సదాశివరావు పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ కళాశాలకు యూజీసీ 12(బి) గుర్తింపు

**పరిటాల (కంచికచర్ల (గ్రామీణం), న్యూస్‌టుడే:** పరిటాల అమృత సాయి ఇంజినీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ 12(బి) గుర్తింపు వచ్చినట్లు ప్రిన్స్‌పల్ ఎమ్.శశిధర్ మంగళవారం తెలిపారు. కళాశాలలో నిర్వహిస్తున్న ప్రయోగశాలలు, డిజిటల్ లైబ్రరీ, వర్క్‌షాపులు, సెమినార్‌లను యూజీసీ బృందం పరిశీలించినట్లు పేర్కొన్నారు. పరిశీలనలో సంతృప్తి చెందటంతో కళాశాలకు ఈ గుర్తింపు ఇచ్చినట్లు తెలిపారు.

## రైతుబజారులో కూరగాయల ధరలు

**నందిగామ, న్యూస్‌టుడే:** వంకాయ రూ.18, బెండకాయ రూ.20, బీరకాయ రూ.26, దొండకాయ రూ.16, టమాట 10, దోస రూ.18, కాకర రూ.20, గోరుచిక్కుళ్లు రూ.20, మిర్చి రూ.20, అరటి రూ.5, పొట్లకాయ రూ.16, మునగకాయ రూ.3, రూ.2, క్యాబేజీ రూ.14, క్యారెట్ రూ.42, బీట్‌రూట్ రూ.22, బంగాళదుంప రూ.13, ఉల్లిపాయలు రూ.40, బీన్స్ రూ.26, క్యాప్సికం రూ.40, కంద రూ.24, చామదుంపలు రూ.34, కీరదోస రూ.12, ఆకుకూరలు కట్ట రూ.2, వెల్లుల్లి, రూ.46, అల్లం రూ.32, చింతపండు రూ.210, 200

## గ్యాస్ సమాచారం

- తిరుమలగిరి గ్యాస్ ఏజెన్సీ, నందిగామ.
- బుక్ చేసిన 48 గంటల్లో గ్యాస్ సరఫరా చేస్తున్నారు.
- కార్యాలయ నెం: 275238. ❖ డీలర్ నెం: 94931 52238.
- పర్యవేక్షణాధికారి (పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దారు) నెం.77300 77866


ధ్రువీకరణ పత్రాలతో నందిగామ చిన్నారులు

## కూచిపూడి నృత్యం... ప్రతిభ అమోఘం

**నందిగామ(గ్రామీణం, న్యూస్‌టుడే:** విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో గతనెల 30న నిర్వహించిన నృత్యరూపకంలో ప్రతిభచూపిన స్థానిక కాకతీయ అపోలో పాఠశాల చిన్నారులను మంగళవారం పాఠశాల అధినేత కాపా రవీంద్రనాథ్ అభినందించారు. విద్యార్థులు శ్రీహరిత, రూపశ్రీ, ప్రజ్ఞలు కూచిపూడి నృత్యంతో ఆకట్టుకున్నారన్నారు. దేశసమైక్యత, స్వచ్ఛభారత్, నీటి పరిరక్షణ సందేశాలతో 405 మంది చిన్నారులు ప్రదర్శించిన రూపకానికి హానర్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం దక్కిందన్నారు. ఈ పాఠశాలకు చెందిన చిన్నారులను పాఠశాల అకడమిక్ డైరెక్టర్ కార్తికేయ, ఉపాధ్యాయులు అభినందించారు.

## వృద్ధులకు నూతన దుస్తుల వితరణ




వృద్ధులకు నూతన దుస్తులు పంపిణీ చేస్తున్న దాతలు, మాగల్లులో చిన్నారులకు...

**మాగల్లు (నందిగామ (గ్రామీణం), న్యూస్‌టుడే:** మండలంలోని మాగల్లు ఖాసిం, ఖాసిం వృద్ధాశ్రమంలో డాక్టర్ కోట చరణ్‌తేజ్ సోమవారం రాత్రి వృద్ధులకు కొత్త దుస్తులు అందజేశారు. తెలంగాణకు చెందిన సహకార శాఖాధికారి కోట దేవదాస్, నిర్వాహకులు కరీముల్లా, అజీముద్దీన్ వీటిని ఇచ్చారు. మంగళవారం ఇదే వృద్ధాశ్రమంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్‌జోన్స్ జయంతిని పురస్కరించుకుని వృద్ధులకు అన్నదానం చేశారు. పండ్లు పంచారు. 12 రోజుల పాటు క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు తొర్లికొండ సీతారామయ్య తెలిపారు. క్లబ్ ప్రతినిధులు వెంకట్రావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

❖ స్థానిక సత్యసాయి మందిరంలో ఈనెల 4న కంటి శస్త్రచికిత్సలు చేయించుకున్న 350 మంది వృద్ధులకు కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు మంగళవారం తెలిపారు.

**మాగల్లు (నందిగామ (గ్రామీణం), న్యూస్‌టుడే:** మండలంలోని మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం అనాథ చిన్నారులకు ఉపాధ్యాయుడు శ్రీనివాస్ నూతన దుస్తులు పంపిణీ చేశారు. 15 మంది తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉపాధ్యాయుడు తన తండ్రి జ్ఞాపకార్థం వీటిని అందజేశారు. జగ్గయ్యపేటలో నిర్వహించిన సబ్‌జోన్ పోటీల్లో సీనియర్స్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన బాలికలజట్టును కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కాట్రు అప్పారావు, ఉపాధ్యాయుడు నీలకంఠయ్య, రావూరి స్వామి, పీడీ బాణావత్ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుండా జన్మభూమి సభలా

**చెర్వుకొమ్ముపాలెం (నందిగామ (గ్రామీణం), న్యూస్‌టుడే:** ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తోందని వైకాపా జిల్లా కార్యదర్శి మంగునూరి కొండారెడ్డి మంగళవారం ఆరోపించారు. చెర్వుకొమ్ముపాలెంలో నాలుగు జడ్పీ రహదారులున్నా ఒక్కటీ అభివృద్ధికి నోచుకోలేదని, వీటిని ఆర్అండ్‌బీలోకి మార్చాలని డిమాండ్ చేశారు. తెదేపా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు పచ్చ చొక్కాలకే అందిస్తున్నారని ఆరోపించారు. జన్మభూమి గ్రామసభలను హరికథలు, బుర్రకథలకే పరిమితం చేశారని విమర్శించారు.

## సినిమాలు

**ద్వారక** - హలో
**తిరుమల** - ఎంసీఏ
**సత్యనారాయణ** - 2 కంట్రీస్
**మినీ సత్యనారాయణ** - ఒక్క క్షణం

## గ్యాస్ సమాచారం

లక్ష్మి, వైష్ణవి గ్యాస్ ఏజెన్సీలో ఈనెల 1వ తేదీ వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు ఈ నెల 3న గ్యాస్ అందజేస్తారు.

# నూజివీడు

## ధర వరలు

ఉల్లి-39, వంగ-17, బెండ -22, దొండ -18, టమాటా-10, సొర -10, దోస -20, బంగాళదుంప-14, మిర్చి -21, కాకర-20, బీర-26, క్యాబేజి -16, క్యారెట్ -44, చిక్కుడు-26, గోరు చిక్కుళ్లు-22, పొట్ల-13, అరటి-6, బీట్‌రూట్-22, కంద-26, చామ-35, బీన్స్-30, ములగ 10, క్యాప్సికమ్-42, కీర-14, గుడ్డు-4, కొత్తిమీర-6/3, పుదీనా-6, నిమ్మ-12/10 (నిన్నటివి).

# అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం



ఎమ్మెల్యే, బచ్చుల, ముద్దరబోయిన నడుమ వాగ్వివాదం

**నూజివీడు, న్యూస్‌టుడే :** అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ బసవా రేవతి అధ్యక్షతన స్థానిక 1, 30 వార్డుల్లో మంగళవారం జన్మభూమి మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఆయన ప్రసంగిస్తూ. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి దగ్గరగా ఉంటుందన్నారు. విపక్షంలో ఉన్న పటికీ అభివృద్ధే కోసం ఎమ్మెల్యే ప్రతాప్, ఛైర్‌పర్సన్ రేవతి హాజరుకావడం ఆనంద దాయకం అని అభినందించారు. జిల్లా వ్యాప్తంగా 20,269 కొత్త రేషను కార్డులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యం, విద్య, వైద్య, విద్యుత్తు భద్రత కల్పిస్తున్నారన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకంతో నియోజకవర్గానికి నీరు వచ్చి డెల్టాతో పోటీ పడబోతోందన్నారు. తెదేపా నియోజకవర్గ బాధ్యుడు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, జేసీ విజయకృష్ణన్, ఆర్డీవో సీహెచ్ రంగయ్య, నియోజకవర్గ జన్మభూమి సభల ప్రత్యేక అధికారిణి శారదాదేవి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునరావు, కౌన్సిలర్లు వాకా రాజ్‌కుమార్, చెన్నారావు, తహసీల్దారు విక్టర్‌బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### సభ రసాభాస

అర్జునుడు ప్రసంగిస్తున్న సమయంలో సీపీఎం నాయకులు జి.రాజు, మరియదాసు డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ కాలేదని, రేషను కార్డులు ఇవ్వడం లేదంటూ ఫిర్యాదు చేశారు. దీనిపై అర్జునుడు, సీపీఎం నాయకుల మధ్య మాటలు పెరిగాయి. ఎమ్మెల్యే స్పందించి.. జన్మభూమి పేరిట ప్రభుత్వం ప్రజల్ని మోసం, దగా చేస్తోందంటూ ఆరోపించారు. గత సభలో చదివిన లబ్ధిదారుల జాబితానే మళ్లీ చదువుతున్నారని పేర్కొన్నారు. అర్జునుడు, ముద్దరబోయిన సమాధానమిస్తూ పరిశీలన అనంతరం అర్హులైన వారి పేర్లను మళ్లీ ఇప్పుడు చదువుతున్నారని పేర్కొన్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సీఐ రాంకుమార్, ఎస్సై రంజిత్ కుమార్ తమ సిబ్బందితో సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. వైకాపా నాయకులు కావాలని సభను భగ్నం చేయడానికి వచ్చారంటూ కొందరు ఆరోపించారు. వైకాపా పట్టణ అధ్యక్షుడు పగడాల సత్యనారాయణ సభలోకి దూసుకువచ్చి అధికారపక్ష ప్రతినిధులు, అధికారులు ప్రజలను మోసగిస్తున్నారంటూ ఆరోపించారు. పోలీసులు జోక్యం చేసుకుని అదుపు చేశారు. అన్న ప్రాసన కార్యక్రమం అనంతరం అధికారులు, తెదేపా నాయకులు వెళ్లిపోయారు. రేషను కార్డులు ఇస్తామంటూ రసీదులు ఇచ్చారని, కానీ కార్డులు ఇవ్వలేదని పలువురు ఎమ్మెల్యేకు అందజేశారు. వాటిని ఆయన సభకు చూపించి అడగాలని పేర్కొన్నారు. రేషన్‌కార్డుల సమస్యలు ఎక్కువగా వచ్చాయి.

## సమస్యలపై నిలదీత..
# అధికారుల దాటవేత

**సుంకొల్లు, బత్తులవారి గూడెం, యనమదల,(నూజివీడురూరల్), న్యూస్‌టుడే :** జన్మభూమి మా ఊరు కార్యక్రమం అధికార పార్టీ నాయకులు, అధికారుల కోలాహలం మధ్య ఉత్కంఠ భరితంగా ప్రారంభమైంది. మంగళవారం మండలంలోని సుంకొల్లు, బత్తులవారి గూడెం, యనమదల గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి, డీఎఫ్‌వో బెనర్జీ పర్యవేక్షణలో ఎంపీడీవో పానెం అనూరాధ ఆధ్వర్యంలో నిర్వహించారు. శాఖల ప్రగతిని వివరిస్తుంటే ప్రజలు సమస్యల పైన గట్టిగా నిలదీశారు. అధికారులు సర్ధిచెప్పి దాటవేత ధోరణిని ప్రదర్శించారు. పంచాయతీరాజ్, జలవనరుల శాఖ చేపట్టిన పనుల పైన సుంకొల్లు ఎంపీటీసీ మల్లేశ్వరరావు, మాజీ సర్పంచి పల్లెపాం ప్రసాద్ తదితరులు ఏఈలను నిలదీశారు. చెరువుల పూడిక తీతలో అవకతవకలు, ఇటుక బట్టీలకు మట్టి తరలింపు, కల్వర్ట్ నిర్మాణానికి బదులు తూరలు వేశారని ప్రస్తావించారు. పీఆర్ ఏఈ ఒకరు సరిగా సమాధానం చెప్పకపోగా ఎదురు ప్రశ్నలు వేయడంతో గ్రామస్థులు ఆగ్రహించారు. ఎంపీడీవో, డీఎఫ్‌వో సర్ధిచెప్పారు. వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సర్పంచి గంగుల పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

### బత్తులవారిగూడెంలో...

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోజులో 18 గంటలు రాష్ట్ర ప్రజానీకం కోసం పని చేస్తున్నారని ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు వ్యాఖ్యానించారు. మంగళవారం బత్తులవారిగూడెం గ్రామ సభలో ఆయన మాట్లాడారు. నూతన సాంకేతిక విధానాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారని చెప్పారు. ఏపీలో ఐటీ చదివిన యువత 124 దేశాల్లో కీలక స్థానాల్లో ఉన్నారంటూనే ఇక్కడా అదేస్థాయిలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంటింటికీ తెదేపాలో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించమని ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. డయల్ 1100 నంబరుకు వస్తున్న స్పందన అపూర్వమన్నారు. అవినీతి పరులు ఎవరైనా ఉంటే వెంటనే ఈ నంబరుకు ఫోన్‌చేసి ఆధారాలతో సమాచారం ఇవ్వాలని తెలిపారు. డ్వాక్రా, రైతు రుణాల వివరాలు వెల్లడించారు. నియోజకవర్గ తెదేపా నాయకుడు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడారు. తెదేపా రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు సీహెచ్.శివరామకృష్ణ, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు అట్లూరి రమేష్, జన్మభూమి కమిటీ సభ్యులు ముసునూరు రాజా, సర్పంచి దాకారపు భాగ్యరత్నం, ఎంపీటీసీ బత్తుల ప్రేమలత, ఎంపీపీ టి.శ్రీనివాసరావు, డీఎల్పీవో బాలయోగి, వ్యవసాయశాఖ ఏవో జె.భవాని, జలవనరులశాఖ ఏఈ విజయకుమార్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ అర్జునుడుని పలువురు గ్రామస్థులు, అధికారులు సత్కరించారు. ముసునూరు రాజాను ఎమ్మెల్సీ, ముద్దరబోయిన సత్కరించారు. సీఐ రాంకుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. అనంతరం యనమదలలో జరిగిన కార్యక్రమంలో సర్పంచి చింత తిరుపతమ్మ, కార్యదర్శులు, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేఅఆరు. నూతన రేషన్‌కార్డులు, పింఛన్ల పంపిణీ మాత్రం మరిచారు.





సుంకొల్లులో పంచాయతీరాజ్ ఏఈలను నిలదీస్తున్న ఎంపీటీసీ, వారిస్తున్న ఎంపీడీవో, ప్రత్యేకాధికారి బెనర్జీ, సుంకొల్లులో హాజరైన ప్రజలు, అధికారులు

## బడుగు వర్గాల అభ్యున్నతే ధ్యేయం

**రమణక్కపేట(ముసునూరు) :** బడుగు వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని ఎంపీపీ విజయ, జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని రమణక్కపేట, అక్కిరెడ్డిగూడెం గ్రామాల్లో ఆయా సర్పంచులు దిద్దులూరి వెంకమ్మ, ఉల్లాస శుభద్ర అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. పేదలకు రేషను కార్డులు, పింఛన్లు, ఇళ్లు ఇవ్వడానికి ప్రభుత్వం అన్నీ సిద్ధం చేసిందన్నారు. రమణక్కపేటలో 159, అక్కిరెడ్డిగూడెంలో 125 అర్జీలు అందాయని ఎంపీడీవో, తహసీల్దారులు పార్థసారథి, కె.బి.సీతారామ్ తెలిపారు. వీటిని ఆన్‌లైన్ చేసి అర్హులైన వారికి లబ్ధిచేకూరే చర్యలు తీసుకుంటామని చెప్పారు. అట్లూరి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అధినేత రవీంద్ర అందజేశారు. కార్యక్రమాల్లో ఏఎస్‌వో దుర్గాప్రసాద్ ఇతర అధికారులు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు, అధికారులు

## ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి




చాట్రాయిలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి ప్రసాద్

**చాట్రాయి, న్యూస్‌టుడే :** అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో జన్మభూమి గ్రామసభలను ఏర్పాటు చేసినట్లు మండల ప్రత్యేక అధికారి బి.ప్రసాద్ తెలిపారు. చాట్రాయి ఆర్‌సీఎం పాఠశాలలో మంగళవారం జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. సర్పంచి కోట జోషి అధ్యక్షత వహించారు. ప్రసాద్ మాట్లాడుతూ. . ప్రజలు ఎదుర్కొనే సమస్యలను తెల్సుకుని, వారి సమక్షంలోనే పరిష్కారంపై చర్చిస్తున్నట్లు తెలిపారు. వినతి పత్రాలు అందించాలని ఆయన కోరారు. తెదేపా జిల్లా కార్యదర్శి మందపాటి బసవారెడ్డి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న పథకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు మరిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. నదుల అనుసంధానం, చింతలపూడి ఎత్తిపోతల పథకంతో నీటి సమస్య తీరుతుందన్నారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ కాలేదని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము ఆనంద్ ఆధ్వర్యంలో మహిళలు ప్రశ్నించారు. అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించార. సమాధానం ఎందుకు చెప్పరని కేవీపీఎస్ నాయకులు కె.భాస్కరరావు ప్రశ్నించారు. పరిష్కారం లభించేలా ఉన్నతాధికారులతో మాట్లాడాతామని, సమస్యపై వినతి పత్రం ఇవ్వాలని ప్రత్యేక అధికారి ప్రసాద్ తెలిపారు. ఎంపీడీవో వెంకట రమణ, తహసీల్దారు బాలకృష్ణారెడ్డి, ఈవోఆర్డీ ప్రభాకరరావు, తెదేపా మండల అధ్యక్షుడు బొట్టు రామచంద్రరావు, సర్పంచి కొత్తపల్లి రామదాసు, డాక్టర్ నాగమల్లిక, డాక్టర్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పరిష్కార వేదికలు..!

**అడవినెక్కలం, నెక్కలంగొల్లగూడెం, కనసానపల్లి (ఆగిరిపల్లి), న్యూస్‌టుడే :** మండల పరిధిలోని అడవినెక్కలం, నెక్కలంగొల్లగూడెం, కనసానపల్లి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. సమస్యల పరిష్కార వేదికలే ఈ సభలని ఎమ్మెల్సీ, తెదేపా జిల్లా అధ్యక్షుడు బచ్చుల అర్జునుడు అన్నారు. కనసానపల్లిలో మాట్లాడుతూ.. రానున్న సంవత్సర కాలంలో రెండున్నర లక్షల ఇళ్ల నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. నియోజకవర్గ తెదేపా నాయకుడు ముద్దరబోయిన వెంకటేశ్వరావు మాట్లాడుతూ.. పేదల సంక్షేమం-సంతృప్తే సర్కారు ధ్యేయమని పేర్కొన్నారు. ఇటీవల మరణించిన కుంబా వెంకమ్మ కుటుంబానికి చంద్రన్న బీమా చెక్కు అందించారు. అడవినెక్కలం సభలో జేసీ విజయకృష్ణన్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల వద్దకే చేరేలా ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. అడవినెక్కలంలో 79, నెక్కలంగొల్లగూడెంలో 65, కనసానపల్లిలో 92 దరఖాస్తులు వచ్చాయి. కొత్తగా మంజూరైన 16 మందికి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పిఎస్ఎ.ప్రసాద్, తహసీల్దారు సి. హెచ్. ఉమామహేశ్వరావు, ఎంపీడీవో గౌసియాబేగం, ఎంఈవో పి.రత్నకుమార్, ఇతర శాఖల అధికారులు, ఎంపీపీ లింగవరపు రామకోటమ్మ, జడ్పీటీసీ కాజా రాంబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, తెదేపా నాయకుడు అట్లూరి రమేష్, తెదేపా రైతు కమిటీ జిల్లా అధ్యక్షులు చిట్నేని శివరామకృష్ణ, తెదేపా మండల అధ్యక్షుడు కొండా మంగయ్య తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్నబీమా చెక్కు అందజేస్తున్న అర్జునుడు

# నూజివీడు

## శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**దిగవల్లి,(నూజివీడురూరల్), న్యూస్‌టుడే** : జన్మభూమి గ్రామ సభల్లో ఏర్పాటు చేస్తున్న జన్మభూమి వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని దిగవల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు కె.అరుణశ్రీ కోరారు. రక్త పరీక్షలు, షుగర్, బీపీ తదితరాలను పరిశీలించి మందులను అందిస్తారని పేర్కొన్నారు.




## ప్రమాదం.. పొంచి ఉంది!



వడ్లమాను సమీపంలో రహదారిపైకి వచ్చిన పిచ్చి చెట్లు

**నూజివీడు రూరల్, న్యూస్‌టుడే**

**రూ.**కోట్లు ఖర్చు చేసి ఆర్అండ్‌బీ రహదారులు నిర్మిస్తున్నారు. కానీ మార్జిన్‌ల అభివృద్ధిపైన అధికారులు దృష్టిపెట్టడం లేదు. ఏ ప్రమాదం ఏక్షణాన ముంచుకొస్తుందోనని వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. నూజివీడు నుంచి కొత్తూరు, కొన్నంకుంట మీదుగా విజయవాడ వెళ్లే రహదారి మార్జిన్‌లే ఇందుకు నిదర్శనం. ఇరువైపులా నూజివీడు నుంచి ఆగిరిపల్లి వరకు పిచ్చి చెట్లు బాగా పెరిగిపోయాయి. వాటిని తొలగిద్దామన్న ఆలోచన చేయడం లేదు. నిత్యం ఇటుగా ఆర్డీవో, ఇతర జిల్లా ఉన్నతాధికారులు ప్రయాణం చేస్తుంటారు. వారు సైతం పట్టించుకోవడం లేదు. రహదారి మార్జిన్‌లో గ్యాస్ పైప్‌లైన్‌ను వేసేందుకు గత రెండు మూడు నెలల నుంచి గోతులు తీసి అలాగే వదిలేశారు. ఎక్కడా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయలేదు. రావిచర్ల క్రాస్‌రోడ్డు, కొత్తూరు, కొన్నకుంట రహదారితో పాటు ఆగిరిపల్లి వరకు ఇలాగే ఉంది. ఎదురెదురు వాహనాలు వచ్చినా తప్పుకోవడం కష్టంతో కూడుకున్నది. పైప్‌లైన్‌లను ఏర్పాటు చేస్తున్న సమయంలోనే ఇటీవల ఒక వ్యక్తి క్రేన్ కింద పడి మృతి చెందాడు.



నూజివీడు- విజయవాడ రహదారిలో మార్జిన్‌లో పైప్‌లైన్ కోసం తీసిన గొయ్యి

తక్షణమే సంబంధిత అధికారులతో పాటు జిల్లా, డివిజను స్థాయి అధికారులు స్పందించి మార్జిన్‌లో తవ్విన గోతులను పూడ్పించాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

## క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తు

**చాట్రాయి:** విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని జడ్పీటీసీ సభ్యుడు దేశిరెడ్డి రాఘవరెడ్డి అన్నారు. చాట్రాయి ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. వీటిని ఆయన ప్రారంభించారు. క్రీడల్లో రాణిస్తే.. జాతీయ స్థాయిలోనూ ఆడవచ్చని చెప్పారు. ప్రత్యేక కోటా ఉంటుందన్నారు. తమలోని ప్రతిభను వెలికితీయాలని సూచించారు. విద్యా కమిటీ ఛైర్మన్ వి.నాగమహేశ్వరరావు, వ్యాయామోపాధ్యాయుడు అలీఖాన్, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

**మునునూరు, నూజివీడు :** మండల కేంద్రం మునునూరు ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి ఆటల పోటీలను సర్పంచి రేగుల గోపాలకృష్ణ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. పోటీల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదన్నారు. నేటి ఓటమి రేపటి విజయానికి తొలిమెట్టని పేర్కొన్నారు. సానుకూల దృక్పథం ఉండాలని సూచించారు. ముసునూరు ఉత్తమ గ్రామంగా ఎంపికైన సందర్భంలో ప్రధానోపాధ్యాయుడు పి.సాంబశివరావు ఆధ్వర్యంలో సర్పంచిని సన్మానించారు.

## వర్క్‌ఇన్‌స్పెక్టర్ సరెండర్

**సుంకొల్లు(నూజివీడురూరల్):** మండలంలోని సుంకొల్లులో జన్మభూమి కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ వర్క్ ఇన్‌స్పెక్టరు దురుసు ప్రవర్తన వల్ల ఆయనను ఉన్నతాధికారుల ఎదుట సరెండర్ చేస్తూ లేఖ రాస్తామని గృహ నిర్మాణశాఖ ఏఈ సత్యనారాయణరాజు తెలిపారు. మంగళవారం సుంకొల్లులో ఓ లబ్ధిదారు గృహనిర్మాణశాఖ సిబ్బంది రూ.2వేలు తీసుకుని పని చేయడం లేదంటూ ఆరోపించారు. వర్క్‌ఇన్‌స్పెక్టర్ డి.భాగ్యరాజు లేచి సంబంధిత వ్యక్తిని చొక్కా పట్టుకుని గట్టిగా నిలదీశారు. ఎవరు డబ్బు తీసుకున్నారని ప్రశ్నించడంతో వివాదం చెలరేగింది. మీరు కాదని సంబంధిత వ్యక్తి చెబుతున్నా.. వర్క్‌ఇన్‌స్పెక్టర్ పట్టించుకోలేదు. మండల ప్రత్యేకాధికారి డీఎఫ్‌వో బెనర్జీ, ఎంపీడీవో అనూరాధ ఈ విషయంపై స్పందించి భాగ్యరాజు తీరును తప్పుపట్టారు. అధికారులు ఎవరైనా ప్రజల ప్రశ్నలకు జవాబుదారిలేనని స్పష్టం చేశారు. ఆయనను సరెండర్ చేస్తామని ఏఈ పేర్కొన్నారు.



సాయినాధుని పల్లకిని మోస్తున్న భక్తులు

## ఆలయానికి పల్లకి బహూకరణ

**ఆగిరిపల్లి, న్యూస్‌టుడే :** స్థానిక సాయి ధ్యాన మందిరంలో షెడ్డు నిర్మాణం కోసం విశ్రాంత ఉపాధ్యాయులు మడుపల్లి శివరామమూర్తి, కృష్ణకుమారి దంపతులు రూ.2 లక్షల నగదును ఆలయ ప్రధాన సేవకులు దారపు రత్నశేఖర్‌కు అందజేశారు. మునునూరు శోభనాచలపతిరావు(సోములు), పార్వతి దంపతులు బాబాకు పల్లకీ అందజేశారు. దాతల కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల తనిఖీ

**ఆగిరిపల్లి, న్యూస్‌టుడే :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి సీఎస్ఎస్ఎన్. రెడ్డి మంళవారం తనిఖీ చేశారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో మాట్లాడారు. బోధన, ఉత్తీర్ణత శాతంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాంగణంలోని మొక్కలకు నీరు పోశారు. పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల వాడకం, సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలని కోరారు. ప్రిన్సిపాల్ వేదాంతం వెంకటశివయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గ్రామ అవసరాలపై సమావేశం

**గొల్లపల్లి,(నూజివీడురూరల్), న్యూస్‌టుడే :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే వివిధ సంక్షేమ కార్యక్రమాలు, గ్రామ అవసరాల గురించి మంగళవారం గొల్లపల్లి పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సర్పంచి గోగినేని శ్రీనివాస కుమార అప్పారావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల ఉపకార వేతనాలు, స్వయంశక్తి సంఘాల వివరాలు సేకరించారు. విద్యార్థులకు పరుగుపందెం, డ్వాక్రా సభ్యులకు మ్యూజికల్ ఛైర్స్ పోటీలు నిర్వహించారు. జన్మభూమి గ్రామ సమన్వయకర్త స్టాన్‌లీ ప్రభాకర్, సాంస్కృతిక సమన్వయకర్త పీఎస్ఎన్.రాజారావు, వ్యాయామోపాధ్యాయుడు పి.రవీంద్ర, ప్రధానోపాధ్యాయుడు వీఎస్ఎన్.మూర్తి, సీపీఎం మండల రైతు సంఘం ఉపాధ్యక్షుడు సీహెచ్.రామారావు తదితరులు పాల్గొన్నారు.



పరుగు పందెంలో పాల్గొన్న విద్యార్థులు

## 'హామీలను విస్మరించారు'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**తుమ్మగూడెం(చాట్రాయి), న్యూస్‌టుడే :** ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతున్నారని ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు విమర్శించారు. తుమ్మగూడెం గ్రామంలో మంగళవారం రాత్రి రచ్చబండ-పల్లెనిద్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ అమలును అనారోగ్యంగా మార్చారని చెప్పారు. తాము అధికారంలో వచ్చాక పూర్తి స్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. అన్ని రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని జగన్ హామీ ఇచ్చారని తెలిపారు. ఏలూరు పార్లమెంట్ వైకాపా బాధ్యుడు కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ.. గ్రామాన్ని రాజకీయంగా దత్తత తీసుకున్నట్లు ప్రకటించారు. జగన్ యాత్రకు ఊహించని రీతిలో ప్రజల మద్దతు వస్తుందని చెప్పారు. జట్పీటీసీ సభ్యుడు దేశిరెడ్డి రాఘవరెడ్డి, వైకాపా నాయకులు చీకటి సుబ్బారావు, మాదల నర్సింహారావు, సర్పంచి మాదల ఊషారాణి, వైకాపా మండల అధ్యక్షుడు మిద్దె బాలకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లె కబుర్లు

**కనసానపల్లి (ఆగిరిపల్లి):** మండల పరిధిలో కనసానపల్లి, అడవినెక్కలం, నెక్కలం గొల్లగూడెం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం సందర్భంగా అట్లూరి వెంకట రవీంద్ర మంగళవారం విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారికి ఎంపీపీ రామకోటమ్మ, ఎంపీడీవో గౌసియా బేగం, ఉద్యాన శాఖాధికారి హేమా, తెదేపా నాయకుడు నరేంద్ర చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

**చాట్రాయి:** పాడి పరిశ్రమను విస్తరించాలని తహసీల్దారు బాలకృష్ణారెడ్డి కోరారు. చాట్రాయిలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పశువులకు, జీవాలకు వైద్య సేవలు అందించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో పౌష్టికాహారంతో కూడిన పదార్థాలను ప్రదర్శించారు.

**ఆరుగొలనపేట, (చాట్రాయి) :** ఆరుగొలనపేటలో నిర్వహించిన సభలో ప్రత్యేక అధికారి బి.ప్రసాద్ బాలికలకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. సర్పంచి ఏకశిల పద్మ, ఎంపీటీసీ సభ్యురాలు బాణావతూ పుష్పావతి, తెదేపా నాయకులు ఇజ్జగాని వెంకటేశ్వరరావు, పానుగంటి కోటేశ్వరావు, జన్మభూమి కమిటీ సభ్యులు ఈడా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక న్యాయం చేయాలని ఆందోళన



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

**నూజివీడు, న్యూస్‌టుడే :** అల్లుడు చేతిలో హత్యకు గురైన లక్ష్మి బంధువులు, గ్రామస్థులు మంగళవారం నూజివీడు పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. ఆగిరిపల్లి మండలం సూరవరం గ్రామానికి చెందిన జక్కుల ఏసుబాబు.. తన అత్త, మునునూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన లక్ష్మిని హత్య చేసిన విషయం తెలిసిందే. దీనిపై బంధువులు ఆందోళన చేశారు. ఏసుబాబు కుమారుడు వర రత్నాకర్‌కు పొలం రాసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఏసుబాబు.. తన భార్య తనతో ఉన్నా, లేకున్నా తనకు పుట్టిన కుమారుడిని సంరక్షించుకుంటానని చెప్పాడని డీఎస్పీ శ్రీనివాసరావు వెల్లడించారు. కానీ గ్రామస్థులు ఆ ఆస్తి రాసి ఇవ్వాలని పట్టుపట్టారు. దీనిపై మునునూరు, నూజివీడు, ఆగిరిపల్లి ఎస్సైలు, సీఐ రాంకుమార్ ఆందోళనకారులతో మాట్లాడారు. నిందితులపై కేసు నమోదు చేసి శిక్ష పడేలా చూస్తామన్నారు. ఆస్తులు రాయించే అధికారం తమ పరిధిలో లేదని చెప్పారు. డీఎస్పీ మాట్లాడుతూ.. హత్య కేసులో మొత్తం 10 మంది మీద కేసు నమోదు చేశామన్నారు. నిందితులను అరెస్ట్ చేసి, శిక్ష పడేలా చేస్తామని చెప్పారు. గ్రామస్థుల తరపు న్యాయవాది ఫరూక్‌తోనూ మాట్లాడారు. శవపరీక్షలు ఆలస్యమైతే హత్యకు సంబంధించి ఆధారాల్లో తేడా వచ్చే అవకాశం ఉందన్నారు. సాయంత్రం 5 గంటల ప్రాంతంలో శవ పంచనామా, పోస్టుమార్టం నిర్వహించి లక్ష్మి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

# పామర్రు

## జుఝువరంలో పశువైద్య శిబిరం

**జుఝువరం(గ్రామీణ పామర్రు), న్యూస్‌టుడే:** మండలంలోని జుఝువరంలో ఉచిత పశువైద్యశిబిరం మంగళవారం నిర్వహించారు. పశువైద్యురాలు సాగరిక పాల్గొని 200 గొర్రెలకు చిటుక వ్యాధి నివారణకు, నట్టల నివారణకు మందు వేశారు. 26 పశువులకు గర్భకోశ, చూడి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎల్ఎస్ఏ సుధాకర్ పాల్గొన్నారు.

## 100 మంది రైతులకు పాల కుక్కర్ల పంపిణీ

**కాజ(కూచిపూడి), న్యూస్‌టుడే :** కాజ హెరిటేజ్ పాలసేకరణ కేంద్రంలో వంద మంది రైతులకు పాలకుక్కర్లు పంపిణీ చేశారు. హెరిటేజ్ రైతు సంక్షేమ నిధి నుంచి వీటిని అందించామని అవనిగడ్డ సెంటర్ మేనేజర్ ఆర్.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. తెదేపా జిల్లా కార్యదర్శి తాతా నారాయణరావు, నారగం వీరకృష్ణ, కె.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌హెచ్‌జీ నగర్ రహదారికి మరమ్మతులు


మరమ్మతులు చేస్తున్న ఆర్ హెచ్‌జీ నగర్ రహదారి

**పామర్రు, న్యూస్‌టుడే:** ఎంతో కాలం నుంచి మూడు గ్రామాల ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్న ఆర్‌హెచ్‌జీ నగర్ నుంచి యాదవాపురం వెళ్లే రహదారి మరమ్మతులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యంత్రంతో రహదారిని చదును చేస్తున్నారు. ఎమ్మెల్యే కల్పన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి ₹ 10 లక్షలు జిల్లా కలెక్టర్ అనుమతితో మంజూరుచేయడంతో పనులు మొదలు పెట్టారు.

## ప్రమాదభరితంగా వంతెన



**సమస్య :** మొవ్వ మండలం కొండవరం గ్రామంలో భీమనది డ్రెయిన్‌పై శిథిలమైన వంతెన ప్రమాదభరితంగా ఉంది. ఇటీవల ఆ వంతెనపై నుంచి కూడా చెరకు లోడు ట్రాక్టరు కాల్వలో పడిపోయింది. దీంతో పూర్తిగా రెయిలింగ్ లేకుండా ఉంది. ఆదమరిచి ప్రయాణిస్తే ప్రాణసంకటమే.

**- పంపినవారు: వి.రవి(కొండవరం)**

**సమాధానం:** వంతెనపై నుంచి ట్రాక్టరు పడిపోయి రెయిలింగ్ పూర్తిగా విరిగిపోయింది. వంతెన పూర్తిగా శిథిలం కావడంతో ₹ 23 లక్షలతో ప్రతిపాదనలు పంపాం. మంజూరుకావాల్సి ఉంది. **- ఐ.శ్రీనివాసరావు, ఆర్అండ్‌బీ ఏఈ (మొవ్వ)**

## రోడ్డు అధ్వానం



**సమస్య:** అయ్యంకి నుంచి కొండవరం వెళ్లే ప్రధాన పంచాయతీరాజ్ రహదారి పూర్తిగా పాడైపోయింది. రెండేళ్లుగా గోతుల మయంగా, ఎత్తుపల్లాలుగా రహదారి ఉండటంతో తరచూ ద్విచక్రవాహన చోదకులు కిందపడ ి గాయపడుతున్నారు. ఈ మార్గంలో ప్రయాణికులు భయపడుతూ ప్రయాణించాల్సిందే. **- పంపినవారు: యు.వెంకట్రామయ్య(పెదముత్తేవి)**

**సమాధానం:** ఇప్పటికి రెండు విడతలుగా రహదారి నిర్మాణం కోరుతూ ప్రతిపాదనలు పంపాం. అయినా నిధులు మంజూరుకాలేదు. పూర్తిగా దెబ్బతిన్న ఈ రహదారికి నిధులు కోరుతూ స్థానిక ఎమ్మెల్యే కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. నిధులు మంజూరు కావాల్సి ఉంది.

**- చంద్రశేఖరరావు, పంచాయతీరాజ్ ఏఈ (మొవ్వ)**

### మీరూ స్పందించండి

**మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే**

**వాట్సప్ నంబర్లు:**
**పామర్రు: 9441518724**
**పమిడిముక్కల: 8008574694**
**తోట్లవల్లూరు: 9010940567**
**మొవ్వ: 94403 95442**
**పెదపారుపూడి:7032975434**

## నేత్రవైద్య శిబిరానికి స్పందన


వృద్ధులకు కంటిపరీక్షలు చేస్తున్న వైద్యులు రమణ

**పసుమర్రు(గ్రామీణ పామర్రు), న్యూస్‌టుడే :** మండలంలోని పసుమర్రులో ఉచిత వైద్యశిబిరం మంగళవారం నిర్వహించారు. నిమ్మకూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యులు పద్మజ, నేత్ర వైద్యుడు రమణలు పాల్గొని సాధారణ, నేత్రవైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కళ్లజోళ్లు, శుక్లాల శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని గుర్తించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెదేపాతోనే గ్రామాల అభివృద్ధి


పెడసనగల్లులో గ్రామస్థులతో సన్మానం అందుకుంటున్న వైస్ ఎంపీపీ నన్నపనేని వీరేంద్ర,

**పెడసనగల్లు(కూచిపూడి), న్యూస్‌టుడే :** గ్రామాల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమవుతుందని, ఇందులో భాగంగానే పెడసనగల్లు గ్రామంలో 32 సీసీ రహదారుల నిర్మాణంతోపాటుగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ₹ కోట్లతో చేపట్టి ఆదర్శప్రాయంగా నిలిపారని తెదేపా బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొనకళ్ల జగన్నాథం(బుల్లయ్య) పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచి నన్నపనేని స్వర్ణలత, భర్త వైస్ ఎంపీపీ నన్నపనేని వీరేంద్రను గ్రామస్థులు, బీసీ సంఘ పెద్దలు సత్కరించారు. ఎంపీపీ కిలారపు మంగమ్మ, తెదేపా ప్రధాన కార్యదర్శి యనమదల రామమోహనరావు, పోతుల నాగదేవచంద్రహాస్, తాతా నారాయణరావు, తాతా ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## జన్మభూమికి మహిళలకు ఆహ్వానం

**రాపర్ల(గ్రామీణపామర్రు), న్యూస్‌టుడే :** ఆత్మగౌరవ దీక్షలో భాగంగా మండలంలోని రాపర్లలో మంగళవారం మండల సమాఖ్య మాజీ అధ్యక్షురాలు కాకి అరుణ నేతృత్వంలో సమాఖ్య సభ్యులు ముత్తయిదువులకు బొట్టు పెట్టి జన్మభూమికి రావాలని ఆహ్వానించారు. డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కనుల పండువగా ఉత్తరద్వార దర్శనం


తోట్లవల్లూరు శివాలయంలో స్వామి వారిని ఉత్తర ద్వారం నుంచి దర్శించుకుంటున్న భక్తులు

**తోట్లవల్లూరు,న్యూస్‌టుడే:** శివ ముక్కోటిని పురస్కరించుకొని స్థానిక శ్రీభ్రమరాంబ చెన్న మల్లికార్జునస్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున స్వామి వారి ఉత్తర ద్వార దర్శనాన్ని నిర్వాహకులు కనుల పండువగా నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. స్వామి వారికి గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ మేనేజర్ శశిధర్ ప్రసాద్ పర్యవేక్షించారు.

## దాతల సహకారంతో షెడ్డు నిర్మాణం


కొబ్బరికాయలు కొట్టి షెడ్డు ప్రారంభిస్తున్న దాతలు

**ఉంద్రపూడి- పోలవరం(గ్రామీణ పామర్రు), న్యూస్‌టుడే :** మండలంలోని ఉంద్రపూడి- పోలవరం అడ్డరోడ్డు వద్ద వేంచేసిన శ్రీ వీరాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో షెడ్డు నిర్మించామని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ వెన్నా కేశవరావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొవ్వ మండలం పెదపూడి గ్రామానికి చెందిన పులి కోటేశ్వరరావు, సత్యవతి దంపతుల కుమారులు శివరామకృష్ణ, డాక్టర్ చంద్రశేఖర్‌లు భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో ₹ 90 వేలతో షెడ్డు ఏర్పాటు చేశారన్నారు. ఈ సందర్భంగా దాతలు ప్రత్యేక పూజలు నిర్వహించి షెడ్డు ప్రారంభించారు. ట్రస్టు బోర్డు సభ్యులు అంకెం రాజారావు, మట్టా బ్రహ్మావిష్ణు, కందుల వెంకటేశ్వరరావు, ఈడే గంటేశ్వరరావు, బొమ్మారెడ్డ ప్రసాదరెడ్డి, ఎడ్ల అప్పారావు, పువ్వాడ శ్రీనివాసరావు, చిన ముత్తేవి శ్రీదేవి, అగ్నిహోత్రం రామాచార్యులు పాల్గొని దాతలను సత్కరించారు.

## గ్రిగ్ క్రీడల్లో మేడూరు విద్యార్థిని ప్రతిభ


ఉపాధ్యాయులతో విజేత బిందులత

**మేడూరు(పమిడిముక్కల), న్యూస్‌టుడే :** ఇటీవల అవనిగడ్డలో ముగిసిన 81వ జిల్లా స్థాయి గ్రిగ్ క్రీడా పోటీలు సీనియర్ బాలికల విభాగంలో మేడూరు వైవీఆర్ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని మేకల బిందులత పరుగు పందెంలో వ్యక్తిగత ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకొన్నట్లు ప్రధానోపాధ్యాయిని జి.రోజ్‌మేరి తెలిపారు. అండర్-17 బాలికల విభాగంలో బిందులత వరుసగా 800, 1500, 3000 మీటర్ల పరుగుపందెంలో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు కె.సాంబిరెడ్డి దంపతులు విద్యార్థినికి ₹ 5 వేల నగదు పురస్కారం అందజేసినట్లు పీఈటీ అప్పికట్ల రామారావు తెలిపారు. విజేతను, పీఈటీ రామారావును ఉపాధ్యాయులు స్థానికులు అభినందించారు.

### సబ్‌జోన్ ఆటల పోటీలు వాయిదా


రూపుదిద్దుకుంటున్న క్రీడా ప్రాంగణం

**కపిలేశ్వరపురం(పమిడిముక్కల), న్యూస్‌టుడే :** ఈ నెల 4, 5, 6 తేదీల్లో నిర్వహించాల్సిన 81వ గ్రిగ్ ఉయ్యూరు సబ్‌జోన్ బాలుర ఆటల పోటీలు వాయిదా పడినట్లు కపిలేశ్వరపురం ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాస్ విలేకరులకు తెలిపారు. ఈ పోటీలు కపిలేశ్వరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించాల్సి ఉంది. ఈ క్రమంలో మండల పరిధిలోని వ్యాయామ ఉపాధ్యాయులు, స్థానికులు క్రీడామైదానాన్ని సిద్ధం చేశారు. జన్మభూమి మా ఊరు గ్రామసభలు నిర్వహిస్తున్న దృష్ట్యా వ్యాయామ ఉపాధ్యాయులు ఆటల పోటీలు నిర్వహించాల్సి ఉన్నందున సబ్‌జోన్ ఆటల పోటీలను వాయిదావేసినట్లు తెలిసింది.

## 'జాతీయ వైద్య కమిషన్ ప్రతిపాదనను విరమించుకోవాలి'

**గుడివాడ, న్యూస్‌టుడే :** కేంద్ర ప్రభుత్వం 1934 నుంచి అమల్లో ఉన్న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దుచేసి నేషనల్ మెడికల్ కమిషన్‌ను చట్టంగా తీసుకొచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ పొట్లూరి గంగాధరరావు డిమాండ్ చేశారు. ఐఎంఏ హాలులో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ అంశం పార్లమెంటులో చర్చకుపెట్టి చట్టంగా చేసే ప్రయత్నాలను విరమింప చేయాలని బందరు, విజయవాడ ఎంపీలు కొనకళ్ల నారాయణరావు, కేశినేని నానిలకు వినతిపత్రాలను ఇప్పటికే అందచేసినట్లు తెలిపారు.




**పామర్రు, న్యూస్‌టుడే:** టమాట 11, వంగ: 18, బెండ: 20, మిర్చి 20, కాకర 20, బీర 26, క్యాలీఫ్లవర్ 12, క్యాబేజి 14, క్యారెట్ 44, దొండ 17, బంగాళదుంప 14, ఉల్లిపాయలు 40, గోరుచిక్కుడు 20, దోస 18, సొర 09, పొట్ల 10, అరటి 06, చామదుంప 34, మునగ 09, ఆకుకూరలు కట్ట రూ.2.00, కంద 24, బీట్‌రూట్ 24, కీరదోస 14, క్యాప్సికం 40, చిలగడదుంప 20, నిమ్మడజను 12, కొత్తిమీర కట్ట 06, పుదీనా కట్ట 06, ముల్లంగి 06, మామిడి 08, గుడ్డు 3.95 , అల్లం 38, వెల్లుల్లి 48గా ఉన్నాయి.

# పామర్రు

## పింఛన్లు ఇవ్వరా?

**కూచిపూడి:** మొవ్వ మండలం గూడపాడులో నిర్వహించిన జన్మభూమి సభలో వార్డు సభ్యుడు లుక్కా నాగేశ్వరరావు పింఛన్ల మంజూరుపై అధికారులను నిలదీశారు. గ్రామంలో 31 మందికి పింఛన్లు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పగా అందులో ఎనిమిది మందికి మంజూరైనట్లు అధికారులు చెప్పారు. దీనిపై బతికి ఉండగా పింఛన్లు ఇవ్వరా అంటూ ప్రశ్నించారు. సీపీఎం మొవ్వ మండల నాయకులు కూరపాటి కృష్ణమూర్తి, శీలం ప్రకాశరావులు మాట్లాడుతూ గత జన్మభూమిలో వచ్చిన అర్జీలపై వివరాలు పూర్తిగా చెప్పాలన్నారు. బీటెక్ పూర్తి చేసిన ఈడే గిరిధర్ అనే యువకుడు మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ రుణం కోసం దరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూకు వెళ్లానని, తనకు రుణం మంజూరు చేయకుండా ఇంటర్వ్యూకు వెళ్లని వ్యక్తికి ఇచ్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



# సామూహిక మరుగుదొడ్లు నిర్మించండి


వీరంకిలో మరుగుదొడ్డి సమస్య వివరిస్తున్న యువకుడు


యాకమూరులో రేషన్‌కార్డులు అందజేస్తున్న గురుమూర్తి, వెంకటేశ్వరరెడ్డి, కనకదుర్గ

**వీరంకి, అమీనపురం, మర్రివాడ, గోపువానిపాలెం(పమిడిముక్కల), న్యూస్‌టుడే :** ప్రభుత్వ పోరంబోకు స్థలాల్లో నివసిస్తున్న తమకు సామూహిక మరుగుదొడ్లను నిర్మించాలని వీరంకిలోని కాలువగట్టు నివాసులు కోరారు. ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం వీరంకిలో సర్పంచి దారం కుమారి అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా వీరంకి పరిధిలో బందరు కాలువ గట్టు నివాసితులు తమకు మరుగుదొడ్లు లేక మల విసర్జనకు కాలువ గట్టుపైకి వెళ్తున్నామని, బహిరంగ మల విసర్జన నిషేధం అంటూ తమను అభ్యంతరం పెట్టడం తగదన్నారు. దీనిపై తహశీల్దారు రాజకుమారి మాట్లాడుతూ ఈ విషయం జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. విద్యుత్తు శాఖ ఏఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

★ అమీనపురంలో రైతులు మాట్లాడుతూ చెరకు వ్యర్థాలు తగలపెట్టొందంటూ ఆంక్షలు విధించటం తగదని పేర్కొన్నారు. తహశీల్దారు మాట్లాడుతూ ఈ విషయాన్ని రైతులే ప్రభుత్వానికి తెలుపుకోవాలన్నారు. సర్పంచి నరాల శెట్టి నాంచారయ్య, కార్యదర్శి ప్రభు, వీఆర్వో చంద్రశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

★ తమ గ్రామంలోని మెరకభూములకు నీరు అందక నాట్లు, కోతల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని మర్రివాడ రైతులు పేర్కొన్నారు. సర్పంచి వంపుగడవల హేమలత, ఎంపీపీ ఎం.దుర్గమ్మ, మండల ప్రత్యేక అధికారి పెంటోజీ రావు, ఎంపీడీవో ఎస్ విద్యాధరి, నోడల్ బృందం పాల్గొన్నారు. గోపువానిపాలెంలో సర్పంచి యార్లగడ్డ శివరామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది.

**తోట్లవల్లూరు:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, డీఎస్ఓ నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని యాకమూరు, గరికపర్రు గ్రామాల్లో 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభలు మంగళవారం అధికారులు నిర్వహించారు. రాష్ట్ర డైరక్టర్ వీరంకి గురుమూర్తి ఎంపీపీ కళ్లం వెంకటేశ్వరరెడ్డి, తహశీల్దార్ భద్రు, సర్పంచులు గాదె కనకదుర్గ, ఎన్.రాజేంద్ర, ఎంపీడీవో పద్మసుధ, ఎంఈఓ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు కోటిరెడ్డి, శ్రీనివాసరావు, అధికారులు, పాల్గొన్నారు.

**గూడపాడు, మొవ్వపాలెం(కూచిపూడి):** గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు పండుగలా నిర్వహించుకుంటున్నామని, ఎంపీపీ కిలారపు మంగమ్మ పేర్కొన్నారు. మొవ్వ మండలంలోని గూడపాడు, మొవ్వపాలెం గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలు మంగళవారం జరిగాయి. అ సర్పంచిలు బొప్పన స్వర్ణలతాదేవి(గూడపాడు), ఊసా సుబ్బులు(మొవ్వపాలెం), ఎంపీటీసీ సభ్యురాలు కంభం రామలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి ఎం.శ్రీనివాసరావు, తహశీల్దార్ బి.రామనాయక్, ఎంపీడీఓ ఆనందరావు, పలుశాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**గుర్విందగుంట (పెదపారుపూడి):** సన్నచిన్నకారలకు రైతులు రుణమాఫీ జరగలేదని అధికారులపై ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం భూషణగుళ్ల, గుర్విందగుంట గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాల్లో ప్రజలు సమస్యలను ఏకరవు పెట్టారు. ప్రధానంగా రేషనుకార్డులను పంపిణీచేయాలని విజ్ఞప్తిచేశారు. పలువురు నివేశనస్థలాల కోసం విజ్ఞప్తి చేశారు. రుణమాఫీపై పలువురు రైతులు, జేఎల్జీ సభ్యులు అధికారులను స్టేజి వద్ద నిలదీశారు. దీంతో అధికారులకు, రైతులకు మధ్య వాదోపవాదాలు మిన్నంటాయి. జడ్పీ సీఈవో శ్రీదేవి, ఎంపీపీ కాజవిజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష, సర్పంచి నాగదేశదమయంతిరాజు, గోగం వరలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.


గూడపాడులో అంగన్‌వాడీ కార్యకర్తల స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ మంగమ్మ, అధికారులు


గుర్విందగుంటలో పాల్గొన్న జడ్పీ సీఈవో శ్రీదేవి ప్రజాప్రతినిధులు అధికారులు


పామర్రులో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయిని పద్మజ

### విద్యతో వికాసం

**పామర్రు:** విద్యతో కుటుంబం, తద్వారా సమాజం వికసిస్తుందని కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్.పద్మజ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆత్మగౌరవ దీక్షలో భాగంగా జన్మభూమి సందర్భంగా ఏర్పాటుచేసిన చర్చా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాల గురించి వైస్ ఎంపీపీ బీఏఎం లాజరస్ వివరించారు. సర్పంచి దేవరకొండ రోహిణి, వార్డు సభ్యులు మల్లెల బాబూరావు, బావురపల్లి పద్మజ, జన్మభూమి కమిటీ సభ్యుడు పొనిపిరెడ్డి శ్రీహరి హెచ్‌వీటీఆర్ రాజేశ్వరి, సురేంద్ర, అంగన్‌వాడీ, ఆషా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నివేశన స్థలాలు ఇవ్వాలని వినతి


ఇళ్లస్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని అధికారులకు తెలుపుతున్న జుఝువరం సర్పంచి , పీఏసీఎస్ అధ్యక్షుడు

**జుఝువరం (గ్రామీణ పామర్రు), న్యూస్‌టుడే :** విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారి విస్తరణలో నివేశన స్థలాలు కోల్పోయారని, అర్హులైన వారందరికీ నివేశన స్థలాలు ఇవ్వాలని జుఝువరంలో సర్పంచి జన్ను నాగమురళి, పీఏసీఎస్ అధ్యక్షుడు జన్ను శోభన్‌బాబులు అధికారులను కోరారు. గ్రామంలో మంగళవారం జన్మభూమి- మాఊరు గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ప్రధాన గ్రామంలో రెండు వేల మంది జనాభా ఉందని, రోడ్డు విస్తరణలో శ్మశాన వాటిక పోయిందన్నారు. గ్రామంలో ఖాళీ స్థలాలు ఎక్కడా లేవని అధికారులు స్పందించి తమకు దేవాదాయశాఖ భూముల నుంచి గానీ, కాలువ పక్కనే ఖాళీగా ఉన్న స్థలం గానీ శ్మశానానికి కేటాయించాలని కోరారు. స్పందించిన తహశీల్దార్ మాట్లాడుతూ ఎవరైనా రైతులు తమ భూములను అమ్మితే ప్రభుత్వం తరపున కొనుగోలు చేసి అందించడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. మండల ప్రత్యేకాధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టుబోర్డు సభ్యుడు పామర్తి విజయశేఖర్, తెదేపా మండల అధ్యక్షుడు కుదువరల్లి ప్రవీణ్‌చంద్ర, ఎంపీడీఓ ఎన్.జానకిదేవి, తహశీల్దార్ ఎం. పద్మకుమారి, ఎంపీటీసీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## చెరువులో పడి పశువు మృతి

**గుర్విందగుంట(పెదపారుపూడి), న్యూస్‌టుడే :** మండలంలోని గుర్విందగుంటలోని చెరువులోకి దిగిన ఓ పశువు ఊబిలో ఇరుక్కొని మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సీహెచ్ నాగలక్ష్మికి రెండుపాడి పశువులున్నాయి. ఆమె మంగళవారం ఉదయం పశువులను గ్రామంలోని చెరువుకట్టపైకి తోలుకెళ్ళారు. ఒకటి నీటిలోకి దిగి బయటకు రాలేకపోయింది. నాగలక్ష్మి స్థానికుల సహకారంతో దాన్ని బయటకు తెచ్చేందుకు ప్రయత్నించినా ఫలితంలేకపోయింది. సుమారు ₹ 50 వేల ఖరీదు చేసే పశువు చనిపోవడంతో తన జీవనోపాధిని కోల్పోయానని బాధితురాలు కంటతడి పెట్టారు. తనను ప్రభుత్వం పశుబీమా ద్వారా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పేదలకు నూతన వస్త్రాల పంపిణీ


పేదలకు నూతన వస్త్రాలు అందజేస్తున్న రామ చంద్రరావు, పూర్ణగాంధీ

**పెనుమెత్స (పమిడిముక్కల), న్యూస్‌టుడే :** నూతన సంవవత్సరం సందర్భంగా పెనుమెత్సలో పేదలకు నూతన వస్త్రాలను మంగళవారం పంపిణీ చేశారు. స్థానికులు మొవ్వా రామచంద్రరావు, దండమూడి పూర్ణ గాంధీలు సంయుక్తంగా 80 మంది నిరుపేద మహిళలకు నూతన వస్త్రాలను అందజేశారు. మాదిగ ఉద్యోగుల సంఘ జాతీయ ఉపాధ్యక్షుడు దేవరపల్లి సురేష్ దాతలను అభినందించారు. అనంతరం పూర్ణగాంధీ, యార్లగడ్డ కోటేశ్వరరావులను సత్కరించారు. స్థానిక సర్పంచి కొడాలి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### వితంతువులకు చీరల పంపిణీ

**కాజ(కూచిపూడి), న్యూస్‌టుడే :** మొవ్వ మండలం కాజలో సెవంత్‌డే అడ్వెన్‌టిస్ట్ చర్చిలో 22 మంది వితంతువులకు మంగళవారం చీరలు పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యుడు రాయవరపు అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో పాస్టర్ కె.రావు పర్యవేక్షణలో ఈ పంపిణీ జరిగింది. ఆర్.దనుంజయ, కె.శ్రీనివాసరావు, ఎస్.చిన్నారావు, జి.నానిలు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలి

**పామర్రు, న్యూస్‌టుడే:** ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని పాస్టర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొల్లాబత్తుల సాల్మన్ పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో సాపాటి బెనర్జీ, చాట్ల ప్రభుదాసు, చాట్ల సుబ్రహ్మణ్యం, మండెల సుబ్బారావు, గొల్లపల్లి సింహాచలం పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న పాస్టర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సాల్మన్

## చెత్త కుప్పల తొలగింపు


కాజలో చెత్తను తొలగిస్తున్న దృశ్యం

**కాజ(కూచిపూడి), న్యూస్‌టుడే :** ఆత్మగౌరవ దీక్షలో భాగంగా మొవ్వ మండలంలోని పలు గ్రామాల్లో చెత్త కుప్పలు, పేద దిబ్బలను తొలగించారు. కాజలో సర్పంచి మంద సుధారాణి ఆధ్వర్యంలో కార్యదర్శి మూర్తి సిబ్బందితో చెత్తను తొలగించారు. పద్దారాయుడుతోటలో చెత్తకుప్పలను తొలగించారు.

## నేడు జన్మభూమి గ్రామాలివే

**కనుమూరు(గ్రామీణ పామర్రు), న్యూస్‌టుడే :** మండలంలోని కనుమూరు, ఉరుటూరు, జమీదగ్గుమిల్లి, రాపర్ల గ్రామాల్లో బుధవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో జానకిదేవి మంగళవారం తెలిపారు.

### ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా శ్రీ కొత్తమాసు వెంకట సుబ్బారావు S/o కాశీ విశ్వనాథం, అద్దంకి వాస్తవ్యులు వారి తండ్రి రాసినట్లుగా చెప్పబడుచున్న ఒక వీలునామాను అద్దంకి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కొరకు ప్రవేశపెట్టియున్నారు. ఆ వీలునామాలో 2014 సం॥ మార్చి నెలలో రాసి సంతకం పెట్టినట్లుగా చూపబడియున్నది. కాని 2014 సం॥లో రాయబడినట్లుగా చెబుతున్న వీలునామాను సం॥ అనగా 2017లో రిజిస్ట్రేషన్ కొరకు సమర్పించియున్నారు. కనుక ఏ వ్యక్తులకైనా ఈ వీలునామాకి సంబంధించి ఏ విధమైన అభ్యంతరములు ఉన్న యెడల 15 రోజులు లోగా ఈ కార్యాలయమునకు వచ్చి వారి యొక్క అభ్యంతరములు సమర్పించగలరు మరియు వారికి ఈ వీలునామాతో ఏ విధముగా సంబంధము ఉన్నదో తెలుపగలరు.

ఇట్లు:- సం/- జాయింట్ సబ్ రిజిస్ట్రార్, అద్దంకి

## పశువుల కాపరికి గాయాలు

**పెనమలూరు:** ఆవును మేతకు తోలుకు వెళ్తున్న తమ్మినేని మోహనరావును బైక్ ఢీకొట్టడంతో అతనికి గాయాలయ్యాయి. అతడు కానూరు ఆటోనగర్‌లో నివసిస్తుంటాడు. తన ఆవును మేపడానికి మంగవారం వందడుగుల రహదారిలోకి వెళ్తుండగా వేగంగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పెనమలూరు




**ఉయ్యూరు గ్రామీణం :** వంకాయలు 14, 18, బెండ 20, బీర 26, దొండ 16, టమోటా 11, దోస 18, కాకర 20, పచ్చిమిర్చి 20, సొర 7, 8, అరటి 4, 5, క్యాబేజి 14, పొట్ల 10, 8, బంగాళాదుంపలు 13, క్యారెట్ 43, బీన్స్ 27, బీట్‌రూట్ 23, చామదుంప 33, కంద 24, ఉల్లిపాయలు 40, కీరదోస 13, ములగ 8, 7, అల్లం 32, క్యాప్సికమ్ 41, నిమ్మకాయలు 12, 10, కొత్తిమీర కట్ట 3, 5, వెల్లుల్లి 46, నాటు చిక్కుళ్లు 40, 26, గోరుచిక్కుళ్లు 20, క్యాలీఫ్లవర్ 10, 12.(నిన్నటివి)



పెద ఓగిరాల: పిల్లలతో కలిసి కోలాట నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్



కానూరు: ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టరు లక్ష్మీకాంతం



ఉయ్యూరు: ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ వైవీబీ

## సమస్యల పరిష్కార వేదిక
# 'జన్మభూమి- మా ఊరు'

**పెద ఓగిరాల(ఉయ్యూరు), న్యూస్‌టుడే:** జన్మభూమి ప్రజా సమస్యల పరిష్కార వేదిక అని, దానిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్, పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌లు అన్నారు. మంగళవారం ఉయ్యూరు మండలం పెద ఓగిరాలలోని జరిగిన జన్మభూమి-మన ఊరు గ్రామ సభలో ప్రసంగించారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న తెదేపా ప్రభుత్వాన్ని ప్రజలు వదులుకునేందుకు సిద్ధంగా లేరని పేర్కొన్నారు. పెద ఓగిరాల వంతెన ప్రతిపాదన ఆర్థిక విభాగం పరిధిలో ఉందని త్వరలో ఆమోదం లభిస్తుందన్నారు. గ్రామంలోని ప్రధాన రహదారిని విస్తరిస్తామని, పేదల ఇళ్ల స్థలాలను త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఎమ్మెల్యే అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. 14 మందికి రేషన్ కార్డులను అందించారు. కార్యక్రమానికి సర్పంచి దీపిక అధ్యక్షత వహించారు. జడ్పీటీసీ సభ్యుడు మోహనరాజు, ఎంపీపీ గంగారత్నం, ప్రత్యేకాధికారిణి అచ్యూతకుమారి, తహసీల్దారు రోహిణిదేవి, ఎంపీడీవో ఝాన్సీరాణి, గృహ నిర్మాణ శాఖ డీఈ రవికాంత్, ఎంఈవో విశ్వమోహన్, పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ భారతి, ఐసీడీఎస్ అధికారిణి అన్నపూర్ణాదేవి, సీనియర్ తెదేపా నాయకులు పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే కోలాటం నృత్యం చేశారు.

**పునాదిపాడు(కంకిపాడు), న్యూస్‌టుడే:** జన్మభూమి-మా ఊరు గ్రామ సభలతో ప్రజాప్రతినిధులు, అధికారుల్లో జవాబుదారీతనం పెరుగుతుందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పేర్కొన్నారు. పునాదిపాడు జడ్పీ పాఠశాల ఆవరణలో మంగళవారం జరిగిన ఈ సభలో ఆయన మాట్లాడారు. సీఎం సహాయనిధి ద్వారా ఇప్పటివరకు నియోజకవర్గంలో సుమారు 400 మంది రూ.8 కోట్ల వరకు ప్రయోజనం పొందారన్నారు. సర్పంచి జంపని వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమోహన్, తహసీల్దారు ఎల్లారావు, మండల ప్రత్యేకాధికారి వెంకటరమణారెడ్డి, ఎంఈవో కనకమహాలక్ష్మి, తెదేపా నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, గొట్టిపాటి రామకృష్ణప్రసాద్, కాసరనేని కరుణకుమార్, మద్దాలి సాయిబాబు, బత్తుల కామేశ్వరరావు, బండారు తిరుమలరావు, కొణతం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలి

**కానూరు, న్యూస్‌టుడే :** గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకోవడానికి జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ఓ పండుగలా జరుపుకోవాలని కలెక్టరు లక్ష్మీకాంతం అన్నారు. మంగళవారం కానూరులో నిర్వహించిన గ్రామ సభలో మాట్లాడుతూ గ్రామంలో సాధించిన ప్రగతితోపాటు రాబోయే కాలానికి గ్రామాభివృద్ధికి కావాల్సిన నిర్దిష్ట ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. దేశంలోనే 10 టాప్ గ్రామ పంచాయతీల్లో 6 పంచాయతీలు కృష్ణా జిల్లా నుంచి ఉండడం గర్వకారణమన్నారు. గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థలో ఉందని దీనిని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరారు. ప్రతిపాదనలతో వస్తే ప్రభుత్వానికి నివేదించి సహకరిస్తామన్నారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్, గ్రామ దత్తతదారు, ఎస్ఆర్‌పీ ఫౌండేషన్ ఛైర్మన్ అన్నే వేణుగోపాలకృష్ణమూర్తి, ఎంపీపీ బొర్రా కనకదుర్గ, వైస్ ఎంపీపీ కోయ ఆనంద్, సర్పంచి తుమ్మల సోమయ్య, వెలగపూడి శంకరబాబు, తహసీల్దారు మురళీకృష్ణ, ఇన్‌ఛార్జి, ఎంపీడీఓ రామచంద్రరావు, ప్రత్యేకాధికారి కృష్ణకుమారి, గ్రామ తెదేపా అధ్యక్షుడు దోనేపూడి రవికిరణ్, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

### పట్టణాభివృద్ధే లక్ష్యం

**ఉయ్యూరు, న్యూస్‌టుడే:** ఉయ్యూరు పట్టణాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్లాలని ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం ఉయ్యూరు నగర పంచాయతీలో 2వ వార్డుగా ఉన్న నాగన్నగూడెం, ఎగినిపాడు శివారు ప్రాంతంలో జరిగిన జన్మభూమి- మన ఊరు కార్యక్రమంలో వైవీబీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నగర పంచాయతీ ఛైర్మన్ జె.పూర్ణచంద్రరావు మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కార్యక్రమాన్ని నగర పంచాయతీ ప్రత్యేకాధికారి శరత్‌బాబు పర్యవేక్షించారు. కమిషనరు శేఖరరావు, వైస్ ఛైర్మన్ శ్రీనివాసబాబు, కౌన్సిలరు అబ్దుల్ ఖుద్దూస్, పట్టణ ఎస్.ఐ రాంబాబు, ట్రాన్స్‌కో ఏఈ సుందరరావు ఇతర శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

### జనవరి 3వ తేదీన గ్యాస్ సరఫరా వివరాలు

**కంకిపాడు**

| | |
|---|---|
| రత్న (హెచ్‌పీ) | - జనవరి ఒకటి |
| ఉషాకిరణ్ (భారత్) | - జనవరి ఒకటి |
| విజయదీప్ (హెచ్‌పీ) | - జనవరి ఒకటి |

**ఉయ్యూరు**

| | |
|---|---|
| శ్రీమహాలక్ష్మి గ్యాస్ | - జనవరి 01 |
| శివకృష్ణ గ్యాస్ | - డిసెంబరు 31 |
| అరుణ్ గ్యాస్ | - డిసెంబరు 31 |
| వీరమ్మతల్లి గ్యాస్ | - జనవరి 01 |

### ఉయ్యూరులో సినిమాలు

**సాయిమహల్ :** ఒక్క క్షణం, **శాంతి:** 2 కంట్రీస్, **శ్రీనివాస :** ఎంసీఏ..మిడిల్ క్లాస్ అబ్బాయ్, **దీపక్ :** హలో



క్రీడాదుస్తుల్ని పంపిణీ చేస్తున్న 'స్ఫూర్తి' ప్రతినిధులు

### చదువుతోపాటు క్రీడలనూ ప్రోత్సహించాలి

**ఉయ్యూరు, న్యూస్‌టుడే :** పాఠశాలల్లో చదువుతోపాటు క్రీడలనూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మహిళా స్ఫూర్తి సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పి.భువనేశ్వరిదేవి అన్నారు. మంగళవారం ఉయ్యూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులకు క్రీడాదుస్తుల్ని అందించారు. ఇటీవల జిల్లా స్థాయిలో క్రీడల్లో మంచి ప్రతిభ కనబర్చిన వారిని అభినందించారు. కార్యక్రమాన్ని వ్యాయామ ఉపాధ్యాయులు రమణ పర్యవేక్షించారు. మహిళా స్ఫూర్తి సంఘం ప్రతినిధులు లక్ష్మీపార్వతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

### 'ఇచ్చిన పట్టాలే మళ్లీ ఇచ్చారు'

**పునాదిపాడు (కంకిపాడు గ్రామీణం), న్యూస్‌టుడే:** పునాదిపాడులో మంగళవారం జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ వట్టి బూటకమని వైకాపా మండల అధ్యక్షుడు మద్దాలి రామచంద్రరావు విమర్శించారు. వాటిని 2010లోనే అప్పటి మంత్రి పార్థసారథి చేతులమీదుగా లబ్ధిదారులకు ఇచ్చారన్నారు. ఆ పట్టాలను గృహ నిర్మాణ శాఖ అధికారులు తీసుకుని ఇళ్లను నిర్మించలేదన్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో 40వేల లీటర్ల సామర్థ్యంతో రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణానికి నాడు పార్థసారథి శంకుస్థాపన చేశారని దానికి కూడా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మళ్లీ శంకుస్థాపన చేశారని ఆక్షేపించారు.

### ఆకట్టుకున్న ప్రదర్శనలు



బాలికల కబడ్డీ



పునాదిపాడు: జన్మభూమి నృత్యరూపకం



విద్యార్థుల వేసిన రంగవల్లులు

**పునాదిపాడు (కంకిపాడు), న్యూస్‌టుడే:** జన్మభూమి-మా ఊరు కార్యక్రమం మండలంలోని పునాదిపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం సాయంత్రం స్ఫూర్తిదాయకంగా జరిగింది. సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ప్రభుత్వ పథకాలపై అవగాహన నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన జన్మభూమి రూపకం, నృత్యాలు అలరించాయి. మండల స్థాయిలో బాలబాలికలకు నిర్వహించిన కబడ్డీ పోటీలు ఉత్సాహంగా సాగాయి. రంగవల్లుల పోటీల్లో మహిళలు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గంగిరెద్దుల విన్యాసాలు కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చాయి. పశు ప్రదర్శన ఆకట్టుకుంది. దివి ల్యాబ్స్ సంస్థ ఏర్పాటు చేసిన కంప్యూటర్ లాబ్స్‌ను ప్రారంభించారు. రైతు రథం పథకం కింద ట్రాక్టర్లు అందజేశారు. ప్రభుత్వ పథకాలను తెలియజేసే ప్లకార్డులతో విద్యార్థులు వివిధ వేషధారణల్లో చూపరులను ఆకర్షించారు. ఉపాధి హామీ పథకం శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌కు స్పందన లభించింది. భారీ డిజిటల్ తెరపై ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి ప్రసంగాన్ని ఆసక్తిగా అలకించారు. ఎమ్మెల్యే బోడే తదితరులు పాల్గొని ప్రసంగించారు.



ఆకట్టుకున్న గంగిరెద్దుల ప్రదర్శన



సభకు హాజరైన మహిళలు

### పరిశోధనలపై దృష్టి సారించాలి



ప్రసంగిస్తున్న భానుప్రకాష్

**గంగూరు(పెనమలూరు), న్యూస్‌టుడే:** ఇంజినీరింగ్ విద్యార్థులు పరిశోధనలపై దృష్టిసారించాలని ఆంధ్రా విశ్వవిద్యాలయం ఆచార్యులు టీవీకే భానుప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలలో కాంపిటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్ అనే అంశంపై నిర్వహించిన సదసులో ఆయన ముఖ్యఅతిథి హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ కాంపిటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్ వినియోగం ద్వారా కార్లు, రాకెట్లు, ఎయిర్ క్రాఫ్ట్‌ను డిజైన్ చేయడానికి సులువుగా ఉంటుందన్నారు. అనంతరం సీడీని విడుదల చేశారు. భెల్ సహాయ జనరల్ మేనేజర్ కేఆర్‌కే రవిప్రసాద్, కళాశాల ఛైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్, కార్యదర్శి ధనేకుల భవానీ ప్రసాద్, ప్రిన్సిపల్ కడియాల రవి, మెకానికల్ విభాగాధిపతి శ్రీకాంత్, కార్యక్రమ కో-ఆర్డినేటర్ డి.బాలనగేష్, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పెనమలూరు

## పందెంరాయుళ్ల అరెస్టు

**తెన్నేరు(కంకిపాడు గ్రామీణం), న్యూస్‌టుడే:** మండలంలోని తెన్నేరు గ్రామంలో కోడి పందేలు ఆడుతున్నారన్న సమాచారంతో స్థానిక పోలీసులు మంగళవారం మధ్యాహ్నం దాడులు నిర్వహించారు. ఇందులో 11 మంది పందెపురాయుళ్లు పట్టుపడ్డారు. వీరి నుంచి రెండు కోడి పుంజులు, రూ.7040 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై హనీష్ తెలిపారు.

## మంత్రి లోకేష్ పర్యటనకు ఏర్పాట్లు

**పెనమలూరు, న్యూస్‌టుడే:** పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ గురువారం పోరంకిలో జరిగే జన్మభూమి కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఉదయం 8 గంటల సమయంలో ఆయన గ్రామానికి చేరుకోనున్నారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పోరంకిలో జడ్పీ ఉన్నత పాఠశాలలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మరో వైపు పోలీసులు ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## గ్రిగ్ పోటీల్లో జడ్పీ విద్యార్థుల ప్రతిభ



క్రీడల్లో రాణించిన విద్యార్థినులు

**ఉయ్యూరు, న్యూస్‌టుడే :** ఇటీవల అవనిగడ్డలో జరిగిన జిల్లా సెకండరీ పాఠశాలల 81వ గ్రిగ్ మెమోరియల్ బాలికల సెంట్రల్ జోన్ క్రీడల పోటీల్లో ఉయ్యూరు జడ్పీ ఉన్నత పాఠశల క్రీడాకారుణులు ప్రతిభ కనబర్చారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఆయా క్రీడాకారుణులను ఎంఈవో విశ్వమోహన్ అభినందించారు. ఈ పోటీల్లో బి.మేఘన 200 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం, 100 మీటర్ల పరుగులో తృతీయ స్థానం, 4100 రిలేలో ప్రథమ స్థానం సాధించింది. పి.షిరిదీ ప్రియ 600 మీటర్ల పరుగులో ద్వితీయ, 4100 రిలే ప్రథమ, పి.లిఖిత 400 మీటర్ల పరుగులో తృతీయ, 4100 రిలే ప్రథమ, కె.జయభార్గవి రిలేలో ప్రథమ స్థానం పొందారు. వారికి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్, జి.వి.రమణలు ప్రోత్సహిస్తూ శిక్షణనందిస్తున్నారు.



ప్రారంభోత్సవానికి సిద్ధంగా కళావేదిక

దాతల సాయం..

## విద్యార్థులకు వరం

**అందుబాటులోకి వచ్చిన కళావేదిక**

**వణుకూరు (పెనమలూరు), న్యూస్‌టుడే:** ఆ సోదరుల సేవా భావం వణుకూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వరంగా మారింది. జన్మనిచ్చిన తల్లితండ్రుల జ్ఞాపకార్థం రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన కళావేదిక అందుబాటులోకి వచ్చింది. విద్యార్థుల ప్రతిభా పాటవాల ప్రదర్శనకు సిద్ధమైంది. వణకూరుకు చెందిన మాజేటి బాలసూర్య ప్రకాశరావు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 1945 ప్రాంతంలో ఉపాధ్యాయుడిగా పని చేశారు. ఇతని ఇద్దరు కుమారులు మాజేటి రఘురామారావు, చంద్రమౌళీశ్వరరావులు వృత్తిరీత్యా విశాఖలో స్థిరపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన జన్మభూమి పిలుపునకు స్పందించిన వీరు తోచిన రీతిలో గ్రామానికి సేవలందించాలని తలచారు. తన తండ్రి బాలసూర్య ప్రకాశరావు ఉపాధ్యాయుడుగా అదే గ్రామంలో సేవలందించడంతో ప్రభుత్వ పాఠశాలకు తమ సేవలందించడానికి నిర్ణయించుకున్నారు. అనంతరం గ్రామ పెద్దలు, స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని సంప్రదించడంతో కళావేదిక ఆలోచన వీరికి మదిలో మెదిలింది. విద్యార్థులు పలు ప్రదర్శనలు ఇవ్వడానికి,. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహణకు కళావేదికను శాశ్వత నిర్మాణ పద్ధతిలో నిర్మించారు. దీనికి రూ.5 లక్షల వ్యయం అయినట్లు దాతలు రఘురామారావు, చంద్రమౌళీశ్వరరావులు తెలిపారు. దీనిని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ బుధవారం ప్రారంభించనున్నారు.





**న**గరంలోని కృష్ణలంకకు చెందిన కె.వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులు మంగళవారం యనమలకుదురు శ్రీరామలింగేశ్వర స్వామికి 540 గ్రాముల వెండి నక్షత్ర హారతిని ప్రధాన అర్చకులు సాగర్‌కు అందజేశారు. దాతలు స్వామివారిని, అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

**- న్యూస్‌టుడే, యనమలకుదురు(పెనమలూరు)**

## మాకు నచ్చినట్టే రోడ్డేస్తాం!

**అవసరం లేని చోట నిర్మించారు ★ బ్యాంకు కాలనీలో అంతర్గత రహదారుల తీరిదీ !**

న్యూస్‌టుడే, కంకిపాడు గ్రామీణం

**కంకిపాడులోని అంతర్గత రహదారుల అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరగడం లేదు. ప్రజాప్రతినిధులు, గుత్తేదారులు తమకు ఇష్టం వచ్చిన రీతిలో పనులు నిర్వహిస్తున్నారు. ఇటీవల గ్రామంలోని బ్యాంకు కాలనీలో చేపట్టిన రహదారి పనులే ఇందుకు ఉదాహరణ. అవసరమైన చోట నిర్మించకుండా జనావాసాలు లేని ప్రాంతాల్లో సిమెంట్ రహదారులు నిర్మిస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే రూ.లక్షల్లో నిధులు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది.**



కాలనీలో అభివృద్ధికి నోచని రహదారి



మార్జిన్లు వేయని రహదారి



అవసరం లేకపోయినా నిర్మించిన రహదారి

**కం**కిపాడు గ్రామ పంచాయతీ ఇటీవల సుమారు రూ.20 లక్షల వ్యయంతో బ్యాంకు కాలనీలో 5 రహదారులను అభివృద్ధి చేయాలని సంకల్పించారు. ఇందులో భాగంగా కాలనీలోని అంతర్గత రహదారులే పూర్తయ్యాయి. ప్రధాన రహదారులకు ఇప్పటి వరకు కనీస మరమ్మతులు కూడా చేయలేదు. ప్రస్తుత టెండర్లలో ప్రధాన రహదారులను తారురోడ్లుగా అభివృద్ధి చేయాల్సి ఉంది. వీటిని కూడా పూర్తిగా కాకుండా కొంతమేర మాత్రమే. వీటన్నిటికి గుత్తేదారు ఒక్కరే కావడంతో సిమెంటు రహదారులను వేసి ముఖ్యమైన ప్రధాన రహదారుల పనులు ఆపివేశారు. దీంతో ఇక్కడ నివసించే స్థానికులు నివాసాలు లేని ప్రాంతంలో రహదారులు నిర్మించి అందరికీ అవసరమైన రహదారులను వదిలేశారని విమర్శిస్తున్నారు. వేసిన రహదారులకు నెల రోజులైనా వాటికి మార్జిన్లు లేవు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు వాహనాలను తప్పుకునే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు.

**గుత్తేదారులకు పనులను అప్పగించాం**

బ్యాంకు కాలనీలోని రహదారులను ఇప్పటికే టెండరు ప్రకారం సంబంధిత గుత్తేదారుకు కేటాయించాం. అతడు సిమెంటు రహదారులన్నీ ఒక క్రమంలో వేస్తున్నారు. కాలపరిమితి అయ్యేవరకు పనులను పర్యవేక్షించ గలుగుతాం. నిధులు మంజూరు కాకపోవడంతో పనులు ఆలస్యమవుతున్నాయి. త్వరలోనే పనులన్నీ సకాలంలో జరిగేలా చర్యలు తీసుకుంటాం.

– సుధాకర్, పంచాయతీ కార్యదర్శి

## 30న నాయీబ్రాహ్మణ మహాసభ

**గాంధీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే:** ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 30న విజయవాడలోని మేరీ స్టెల్లా కళాశాల వద్ద నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.యానాదయ్య తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు నాయీబ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు విస్మరించారని సంఘానికి ప్రత్యేక కార్పొరేషన్‌తో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ తలపెట్టిన మహాసభకు రాష్ట్ర వ్యాప్తంగా సంఘీయులంతా విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు.

## కనుల పండువగా ఉత్తరద్వార దర్శనం

**తోట్లవల్లూరు, న్యూస్‌టుడే:** శివముక్కోటిని పురస్కరించుకొని స్థానిక శ్రీభ్రమరాంబ చెన్న మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున స్వామి వారి ఉత్తర ద్వార దర్శనాన్ని నిర్వాహకులు కనుల పండువగా నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. స్వామి వారికి గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ మేనేజర్ శశిధర్ ప్రసాద్ పర్యవేక్షించారు.

## తోపుడు బండి అందజేత

**అజిత్‌సింగ్‌నగం:** పేద ప్రజలకు ఉపాధి కల్పించి వారికి మనోధైర్యం ఇవ్వడమే ప్రభుత్వ ఉద్దేశమని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. అజిత్‌సింగ్‌నగర్ లూనా సెంటర్‌లోని వెంకటేశ్వరరావుకు జీవనోపాధి నిమిత్తం ఇస్త్రీ చేసుకునేందుకు వీలుగా తోపుడుబండి అందజేశారు. ఉపమేయర్ గోగుల రమణారావు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ మధ్య

# సమస్యల పరిష్కారానికి జన్మభూమి వేదిక

**గాంధీనగర్, న్యూస్‌టుడే:** ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం వేదికగా నిలుస్తుందని శాసన సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం 42వ డివిజన్ గాంధీనగర్ కందుకూరి కల్యాణ మండపంలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి బొండా ఉమా ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో సీసీ రోడ్లు వేయడం జరిగిందని, ప్రజారోగ్యంతోపాటు మంచినీటి వ్యవస్థను కూడా మెరుగుపర్చినట్లు చెప్పారు. సింగ్‌నగర్‌లో ఆర్‌యూబీ నిర్మాణం ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులను గణనీయంగా తగ్గించామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్రంలోనే మధ్య నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలవడం గర్వంగా ఉందన్నారు. పలువురు లబ్ధిదారులకు కొత్తగా 97 రేషన్‌కార్డులు, 91 మందికి పింఛన్లు, 603 మందిఇక చంద్రన్న బీమా బాండ్లు, చంద్రన్న సంక్రాంతి కానుక కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ గోగుల రమణారావు, స్థానిక కార్పొరేటర్ ముప్పా వెంకటేశ్వరరావు, పార్టీ నగర ఉపాధ్యక్షుడు కందుకూరి దుర్గారావు, డివిజన్ అధ్యక్షుడు బోను సుందరయ్య, ఎన్.సి.భానుసింగ్, బోను ప్రసాద్, పాములపాటి ప్రసాద్, పలువురు అధికారులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుక కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా

### అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

**సత్యనారాయణపురం, న్యూస్‌టుడే :** రాష్ట్ర ప్రభుత్వం డివిజన్ స్థాయి నుంచి అభివృద్ధి, సంక్షేమం రెండింటికీ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని శాసన సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయంత్రం 44వ డివిజన్ పరిధిలోని శ్రీనగర్‌లో జరిగిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. మాట్లాడుతూ మధ్య నియోజకవర్గంలో ప్రతి డివిజన్‌నూ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామన్నారు. 44వ డివిజన్‌లో ఇప్పటి వరకు రూ.5 కోట్లతో రహదార్లు అభివృద్ధి చేసామన్నారు. డ్వాక్రా మహిళలకు రూ3.30 లక్షల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. గృహాల కోసం 136, రేషన్ కార్డులకు 83, పింఛన్లకు 16 దరఖాస్తులు అందినట్లు కార్పొరేటర్ కాకు మల్లికార్జునయాదవ్ తెలిపారు. కార్యక్రమానికి ప్రభుత్వ ప్రత్యేక అధికారిగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సునీత హాజరయ్యారు. నోడల్ అధికారి శ్రీనివాసరావు, డీఈ గంగరాజు, పలు ప్రభుత్వ సంస్థల అధికార్లు డివిజన్ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు శాసన సభ్యుడు ఉమా ప్రతిజ్ఞ చేయించారు.

### ప్రకాశరావు వీధిలో..

**మాచవరం (సీతారాంపురం, న్యూస్‌టుడే):** మాచవరం ప్రకాశరావు వీధిలోని రేషన్ దుకాణం నంబరు 225లో మంగళవారం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై స్థానికులకు సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. స్థానిక అయిదో డివిజన్ కార్పొరేటర్ కంచర్ల నాగ వెంకట శేషారాణి, డివిజన్ బాధ్యుడు వల్లభనేని సతీష్, అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి తోట పాండు, బాబూరావు, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

## 30న నాయీబ్రాహ్మణ మహాసభ

**గాంధీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే:** ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 30న విజయవాడలోని మేరీస్టెల్లా కళాశాల వద్ద నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.యానాదయ్య తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు నాయీబ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు విస్మరించారని సంఘానికి ప్రత్యేక కార్పొరేషన్‌తో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ తలపెట్టిన మహాసభకు రాష్ట్ర వ్యాప్తంగా సంఘీయులంతా విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు.

## రేపటి నుంచి భాగవతం రెండో సప్తాహం

**సూర్యారావుపేట(విజయవాడ), న్యూస్‌టుడే:** చిన్మయమిషన్ ఆధ్వర్యంలో సూర్యారావుపేట దాసరివారి వీధిలోని చిన్మయమిషన్‌లో శ్రీమత్ వ్యాసభాగవత రెండో సప్తాహం జనవరి 4 నుంచి 10వ తేదీ వరకు జరుగుతుందని చిన్మయమిషన్ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. త్రిసప్తాహం పేరిట వ్యాస భాగవతాన్ని భక్తులకు అందించేందుకు చిన్మయ్యమిషన్ సిద్ధమైంది. డిసెంబరు నెలలో మొదటి సప్తాహాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. జనవరి 4 నుంచి 10 వరకు రెండో సప్తాహాన్ని సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు జరుగుతుందన్నారు. పట్టుదలకు పేరెన్నికగన్న ధ్రువచరిత్ర, ఉత్తమోత్తమ భక్తికి నిదర్శనమైన ప్రహ్లాద చరిత్ర, భగవత్ కరుణను తెలిపే గజేంద్ర మోక్షం, భగవంతుని శక్తిని తెలియజేసే నృసింహ అవతారం, భగవంతుని మహిమను తెలియజేసే వామనావతారం తదితర అంశాల నుంచి ఈ 7 రోజుల్లో వివరిస్తారు.

## నిత్యాన్నదాన పథకానికి విరాళం



దాత రవికుమార్ దంపతులకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి

**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే :** శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి విజయవాడ సూర్యారావుపేటకు చెందిన పొట్లూరి రవి రూ.1,11,116 విరాళాన్ని మంగళవారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం చేసుకున్న అనంతరం వారు డీడీని సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తికి అందజేశారు. ఆశీర్వచన మండంలో వేదపండితులు ఆశీర్వచనం చేయగా దేవస్థానం అధికారులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.



రాఘవ గణేష్‌కుమార్‌ను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెలగా జోషి

## వక్తృత్వ పోటీలో ప్రతిభ

**మాచవరం(సీతారాంపురం, న్యూస్‌టుడే):** మాచవరంలోని ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ మొదటి సంవత్సరం చదువుతున్న ఎం.రాఘవ గణేష్ కుమార్ వక్తృత్వ పోటీల్లో ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నాడని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెలగా జోషి తెలిపారు. గుంటూరు జిల్లా నగరంలోని శ్రీవెలగపూడి రామకృష్ణ కళాశాలలో నిర్వహించిన అంతర్ కళాశాలల 33వ వక్తృత్వ పోటీల్లో 'మాతృ భాషపై మమకారం - ప్రభువుల అధికారం' అనే అంశంలో ఈ బహుమతిని కైవసం చేసుకున్నాడని పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో నూతన సంవత్సరం సందర్భంగా జరిగిన సమీక్షా సమావేశంలో రాఘవ గణేష్ కుమార్‌ను, తెలుగు విభాగాధిపతి డాక్టర్ కానుకొల్లు బాలకృష్ణను, విభాగంలోని అధ్యాపకులను పలువురు అభినందించారని తెలిపారు.

## చిరువ్యాపారులకు రుణసాయం అందజేత

**సూర్యారావుపేట, న్యూస్‌టుడే:** గవర్నర్‌పేటలో చిరువ్యాపారులను ఆదుకునేందుకు బ్యాంకులు ముందుకు వస్తున్నాయని వారికి రుణసౌకర్యాలు అందిస్తున్నాయని 21వ డివిజన్ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం సూర్యారావుపేటలోని 21వ డివిజన్ కార్యాలయంలో 5 చిరువ్యాపారుల గ్రూపులకు రూ.20 లక్షల చెక్కును అందించారు. పరమేశ్వర, శివకాశీ, బిస్మిలా, బాలసాయి వీధి విక్రయదారుల సంఘాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు చొప్పున చెక్కును అందించారు. చింతా దుర్గారావు, పులిబండ్ల కృష్ణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధితో పేదలకు భరోసా

**పాయకాపురం, న్యూస్‌టుడే :** ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదకు భరోసా కల్గిందని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. పాయకాపురం కండ్రికలోని ప్రజాశక్తి నగర్‌కు చెందిన ఆరపు అరుణకు ఆరోగ్యశ్రీలో రూ.55,870లు మంజూరు అయ్యాయి. మంగళవారం ఆమెకు చెక్కు అందించారు. కో-ఆప్షన్ సభ్యురాలు కొక్కిలగడ్డ దేవమణి, వింజమూరి సతీష్‌బాబు, పరుచూరి ప్రసాద్, కొక్కిలగడ్డ నాని తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి స్కేటింగ్‌లో సత్తా

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాలలో శిక్షణ పొందుతున్న పలువురు స్కేటర్లు పతకాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెలగా జోషి తెలిపారు. జిల్లా నుంచి 36 మంది స్కేటర్లు ప్రాతినిధ్యం వహించగా.. 15 మంది స్కేటర్లు పతకాలు కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు. వీరిలో ఎస్సారార్‌లో శిక్షణ పొందుతున్న జి.యశ్వంత్ జూనియర్ (10-12) కేటగిరీలో కాంస్యం, సబ్ జూనియర్ కేటగిరీలో అంబిత ఆర్ఫాయ్ ఒక రజత, కాంస్యం, ఆర్.సుప్రియ రెండు కాంస్యం, దినేష్ చౌదరి రెండు కాంస్యం, ఎల్.అనుదీప్ ఒక కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారని వివరించారు. పతకాలు కైవసం చేసుకున్న స్కేటర్లు, శిక్షకుడు ఎండీ ఖాజాను అభినందించారని తెలిపారు.



పతకాలు సాధించిన స్కేటర్లను అభినందిస్తున్న అభినందిస్తున్న ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెలగా జోషి

# నేరాల నియంత్రణపై దృష్టి

**అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే :** అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టిసారించారు. ఇందులో భాగంగా అజిత్‌సింగ్‌నగర్, బుడమేరు వంతెన, దేవినగర్, రామకృష్ణాపురం, జి+3 అపార్ట్‌మెంట్లు, నిర్మానుష ప్రదేశాలలో గస్తీని ముమ్మరం చేశారు. అక్కడ అనుమానాస్పదంగా ఎవరున్నా, వారిని విచారించి, వారి వివరాలు పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నారు. మళ్లీ అదే ప్రదేశాల్లో కనిపిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నేరాల నియంత్రణకు నగరపాలకసంస్థ, విద్యుత్తు శాఖ, పోలీసుల సహకారంతో కాల్వగట్లపై దీపాలు ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా 13 వీధి దీపాలు వేసేందుకు రంగం సిద్ధం చేశారు. చీకటిగా ఉండే ప్రాంతాల్లోనే నేరాలు చేసేందుకు బ్లేడ్‌బ్యాచ్ సభ్యులు ప్రయత్నిస్తున్న తరుణంలో ఇటువంటి చర్యలు తీసుకుంటున్నారు. గంజాయి, మత్తు మందులు, మద్యం బాబుల ఆగడాల నియంత్రణకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు.



బుడమేరు వంతెన గట్టు వద్ద పరిశీలిస్తున్న పోలీసులు

## పొంచి ఉన్న ప్రమాదం



వంతెనపై శిథిలమైన నడకదారి

**సత్యనారాయణపురం, న్యూస్‌టుడే:** నిత్యం వందలాది మంది ప్రయాణించే రైల్వేస్టేషన్ సమీపంలో ఏలూరు కాల్వపై ఫుట్‌పాత్ శిథిలావస్థలో ఉంది. దీనిపై పడ్డ గొయ్యి మూలంగా పాదచారులు భయపడాల్సిన పరిస్థితి ఉంది. ఆదమరచి అడుగు వేస్తే నేరుగా 20 అడుగుల లోతున ఉన్న కాల్వలోకి పడాల్సిందే. నెలల తరబడి ఈ పరిస్థితి ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రమాదం సంభవించక ముందే అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# విజయవాడ మధ్య

## వైద్యాధికారిగా అర్జునరావు

**గుంటూరు వైద్యం:** విజయవాడ నగరపాలక సంస్థ ముఖ్య వైద్యాధికారిగా కె.అర్జునరావును వలస విధానంలో నియమిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ప్రస్తుతం గుంటూరులో వైద్య ఆరోగ్య శాఖ శిక్షణ కేంద్రం పీడీటీగా పనిచేస్తున్నారు.

## బస్టేషన్ పీఆర్‌వోగా గణపతిరావు



**బస్టేషన్, న్యూస్‌టుడే:** పండిట్ నెహ్రూ బస్టేషన్ ప్రజా సంబంధాల అధికారిగా (పీఆర్వో) పనిచేసిన కేఎస్ఆర్ మూర్తి తెలంగాణ రాష్ట్రానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గణపతిరావు నియమితులయ్యారు. ఎండీ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్‌గా, పర్సనల్ ఆఫీసర్‌గా ఉన్న గణపతిరావును పదోన్నతిపై పీఆర్‌వోగా నియమించారు. గత నెల 29న ఉత్తర్వులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ నెల రెండో తేదీ నుంచి బాధ్యతలు చేపట్టినట్లు వివరించారు.



ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐ.ఎ.ఎల్) ఆధ్వర్యంలో మంగళవారం న్యాయస్థానాల ప్రాంగణంలో ఆల్ ఇండియా ఐ.ఎ.ఎల్ కార్యదర్శి చలసాని అజేయ్‌కుమార్.. కాలమానిని, దైనందినిని ఆవిష్కరించారు. పరమేశ్వరరావు, నర్రా నాగేశ్వరరావు, జయమ్మ, గూడపాటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, విజయవాడ న్యాయవిభాగం

## సీసీ రోడ్లు ప్రారంభం



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొండా

**గాంధీనగర్, న్యూస్‌టుడే:** స్థానిక 42వ డివిజన్ పరిధిలోని ఎల్లయ్యవారి వీధి, పాశాలవారి వీధి, పిన్నాల వారి వీధుల్లో రూ.లక్షలు వ్యయంతో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్లను మంగళవారం శాసన సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ గోగుల రమణ, స్థానిక కార్పొరేటర్ ముప్పా వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు బోను సుందరయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వాంబే కాలనీ ఇళ్లకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలి

**అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే :** వాంబే కాలనీలోని ప్రభుత్వం నిర్మించిన పక్కా గృహాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం వాంబే కాలనీ జిబ్లాక్ వద్ద ధర్నా నిర్వహించారు. బాబూరావు మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. వాంబేకాలనీ ఇళ్లకు రిజిస్ట్రేషన్‌లు చేస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అక్టోబరులో సుడిగాలి పర్యటనలో, నవంబరు రిజిస్ట్రేషన్‌లు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఆ హామీ కూడా నెరవేర్చలేదన్నారు. పోరాడి గెలిపించుకునేందుకు ప్రజలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 5వ తేదీన వాంబే కాలనీ జన్మభూమిలో ఇళ్ల రిజిస్ట్రేషన్‌లు, అద్దెదారులకు ఇళ్లు ఇవ్వాలని లేనిపక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సీపీఎం పార్టీ నాయకులు కె.దుర్గారావు, ఎ.రత్నకుమారి, షేక్ సుభానీ, కె.ఓంకార్, టి.విజయలక్ష్మి, ఎస్.అప్పన్న, వై.సూరప్పడు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు, స్థానికులు

## లాక్ పర్యవేక్షకుల సమస్యలపై పోరు

**విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే:** ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న నీటిపారుదల లాక్ పర్యవేక్షకుల(సూపరింటెండెంట్లు) సమస్యల పరిష్కారానికి పోరాడనున్నట్లు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వీవీఎల్‌వీ ప్రసాద్ పేర్కొన్నారు. లాక్ పర్యవేక్షకుల రాష్ట్ర సంఘం(అమరావతి) 2018 కాలమానిని విజయవాడలోని డెల్టా ఆధునికీకరణ విభాగం సీఈ కార్యాలయంలో, డీసీఈ వి.చంద్రశేఖరరావు మంగళవారం ఆవిష్కరించారు. సభలో వీవీఎల్‌వీ ప్రసాద్ మాట్లాడారు. రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి బి.ప్రసాద్ మాట్లాడుతూ అధికారులకు, రైతులకు వారధిలా ఉన్న లాక్ పర్యవేక్షకుల సమస్యలను అధికారులతో చర్చించి, పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఏపీ ఎన్జీఓ జిల్లా సంఘ కార్యదర్శి పి.రమేష్ మాట్లాడుతూ కాల్వల ద్వారా నీటి పంపిణీలో కీలక పాత్ర పోషించే లాక్ పర్యవేక్షకుల సమస్యల పరిష్కారానికి ఎన్జీఓ అసోసియేషను పూర్తి మద్దతు ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎన్జీఓ నగర శాఖ ఉపాధ్యక్షుడు ఎస్‌కే నజీర్ ఉద్దీన్, సీఈ కార్యాలయ పర్యవేక్షకుడు శంకరరావు, కేసీ డివిజను పర్యవేక్షకుడు డీవీ రమేష్, సంఘ రాష్ట్ర కోశాధికారి మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న డెల్టా డీసీఈ చంద్రశేఖరరావు

## వర్గీకరణపై కాలయాపన తగదు

**గాంధీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే:** ఎస్సీ వర్గీకరణపై కాలయాపన చేయకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మానికొండ శ్రీధర్ మాదిగ, నగర అధ్యక్షుడు లింగాల నర్సింహులు మాదిగ కోరారు. మంగళవారం వర్గీకరణకు అమద్దతుగా అలంకార్ ధర్నా చౌక్ వద్ద చేపట్టిన ఉపవాస దీక్షలను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేసి పెదమాదిగనవుతానని పాదయాత్ర సందర్భంగా చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు నోరు మెదపకపోవడం దారుణమన్నారు. వర్గీకరణ చేయకపోవడంతో మాదిగ, ఉపకులాలు ఇప్పటికే నష్టపోయారని ఇక తాత్సారం చేయకుండా వెంటనే ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. సీపీఐ నాయకుడు పగిడి కత్తుల రాము, ముస్లిం నాయకురాలు ఎస్.కె. సుల్తానా, ఆలేటి చిట్టిబాబు తదితరులు విచ్చేసి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు డి.టోని మాదిగ, ఇ.చిట్టిబాబు మాదిగ, లంక బుజ్జి, డి.నరసింహులు, కె.సైదులు, వెంకటేశ్వరరావు, మామిడి రాంబాబు, ప్రకాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



దీక్ష చేస్తున్న వారికి సంఘీభావం తెలుపుతున్న శ్రీధర్ మాదిగ

## సేవలు అభినందనీయం

**మధురానగర్, న్యూస్‌టుడే:** కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న తాజ్ ఛారిటబుల్ ట్రస్ట్‌ను ఆదర్శంగా తీసుకోవాలని వైకాపా నాయకులు, మాజీ శాసన సభ్యుడు మల్లాది విష్ణు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మధురానగర్‌కు చెందిన షేక్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించే తాజ్ ఛారిటబుల్ ట్రస్ట్ నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. ఏటా తన ట్రస్ట్ ఆధ్వర్యంలోని తాజ్ వాటర్ ప్లాంట్ ద్వారా అయ్యప్ప భజనలకు, క్రిస్మస్, సెమీ క్రిస్మస్ వేడుకల్లో చర్చిలకు, రంజాన్ మాసంలో మసీదులకు చల్లని తాగునీరును ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. శర్వాణి మూర్తి, బత్తుల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న మల్లాది విష్ణు తదితరులు



## ఆసుపత్రుల్లో పోస్టులు భర్తీ చేయాలి

**భవానీపురం, న్యూస్‌టుడే:** రాష్ట్రంలో ఫార్మ్ డీ పూర్తి చేసిన వారితో ఆసుపత్రుల్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని భాజపా శాసనమండలి సభ్యుడు సోము వీర్రాజు ఒక ప్రకటనలో కోరారు. ఆ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాకు లిఖిత పూర్వకంగా తెలిపినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఫార్మాడీ కోర్సును గతంలో ప్రవేశపెట్టిందని, ఆరేళ్ళ కోర్సు చదివిన వారు ఎంతో నైపుణ్యం కలిగి ఉంటారన్నారు. వారిని ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులు, టీబీ, మలేరియా, ఎయిడ్స్ నియంత్రణ కేంద్రాల్లో వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.

## చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

**అజిత్‌సింగ్‌నగర్ :** చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన నున్న పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజీవ్‌నగర్ చర్చి వద్ద నివసించే జి.లక్ష్మి(65)కి సంతానం లేరు. భర్త 15 ఏళ్ల క్రితమే మృతి చెందారు. అప్పటి నుంచి ఒంటరిగా ఉంటోంది. గత నెల 25న వేడినీళ్లు కాసేందుకు ప్రయత్నించి, ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకుని తీవ్ర గాయాల పాలైంది. స్థానికులు స్పందించి ఆమెను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 'ప్రచారం కోసమే జన్మభూమి'

**గవర్నర్‌పేట, న్యూస్‌టుడే:** కేవలం ప్రచారం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి పేరుతో హడావుడి చేస్తున్నారే కానీ వాస్తవంగా జరుగుతున్నది మాత్రం తెదేపా జాతరే అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ ఒక ప్రకటనలో విమర్శించారు. జన్మభూమి కమిటీలు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నాయన్నారు. తెదేపా ప్రజా ప్రతినిధులు, మంత్రులకు ప్రజా సమస్యలు పట్టడం లేదని ఎద్దేవా చేశారు.

# విజయవాడ తూర్పు

## కార్పొరేషన్ ముఖ్య వైద్యాధికారిగా అర్జునరావు

గుంటూరు వైద్యం: విజయవాడ నగరపాలక సంస్థ ముఖ్య వైద్యాధికారిగా కె.అర్జునరావును వలస విధానంలో నియమిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ప్రస్తుతం గుంటూరులో వైద్య ఆరోగ్య శాఖ శిక్షణ కేంద్రం పీఓడీటీగా పనిచేస్తున్నారు.



**స్థానిక శివగిరిక్షేత్రాన్ని మంగళవారం టిబెట్‌కు చెందిన బౌద్ధభిక్షువులు సందర్శించారు. భారత దేశ యాత్రలో భాగంగా దలైభిక్షు ఆధ్వర్యంలో పలువురు శివగిరిపై ఉన్న 36 అడుగుల పంచముఖ శివలింగం, ద్వాదశి జ్యోతిర్లింగాలను సందర్శించారు. తొలుత వీరికి శివగిరి క్షేత్రస్థాపకులు మల్లికార్జునశర్మ స్వాగతం పలికారు.**

– మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే

## మీరూ స్పందించండి

వాట్సప్ నంబరు: 89854 57904

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే - కరెన్సీనగర్, న్యూస్‌టుడే



### వెలగని వీధి దీపం

సమస్య: కృష్ణలంక బాలాజీనగర్ 27/38 విద్యుత్తు స్తంభానికి ఉన్న దీపం వెలగడం లేదు. కొమ్మలూ అడ్డుగా ఉంటున్నాయి.– బాబూరావు

సమాధానం: వెంటనే కొత్త దీపాన్ని ఏర్పాటు చేస్తాం.

– శేషగిరి, ఏఈ



### పూడిక తీయరూ..

సమస్య: కృష్ణలంక నెహ్రూనగర్ పోస్టాఫీస్ రోడ్డు 41-1/13-46 ఇంటి వద్ద సైడు కాల్వలు పూడిక తీయక దుర్గంధం, దుర్వాసన వస్తోంది. ఇళ్లల్లో ఉండలేకున్నాం. – రమ

సమాధానం: పూడిక తీయిస్తాం.

– సుభాష్ చంద్రబోస్, శానిటరీ అధికారి



### మొక్కలు నాటారు.. వదిలేశారు..

సమస్య: కృష్ణలంక జాతీయ రహదారి వెంట ఆర్భాటంగా మొక్కలు నాటారు. వాటి సంరక్షణ మాత్రం పట్టించుకోవట్లేదు. – గుండు శ్రీనివాసరావు

సమాధానం: మొక్కలకు నీళ్లు పోయిస్తున్నాం.

– బోస్, శానిటరీ అధికారి



### దుర్వాసన అరికట్టండి

సమస్య: పటమట ఎన్టీఆర్ సర్కిల్ నుంచి లంకలోకి వెళ్లే రోడ్డులో డ్రెయిన్‌లో మురుగునీరు రంగు మారి దుర్వాసన వస్తోంది. అధికారులు పట్టించుకోవట్లేదు.

– దినేష్

సమాధానం: పరిశీలించి చర్యలు చేపడతాం.

– రాంబాబు, శానిటరీ అధికారి



### పొగతో ఉక్కిరిబిక్కిరి

సమస్య: పటమట ఎన్ఎస్ఎం స్కూల్ దాటిన తర్వాత గోవిందరాజులు కార్పొరేషన్ స్కూల్ ఆనుకుని వీధిలో రామస్వామినగర్‌లో ఇళ్ల మధ్య భారీగా పిండివంటలు చేస్తున్నారు. పరిసరాలన్నీ పొగతో నిండి ఉక్కిరిబిక్కిరి అవుతున్నాం.

– శ్రీనివాసులు

సమాధానం: గతంలో నోటీసులిచ్చాం. మళ్లీ పరిశీలిస్తాం

.– జానకిరామ్, శానిటరీ అధికారి



ఆటోనగర్ కార్మికుల సంక్షేమానికి, ఆ ప్రాంత అభివృద్ధికి వంజరపు నరసింహారావు చేసిన సేవలు శ్లాఘనీయమని ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజనాల వెంకటరమణారావు అన్నారు. ఆటోనగర్ క్లచ్ అండ్ బ్రేక్ సంఘం గౌరవ అధ్యక్షులు వంజరపు నరసింహారావు, సభ్యులు వల్లూరు సుబ్బారావు సంస్మరణ సభ మంగళవారం సంఘం కార్యాలయంలో జరిగింది. ఐలా ఛైర్మన్ సుంకర దుర్గాప్రసాద్, క్లచ్ బ్రేక్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.శ్రీధర్, లంక దుర్గారావు, కమ్మిలి సత్యనారాయణ, ఒడుగు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

– ఆటోనగర్, న్యూస్‌టుడే



**చంద్రన్న సంక్రాంతి కానుకను రెండో డివిజన్‌లో కార్పొరేటర్ దేవినేని అపర్ణ మంగళవారం అబ్బిదారులకు అందజేశారు. డివిజన్‌లోని శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీలోని రేషన్ డిపో నుంచి సరకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు అట్లూరి వెంకటేశ్వరరావు, చలసాని రోజా తదితరులు పాల్గొన్నారు.**

– భారతీనగర్(కరెన్సీనగర్), న్యూస్‌టుడే

## బహిరంగ చర్చకు సిద్ధం: ఐలా ఛైర్మన్

**ఆటోనగర్, న్యూస్‌టుడే:** జవహర్ ఆటోనగర్ అభివృద్ధే లక్ష్యంగా, కులమతాలకు అతీతంగా ఐలా పాలకవర్గం పనిచేస్తోందని ఐలా ఛైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ అన్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడాల్సిన అవసరం లేదని, ఎవరు చర్చకు వచ్చినా, బహిరంగ చర్చకు తాము సిద్ధమని అన్నారు. ఆటోనగర్ ఐలా కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీఐఐసీ ఛైర్మన్ కృష్ణయ్య గతేడాది జులైలో నిర్వహించిన సమావేశంలో ఐలా వైస్ ఛైర్మన్ పదవి, వార్డు మెంబర్లు పెంపుదల అంశంతో పాటు పాలకవర్గ సభ్యుల పదవీ కాలం మూడేళ్ల నుంచి ఐదేళ్లకు పొడిగించాలని కోరుతూ లేఖ అందజేశామన్నారు. దీనికి ఏపీఐఐసీ అనుమతిచ్చిందని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడానికి నెల రోజుల ముందే ఏపీఐఐసీ మూడేళ్ల నుంచి ఐదేళ్లకు పొడిగిస్తూ గైడ్‌లైన్స్ ఇచ్చిందని, అవి అప్పటి నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొందని వెల్లడించారు. వీటన్నింటిపై తాము చర్చకు సిద్ధమని ప్రకటించారు. సమావేశంలో ఐలా వైస్ ఛైర్మన పంచుమర్తి ప్రసాదరావు, కార్యదర్శి అన్నే శివనాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి మహబూబ్ ఖాన్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



**సమావేశంలో ఏపీఐఐసీ నిబంధనలను చూపుతున్న ఐలా ఛైర్మన్ దుర్గాప్రసాద్. పక్కన పంచుమర్తి ప్రసాదరావు, అన్నే శివనాగేశ్వరరావు తదితరులు**

## యలమంచిలి ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**పటమట, న్యూస్‌టుడే:** తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే యలమంచిలి నాగేశ్వరరావు పదమూడో వర్ధంతిని పురస్కరించుకుని యలమంచిలి ఛారిటబుల్ ట్రస్టు, యలమంచిలి రవి యూత్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పటమట రైతు బజార్ వద్ద నిర్వహించిన యలమంచిలి నాగేశ్వరరావు చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే యలమంచిలి రవి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యలమంచిలి నాగేశ్వరరావు కంకిపాడు శాసనసభ్యునిగా చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పసుపులేటి వేణు, గుమ్మడి బ్రహ్మాజీ, వేణు, గరిమెళ్ల నాని, రాధబ్బాయ్, గోసాల శ్రీను, నాగరాజు పాల్గొన్నారు. ❖ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో జరిగిన మరో కార్యక్రమంలో యలమంచిలి ఛారిటబుల్ ట్రస్టు ద్వారా ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రాన్ని ఐటీఐ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యం ప్రారంభించారు. గుంటూరు జిల్లా పారిశ్రామిక శిక్షణ సంస్థల రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ కేవీఎస్ ప్రసాద్, విజయవాడ ఐటీఐ ప్రిన్సిపల్ రాధాకృష్ణ, కోనేరు రవి, నాగవర్ధనరావు, శెట్టి ఆదినారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ❖ యలమంచిలి కాంప్లెక్స్ వద్ద ట్రస్టు తరఫున మైలమూరి వెంకటేశ్వరరావుకు యలమంచిలి రవి ఇస్త్రీ బండిని అందించారు.



**శుద్ధజల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఐటీఐ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యం. చిత్రంలో యలమంచిలి రవి**

# విజయవాడ తూర్పు

## 30న నాయీబ్రాహ్మణ మహాసభ

**గాంధీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే:** ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సేవా సంఘం మహాసభ ఈనెల 30న విజయవాడలోని మేరీస్టెల్లా కళాశాల వద్ద నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.యానాదయ్య మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో తెలిపారు.



# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు

## 'జన్మభూమి'లో వినతుల వెల్లువ



బందెలదొడ్డిసెంటర్‌లో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న రామ్మోహన్, కమిషనర్ నివాస్ తదితరులు

**మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే :** ఎన్నికల వరకే రాజకీయాలు పరిమితమని, నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు నిర్వహించామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. బందెల దొడ్డి సెంటర్‌లోని సీఎస్ఐ పాఠశాల ప్రాంగణంలో మంగళవారం 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవానికి స్థలం, గూడు కల్పించాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని చెప్పారు. నగరంలో ప్రభుత్వభూమి లేకపోవడం వల్ల రైతులతో చర్చిస్తున్నామని, వారు అంగీకరించిన వెంటనే పక్కాగృహాలు మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వం నుంచి అందే సహాయంతో పాటు బ్యాంకుల నుంచి రుణసౌకర్యం వచ్చేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. నగర కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఓ పండుగలా జరుపుకుంటున్నామని, గతంలో వచ్చిన అర్జీలను ఎక్కువ సంఖ్యలో పరిష్కరించామని వెల్లడించారు. ఏడో డివిజన్ కార్పొరేటర్ దోమకొండ జ్యోతి, నోడల్ అధికారి కె.కోటేశ్వరరావు, వివిధ విభాగాల అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు. కొండ ప్రాంతంలో ఉన్న వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, వివిధ అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయాలని సీపీఎం నాయకులు మురహరి, కేవీపీఎస్ తూర్పు సిటీ కార్యదర్శి జి.క్రాంతికుమార్‌తో పాటు పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.

ప్రభుత్వం ఇచ్చిన పట్టాలపై బ్యాంకర్లు రుణాలు ఇవ్వడం లేదని రిజిస్ట్రేషన్ చేయాలని, సీపీఐ కార్యదర్శి అప్పరబోతు రాము కోరారు. వీటన్నింటిపై చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మంజూరైన ఒషన్‌కార్డులు, పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అర్జీలు తీసుకునే కౌంటర్లు కిటకిటలాడాయి.



### తొమ్మిదో డివిజన్‌లో..

**పటమట, న్యూస్‌టుడే:** ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాల్లో ఏ విధమైన రాజకీయాలకు తావు లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. నియోజకవర్గంలోని తొమ్మిదో డివిజన్‌లోని స్కావెంజర్ కాలనీలో అయిదో విడత జన్మభూమి కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. గతంలో ఈ డివిజన్‌లో 182 ఫించన్లు మాత్రమే ఉండేవని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 300 ఫించన్లు నూతనంగా మంజూరు చేశామని తెలిపారు. మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్యను అయినా ఈ కార్యక్రమంలో అధికారుల దృష్టికి వస్తే పరిష్కరిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ సొంత నిధుల పది మంది గర్భిణులకు చీరలు పంపిణీ చేశారు. సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులు,, రేషన్ కార్డులు, పింఛన్లు అందజేశారు. కార్పొరేటర్లు చెన్నుపాటి గాంధీ, నజీర్ హుస్సేన్, నోడల్ ఆఫీసర్ ఐజక్ ప్రభాకర్, బృంద నాయకురాలు ఎస్.సుహాసిని, తహశీల్దార్ శివరావు, ఏఎస్ఓ ఉదయ భాస్కర్, విద్యుత్తు ఏఈ రామకృష్ణ, ఐసీడీఎస్ అధికారిణి సువర్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



అర్జీలు అందజేయడానికి వచ్చిన స్థానికులు



తొమ్మిదో డివిజన్‌లో గర్భిణులకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మేయర్

## జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపిక

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** పోరంకిలోని డాక్టర్ కేకేఆర్స్ సంవిధ విద్యాపీఠ్‌లో పదో తరగతి చదువుతున్న పి.డింపుల్ మనీష జాతీయ స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైందని స్కూల్ ప్రిన్సిపల్ సీహెచ్‌వెంకట్రావు తెలిపారు. ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు గుజరాత్‌లోని వడోదరలో జరిగే 63వ జాతీయ స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో డింపుల్ మనీష రాష్ట్ర అండర్-17 బాలికల జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కె.అవినాష్, పలువురు ఉపాధ్యాయులు. . డింపుల్ మనీషను, కోచ్ బి.శ్రీనివాస్‌ను అభినందించారు.



### ప్రకటన

నా క్లయింటు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, గురునానక్‌నగర్ బ్రాంచ్ వారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా-

శ్రీమతి వుల్లంగుల జయలక్ష్మి, భర్త శ్రీరామమూర్తిగారు ది. 20-6-2005న శ్రీ తాడేపల్లి నాగేశ్వరరావు, తండ్రి తాతారావు గారు వద్దనుండి ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని క్రయం పొంది 3153/2005 గా పటమట సబ్‌రిజిస్ట్రారు ఆఫీసు నందు పై దస్తావేజును రిజిస్ట్రేషను చేయించుకొనియున్నారు. సదరు దస్తావేజుకు సంబంధించిన లింకు డాక్యుమెంటు నెం. 33/2005ను శ్రీమతి వుల్లంగుల జయలక్ష్మిగారు తిరువూరు నందు పోగొట్టుకొని సదరు విషయమును పేపరు ప్రకటన ద్వారా తెలియజేసి మరియు తిరువూరు పోలీసు స్టేషన్‌లో కంప్లైంటు ఇవ్వగా సదరు పోలీసువారు ది. 23-12-2017న 'NOT TRACED' సర్టిఫికెట్‌ను ఇచ్చియున్నారు. శ్రీమతి ఉల్లంగుల జయలక్ష్మిగారు నా క్లయింటు బ్యాంకు నందు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని కుదువ పెట్టి ఋణమును పొందుటకు కోరినారు, కావున షెడ్యూలు ఆస్తిపై ఎవరికి ఎటువంటి అభ్యంతరములు వున్ననూ, ఆక్షేపణలు కాని వాజ్యములు కాని మరి ఏ ఇతర అభ్యంతరములు యున్నను ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోగా వ్రాతపూర్వకముగా రిజిస్టరు పోస్ట్ ద్వారా ఈ క్రింది చిరునామాకు పంపగలరు. ఆపై వచ్చు ఎటువంటి అభ్యంతరములు నా క్లయింటును బైండోవర్ చేయజాలవు.

**షెడ్యూలు:** కృష్ణాజిల్లా రిజిస్ట్రారు వారి పరిధిలోని పటమట సబ్‌రిజిస్ట్రారు వారి ఇలాకా కానూరు గ్రామ పంచాయతీలో చేరిన R.S.No. 218/4 దాఖలాగా గల 193.6 చ॥గ॥లు లేక 164.71 చ॥మీటర్లు గల స్థలమునకు హద్దులు. **తూర్పు:** 24 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** K.సులోచనారాణిగారి ఆస్తి, **పడమర:** షేక్ హజారాబేగం వగైరాల ఆస్తి, **ఉత్తరం:** పుసులూరి ఏడుకొండలగారి ఆస్తి.

**V.V.P.DHARMA RAYUDU**
Advocate,Lotus Land Mark, Sector-1,
Road No: 6, House No: 38, Ayodhyanagar,
Vijayawada- 520 003, Cell: 98499 64983

## 'ఇస్లామియా షరియత్‌కు ట్రిపుల్ తలాఖ్ విరుద్ధం'

**లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే:** భారత రాజ్యాంగానికి, ఇస్లామియా షరియత్‌కు ట్రిపుల్ తలాఖ్ బిల్లు విరుద్ధమని ముస్లిం ఐక్యకార్యాచరణ సమితి కన్వీనర్ షేక్ మునీర్ అహ్మద్ అన్నారు. మంగళవారం లబ్బీపేటలోని ఐక్యకార్యాచరణ సమితి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ బిల్లు షరియత్ ప్రకారం ఉందని చెబుతున్న ప్రభుత్వం, ఈ బిల్లును తయారుచేసేటప్పుడు ముస్లిం మేధావులను సంప్రదించకుండా అనాలోచితంగా ప్రవేశపెట్టిందని ఆరోపించారు. కొన్ని ప్రతిపక్ష పార్టీలు ఈ బిల్లుకు లోక్‌సభలో మద్దతు ఇవ్వడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**గుణదల,న్యూస్‌టుడే:** వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటనపై మాచవరం పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. వారు తెలిసిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన ఎండి జాసిన్(38) విజయవాడ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జరుగుతున్న భవన నిర్మాణ పనులకు వచ్చాడు. ఇక్కడే ఉంటున్నాడు. సోమవారం రాత్రి టీవి చూస్తూ పడుకున్నాడు. మంగళవారం ఉదయం పనులు ప్రారంభమైనా జాసిన్ ఎంతసేపటికి రావపోవడంతో సూపర్‌వైజర్ కృష్ణ భాస్కర్ వచ్చి అతనిని లేపినా స్పందించలేదు. దీంతో అనుమానంతో మాచవరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి జాసిన్‌ను ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఆసుపత్రుల్లో పోస్టులు భర్తీ చేయాలి

**భవానీపురం, న్యూస్‌టుడే:** రాష్ట్రంలో ఫార్మ్ డీ పూర్తి చేసిన వారితో ఆసుపత్రుల్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని భాజపా శాసనమండలి సభ్యుడు సోము వీర్రాజు ఒక ప్రకటనలో కోరారు. ఆ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాకు లిఖిత పూర్వకంగా తెలిపినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఫార్మాడీ కోర్సును గతంలో ప్రవేశపెట్టిందని, ఆరేళ్ళ కోర్సు చదివిన వారు ఎంతో నైపుణ్యం కలిగి ఉంటారన్నారు. వారిని ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులు, టీబీ, మలేరియా, ఎయిడ్స్ నియంత్రణ కేంద్రాల్లో వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.



## నాగసాయి ఆలయంలో విశేష పూజలు

**కృష్ణలంక, న్యూస్‌టుడే:** పౌర్ణమి పురస్కరించుకుని కృష్ణలంక హరినాథపురం నాగసాయిబాబా మందిరంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ నిర్వాహకులు సుధాస్వామి ఆధ్వర్యంలో భక్తబృందంతో అఖండ సాయినామ సంకీర్తన, ప్రత్యేక హారతులను నిర్వహించారు. కాలమానినిలను ఆవిష్కరించారు.

## నేటి నుంచి రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** జిల్లా రోలర్ స్కేటింగ్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 3 నుంచి రెండు రోజుల పాటు మహాత్మాగాంధీ రోడ్డులోని దండమూడి రాజగోపాలరావు నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో 4వ ఓపెన్ మినీ ఆర్టిస్టిక్ రాష్ట్ర స్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తామని రాష్ట్ర రోలర్ స్కేటింగ్ సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి.దుర్గాప్రసాద్ తెలిపారు. ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ 4-6, 6-8 బాలబాలికల విభాగాల్లో నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# విజయవాడ పశ్చిమ

## దుర్గగుడి నిత్యాన్నదాన పథకానికి విరాళం



రవికుమార్ దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న శ్రీనివాసమూర్తి

**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే :** శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి విజయవాడ సూర్యారావుపేటకు చెందిన పొట్లూరి రవి రూ.1,11,116 విరాళాన్ని మంగళవారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం చేసుకున్న అనంతరం వారు డీడీని సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తికి అందజేశారు. ఆశీర్వచన మండంలో వేదపండితులు ఆశీర్వచనం చేయగా దేవస్థానం అధికారులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

## క్రీడలతో గుర్తింపు సాధ్యం



విద్యార్థుల ట్రోఫీని బహూకరిస్తున్న రామకృష్ణ, కమిటీ సభ్యులు

**విద్యాధరపురం, న్యూస్‌టుడే:** క్రీడలతో అంతర్జాతీయ గుర్తింపు సాధ్యమని రాష్ట్ర క్రీడల ప్రత్యేకాధికారి పి. రామకృష్ణ అన్నారు. పాతబస్తీలోని ఎస్.కె.పి.వి. హిందూ ఉన్నత పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన పాఠశాలల క్రీడోత్సవం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా హిందూ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామకృష్ణ మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దారుఢ్యం పెంపొందుతుందని అన్నారు. విజేతలుగా నిలిచిన హిందూ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్రోఫీలను నిర్వాహకులు అందజేశారు. హిందూ ఉన్నత పాఠశాల కమిటీ అధ్యక్షుడు రామస్వామి మాట్లాడుతూ క్రీడల్లో అంతర్జాతీయ స్థాయి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ కార్యదర్శి మోహనరావు, కమిటీ సభ్యులు రాధాకృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**భవానీపురం, న్యూస్‌టుడే:** గొల్లపూడి సూరాయిపాలెం వద్ద జాతీయరహదారిపై మంగళవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎస్.మల్లికార్జునరావు అనే వ్యక్తి గాయపడినట్టు భవానీపురం స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేశారు. కంచికచర్లకు చెందిన ఆయన ద్విచక్రవాహనంపై విజయవాడ వైపు వస్తుండగా సూరాయిపాలెం వద్ద వెనుక నుంచి వచ్చిన ఆటో ఢీకొనటంతో గాయపడ్డాడు. అతడిని సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతున్నాడు. భవానీపురం స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కారు ఢీకొని ఒకరికి గాయాలు

**భవానీపురం:** భవానీపురం ప్రియదర్శినికాలనీకి చెందిన షేక్.నాగుల్‌మీరా ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొని గాయపడినట్లుగా భవానీపురం స్టేషన్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. గత నెల 31వ తేదీ రాత్రి ఆ ప్రమాదం జరిగింది. భవానీపురం స్టేషన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఉద్యానవనం... అధ్వానం!

### పాడైన ఆట పరికరాలు ★ మరమ్మతులూ కరవే



మాయమైన ఊయల బల్లలు




క్రికెట్ ఆడుతున్న చిన్నారులు

**భవానీపురం, న్యూస్‌టుడే**

**భ**వానీపురం హెచ్‌బీకాలనీ ప్రాంతంలో ఉద్యానవనం అధ్వానంగా మారింది. సరైన అజమాయిషీ లేక ఉద్యానవనం సమస్యలకు నిలయంగా మారింది. చిన్నారుల కోసం గతంలో ఏర్పాటు చేసిన ఆట పరికరాలు కూడా మూలనపడ్డాయి. చిన్నారులు అనేక మంది ఉండే హెచ్‌బీకాలనీ ప్రాంతంలోని ఉద్యానవనాలు అధ్వానంగా ఉండటం కారణంగా వారంతా ఇబ్బందులకు గురవుతున్నారు. ఆట పరికరాలు తుప్పు పట్టి పాడైపోయాయి. ఊయలలు మాయమయ్యాయి. పిల్లలు కూర్చుని ఊగే ఆట పరికరం కూడా వినియోగంలో లేదు. ఉద్యానవనాల నిర్వహణపై నగరపాలక సంస్థ అధికారుల దృష్టి లేకపోవటం వల్లనే ప్రస్తుత పరిస్థితికి కారణమని స్థానికులు చెబుతున్నారు. చిన్నపాటి మరమ్మతులు చేయించినా వినియోగంలోకి వచ్చే అవకాశం ఉన్నప్పటికీ పట్టించుకోకపోవటంతో ఆట పరికరాలు పాడైపోయాయి. చేసేది లేక విద్యార్థులు ఉద్యానవనంలో క్రికెట్ ఆట ఆడుకుంటున్నారు. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



↑ప్రమాదకరంగా చిన్నారుల ఆటలు



పాడైన ఆట పరికరం

## బస్టేషన్ పీఆర్‌వోగా గణపతిరావు

**బస్టేషన్, న్యూస్‌టుడే:** పండిట్ నెహ్రూ బస్టేషన్ ప్రజా సంబంధాల అధికారిగా (పీఆర్వో) పనిచేసిన కేవీఎస్‌ఆర్ మూర్తి తెలంగాణ రాష్ట్రానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గణపతిరావు నియమితులయ్యారు.



ఎండీ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్‌గా, పర్సనల్ ఆఫీసర్‌గా ఉన్న గణపతిరావును పదోన్నతిపై పీఆర్‌వోగా నియమించారు. గత నెల 29న ఉత్తర్వులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ నెల రెండో తేదీ నుంచి బాధ్యతలు చేపట్టినట్లు వివరించారు.

## 30న నాయీబ్రాహ్మణ మహాసభ

**గాంధీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే:** ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 30న విజయవాడలోని మేరీస్టెల్లా కళాశాల వద్ద నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.యానాదయ్య తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు నాయీ బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు విస్మరించారని సంఘానికి ప్రత్యేక కార్పొరేషన్‌తో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ తలపెట్టిన మహాసభకు రాష్ట్ర వ్యాప్తంగా సంఘీయులంతా విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు.

## ఆసుపత్రుల్లో ఖాళీలను భర్తీ చేయాలి

**భవానీపురం:** రాష్ట్రంలో ఫార్మ్ డీ పూర్తి చేసిన వారితో ఆసుపత్రుల్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని భాజపా శాసనమండలి సభ్యుడు సోము వీర్రాజు ఒక ప్రకటనలో కోరారు. ఆ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాకు లిఖిత పూర్వకంగా తెలిపినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఫార్మాడీ కోర్సును గతంలో ప్రవేశపెట్టిందని, ఆరేళ్ళ కోర్సు చదివిన వారు ఎంతో నైపుణ్యం కలిగి ఉంటారన్నారు. వారిని ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులు, టీబీ, మలేరియా, ఎయిడ్స్ నియంత్రణ కేంద్రాల్లో వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వరరావు

**బస్టేషన్, న్యూస్‌టుడే:** ఏపీఎస్ ఆర్టీసీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్‌ను మంగళవారం ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఎ) ఎ. వెంకటేశ్వరరావు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. కేదారేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్. పి. శేషగిరిరావు, కె. రాంబాబు, పి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 7న ఉచిత వైద్య శిబిరం



గోడపత్రాన్ని విడుదల చేస్తున్న సత్యబాబు, మోహనరావు

**విద్యాధరపురం, న్యూస్‌టుడే:** కార్మిక నాయకుడు కుండనాల భాస్కరరావు వర్ధంతి సందర్భంగా ఈనెల 7న చెరువు సెంటరులో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సీఐటీయూ పశ్చిమ నగర ప్రధాన కార్యదర్శి బి.సత్యబాబు తెలిపారు. చెరువు సెంటరు సమీపంలోని రణదివే భవన్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన గోడపత్రాన్ని విడుదల చేసిన అనంతరం సత్యబాబు మాట్లాడుతూ ఆర్టీసీలో ఉద్యోగం చేస్తూ కార్మిక ఉద్యమాలతో పాటు స్థానికంగా ఆయన చేసిన సేవలకు గుర్తుగా కుటుంబ సభ్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎల్. మోహనరావు, కె.అనిల్ వంశీ, వాడపల్లి రాజు, విజయభాస్కర్ పాల్గొన్నారు.

## లాక్ పర్యవేక్షకుల సమస్యలపై పోరు



కాలమానిని ఆవిష్కరిస్తున్న డెల్టా డీసీఈ చంద్రశేఖరరావు

**విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే:** ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న నీటిపారుదల లాక్ పర్యవేక్షకుల(సూపరింటెండెంట్లు) సమస్యల పరిష్కారానికి పోరాడనున్నట్లు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వీవీఎల్‌వీ ప్రసాద్ పేర్కొన్నారు. లాక్ పర్యవేక్షకుల రాష్ట్ర సంఘం(అమరావతి) 2018 కాలమానిని విజయవాడలోని డెల్టా ఆధునికీకరణ విభాగం సీఈ కార్యాలయంలో, డీసీఈ వి.చంద్రశేఖరరావు మంగళవారం ఆవిష్కరించారు. సభలో వీవీఎల్‌వీ ప్రసాద్ మాట్లాడారు. రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి బి.ప్రసాద్ మాట్లాడుతూ అధికారులకు, రైతులకు వారధిలా ఉన్న లాక్ పర్యవేక్షకుల సమస్యలను అధికారులతో చర్చించి, పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఏపీ ఎన్జీఓ జిల్లా సంఘ కార్యదర్శి పి.రమేష్ మాట్లాడుతూ కాల్వల ద్వారా నీటి పంపిణీలో కీలక పాత్ర పోషించే లాక్ పర్యవేక్షకుల సమస్యల పరిష్కారానికి ఎన్జీఓ అసోసియేషను పూర్తి మద్దతు ఇవ్వనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎన్జీఓ నగర శాఖ ఉపాధ్యక్షుడు ఎస్‌కే నజీర్ ఉద్దీన్, సీఈ కార్యాలయ పర్యవేక్షకుడు శంకరరావు, కేసీ డివిజను పర్యవేక్షకుడు డీవీ రమేష్, సంఘ రాష్ట్ర కోశాధికారి మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ పశ్చిమ

## నేడు రాయనపాడు, పైడూరుపాడులో జన్మభూమి

పైడూరుపాడు(గొల్లపూడి): విజయవాడ గ్రామీణ మండలం పరిధిలోని రాయనపాడు, పైడూరుపాడు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు రెండు గ్రామాల కార్యదర్శి వి.ప్రసాదరావు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను తెలియజేయాలని కోరారు.




# ప్రజలకు చేరువయ్యేందుకే జన్మభూమి



హెచ్‌బీ కాలనీలో మహిళలకు రుణాలు అందిస్తున్న జలీల్‌ఖాన్, వర్ల రామయ్య, నాగుల్‌మీరా

**భవానీపురం, న్యూస్‌టుడే:** పేదలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించేందుకు, వారికి చేరువయ్యేందుకు జన్మభూమి కార్యక్రమం దోహదపడుతుందని పశ్చిమ శాసనసభ్యుడు జలీల్‌ఖాన్ పేర్కొన్నారు. భవానీపురం 27వ డివిజన్ మసీదు రోడ్డులో, 28 డివిజన్ హెచ్‌బీకాలనీలో కల్యాణ మండపంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జలీల్‌ఖాన్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని వెల్లడించారు. పార్టీలకు అతీతంగా సాయం అందిస్తామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని వెల్లడించారు. ఆయన సహకారంతో పశ్చిమలో రూ.కోట్లాది వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. జన్మభూమిలో వచ్చే దరఖాస్తులను పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులందరూ కలిసి పని చేస్తే ముఖ్యమంత్రి సంకల్పం నెరవేరుతుందని అన్నారు. ప్రజలకు అర్థమయ్యే రీతిలో సంక్షేమ పథకాల గురించి తెలియజేయాలని, వారందరికీ అవి చేరేలా కృషి చేయాలని అన్నారు. పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, తన దృష్టికి సమస్యలను తీసుకు రావాలని కోరారు. నియోజకవర్గంలోని కొండ ప్రాంతాల్లో, ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉండే వారికి మూడు నెలల్లోపు పట్టాలు ఇచ్చేలా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. మహ్మదీయ కోఆపరేటివ్ సొసైటీలోని సామాజిక స్థలాన్ని ముస్లింలకు కేటాయించాలని మాజీ కార్పొరేటర్ ఖాదర్ వినతి పత్రాన్ని శాసనసభ్యుడికి అందించారు. హిందూ శ్మశానవాటికను అభివృద్ధి చేయాలని, హరిజనవాడలో సామాజిక భవనాన్ని ప్రారంభించాలంటూ వైకాపా 27వ డివిజన్ అధ్యక్షుడు ఆంజనేయరెడ్డి వినతి పత్రాన్ని ఇచ్చారు. కాపు కల్యాణమండపాన్ని నిర్మించాలని సంఘం అధ్యక్షుడు పిట్టల సాంబశివరావు కోరారు. మహిళలకు రుణాలు అందించారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. చంద్రన్న బీమా బాండ్లు అందజేశారు. కార్యక్రమంలో హౌసింగ్, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ల ఛైర్మన్లు వర్ల రామయ్య, నాగుల్‌మీరా, 27, 28 డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు షేక్.హబీబుల్లా, యేదుపాటి రామయ్య, వెంకటసుబ్బయ్య, పత్తి నాగేశ్వరరావు, నేతలు, అధికారులు పాల్గొన్నారు.



మసీదు రోడ్డులో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

రాయనపాడు(గొల్లపూడి), న్యూస్‌టుడే: ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మందా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ నేతలు రాయనపాడు గ్రామంలోని గేటు సెంటర్ వద్ద రిలేనిరాహార దీక్షలను మంగళవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకుని వెళ్లాలని కోరారు. ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి కూడా ప్రశ్నించకపోవటం దారుణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నేతలు దేవరపల్లి విక్టర్‌బాబు, కె.రమేష్‌బాబు, పి.బాలు, తదితరులు పాల్గొన్నారు.





దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నేతలు

## పింఛనుదారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

హెచ్‌బీకాలనీ(భవానీపురం): భవానీపురం హెచ్‌బీకాలనీలోని పింఛనుదారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం జరిగింది. రెండేళ్లపాటు పని చేసే కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొల్లూరు భాస్కరరావు, ఉపాధ్యక్షులుగా మట్టా సత్యనారాయణ, యెనిగళ్ల సుబ్బారావు, కార్యదర్శిగా సందక కృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా షేక్ నాగూర్‌బాషా, ఎం.వెంకయ్య, సహాయ కార్యదర్శులుగా జి.వి.వి.ఉమామహేశ్వరరావు, జి.వి.సుబ్బయ్య, కోశాధికారిగా ఎస్.గోపాలశెట్టి నియమితులయ్యారు. పింఛనుదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు.

## విజయవాడ నగరపాలక సంస్థ ముఖ్య వైద్యాధికారిగా అర్జునరావు



**గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే:** విజయవాడ నగరపాలక సంస్థ ముఖ్య వైద్యాధికారిగా కె.అర్జునరావును వలస విధానంలో నియమిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య మంగళవారం జీఓ నంబరు 3 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ప్రస్తుతం గుంటూరులో వైద్య ఆరోగ్య శాఖ శిక్షణ కేంద్రం ప్రాజెక్టు అధికారి(పీఓడీటీ)గా పనిచేస్తున్నారు. రెండేళ్ల పాటు ఆయన విజయవాడలో పనిచేసేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. గతంలో ఆ పోస్టులో పనిచేసిన గోపినాయక్‌ను సస్పెండ్ చేయడంతో ఈ నియామకం అవసరమైంది.

## ఆధ్యాత్మిక కేంద్రంగా ముగ్గురమ్మల గుడి



ఆలయంలో మంత్రి ఉమా

**కాచవరం(ఇబ్రహీంపట్నం గ్రామీణం):** కాచవరం గ్రామంలోని ముగ్గురమ్మల దేవాలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం, సామాజిక భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటానని, నిర్మాణ బాధ్యతలను మండల తెదేపా నాయకులు తీసుకోవాలని మంత్రి ఉమామహేశ్వరరావు సూచించారు. ముగ్గురమ్మల జాతర బుధవారం నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా మంగళవారం ఆయన దేవాలయాన్ని సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయానికి సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. ఆలయ పాలక వర్గం విజ్ఞప్తి మేరకు ఆయా నిర్మాణాలకు నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. సర్పంచి కనమ్మ, నాయకులు సీతారామయ్య, రాజశేఖర్, క్వారీ క్రషరు గుతేదార్లు, స్థానికులు పాల్గొన్నారు.

# దిగజారుతున్న పారిశుద్ధ్యం

## ఇదీ జక్కంపూడి కాలనీలో పరిస్థితి

**జక్కంపూడికాలనీ(భవానీపురం), న్యూస్‌టుడే:** జక్కంపూడికాలనీలో పారిశుద్ధ్యం దిగజారుతోంది. కాలనీలోని కొన్ని వీధుల్లో చెత్త పేరుకుపోయింది. స్థానికులు అసౌకర్యానికి గురవుతున్నారు. కాలనీకి ప్రత్యేకంగా పారిశుద్ధ్య అధికారి లేకపోవడం, సిబ్బంది కొరత తదితర కారణాల వల్ల పారిశుద్ధ్యం మెరుగుపడటం లేదు. నగరంలోని వివిధ శానిటరీ కార్యాలయాల నుంచి సిబ్బందిని కాలనీలో పారిశుద్ధ్య పనుల కోసం నియమించారు. పర్యవేక్షించే అధికారుల కూడా అదనపు బాధ్యతలు ఉండటంతో దృష్టి సారించలేని పరిస్థితి నెలకొంది.

### సుమారు 200 విభాగాలు

కాలనీలో 200పైగా బ్లాకులున్నాయి. ఒక్కో బ్లాకు వద్ద తడి చెత్త, పొడి చెత్త వేసేందుకు వీలుగా డబ్బాలను ఏర్పాటు చేశారు. ఆ డబ్బాలన్నీ చెత్తతో నిండిపోయాయి. ముఖ్యంగా శానిటరీ మేస్త్రీ పర్యవేక్షణలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు యాభై మంది వరకు సిబ్బంది పని చేస్తున్నారు. వారిలో చెత్తను తొలగించే వారు, కాలువల్లో పూడిక తీసే సిబ్బందినే ఉన్నారు. గతంలో బ్లాకు వద్దకు వెళ్లి చెత్త తీసుకుని వచ్చే పరిస్థితి ఉండేది. ఇప్పుడా పరిస్థితి లేకుండా బ్లాక్‌ల వద్దనే డబ్బాలను ఏర్పాటు చేస్తున్నారు. ఫలితంగా కొన్ని చోట్ల డబ్బాలు నిండిపోవటం, కొందరు డబ్బాల్లో కాకుండా బయట వేయడం.. వాటిని ఎప్పటికప్పుడు తొలగించకపోవడం వల్ల దుర్వాసన వెదజల్లుతున్నాయి. మరి కొన్ని చోట్ల డబ్బాలే మాయమవుతున్న సంఘటనలు ఉన్నాయి. డబ్బాల్లో వేసిన చెత్తను ట్రాక్టర్లపై సిబ్బంది వెళ్లి సేకరిస్తుంటారు. ఆ ప్రక్రియ కూడా సక్రమంగా సాగడం లేదు. కాలనీ వాసుల్లో కూడా సామాజిక స్పృహ కొరవడటం సమస్యగా మారింది. బ్లాక్‌ల పైనుంచి చెత్తను కిందకి విసిరేస్తున్నారు. ఫలితంగా బ్లాక్‌ల మధ్య చెత్త పేరుకుపోతోంది. ఆ చెత్తను తొలగించే పరిస్థితి ఉండటం లేదు.



డబ్బాల వెంబడే పేరుకున్న చెత్త

కాలనీలో ఏడు వేలు పైగా గృహాలు, ఇరవై వేల మందికి పైగా ప్రజలు నివాసం ఉంటున్నారు. అలాంటి కాలనీపై నగరపాలక సంస్థ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఈ విషయమై ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావును వివరణ అడగ్గా జక్కంపూడికాలనీలో పారిశుద్ధ్యం మెరుగుకు కృషి చేస్తున్నామన్నారు. తాను 30, 31 డివిజన్లలో బాధ్యతలు చూస్తూ జక్కంపూడికాలనీలో శానిటరీ మేస్త్రీకి బాధ్యతలు అప్పగించి సిబ్బంది చేత పనులు చేయిస్తున్నామని వెల్లడించారు.



కాలనీలో చెత్తతో నిండిపోయిన డబ్బాలు